సంబరాల జీవితం సౌభాగ్యాల సౌరభం
KAPIL GROUP
కపిల్ చిట్స్ 38 Securing Your Future
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

epaper.vaartha.com

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years
WWW.VAARTHA.COM

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

హైదరాబాద్ సిటీ
fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

17-1-2018 బుధవారం సంపుటి :23 సంచిక : 346 పేజీలు :16 వెల : 5.00

పట్టాదార్ పాస్ పుస్తకాలు

మార్చి 11నే పంపిణీ



మంగళవారం ప్రగతిభవన్‌లో కలెక్టర్ల సమావేశంలో మాట్లాడుతున్న సిఎం కెసిఆర్

- పంపిణీ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులంతా పాల్గొనాలి
- మార్చి 12 తర్వాత సాదా బైనామా ఉండదు, రిజిస్ట్రేషన్ల విధానమే
- భూముల అమ్మకాలు, కొనుగోలు 'ధరణి' వెబ్‌సైట్‌లో వెంటనే అప్‌డేట్
- పెద్ద జిల్లాలకు రూ. కోటిన్నర,చిన్న జిల్లాలకు రూ. కోటి కేటాయింపు
- 443 మండల కార్యాలయాల్లోనూ రిజిస్ట్రేషన్ వ్యవహారాలు
- కలెక్టర్ల సదస్సులో దిశా నిర్దేశం చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి16: మార్చి 11న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఒకేసారి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ జరగాలని, దీని కోసం ప్రతి గ్రామంలో ఒక నోడల్ అధికారిని నియమించాలని టిఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖరరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, స్పీకర్,డిప్యూటీ స్పీకర్, శాసనమండలి చైర్మన్, వైఎస్ చైర్మన్, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జిల్లాపరిషత్ చైర్మన్లు, జెడ్పీటీసీ సభ్యులు, మండలాధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు,జాయింట్ కలెక్టర్లు భాగస్వాములు కావాలని సిఎం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ నిర్వహణకు అవసరమైన నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తుందని చెప్పారు. ప్రతీగ్రామానికి ఆ గ్రామ రైతుల పాస్‌పుస్తకాలు ఒకరోజు ముందర కానీ, ఆదే రోజు ఉదయాన కానీ చేర్చాలని, దీని కోసం ప్రతీ గ్రామానికి ప్రత్యేకంగా ఒక వాహనాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంటుందని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు. మంగళవారం ప్రగతి భవన్‌లో ఏర్పాటు చేసిన కలెక్టర్ల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి అమలు పరుస్తున్న పలు కార్యక్రమాలు, ఇటీవలే పూర్తయిన భూరికార్డుల ప్రక్షాళన, పంచాయతీ రాజ్ ఎన్నికలు, పంచాయితీ నిర్వహించాల్సిన విధులు, మున్సిపల్ చట్ట సవరణ తదితర అంశాల గురించి ముఖ్యమంత్రి మాట్లాడారు. 'భూరికార్డుల ప్రక్షాళనలో 93శాతం భూమి,92శాతం ఖాతాలు వివాదరహితమైనవని తేలింది. ఇక మిగిలింది చాలా తక్కువ మాత్రమే. ఫిబ్రవరి నెల చివ రికల్లా ఆర్డీఓ, జాయింట్ కలెక్టర్లు, కలెక్టర్లు నిర్వహించే రెవెన్యూ కోర్టుల స్థానంలో జిల్లా మొత్తానికి ఒకేక రెవెన్యూ కోర్టు ఉండాలి. రెవెన్యూ ≫2

హజ్ యాత్రికుల సబ్సిడీ తొలగింపు



-కేంద్ర మంత్రి ముక్తార్ అబ్బాస్ నక్వీ

ఆ నిధులు ముస్లిం బాలికల విద్యాభివృద్ధికి వినియోగం

న్యూఢిల్లీ, జనవరి 16: ఈ ఏడాదినుంచి హజ్ యాత్రీకులకు ఎలాంటి సబ్సిడీలు ఉండవని మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి ముక్తార్ అబ్బాస్ నక్వీ మంగళవారం వెల్లడించారు. నక్వీ మీడియాతో మాట్లాడుతూ సబ్సిడీ విత్‌డ్రా అయినప్పటికీ ఈ ఏడాది భారత్ నుంచి 1.75 లక్షల మంది ముస్లింలు హజ్ యాత్రకు వెళుతున్నారని చెప్పారు. సౌదీ అరేబియా ప్రభుత్వం ఇకపై భారత్ నుంచి ముస్లింలు నౌకాయానం ద్వారా కూడా హజ్ యాత్రకు వెళ్లేందుకు అంగీకరించిందని అన్నారు. రెండుదేశాల అధికారులు విధివిధానాలపై సమిష్టి సమావేశం నిర్వహించుకుని రూపొందిస్తారన్నారు. హజ్‌సబ్సిడీ నిధులు మైనార్టీ కులాల్లోని బాలికలు, మహిళల విద్యాసాధికారత కోసం వినియోగిస్తామని వెల్లడించారు. ఎలాంటి వివక్షలేకుండా ముస్లిం మైనార్టీ తెగలు హుందాగా జీవించేందుకే ఈ ఏర్పాట్లుచేశామన్నారు. ఈ ఏడాదిలోనేకేంద్రం హజ్‌యాత్రీకులకు సబ్సిడీని ఉపసంహరించిందని సుప్రీంకోర్టు ఉత్తర్వులమేరే ఇలా జరిగిందని మైనార్టీ మంత్రి వివరించారు. సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం బెంచ్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఈమార్గదర్శకాలు విడుదలచేసింది. 2012లో ఉత్తర్వులు జారీచేస్తూ హజ్‌సబ్సిడీపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని అందువల్లనే కొత్త విధానంలో కమిటీ సిఫారసులమేరకు క్రమేపీ హజ్‌సబ్సిడీని తొలగిస్తున్నట్లు మంత్రి వివరించారు.

పెట్టుబడులతో రండి

దక్షిణ కొరియా పారిశ్రామిక వేత్తలకు మంత్రి కెటిఆర్ పిలుపు

సియోల్‌లో టెక్స్‌టైల్ పరిశ్రమల సిఇఒలు, చైర్మన్‌లతో సమావేశం

హుందాయ్ మరికొన్ని ఆటోమొబైల్ సంస్థల ప్రతినిధులతోనూ భేటీ

కొరియా మొబైల్ ఇంటర్నేషనల్ బిజినెస్ అసోసియేషన్‌తో తెలంగాణ ప్రభుత్వం ఎంఒయు



మంగళవారం సియోల్‌లో పలు పారిశ్రామిక ప్రతినిధులతో భేటీ అయిన మంత్రి కెటిఆర్

హైదరాబాద్, జనవరి 16 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో వ్యాపార, పెట్టుబడులు అవకాశాలు ఉన్నాయని, పెట్టుబడులు పెట్టాలని పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారవు దక్షిణ కొరియాలోని పలు కంపెనీల సిఈఓలు, ప్రతినిధులకు వివరించారు. ప్రధానంగా ఆటోమొబైల్, టెక్స్‌టైల్, ఫార్మ, ఐటి రంగాల్లో పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరారు. రెండు రోజుల పాటు దక్షిణ కొరియాలో పర్యటిస్తున్న పరిశ్రమల శాఖమంత్రి కె.తారకరామారావు కంపెనీల సిఈఓలు, ప్రతినిధులతో బిజిబిజిగా గడిపారు. ప్రధానంగా తెలంగాణాలో వ్యాపారాలకు ఉన్న అవకాశాలను వివరించారు. ఆటోమొబైల్ దిగ్గజం హుందాయ్ కార్పోరేషన్ కార్యనిర్వాహఖ ఉపాధ్యక్షులు నామ్ గుహ్నోతో సమావేశం అయ్యారు. తెలంగాణలోని ఆటోమొబైల్ రంగంలో ఉన్న పెట్టుబడుల అవకాశాలను వివరించారు. ప్రధానంగా టిఎస్ఐపాస్ ద్వారా సింగిల్ విండో అనుమతుల విధానంపై హుందాయ్ ప్రతినిధులు అభినందనలు తెలిపారు. హుందయ్ రోటెమ్, గ్లోబల్ రైల్వే విభాగం డైరక్టర్ కె.కె.యూన్‌తో సమావేశం అయ్యారు. గ్రీన్ ఎనర్జీలతో అగ్రగామిగా ఉన్న ఓసిఐ సిఈఓ వూహైయాన్‌లీతో సమావేశం అయ్యారు. ప్రపంచ వ్యాప్తంగా 33ప్రాంతాల్లో తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్న ఈ కంపెనీని తెలంగాణాకు ఆహ్వానించారు.

మొబైల్ ఇంటర్నెట్ బిజినెస్ అసోసియేషన్‌తో మంత్రి ప్రతినిధి బృందం సమావేశం అయింది. మొయిబా సిఈఓ చోయిన్ డాంగ్ జిన్‌తో సమావేశంలో సంస్థ ప్రతినిధులను ఫిబ్రవరిలో తెలంగాణాలో జరగనున్న ప్రపంచ ఐటి కాంగ్రెస్‌కు ఆహ్వానించారు. 500లకు పైగా కంపెనీలు సభ్యులున్న ఈ సంస్థ తెలంగాణ ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. కొరియా మొబైల్ ఇంటర్నెట్ బిజినెస్ అసోసియేషన్ తెలంగాణ ప్రభుత్వంతో కలిసి ఇంటర్నెట్ ఆఫ థింగ్స్, వర్చువల్ రియాలిటీ, ఎలక్ట్రానిక్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ వంటి అంశాల్లో కలిసి పనిచేయనున్నాయి. టెక్స్‌టైల్ పరిశ్రమల వర్గాలతో సమావేశం అయ్యారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చ ఏస్తున్న కాకతీయ మెగా ≫2

వచ్చే నెలలోనే 'పంచాయతి'



ఆ బిల్లు కోసం ఫిబ్రవరి మొదటి వారంలో అసెంబ్లీ

జిల్లా కలెక్టర్ల సమావేశంలో సిఎం కెసిఆర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 16: మార్చి 12 నుంచి బడ్జెట్ సమావేశాలు నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇదే సమయంలో ఫిబ్రవరి నెలలోనే పంచాయతీ ఎని ్నకల నిర్వహణ అవకాశాలను పరిశీలిస్తుంది. ఇదే ఫిబ్రవరి మొదటివారంలో పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును ఆమోదించేందుకు ప్రత్యేక అసెంబ్లీ సమావేశం నిర్వహించే విషయం కూడా నిర్ణయం తీసుకుంది.మంగళవారం ప్రగతి భవన్‌లో జరిగిన కలెక్టర్ల విస్తృత సమావేశంలో టిఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మార్చ్11న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే పట్టాదారు పుస్తకాల పంపిణీ కార్యక్రమం, పంచాయతీ రాజ్ చట్టంలో చేస్తున్న మార్పులు, చేర్పులు, పంచాయతీ ఎన్నికల నిర్వహణపై కలెక్టర్ల భేటీలో వివరంగా మాట్లాడారు. ఆయన మాటల్లోనే. 'పంచాయతీ ఎన్నికలు తప్పకుండా నిర్వహించాలి. గ్రామ పంచాయితీల ఏర్పాటుకు పంచాయితీ జిల్లా అధికారులు పంపిన ప్రతిపాదనలకు అనుగుణంగా భౌగోళిక హద్దులు ఏర్పాటు చేయాలి. రాజ్యాంగం అదే చెబుతున్నది.న్యాయ స్థానాల లిటిగేషన్‌కు తావు ఇవ్వకుండా గ్రామ పంచాయతీలు ఏర్పాటు కావాలి. దీని శాసన ప్రక్రియ ద్వారా చేయబోతున్నాం. ఇప్పుడు 8684 గ్రామ పంచాయతీలున్నాయి. మరో నాలుగువేలు ఏర్పాటు కావచ్చు' అని పేర్కొన్నారు. 'మనం చాలా విషయాల్లో విజయం సాధించాం కానీ గ్రామాలను పరిశుభ్రంగా వుంచుకోలేకపోయాం.దీని మీద ఎన్నో విమర్శలు కూడా వచ్చాయి. ఇది అవసరమా? 'పని చేసే పంచాయితీరాజ్' వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. దీని కోసం ఎన్నో రకాల చర్చలు జరిపాం. ఇంకా ≫2



కొలిక్కిరాని రగడ

'ఆ నలుగురి'తో అసంపూర్తిగానే ముగిసిన సిజె చర్చలు

నేడు మరోసారి జస్టిస్ దీపక్ మిశ్రా భేటీ

న్యూఢిల్లీ, జనవరి 16: సుప్రీం ప్రధానన్యాయమూర్తి అసమ్మతిన్యాయమూర్తుల మధ్య నెలకొన్న అభిప్రాయబేధాలను ఓ కొలిక్కి తెచ్చేందుకు సిజెఐ నలుగురు న్యాయమూర్తులతో భేటీ అయ్యారు.



గత వారంనుంచి నలుగురు న్యాయమూర్తులు,చీఫ్‌జస్టిస్ మధ్య రగులుతున్న ఈ వివాదాన్ని ఓ కొలి క్కితెచ్చేందుకు బార్‌కౌన్సిల్, సుప్రీం బార్ అసోసియేషన్లు ప్రభుత్వపరంగా అటార్ని జరల్ కెకె వేణుగోపాల్ తదితరులు తమవంతుగా కృషిచేస్తున్న సంగతి తలిసిందే. గత వారంలోనే సిజెఐ దీపక్‌మిశ్రాను బహిరంగంగానే మీడియా సమావేశం నిర్వహించి నలుగురు న్యాయమూర్తులు ≫2

మళ్లీ భగ్గుమన్న పెట్రోలు ధరలు..?



దేశ చరిత్రలో గరిష్ట ధరలు నమోదు

రాష్ట్రాలు పన్నులు తగ్గిస్తేనే దిగివచ్చే అవకాశం

హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త : పెట్రో ధరలు భగ్గుమంటున్నాయి. మంగళవారం పెట్రోల్, డీజిల్ రేట్లు ఆల్‌టైం రికార్డు సృష్టించాయి. దేశ చరిత్రలోనే గరిష్టస్థాయికి చేరుకున్నాయి. ఇక ముందు పెట్రో ధరలు రికార్డుల మీద రికార్డులు సృష్టించబోతున్నాయి. తెలుగురాష్ట్రాల్లో ధరలు గరిష్టస్థాయికి చేరుకున్నాయి. మునుముందు మరింత పెరిగేలా ఉన్నాయి. ఇప్పటికే సామాన్యుల నడ్డివిరిచేలా ధరలు గరిష్టస్థాయికి చేరుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో పెరుగుతున్న ముడి చమురు ధరల పెరుగుదలే ఇందుకు కరణం. ఇప్పట్లోగా ముడి చమురు ధరలు దిగివచ్చే పరిస్థితులు కూడా కానరావడం లేదంటున్నారు. ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పెట్రోల్, డీజిల్ ధరలు మరింత పెరిగే అవాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆకాశాన్నంటుతున్న చమురు ధరలు కేంద్రంలో మోడి ప్రభుత్వానికి ప్రతికూలంగా మారే పరిస్థితులున్నాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. 2019లో జరిగే సాధారణ ఎన్నికలకు సిద్దమవుతున్న మోడి ప్రభుత్వానికి పెట్రో ధరల పెరుగుదల ప్రతికూల ప్రభావం చూపిస్తుందంటున్నారు. లోకసభతో పాటు పలు రాష్ట్రాలకు ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల శాసన సభలకు కూడా 2019లో ఎన్నికలు కరుగున్నాయి. పెట్రో ధరలు మరింత పెరిగితే అధికార పార్టీల పై ప్రభావం పడుతుందని భావిస్తున్నారు. ధరలను నింత్రించాలంటే కేంద్ర ప్రభుత్వం పెట్రోల్‌పై విధించే సుంకాన్ని, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే వ్యాట్‌ను తగ్గించుకోవడం మినహా మరో మార్గం కనిపిచండం లేదు.

బాలికల విద్యకు పెద్దపీట



ఫిబ్రవరి చివరి నాటికి బాలికల విద్యాభివృద్ధిపై తుది నివేదిక

ప్రాథమిక, ఉన్నత విద్యావిభాగానికి ఆధార్ అనుసంధానం

ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి

హైదరాబాద్, జనవరి 16 ప్రభాతవార్త: విద్యా ప్రమాణాల పెంపు, బాలికల విద్యాభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచేస్తున్న కృషిని కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ప్రకాశ్ జవడేకర్ అభినందించారని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి తెలిపారు. కేంద్ర మానవ వనరుల శాఖ ఆధ్వర్యంలో ఢిల్లీలోని విజ్ఞాన భవన్‌లో రెండు రోజుల పాటు సాగిన 65వ సెంట్రల్ అడ్వయిజరీ బోర్డు ఆఫ్ ఎడ్యుకేషన్ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం తరుపున ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా బాలికల విద్య, విద్యాప్రమాణాల పెంపుకు సంబంధించి పలు కీలకమైన సలహాలు, సూచనలను సమావేశంలో ఉప ముఖ్యమంత్రి కడియం వివరించారు. రెండు రోజుల సదస్సులో భాగంగా విద్యా అభివృద్ధికి సంబంధించి ఏర్పాటు చేసిన సబ్ కమిటీ తన ప్రజెంటేషన్‌లను అందించాయి. స్టేటస్ ఆఫ్ గర్ల్స్ ఎడ్యుకేషన్ ఇన్ భారత్ కమిటీ చైర్మన్‌గా ఉన్న ఉప ముఖ్యమంత్రి నివేదికను సమర్పించారు. మంగళవారం ఢిల్లీ తెలంగాణ భవన్‌లోని గురజాడ సమావేశ మందిరంలో ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి మీట్ ది ప్రెస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వివరాలను అందించారు. 65వ సెంట్రల్ అడ్వయిజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్, తెలంగాణ రాష్ట్రంలో విద్యా అభివృద్ధికి కేంద్ర మంత్రి ఇచ్చిన విజ్ఞప్తులను వివరించారు. స్టేటస్ ఆఫ్ గర్ల్స్ ఎడ్యుకేషన్ ఇన్ భారత్ సబ్ కమిటీ చైర్మన్‌గా 65వ సెంట్రల్ అడ్వయిజరీ బోర్డు ఆఫ్ ఎడ్యుకేషన్ సదస్సులో కేంద్ర మానవ వనరుల మంత్రి ప్రకాశ్ జయదేకర్‌కు నివేదిక ఇచ్చినట్లు తెలిపారు. సబ్ కమిటీలో భాగంగా వివిధ రాష్ట్రాలు బాలికల విద్యాభివృద్ధికి అమలు చేస్తున్న పలు పథకాలు, బాలికలు డ్రాపవుట్లకు గల కారణాలను నివేదికలో పొందుపరిచామని ఉపముఖ్యమంత్రి వివరించారు. ఫిబ్రవరి చివరి నాటికి బాలికల విద్యాభివృద్ధికి సంబంధించి తుది నివేదికను అందజేస్తామని సబ్ కమిటీ చైర్మన్ తెలిపారు. విద్యా ప్రమాణాల పెంపు, బాలికల విద్యాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పథకాలను కేంద్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రి అభినందించాన్నారు. తెలంగాణ ఏర్పడే నాటికి 296 గురుకుల పాఠశాలలు ఉండేవని ఆ సంఖ్యను 470కి పెంచి బాలికల విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇదే దశలో రాష్ట్రంలో కొత్తగా 53 రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలు కూడా ప్రారంబించి సత్ఫలితాలు సాధిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక, ఉన్నత విద్యావిభాగానికి ఆధార్‌ను అనుసంధానించడం వల్ల బోగస్ ఎన్‌రోల్‌మెంట్ నివారించగలిగామన్నారు. బయోమెట్రిల్ హాజరు విధానాన్ని ప్రవేశపెట్టడం హాజరు శాతం పెరిగిందన్నారు.



70-80 ఉత్పత్తులులపై జిఎస్‌టి తగ్గింపు!

రేపు జిఎస్‌టి మండలి కీలకసమావేశం

న్యూఢిల్లీ, జనవరి 16: జిఎస్‌టి మండలి నిర్వహించనున్న సమావేశంలో 70-80 ఉత్పత్తులు, సేవలపై ధరలను అంటే పన్నురేట్లను తగ్గించే అవకాశం ≫2

వచ్చే నెలలోనే 'పంచాయతి'

≫ జరుపుతున్నాం. ప్రత్యక్ష ఎన్నిక? పరోక్ష ఎన్నిక? కూడా చర్చిస్తున్నాం. సర్పంచ్‌ను పనిచేసే సర్పంచ్‌గా ఎలా చేయగలగాలి? ఒకప్పుడు జిల్లా కలెక్టరుకు ఎన్నో అధికారాలు వుండేవి పంచాయతీల మీద. ఇప్పుడు నియంత్రణ లేకుండా పోయింది. ఈ నిస్సహాయ స్థితి నుంచి బయట పడాలి. పంచాయతీరాజ్ ఎంతో గొప్పగా రూపొందించబడిన మహోత్తరమైన ఉద్యమం.అది ఇప్పుడు అంతరించి పోయింది. ఏ గ్రామానికి పోయినా పెంటకుప్పలుగా ఉంటున్నది. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీకి ఏమేమీ పనులు అప్పచెప్పాలో ఆలోచన చేయాలి. ఈ సందర్భంగా మున్సిపల్ చట్టానికి కూడా సవరణలు చేద్దామన్న ఆలోచన చేస్తున్నాం' అని స్పష్టం చేశారు. పంచాయితీరాజ్ విషయంలో మరింత వివరంగా సిఎం మాట్లాడారు.జనవరి 25 కల్లా జిల్లాల నుంచి కొత్తగా ఏర్పాటు చేయ బోయే గ్రామ పంచాయితీల భౌగోళిక సరిహద్దులు(పరిధి) నిర్ణయించి ప్రభుత్వానికి కలెక్టర్లు వివరాలు పంపాలి. కొత్త పంచా యితీల ఏర్పాటుకు కనీస జనాభా 500 ఉండాలి. విడిపోతున్న గ్రామ పంచాయితీకి కొత్తగా ఏర్పాటు కాబోయే పంచాయి తీకి మధ్య కనీసం ఒకటిన్నర కిలోమీటరు నుంచి రెండు కిలోమీటర్ల దూరం ఉండాలి. -గ్రామాలు బాగుపడటానికి పంచా యితీ వ్యవస్థ ఎలా ఉండాలో అనే దాని మీద కలెక్టర్లు వాళ్ల సూచనలు, సలహాలు పంచాయితీరాజ్ కార్యదర్శికి పంపాలి. సర్పంచ్‌ల నుంచి పని రాబట్టుకోవటానికి ఏం చేయాలనే విషయంపై జిల్లా పంచాయితీ అధికారులు సూచనలు ఇవ్వాలి. అలాగే పంచాయితీలను సరిగ్గా పనిచేయించి సత్ఫలితాలను సాధించటానికి ఏం చేయాలనే విషయమై సూచనలు, సలహాలు ఇవ్వాలి. పై సూచనలు,సలహాల ఆధారంగా కొత్త పంచాయితీరాజ్ చట్టం ముసాయిదా బిల్లును ఫిబ్రవరి మొదటి వారంలో శాసనసభలో ప్రవేశపెట్టటం జరుగుతుంది. -రాబోయే ఎన్నికల్లో ఎన్నికైన సర్పంచులకు వారు పదవీ బాధ్యతలు చేపట్టే లోపల శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలి.-గ్రామ పంచాయితీ స్థాయిలో సక్రమంగా పనిజరగకపోతే గ్రామం అభివృద్ధి సరిగ్గా ఉండదు'అని చెప్పారు. 'రాష్ట్ర స్థాయి ఆర్థిక కమిషన్‌ను ఏర్పాటు చేశాం. రాష్ట్ర బడ్జెట్‌లో రూ.2000 కోట్ల నిధులు కేటాయిస్తాం. ఫిబ్రవరి నెలలో ఎన్నికలు నిర్వహించే అవకాశం పరిశీలిస్తున్నాం.ఎన్నికల విధివిధానాలను శాసనసభలో ప్రవేశపెట్టనున్న బిల్లులో పొందుపరుస్తాం. 12మార్చి నుంచి శాసన సభ బడ్జెట్ సమావేశాలు నిర వ్రహిస్తాం. చిన్న గ్రామ పంచాయితీకి (500 వరకు జనాభా) రూ.5లక్షలు, తర్వాత స్థాయి పంచాయితీకి రూ.10 లక్షలు అలా స్థాయిని బట్టి రూ.15లక్షలు, రూ.20లక్షలు, రూ.25లక్షలు ప్రభుత్వం సమకూరుస్తుంది. వందశాతం పన్నుల వసూలు చేయిస్తుంది. జాతీయ స్థాయి ఆర్థిక సంఘం నిధులు ఉపయోగించుకుంటాం. నరేగా నిధులతో గ్రామాల్లో ఆస్తులను సమకూర్చుకుంటాం.గ్రామానికి ఇలా ఇంతపెద్దమొత్తంలో నిధులు సమకూర్చుకుంటాం. గ్రామానికి ఇలా ఇంత పెద్ద మొత్తంలో నిధులు సమకూర్చుకుంటాం. దీనికి తోడు ఎమ్మెల్యే,ఎంపీ,నిధులు కూడా గ్రామాభివృద్ధికి ఉపయోగించుకుంటాం. మనం పట్టుబడితే పరిశుభ్ర,అభివృద్ధికరమైన గ్రామీణ తెలంగాణను సాధించుకోగలం'అని పేర్కొన్నారు. ప్రగతి భవన్‌లో జరిగిన కలెక్టర్ల సమావేశంలో డిప్యూటీ సిఎం మహమూద్ అలీ, మంత్రులు ఈటెల రాజేందర్, జూపల్లి కృష్ణారావు, నాయినినర్సింహారెడ్డి, జోగు రామన్న, తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీష్‌రెడ్డి,ఇంద్రకరణ్‌రెడ్డి, పద్మారావు, డిప్యూటీస్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, సిఎస్ ఎస్‌పి సింగ్, జిల్లాల కలెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
Draw No:136 DrawDate on:16/01/18

SINGAM SERIES
1st Prize Rs.50,000/- 577946
2nd Prize Rs.7,000/- 94028
3rd Prize Rs.3,500/-
08257 29510 40475 46511 56398
58473 60646 63595 83818 86909
4th Prize Rs.200/-
0099 0906 1860 2147 4031 4845 5828
6018 7333 9202
5th Prize Rs.100/-
0503 0736 1362 2224 2293 2804 3063
9080 9270 9324
6th Prize Rs.50/-
0214 1963 3172 4670 5748 7378 8660
0216 2020 3307 4677 5904 7443 8766
0294 2040 3486 4723 6068 7603 9059
0295 2228 3498 4803 6193 7727 9090
0333 2239 3576 4860 6241 7751 9305
0483 2252 3812 4867 6275 7759 9391
0686 2643 3832 4935 6320 7843 9487
0967 2660 3858 5016 6341 7962 9542
1248 2703 3872 5080 6556 8045 9625
1267 2773 3900 5123 6908 8268 9964
1314 2836 4032 5141 6991 8278
1553 2911 4104 5255 7044 8317
1798 3040 4223 5258 7101 8324
1841 3100 4254 5706 7120 8577
1961 3127 4383 5738 7144 8614

KUIL SERIES
1st Prize Rs.50,000/- 992337
2nd Prize Rs.7,000/- 24753
3rd Prize Rs.3,500/-
08574 10674 37552 50402 64020
65557 67363 77512 82504 94284
4th Prize Rs.200/-
2177 3236 3966 4276 5014 6428 6708
7171 9464 9651
5th Prize Rs.100/-
2621 2628 4167 4550 5585 5628 6509
8318 8818 9785
6th Prize Rs.50/-
0046 1401 2650 3930 5885 7766 8938
0109 1409 2727 3986 6220 7768 9037
0187 1526 2878 4024 6360 8177 9049
0624 1596 2881 4174 6368 8190 9050
0705 1606 2897 4229 6371 8211 9125
0749 1607 2920 4240 6540 8239 9177
0879 1843 3009 4347 6549 8335 9365
0934 2110 3031 4438 6701 8401 9540
1009 2149 3123 4884 6803 8539 9657
1081 2180 3178 5005 6878 8673 9924
1128 2294 3238 5129 7025 8791
1185 2373 3263 5194 7072 8809
1350 2461 3427 5195 7289 8889
1354 2485 3824 5334 7534 8896
1391 2593 3833 5543 7711 8929

ROSA DEER SUPER TUESDAY
Draw No:136 DrawDate on:16/01/18

ROSA SERIES
1st Prize Rs.50,000/- 826854
2nd Prize Rs.7,000/- 76666
3rd Prize Rs.3,500/-
05248 10941 19131 43760 66159
70702 74113 79497 95471 97170
4th Prize Rs.200/-
0173 0853 3368 3493 6917 7397 7528
7957 7984 9417
5th Prize Rs.100/-
0639 1099 3165 3485 4618 5574 6529
8436 8647 9660
6th Prize Rs.50/-
0059 0978 2596 4253 5619 7035 8876
0125 1187 2649 4402 5728 7643 8966
0149 1398 2693 4512 5857 7696 9034
0280 1577 2955 4534 5928 7717 9159
0298 1595 3003 4561 6074 7750 9245
0334 1620 3217 4692 6217 7806 9355
0465 1720 3284 4752 6258 7828 9506
0526 1803 3396 4770 6401 7933 9533
0531 1818 3444 4798 6490 8182 9683
0562 1828 3513 4868 6504 8242 9821
0623 1969 3514 5030 6530 8246
0632 2084 3571 5093 6606 8247
0675 2251 3735 5234 6611 8444
0825 2263 3820 5303 6766 8627
0842 2424 4021 5474 6936 8630

DEER SERIES
1st Prize Rs.50,000/- 598597
2nd Prize Rs.7,000/- 96424
3rd Prize Rs.3,500/-
02609 31732 33700 40504 53412
56092 65627 70014 78213 79670
4th Prize Rs.200/-
1918 2697 3219 3334 4016 5454 7816
8841 9241 9367
5th Prize Rs.100/-
0202 0279 2386 2718 3961 5021 5626
6094 7911 9146
6th Prize Rs.50/-
0027 0905 2241 3790 5546 7080 9156
0067 0922 2341 3870 5808 7085 9301
0068 1004 2439 3944 5852 7530 9421
0077 1049 2456 4007 5901 7533 9552
0094 1212 2503 4319 5974 7601 9554
0189 1323 2548 4518 6172 7846 9627
0215 1461 2581 4616 6198 7888 9650
0231 1466 2587 4950 6310 7966 9675
0273 1600 2680 4974 6349 8524 9786
0470 1729 2721 5101 6429 8760 9843
0474 1966 2744 5317 6555 8797
0607 2049 2835 5323 6618 8867
0752 2140 2861 5438 6685 8945
0823 2157 3171 5496 7029 9061
0875 2167 3761 5522 7073 9117

THANGAM NALLANERAM CHANCE TUESDAY
Draw No:136 DrawDate on:16/01/18

THANGAM SERIES
1st Prize Rs.50,000/- 178499
2nd Prize Rs.7,000/- 79315
3rd Prize Rs.3,500/-
00288 08593 12543 25726 33047
36525 39442 57480 74938 77324
4th Prize Rs.200/-
0229 0546 0893 2490 3691 3739 4415
5719 6086 8699
5th Prize Rs.100/-
0935 2948 3557 4731 5335 5415 5830
7683 8299 8459
6th Prize Rs.50/-
0047 1263 2723 4511 5758 7562 8764
0104 1313 2918 4611 5842 7681 8962
0164 1434 2968 4612 6253 7920 8969
0336 1531 3043 4767 6483 7960 9079
0410 1645 3070 4772 6945 7980 9189
0497 1719 3104 4805 6998 8019 9663
0761 1934 3115 4945 7008 8058 9809
0789 1936 3358 4948 7036 8132 9859
0841 2068 3550 4956 7038 8183 9897
0880 2178 3792 5217 7043 8250 9917
0947 2298 3946 5263 7187 8258
1012 2362 4130 5281 7237 8349
1013 2426 4327 5332 7371 8418
1068 2444 4334 5486 7441 8480
1203 2708 4485 5531 7479 8657

NALLANERAM SERIES
1st prize Rs.10,000/- N 136981
2nd Prize Rs.7,000/- 81670
3rd Prize Rs.3,500/-
16244 29341 31633 49409 61771
62616 70175 72673 73938 88670
4th Prize Rs.200/-
0801 0911 1856 3437 3817 5012 5754
7691 7792 9013
5th Prize Rs.100/-
0824 0896 2625 3199 4204 6475 6905
7598 7949 8234
6th Prize Rs.50/-
0010 2083 4188 5956 7017 8406 9167
0185 2223 4371 6055 7147 8451 9335
0398 2313 4434 6106 7155 8498 9440
0485 2731 4509 6369 7432 8522 9584
0714 2738 4679 6411 7466 8541 9614
0778 2807 5065 6427 7509 8599 9643
0787 2972 5398 6455 7588 8897 9767
0795 3071 5401 6545 7851 8908 9812
0995 3209 5405 6631 7935 8921 9866
1024 3320 5413 6722 7969 8960 9982
1272 3630 5673 6765 7981 8973
1379 3631 5676 6821 8015 9018
1457 3922 5805 6921 8216 9052
1675 3978 5815 6940 8384 9115
2016 4009 5874 6954 8404 9152

KUMARAN VISHNU MOON TUESDAY
Draw No:136 DrawDate on:16/01/18

KUMARAN SERIES
1st prize Rs.10,000/- K 677599
2nd Prize Rs.7,000/- 21433
3rd Prize Rs.3,500/-
04408 23437 29798 31708 41649
44947 45065 55993 68935 81654
4th Prize Rs.200/-
1775 3401 4391 5205 6011 6828 7148
7168 8362 8540
5th Prize Rs.100/-
0522 0765 0987 4658 7061 7275 8389
8390 9443 9570
6th Prize Rs.50/-
0041 1696 3007 4350 5887 7493 8545
0084 2048 3025 4390 5891 7624 8613
0143 2058 3075 4576 5933 7682 9067
0146 2095 3417 4652 6073 7685 9109
0253 2160 3603 4667 6124 7812 9222
0255 2211 3778 5218 6129 7819 9354
0360 2436 3899 5346 6164 7827 9556
0706 2629 3916 5504 6185 8008 9609
0805 2656 3990 5541 6298 8055 9724
0942 2670 4039 5609 6594 8171 9833
1042 2704 4118 5652 6630 8238
1262 2752 4127 5692 7031 8288
1592 2756 4194 5753 7150 8370
1650 2921 4256 5757 7228 8414
1677 2976 4296 5844 7299 8537

VISHNU SERIES
1st prize Rs.10,000/- V 795566
2nd Prize Rs.7,000/- 69799
3rd Prize Rs.3,500/-
16293 21410 26914 41328 50292
51101 57234 67895 75078 99187
4th Prize Rs.200/-
1137 1703 2579 3137 3763 3885 4126
6593 9573 9755
5th Prize Rs.100/-
1480 3532 4784 5340 5383 5664 6846
8712 9805 9862
6th Prize Rs.50/-
0033 1734 3176 4447 5829 7446 8893
0205 1751 3226 4468 5919 7447 8916
0228 1881 3230 4686 5934 7803 9027
0381 1904 3253 4738 6023 7845 9116
0494 1958 3405 4771 6271 7866 9200
0697 2212 3473 4928 6406 7877 9522
0764 2383 3510 5035 6481 7968 9624
0844 2387 3647 5076 6658 8103 9645
1006 2478 3650 5378 7075 8136 9758
1096 2525 3714 5402 7081 8151 9900
1126 2624 3738 5488 7088 8331
1209 2732 4072 5564 7102 8333
1295 2737 4084 5569 7192 8755
1307 2859 4105 5631 7205 8853
1550 3034 4362 5823 7367 8854

SINGAM KUIL YELLOW MONDAY
Draw No:136 DrawDate on:15/01/18

SINGAM SERIES
1st Prize Rs.50,000/- 772194
2nd Prize Rs.7,000/- 90684
3rd Prize Rs.3,500/-
10600 11837 22916 28695 30156
41454 42956 51708 86137 88044
4th Prize Rs.200/-
1220 3414 4294 4901 6671 6687 7403
7439 8696 9771
5th Prize Rs.100/-
1641 2719 2779 3658 5789 6642 7889
8167 8598 9236
6th Prize Rs.50/-
0005 1659 2856 4435 5647 6592 8123
0162 1800 3062 4462 5671 6654 8373
0281 1883 3408 4508 5825 6666 8407
0310 1905 3512 4592 5972 6749 8913
0343 2102 3560 4613 6033 6775 8919
0468 2196 3635 4642 6037 7060 9053
0484 2228 3697 4727 6095 7116 9132
0836 2472 3728 4732 6122 7312 9341
0851 2497 3742 4888 6184 7385 9430
0895 2567 4014 4910 6225 7389 9968
1020 2638 4175 5137 6304 7406
1124 2639 4293 5249 6311 7459
1331 2690 4300 5347 6339 7808
1360 2755 4312 5353 6410 8119
1450 2851 4340 5582 6528 8122

KUIL SERIES
1st Prize Rs.50,000/- 658516
2nd Prize Rs.7,000/- 33367
3rd Prize Rs.3,500/-
16476 38877 56444 57767 60442
68515 76029 90860 92129 99837
4th Prize Rs.200/-
1535 1736 1860 2748 4209 5369 5419
6664 7313 9851
5th Prize Rs.100/-
0119 1086 3440 3810 5032 5212 6281
7089 7278 8110
6th Prize Rs.50/-
0002 1506 2886 4157 5444 7467 9172
0116 1530 3004 4184 5485 7482 9216
0134 1767 3139 4221 5547 7485 9258
0291 1915 3222 4691 5559 7575 9330
0317 1926 3242 4694 5648 7576 9346
0385 1973 3245 4697 5703 7755 9368
0426 1985 3277 4748 5879 7987 9444
0603 2115 3428 4790 6228 8000 9832
0708 2161 3592 4801 6280 8082 9862
0716 2163 3645 4865 6385 8383 9893
0901 2327 3669 5051 6532 8448
1046 2332 3677 5087 6570 8816
1126 2505 3746 5090 6963 8958
1342 2518 3907 5199 7069 9076
1436 2722 4120 5225 7114 9099

ROSA DEER ROYAL MONDAY
Draw No:136 DrawDate on:15/01/18

ROSA SERIES
1st Prize Rs.50,000/- 644726
2nd Prize Rs.7,000/- 98587
3rd Prize Rs.3,500/-
14022 23432 29561 39083 40681
49673 54537 75576 89228 93170
4th Prize Rs.200/-
0522 4042 4476 4491 5043 6123 6232
6634 8038 9362
5th Prize Rs.100/-
0569 0885 1253 1567 2164 2435 3617
4145 6507 6796
6th Prize Rs.50/-
0074 1614 2844 5322 6473 7866 9007
0384 1707 2858 5509 6494 7886 9115
0505 1747 2982 5554 6853 7945 9364
0530 2004 3241 5646 6899 8099 9472
0687 2070 3548 5677 7190 8100 9582
0814 2253 3711 5991 7202 8214 9613
0830 2276 3782 5999 7383 8286 9696
0954 2304 4289 6049 7430 8297 9930
0971 2320 4496 6052 7515 8364 9955
1069 2353 4792 6062 7543 8392 9970
1118 2380 4921 6153 7548 8522
1244 2589 5203 6239 7565 8618
1318 2648 5236 6262 7586 8804
1384 2657 5247 6326 7617 8844
1386 2734 5253 6470 7679 8846

DEER SERIES
1st Prize Rs.50,000/- 154644
2nd Prize Rs.7,000/- 16950
3rd Prize Rs.3,500/-
09147 12114 20272 23273 26697
48503 62961 69145 82041 99048
4th Prize Rs.200/-
0347 2702 4299 6838 7121 7593 7883
8265 8939 9562
5th Prize Rs.100/-
0135 2386 3651 3710 4517 6780 6799
7309 7566 8654
6th Prize Rs.50/-
0052 1277 2688 4516 6433 7991 9213
0245 1344 3227 4637 6458 8134 9293
0404 1496 3372 4646 6534 8208 9299
0407 1534 3489 4836 6705 8210 9429
0507 1587 3495 4969 6727 8230 9581
0591 1633 3639 5463 6999 8328 9594
0647 1649 3675 5468 7272 8411 9611
0768 1962 3908 5515 7316 8454 9619
0920 2062 4023 5534 7373 8485 9773
0946 2351 4054 5560 7435 8726 9839
1061 2391 4176 5567 7486 8882
1119 2442 4195 5605 7487 8888
1203 2511 4238 5620 7532 8964
1217 2524 4388 5681 7628 9069
1239 2671 4406 6077 7762 9070

THANGAM NALLANERAM LUCK MONDAY
Draw No:136 DrawDate on:15/01/18

THANGAM SERIES
1st Prize Rs.50,000/- 672603
2nd Prize Rs.7,000/- 36812
3rd Prize Rs.3,500/-
04850 08944 10514 18700 73767
80869 83609 89163 90951 93098
4th Prize Rs.200/-
0383 0661 1590 1916 2762 3314 3874
4109 8137 8200
5th Prize Rs.100/-
0402 1167 1230 4152 4535 4849 5542
7174 9124 9310
6th Prize Rs.50/-
0058 1704 2998 4700 5709 6776 9002
0121 1836 3016 4756 5720 6895 9021
0303 1948 3023 4764 5868 7015 9169
0340 2024 3095 4824 5911 7134 9225
0478 2189 3141 4999 5966 7169 9461
0642 2321 3166 5011 6142 7261 9732
0941 2400 3225 5019 6188 7612 9749
0972 2425 3257 5037 6434 7632 9776
1029 2536 3397 5108 6459 7840 9954
1039 2609 3601 5156 6492 7995 9990
1120 2694 4046 5272 6566 8224
1317 2720 4189 5339 6648 8337
1319 2798 4355 5480 6658 8612
1327 2914 4472 5517 6667 8633
1555 2942 4529 5665 6681 8918

NALLANERAM SERIES
1st prize Rs.10,000/- N 497112
2nd Prize Rs.7,000/- 57230
3rd Prize Rs.3,500/-
04670 07823 24158 37774 39128
53797 70507 84928 94848 96392
4th Prize Rs.200/-
0329 1047 3681 3785 3813 5548 7601
8020 8758 9699
5th Prize Rs.100/-
1256 1289 2159 3395 4947 5421 5689
8267 9113 9229
6th Prize Rs.50/-
0051 1527 2705 4329 6128 7729 9181
0140 1546 2714 4357 6163 7744 9185
0232 1636 3297 4464 6171 7854 9235
0234 1761 3323 4562 6447 7941 9243
0357 1911 3373 4629 6653 8023 9392
0409 2064 3407 4699 6752 8068 9547
0858 2178 3656 4785 6859 8163 9666
0874 2204 3884 5075 7081 8203 9726
0966 2235 3921 5160 7267 8282 9778
1002 2240 4004 5221 7324 8292 9806
1031 2282 4030 5362 7371 8527
1041 2409 4178 5663 7422 8826
1169 2554 4275 5793 7488 9015
1472 2591 4309 5811 7675 9089
1486 2623 4321 5902 7722 9121

KUMARAN VISHNU SUN MONDAY
Draw No:136 DrawDate on:15/01/18

KUMARAN SERIES
1st prize Rs.10,000/- K 718815
2nd Prize Rs.7,000/- 00798
3rd Prize Rs.3,500/-
01211 05374 15425 20719 25246
33506 51943 78807 88491 95632
4th Prize Rs.200/-
0721 2066 2563 2904 3011 3668 4008
7937 8042 9980
5th Prize Rs.100/-
1750 2248 2486 3036 5454 5656 6620
7394 9171 9844
6th Prize Rs.50/-
0013 1774 2999 4938 6181 7499 9066
0017 1892 3224 4985 6425 7647 9297
0287 2002 3321 5009 6437 7859 9314
0292 2148 3325 5129 6469 8072 9356
0313 2162 3422 5301 6512 8217 9359
0359 2221 3460 5321 6856 8360 9608
0486 2229 3480 5379 6923 8398 9653
0796 2303 4040 5418 7051 8551 9703
0826 2488 4057 5499 7133 8580 9817
0852 2494 4278 5581 7226 8628 9986
0898 2553 4287 5832 7286 8679
1299 2560 4298 5874 7345 8749
1335 2753 4681 5916 7376 8869
1348 2824 4729 6064 7386 8903
1498 2832 4811 6090 7463 9003

VISHNU SERIES
1st prize Rs.10,000/- V 931266
2nd Prize Rs.7,000/- 03970
3rd Prize Rs.3,500/-
08618 10975 14728 17802 23067
29368 49790 76043 83035 89569
4th Prize Rs.200/-
0034 0592 1735 1823 4575 4981 6301
7737 8611 9162
5th Prize Rs.100/-
0044 1476 1755 2513 3288 5336 7295
8782 9864 9985
6th Prize Rs.50/-
0032 1198 2874 3979 6061 7440 8961
0225 1254 2970 4239 6066 7513 9105
0275 1332 3007 4281 6076 7525 9164
0352 1418 3042 4574 6127 7711 9313
0473 1562 3116 4687 6133 7734 9337
0488 1716 3203 4869 6317 7820 9338
0599 1724 3351 5006 6587 7970 9373
0613 1786 3382 5267 6613 7993 9764
0645 1801 3409 5307 6618 8161 9784
0659 1877 3523 5400 6725 8215 9912
0804 2186 3573 5423 6916 8279
0808 2198 3642 5717 7002 8303
0904 2314 3670 5861 7172 8343
0950 2350 3877 5907 7181 8401
0959 2747 3949 6036 7350 8767

మార్చి 11నే పంపిణి

≫ రికార్డుల నిర్వహణలో మార్చి 12 నుంచి విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయి. ఇంతవరకు ఈ దిశగా జరిగిన దంతా స్థిరపడాలి. ప్రత్యేకంగా రిజిస్ట్రేషన్ శాఖ ఉండాల్సిన అవసరం లేదు. మొత్తం రాష్ట్రంలో రోజువారిగా జరిగే రిజిస్ట్రేషన్లు రెండున్నర వేల నుంచి నాలుగు వేల వరకు ఉంటాయి. ఇందులో 60శాతం పట్టణ ప్రాంతాల్లో,40శాతం గ్రామీణ ప్రాంతాల్లో ఉంటాయి. ఇక ముందు ఇప్పుడున్న 141సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు అదనంగా 443 మండల కార్యా లయాలు కూడా రిజిస్ట్రేషన్ వ్యవహారాలు చూస్తుంటాయి. మొత్తం 584మండలాల్లో రిజిస్ట్రేషన్ కార్యాలయాలుంటాయి.రిజిస్ట్రేసన్ తర్వాత



మంగళవారం ప్రగతిభవన్‌లో సిఎం కెసిఆర్ నిర్వహించిన సమావేశానికి హాజరైన కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు

మ్యుటేషన్‌కు నెలల కొద్దీ సమయం పట్టాల్సిన అవసరం ఇక ముందు ఉండదు. 'కోర్ బ్యాంకింగ్ నెట్ వర్క్' విధా నాన్ని ప్రవేశపెడుతున్నాం.కొనుగోలుదారు అమ్మకందారు పాస్ పుస్తకాల్లో తక్షణమే ఎంట్రీలు, మార్పులు, చేర్పులు జరుగుతాయి.దీని కోసం ఎక్కువ సామర్థ్యం కల కంప్యూటర్లు, సర్వర్లు ఏర్పాటు చేస్తున్నాం. ఇద్దరికీ పాస్ బుక్కులు కొరియర్ ద్వారా ఇంటికే పంపుతాం.'ధరణి' వెబ్‌సైట్‌లో వెంటనే అప్‌డేట్ అవుతుంది' అని స్పష్టం చేశారు.

'ధరణి వెబ్‌సైట్‌ను ప్రపంచంలో ఏ మూల నుండైనా చూడవచ్చు. భూరికార్డుల ప్రక్షాళన పూర్తయిన నాటి నుండి మార్చ్ 12 వరకు చోటు చేసు కుంటున్న క్రయ విక్రయాల వివరాలు కలెక్టర్లు ఆప్‌డేట్ చేసి 'ధరణి'లో పొందుపరచాలి. మార్చి 12 నుంచి కోర్ బ్యాంకింగ్ విధానం మొదలవుతుంది. పహాణీ కాలమ్స్ కూడా తగ్గించాం. పహాణీలో వాడే మరాఠీ పదాలను తీసేసి సరళమైన తెలుగు పదాలను ఉపయోగించుతాం. కలెక్టర్ వ్యవస్థ ఇంకా బలోపేతం కావడానికి చర్యలు తీసుకుంటున్నాం' అని పేర్కొన్నారు. సమావేశం ప్రారంభంలో,భూరికార్డుల ప్రక్షాళనను విజయవంతంగా పూర్తి చేసినందుకు రెవెన్యూ మంత్రి.రెవెన్యూ కార్యదర్శి,ప్రక్షాళణ కార్యక్రమ ప్రత్యేక అధికారి, కలెక్టర్లు,జాయింట్ కలెక్టర్లు తదతరులందరినీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేకంగా అభినందించారు.వారికి తన హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తూ ముఖ్యమంత్రి మాట్లాడారు. 'మనం ఎన్నో పనులు చేస్తుంటాం, కానీ ఇంత గొప్పగా చేయలేం. చాలా పనులు వాయిదా వేస్తాం. కానీ ఇది సాహసంతో చేశాం. దేశమంతా మనల్ని అభినందిస్తున్నది. మనం కొత్త రాష్ట్రమైనా దేశానికి ఆదర్శ మయ్యాం. చాలా మందికి మన మీద వున్న అనుమానాలు పటాపంచలయ్యాయి. ఈ స్ఫూర్తి ఇలానే కొనసాగాలి. మున్ముందు కూడా పూర్తిగా అవినీతి రహితంగా జరగాలి' అని కోరారు.

'ఎక్కువ ఉత్పత్తి సాధించే పంటలు పండిస్తాం. మార్కెట్‌కు పంట వచ్చే ముందర లైసెన్స్ కొనుగోలుదారు లేదా కమిషన్ ఏజెంట్‌తో సమన్వయ సమితి సభ్యులు మాట్లాడి ధర నిర్ణయిస్తారు. ఎంఎస్‌పి రాబట్టుకునే ప్రయత్నం చేస్తారు. పంట ఒకే రోజు మార్కెట్‌కు రాకుండా వంతుల చొప్పున రోజుకు కొందరు వచ్చే విధంగా, వారు పంటను సులువుగా అమ్ముకొని డబ్బులు తీసుకునే విధంగా ఏర్పాటు చేస్తారు. 71,75,096 మంది రైతుల ఖాతాదారుల సమస్యలను ప్రభుత్వం సమర్థవంతంగా పట్టించుకుంటాం' అని స్పష్టం చేశారు.

కలెక్టర్ల సమావేశంలో తీసుకున్న మరికొన్ని నిర్ణయాలు

షెడ్యూల్డ్, ప్లెయిన్ ఏరియాల్లో సాదాబైనామాలు ఇంతవరకు దరఖాస్తు చేసుకున్నంత వరకు పూర్తి చేయాలి. ఆర్వో.ఎఫ్.ఆర్.ప్రతిపాదనలు జిల్లాల వారీగా ప్రభుత్వానికి పంపిస్తే వాటిని పరిశీలించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. జిల్లాల వారీగా భూ ప్రక్షాళనకు సంబంధించి ఇంకేమన్నా సమస్యలుంటే వాటిని ప్రభుత్వానికి పంపాలి. మార్చి 12 తర్వాత సాదా బైనామా దరఖాస్తులు స్వీకరించడం జరగదు. భూ బదలాయింపులన్నీ రిజిస్ట్రేషన్ ద్వారా కానీ, వారసత్వ హక్కుగా మ్యుటేషన్ కానీ జరగాలి. కొత్తగా సబ్ రిజిస్ట్రార్ బాధ్యతలు అప్పగిస్తున్న 443 తహశీల్దారులకు,ప్రస్తుతం పనిచేస్తున్న 141 మంది సబ్ రిజిస్ట్రార్లకు, రిజిస్ట్రేషన్ కొత్త విధానంలో, ఐటీ అప్లికేషన్లలో శిక్షణ ఇవ్వాలి. 12 మార్చి తర్వాత బ్యాంక్ రుణాల కోసం పట్టాదారు పాస్ పుస్తకాలు తాకట్టుపెట్టుకోకూడదు.ధరణి వెబ్‌సైట్‌లో వివరాలు చూసుకోవాలి. భూ సంబంధమైన సమస్యలు చాలా సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. ఇప్పుడు ఈ చిక్కులన్నీ తొలగిపోవాలి. ఈ సమస్యల్లో ప్రధానమైంది ఆసైన్డ్ భూములు.ఈ ప్ర క్రియ గతంలో చాలా అశాస్త్రీయంగా జరిగింది. దరిమిలా చాలా మంది దగ్గరనుండి ధనవంతులు కొనుగోలు కూడా చేశారు. చాలా అవకతవకలు కూడా జరిగాయి. ఈ విషయంలో ఏం చేయాలనే విషయంలో ఒక విధానం రూపొందించాలి. రెవెన్యూ శాఖ గైడ్‌లైన్స్ రూపొందించాలి. వీటికి అనుగుణంగా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు తమ జిల్లాల్లో పరిశీలించి తగు విధంగా నిర్ణయం తీసుకోవాలి. అసైన్డ్ భూముల విషయంలో మానవత్వ కోణంలో ఆలోచించాలి. చాలా జిల్లాలకు 2-4 లక్షల జనాభా మాత్రమే ఉంది. ప్రతి జిల్లాలో ఉన్న ఎస్సీ,ఎస్టీ కుటుంబాల స్థితిగతులు కంప్యూటరైజ్ చేయాలి. ఈ వివరాల ఆధారంగా ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్‌లో కేటాయించిన విధంగా నిధులు వృధా కాకుండా ఉపయోగపడాలి. గొర్రెల పెంపకం పథకం పకడ్బందీగా అభినందిస్తున్నాను. ఇప్పటికే 38,28,987 గొ ర్రెల పంపిణీ జరగ్గా, వీటికి అదనంగా 14,56,376 గొర్రె పిల్లలు పుట్టాయి. మొత్తం ఇంతవరకు 52,79,363 గొర్రెలు అదనంగా రాష్ట్రంలో చేరాయి. ఇది పెద్ద కార్యక్రమం, ఇదొక సంచార బ్యాంక్ లాంటిది. రాబోయే రోజుల్లో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు మాంసం ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంటుది. గొర్రెల పెరుగుదలతో పాటు వాటికి అవసరమైన దాణా గడ్డిని కూడా పెంచాలి. జిల్లాల్లో ఉన్న పండ్ల తోటల వివరాలు సేకరించి అక్కడ గడ్డి పెంచే అస్కారం పరిశీలించాలి. స్థానిక తక్షణ అవసరాల కోసం పెద్ద జిల్లాల కలెక్టర్లకు రూ.1.5 కోట్లు, చిన్న జిల్లాలకు రూ.1 కోటీ కేటాయించాలి.



మంగళవారం ఎపిలోని రంగంపేటలో నిర్వహించిన జల్లికట్టు దృశ్యం

వారం - వర్జ్యం

17-1-2018 బుధవారం
బ.అమావాస్య ఉ.7.47
ఉత్తరాషాఢ రా.10.19
వ.రా 2.46-4.33వ
రా.కా. మ. 12.00-1.30
యమ ఉ.7.30-9.00

జిఎస్‌టి తగ్గింపు

≫ ఉందని తేలింది. అంతేకాకుండా రిటర్నుల దాఖలును మరింతగా క్రమబద్ధీకరించాలని నిర్ణయించింది. జిఎస్‌టిపరంగా రాబడులు పెంచుకోవడంతోపాటు రిటర్నులు దాఖలులో ఎదురవుతున్న సమస్యలు ఫిర్యాదులపై స్పందించాలని మండలి నిర్ణయించింది.ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ఛైర్మన్‌గా ఉన్న జిఎస్‌టి మండలి సమావేశం వచ్చే గురువారం జరగనున్నది. రాష్ట్రాల ఆర్థికమంత్రులు సభ్యులుగా ఉన్న ఈ సమావేశంలోనే కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు సమాచారం.అలాగే ఏవియేషన్ ఇంధనం, జిఎస్‌టి పరిధిలో భూవి క్రయాలు, సహజవాయువులను కూడా జిఎస్‌టి పరిధిలోనికి తీసుకువచ్చే అంశాలపై ఈసమావేశంలో చర్చిస్తారు. కేంద్ర బడ్జెట్ వచ్చేనెల ఒకటవ తేదీ ప్రవేశపెట్టనున్న సందర్భంగా ఈలోపే జిఎస్‌టి మండలి సమావేశం నిర్వహించి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు.

పెట్టుబడులతో రండి

≫ టెక్స్‌టైల్ పార్కు, టెక్స్‌టైల్ రంగంలోని పెట్టుబడులకు ఆకర్షణీయ ప్రదేశమని, పెట్టుబడులతో ముందుకు వచ్చే కంపెనీలకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వ పాలసీలు, టిఎస్‌ఐపాస్ వంటి ముఖ్యాంశాలను మంత్రి వారికి వివరించారు. ముఖ్యంగా టెక్స్‌టైల్ పరిశ్రమల సమాఖ్య కోఫోతి ఛైర్మన్ కిహూక్ సుంగ్, ఇతర కంపెనీల ప్రతినిధులతో సమావేశం అయ్యారు. కిహుక్ ఛైర్మన్‌గా ఉన్న యంగ్వాన్ సంస్థ ఇప్పటికే కాకతీయ టెక్స్‌టైల్ పార్కులో 300 మిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడుతుంది. యంగ్వాన్ సంస్థ నార్త్ ఫేస్ అనే బ్రాండ్ పేరుతో వస్త్రాలను తయారు చేస్తుంది. ఈ బ్రాండ్ రానున్న ఒలపింక్ క్రీడలకు అధికారిక భాగస్వామిగా ఉంది. మంత్రి మరో ప్రముఖ టెక్స్ ఐల్ సంస్థ హ్యాసంగ్ సంస్థ ఉపాధ్యక్షులు జె జూంగ్ లీతో సమావేశం అయ్యారు. మంత్రి వెంట ప్రభుత్వ సలహాదారు మాజీ ఎంపి వివేక్‌తో పాటు పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్‌రంజన్ ఉన్నారు.

కొలిక్కిరాని రగడ

≫ విమర్శించిన సంగతి తెలిసిందే. కాగా సుప్రీంకోర్టు ప్రాం గణంలోనే ఛీఫ్‌జస్టిస్ తన ఛాంబర్‌లో ఈ నలుగురు న్యాయమూర్తులతో సమావేశానికి నిర్ణయించారు. ఉదయం 10.10 గంటలకు ఈ మేరకు నలుగురికీ సమాచారం పంపిం చారు. అయితే ఈ భేటీ అసంపూర్తిగానే ముగిసిందని, టాప్ ఐదురురు న్యాయ మూర్తులు బుధవారం మరోసారి భేటీ అయి ఈ సంక్షోభానికి తెరదించుతారని నిపుణులు చెప్తున్నారు. 68 ఏళ్ల సుప్రీంకోర్టు చరిత్రలో తొలిసారి ఎగిసిపడిన ఈ వివాదాన్ని సాధ్యమైనంత సత్వరమే ముగించాలని అటు ప్రభుత్వపరంగాను, ఇటు న్యాయవ్యవస్థపరంగాను అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. గతవారంలోనే నలుగురు అత్యంత అనుభవశాలురైన న్యాయమూర్తులుజస్టిస్ జాస్తి చలమేశ్వర్, రంజన్ గగోయ్, ఎంబిలోకూర్, కుఇయన్ జోసెఫ్‌లు సిజెఐ దీపక్‌మిశ్రాపై తమ అసంతృప్తిని వెళ్లగక్కారు. సర్వోన్నతన్యాయస్థానం పనితీరుపై వారు కలవరం వ్యక్తంచేసారు. అంతేకాకుండా కేసుల కేటాయింపులో లుకలుకలు చోటుచేసుకుంటున్నాయని, నిష్పాక్షికత లోపించిందని, భారత ప్రజాస్వామ్యానికే ముప్పు ఏర్పడుతోందని హెచ్చరించారు. సుప్రీంకోర్టులో పాలనవిధానం సజావుగా లేదని, సుప్రీంకోర్టులో ఏది జరక్కూడదని కోరుకుంటున్నామో అవేజరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. సుప్రీం మాస్టర్ రోస్టర్ విధానంలోనే కేసుల కేటాయింపులు కొన్ని బెంచ్‌లకే జరుగుతున్నాయని వారు ఆరోపించారు. సుప్రీం తన కున్న ప్రాధాన్యతాధికారాలతో ఈ కేటాయింపులు చేస్తున్నారని వారు విమర్శించారు. ఈవిధానాన్ని తక్షణమే కట్టడిచేయాల్సిన అవసరం ఎంతో ఉందని నలుగురు న్యాయమూర్తులు పేర్కొన్నారు. శుక్రవారం నాటి మీడియా సమావేశం తర్వాతనుంచి నలుగురు న్యాయమూర్తులు, సిజెఐలమధ్యఉన్న ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు సర్వత్రా ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ఏడుగురు సభ్యులున్న బార్ కౌన్సిల్ కమిటీ సుప్రీంప్రధాన న్యాయమూర్తి, 14మంది న్యాయమూర్తులను కలిసి చర్చలుజరిపారు. సుప్రీం బార్ అసోసియేషన్ కూడా ఇందుకు సంబంధించి చీఫ్‌జస్టిస్, ఇతర న్యాయమూర్తులతో కలిసి తనవంతు ప్రయత్నాలు చేస్తున్నట్లు బార్ అధ్యక్షుడు వికాస్ సింగ్ వెల్లడించారు.



ఆగ్రాలోని తాజ్‌మహల్‌ను సందర్శించిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు దంపతులు

వార్తాఫలం

మేషం: చోరాగ్ని, రాజభయాలు వెంటాడుతాయి. తొందరపాటు చర్యలకు పూనుకుంటారు. కొన్ని నష్టాలకు కూడా అవకాశం. కొత్త సామాగ్రిని కొనుగోలు.

వృషభం: కీర్తి సన్మానాలను పొందుతారు. ధార్మిక చింతనలతో ఉంటారు. ధనలాభాలను పొందుతారు. కుటుంబ సమస్యలు. చేపట్టిన పనులను సకాలంలో పూర్తిచేస్తారు.

మిథునం: మానసిక బాధలకు అవకాశం. ప్రయత్నకార్యసిద్ధి. అధికార సందర్శనం చేస్తారు. వ్యాపారం తగ్గుట. రుణాలు తీర్చడంలో కొన్ని ఇబ్బందులకు అవకాశం.

కర్కాటకం: కుటుంబ వ్యతిరేకతలకు అవకాశం. వస్తు, వస్త్ర భూషణాలను పొందుతారు. అధికార కోపాలకు అవకాశం. ధనలాభాలను పొందుతారు.

సింహం: శారీరక బాధలకు అవకాశం. ఉద్యోగవృత్తిలో కొన్ని మానసిక బాధలకు అవకాశం. కార్యసిద్ధి యోగ్యతలు, వ్యతిరేకతలకు అవకాశం. విశేషారోగ్యం.

కన్య: శారీరక బాధలకు అవకాశం. ఉద్యోగ వృత్తిలో అభివృద్ధి, మానసిక బాధలు వెంటాడుతాయి. యాత్రాసందర్శనం చేస్తారు. భోజనసౌఖ్యంతో ఆనందంగా గడుపుతారు.

తుల: వృథాప్రయాణాల వల్ల కొన్ని శ్రమలకు అవకాశం. అధిక శ్రమకు అవకాశం. అడిగితెలుసుకుంటూ వుండడం మంచిది. సామాన్య ధనలాభాలను పొందుతారు.

వృశ్చికం: నీచులతో దుర్మార్గులతో కలహాలకు అవకాశం. కొన్ని నష్టాలకు అవకాశం. తొందరపాటు చర్యలు వద్దు. బంధుమిత్ర వైరానికి అవకాశం.

ధనుస్సు: బంధువుల యోగక్షేమాలను అడిగితెలుసుకుంటూ వుండడం మంచిది. వృత్తి వ్యాపారంలో సామాన్యధనలాభాలను పొందుతారు. సంతాన విషయాలపై చర్చలు చేస్తారు.

మకరం: గృహమునందు కలహాలకు అవకాశం. మనస్పర్థలకు అవకాశం. వస్తుసముదాయం. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు. వ్యాపారంలో వృద్ధి, యత్నకార్య జయం.

కుంభం: వృథాకాలక్షేపాలను చేస్తాఉ. కుటుంబ సౌఖ్యాలను పొందుతారు. దారిద్రసమస్యలకు అవకాశం. శత్రువులపై విజయాన్ని పొందుతారు. సంతానాభివృద్ధి, ధర్మరక్షణ.

మీనం: సుఖాన్ని అనుభవిస్తారు. కీర్తిభంగం పొందుతారు. రుణాలు తీరుస్తారు. వాహన యోగం, రుణాలు తీరుస్తారు. మృష్టాన్న భోజనం చేస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

క్యాబ్ డ్రైవర్లపై కొరవడిన యాజమాన్యాల అజమాయిషీ

- మహిళలపై వరుస అఘాయిత్యాలు జరుగుతున్నా మేలుకోని నిర్వాహకులు
- డ్రైవర్ల నియామకం సమయంలో గత చరిత్రను పరిశీలించాలన్న పోలీసుల సూచనలు బేఖాతరు
- క్యాబ్‌డ్రైవర్ల అరాచకాలు మితిమీరితే డ్రైవర్లతోపాటు సంస్థపైనా కేసుల నమోదుకు సిద్ధమౌతున్న పోలీసులు?

హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త: హైదరాబాద్ నగరంలో ఐటి కంపెనీలతోపాటు కార్పొరేట్ సంస్థలు పెద్దఎత్తున వెలియడంతో ఇందులో పనిచేసే లక్షలాది మంది ఉద్యోగుల్లో మెజారిటీ ఉద్యోగులు రోజువారి విధులకోసం క్యాబ్‌లను ఆశ్రయించడం పరిపాటిగామారింది. వీరిలో కొందరు షేరింగ్‌గా వెళుతుండగా ఇంకొందరు ఒంటరిగానే ప్రయాణాలు సాగిస్తున్నారు. ఐటికంపెనీలు, కార్పొరేట్ సంస్థల్లో పనిచేస్తూ క్యాబ్‌లలో వెళుతున్న ఇతర ఉద్యోగుల విషయం ఎలావున్నా మహిళా ఉద్యోగుల వెతలు అన్నీఇన్నీ కావని చెప్పాలి. క్యాబ్‌లలో ప్రయాణించే మహిళలకు ముఖ్యంగా తెల్లవారు జామున, రాత్రి వేళల్లో వెళ్లే వారిపట్ల క్యాబ్ డ్రైవర్లే అపరకీచకులుగా మారుతూ లైంగికంగా వేధిస్తున్న ఘటనలు రాజధాని నగరంలో అంతకంతకూ పెరిగిపోతున్నాయి. ఒకప్పుడు బెంగళూరు, పూణే నగరాలలోనే ఈతరహా ఘటనలు ఎక్కువగా జరుగుతుండగా ఇప్పుడు హైదరాబాద్ నగరం వాటిని మించిపోవడం గమనార్హం. నగర శివార్లలోని కుషాయిగూడలో ఓ క్యాబ్ డ్రైవర్ ఏకంగా పది మంది మహిళలను వేధించగా ఇందులో ఒక్క మహిళ ధైర్యంగా ఫిర్యాదుచేయడంతో అతగాడు కటకటాల పాలయ్యాడు. మహిళా ప్రయాణికులను క్యాబ్ డ్రైవర్లు అత్యాచారం చేస్తున్న ఘటనలు వేధిస్తున్న ఘటనలు వరుసగా జరుగుతున్నా క్యాబ్‌ల నిర్వాహకులు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతుండడంపై విమర్శలు ఎక్కువవుతున్నాయి. ఈ విషయంలో పోలీసుల సూచనలనుకూడా క్యాబ్‌ల నిర్వాహకులు బేఖాతరు చేస్తుండడం చెప్పుకోదగ్గ అంశం. కాగా క్యాబ్ డ్రైవర్ల దురాగతాలు ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో డ్రైవర్లతోపాటు వారు పనిచేసే సంస్థలపైనా కేసుల నమోదు చేసేందుకు పోలీసులు రంగంసిద్ధం చేస్తున్నారు. జంట నగరాలు, శివారు ప్రాంతాలలో పదేళ్లక్రితం పదుల సంఖ్యలో వున్నక్యాబ్‌లు నేడు లక్షన్నరను దాటిందంటే వాటి వినియోగం ఏస్థాయిలోవుండో ఊహించుకోవచ్చు. వందల సంఖ్యలో ఐటికంపెనీలు, అదే సంఖ్యలో కార్పొరేట్ సంస్థలు, అంతేస్థాయిలో బడా ఆసుపత్రులు, ప్రముఖ విద్యాసంస్థలు వెలియడంతో ఇందులో పనిచేస్తున్న లక్షలాదిమంది ఉద్యోగులు, అధికారులు తమ ప్రయాణ అవసరాలకు క్యాబ్‌లను ఆశ్రయించడం పరిపాటిగావుంది. వీటిల్లో పనిచేసేవారికి మంచి జీతభత్యలతోపాటు ఇతరత్రా అలవెన్సులు దండిగావుండడంతో కొందరు సొంతవాహనాలు వాడుతుండగా వాహనాలు కొనలేకపోతున్న వారు క్యాబ్‌లను ఆశ్రయిస్తున్నారు. ఇదే సమయంలో చాలామంది ఉద్యోగులు షేరింగ్‌తో సరిపుచ్చుతున్నారు. పురుష ఉద్యోగుల విషయం ఎలావున్నా ఈ సంస్థలు, కంపెనీల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల సమస్యలు ఎంత చెప్పుకున్నా తక్కువేననాలి. మహిళా ఉద్యోగులు పురుష ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహించాల్సి ఉండడం ఒక ఎత్తయితే రాత్రి వేళల్లో కూడా పనిచేయాల్సివుండడం మరోఎత్తు. రాత్రి వేళల్లో విధులకు వెళ్లాల్సిన మహిళా ఉద్యోగులు రాత్రి ఏడు గంటలకు ఇళ్లనుంచి బయలు దేరి తిరిగి తెల్లవారు జామున నాలుగు లేదా ఐదు గంటలకు ఇళ్లకు తిరిగి వస్తుంటారు. సాధారణంగా ఐటి, కార్పొరేట్ కంపెనీల్లో పనిచేసే మహిళా ఉద్యోగులు రాత్రి వేళల్లో పనిచేసే మహిళా ఉద్యోగులను భద్రత మధ్య ఇళ్ల నుంచి తీసుకురావడం తిరిగి పంపించడం చేస్తాయి. ఇందుకోసం తమ తమ కంపెనీల్లో నమ్మకంగా పనిచేసే డ్రైవర్లనే ఇందుకు వాడుతుంటాయి. కొన్ని సందర్భాలలో సీనియర్ ఉద్యోగుల రక్షణకు వారి ప్రయాణాల సమయాల్లో బౌన్సర్లను తోడుగా పంపుతుంటాయి. అయితే ఇన్నివున్నా క్యాబ్ డ్రైవర్లు మహిళా ఉద్యోగులపట్ల అమర్యాదగా ప్రవర్తిస్తున్న ఉదంతాలు, లైంగికంగా వేధిస్తున్న ఘటనలు ఆగడం లేదు. ఐదేళ్ల క్రితం హైటెక్ సిటీ వద్ద ఓ మహిళా ఉద్యోగిని ఓ క్యాబ్ డ్రైవర్ రాత్రి సమయంలో రోడ్డుపై ఒంటరిగా వెళుతుండగా తక్కువ ధరకు ఇంటి వద్ద దింపుతానని నమ్మబలికి అనంతరం ఆమెను బెదిరించి పటాన్‌చెరు ప్రాంతానికి తీసుకువెళ్లి మరికొందరితో కలిసి సామూహికంగా అత్యాచారాని పాల్పడ్డ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. దీనిపై ఆ మహిళ ధైర్యంచేసి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఈ కేసును సవాల్‌గా తీసుకుని ఐదుగురు దుండగులను అరెస్టుచేసి ఈ కేసును అభయగా పేర్కొంటూ కోర్టులో నిందితులకు యావజ్జీవశిక్ష పడేలా చూశారు. ఈ ఘటన క్యాబ్ డ్రైవర్లకు కనువిప్పు అవుతుందని అందరు భావించినా చాలామంది డ్రైవర్లు ఇప్పటికీ మహిళా ప్రయా ణికుల పట్ల పైశాచికంగా ప్రవరిస్తూనే వుండడం విశేషం. ఔటర్ రింగు రోడ్డుపై క్యాబ్‌లలో ఒంటరిగా ప్రయాణిస్తున్న మహిళా ప్రయాణిణీకులపై డ్రైవర్లు వేధిస్తున్న ఘటనలు నెలకు కనీసం రెండు, మూడు వరకూ జరుగుతున్నాయంటే.. పరిస్థితి తీవ్రతను ఊహించుకోవచ్చు. ఇక ఇతర ప్రాంతాలలోకూడా క్యాబ్ డ్రైవర్ల అరాచకాలు అన్నీ ఇన్నీ కావని చెప్పాలి. కుషాయిగూడలో వెలుగుచూసిన క్యాబ్ డ్రైవర్ నాగమధుకిరణ్ ఉదంతానే తీసుకుంటే.. అతను ఇప్పటివరకూ పలువురు మహిళలపట్ల ఇదేరీతిన ప్రవర్తించినట్లు వెలుగు చూసింది. ఇందులో ఓ పదేళ్ల చిన్నారి కూడా ఉండడం గమనార్హం. ముగ్గురు యువతులపై అతను అత్యాచారంకూడా చేశాడని, ఈ దారుణ ఘటనలన్నీ ఎఎస్‌రావునగర్ పార్క్ సమీపంలోనే జరగడం మరో విశేషం. ఇతగాడి బాధితులు ఇప్పటివరకు ఎవరూ ముందుకు వచ్చి ఫిర్యాదు చేయకపోవడంతో ఇంతకాలం కిరణ్ ఆటలు సాగాయి. చివరగా ఒక మహిళ ధైర్యంచేసి ముందుకు రావడంతో కిరణ్ బండారం రట్టయ్యింది. వేధింపులకు గురవుతున్న ఘటనలలో చాలావరకు పోలీసులకు ఫిర్యాదు రాకపోవడం గమనార్హం. పోలీసులకు ఫిర్యాదుచేస్తే పరువు పోతుందని చాలామంది బాధిత మహిళలు ముందుకు రావడం లేదని పోలీసులే చెబుతున్నారు. తమకు జరిగిన అన్యాయంపై మహిళలు ధైర్యంగా ముందుకువచ్చి ఫిర్యాదు చేయాలని, దీనిపై వివరాలు గోప్యంగా ఉంచుతామని పోలీసులు అంటున్నారు.

డ్రైవర్ల నియామకంలో క్యాబ్‌ల నిర్వాహకుల ఇష్టారాజ్యం, పోలీసుల సూచనలు బేఖాతరు

ఇదిలావుండగా క్యాబ్‌లలో డ్రైవర్లుగా నియమితుల వారి విషయంలో వాటినిర్వాహకులు ఎలాంటిజాగ్రత్తలు తీసుకోవడం లేదు. క్యాబ్‌ల నిర్వాహకులు తమ వ్యాపార విస్తరణకు ప్రాధాన్యం ఇస్తుండడంతో డ్రైవర్లుగా చేరుతున్న వారిలో చాలామంది నేర చరిత్ర ఉన్నవారు కూడా ఉంటున్నా.. ఈ విషయంలో ఎవరూ పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. దేశవ్యాప్తంగా క్యాబ్‌డ్రైవర్ల దురాగతాలు ఎక్కువవుతుండడంతో డ్రైవర్ల నియామకం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు పదే పదే చెబుతున్నా నిర్వాహకులు వీటిని బేఖాతరు చేస్తున్నారు. మహిళలపై దురాగతాలకు పాల్పడ్డ డ్రైవర్లు పట్టుబడిన తరువాత ... సారీ ఈ ఘటనతో మాకు సంబంధం లేదు....సదరు డ్రైవర్ని ఉద్యోడం నుంచి తొలగించామని క్యాబ్‌ల నిర్వాహకులు ఒక ప్రకటన ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారుతప్పించి ముందుగానే అతగాడి ప్రవర్తన ఏమిటన్నదీ తెలుసుకోలేకపోతున్నారు. క్యాబ్‌ల డ్రైవర్లపై ఆయా ప్రాంతాలలోని నిర్వాహకులు సమీప పోలీసుస్టేషన్లలో వివరాలు సేకరించాలని, అవసరమైతే డ్రైవర్ల వివరాలను తమకుఇస్తే వారి వ్యక్తిగత ప్రవర్తనపై అన్ని విషయాలను తెలుసుకుని నివేదిక ఇస్తామని పోలీసులు అంటున్నా దీనిపై క్యాబ్‌ల యాజమాన్యాలు ఇంతవరకు స్పందించక పోవడం విశేషం. కాగా రాబోయే రోజుల్లో క్యాబ్ డ్రైవర్ల దురాగతాలపై యాజమాన్యాలు కఠినచర్యలు తీసుకోనిపక్షంలో డ్రైవర్లతోపాటు వారు పనిచేసే సంస్థలపైనా కేసులు నమోదు చేయాలని పోలీసులు భావిస్తున్నారు. ఈ విషయంలో న్యాయ నిపుణులతో చర్చిస్తున్న పోలీసులు త్వరలో ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

ప్రాణాలు తీసిన ఆటో డ్రైవింగ్ సరదా

ఇద్దరి మృతి.. మరో ఇద్దరికి తీవ్రగాయాలు



మరణించిన మాధవ్, నితిన్ (ఫైల్) ప్రమాదానికి కారణమైన ఆటో

సరూర్‌నగర్, జనవరి 16 ప్రభాతవార్త: డ్రైవింగ్ సరదా రెండు నిండు ప్రాణాలను తీసింది. మరో ఇద్దరిని తీవ్ర గాయాల పాల్జేసింది. పండుగ నాడు సరదాగా ఆటోలో స్నేహితులతో వెళ్ళిన ఓ మైనర్ బాలుడు డ్రైవింగ్ సరిగ్గాచేయక అదుపు తప్పడంతో ఘోర ప్రమాదం జరిగింది. వెరసి వారి కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. ఈ ఘోర సంఘటన హైదరాబాద్ నగర శివార్లలోని బడంగ్‌పేట్‌లో జరిగింది. మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈ విషాద సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి. బడంగ్‌పేట్‌లోని శ్రీ నిలయ టౌన్ షిప్‌లో నివసిస్తున్న జగదీశ్ ఆటో డ్రైవర్ కొడుకు మాధవ్ (17), కూలి పనిచేసే యాదగిరి కుమారుడు నితిన్ (18), ప్రైవేటు ఉద్యోగి మల్లేష్ కుమారుడు హరీష్ (21)లతోపాటు టిఆర్ఆర్ కాలేజీ విద్యార్థి తరుణ్ (17) స్నేహితులు. ఒకే కాలనీలో ఉంటున్న వీరు పండగ కావడంతో మంగళవారం ఉదయం కలుసుకున్నారు. అయితే తండ్రి నడిపే ఆటోను తీసుకొచ్చిన మాధవ్ అందులో స్నేహితుల్ని ఎక్కించుకొని ఉదయం టిఫిన్ చేయడానికో లేక మరి సరదాగానో కానీ నాదర్‌గుల్ వైపు వెళ్ళారు. తిరిగి వస్తుండగా శ్రీనిలయ కాలనీ ఆర్చి సమీపంలోని పెట్రోల్ బంక్ ముందు ఒక్కసారిగా ఆటో అదుపు తప్పి మూడు పల్టీలు కొట్టి ఎదురుగు వస్తున్న స్విఫ్ట్ డిజైర్ వాహనాన్ని ఢీకొట్టి ఆగింది. ఈ ప్రమాదంలో ఆటోను నడుపుతున్న మాధవ్ అక్కడికక్కడే మరణించగా తీ వ్ర గాయాల పాలైన నితిన్‌కు ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స జరిపించి మెరుగైన వైద్యం కోసం నిమ్స్‌కు తరలిస్తుండగా చనిపోయాడు. హరీష్ తీవ్ర గాయాలపాలై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా తరుణ్ స్వల్ప గాయాలతో బయట పడ్డాడు. కేసును నమోదు చేసుకొని మీర్‌పేట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అప్పడప్పుడూ ఒత్తిడి కూడా మంచిదే!

- జీవక్రియల వేగం పెరిగి మంచి చేస్తుందట
- లైఫ్‌లో కొంచెం రిస్కుచేసి మరీ రిలాక్స్ అవండి

వార్త, సైన్స్‌డెస్క్: కొంతమంది ఎప్పుడూ ఏదోవొక పనిచేసేస్తూ బిజీగా ఉండి అందరి దృష్టిలో గొప్పవారుగా కనపడాలని కష్టాలు పడుతూ ఉంటారు. మరికొందరు దారిన పోయే తలనెప్పులలో సినిమా హీరో మాదిరి తలదూర్చి లేనిపోని ఒత్తిడిని కొని తెచ్చుకుంటారు. మరీ ఇలా చేయక్కర లేదు కానీ.... జీవితంలో ఒత్తిడిని, స్ట్రెస్‌ను ఆహ్వానించే లక్షణం ఉండి..దానిని ఎదుర్కొనే ప్రయత్నం చేస్తే ఆయుష్షు పెరుగుతుందని జర్మనీ మానసిన శాస్త్రవేత్తలు ముక్త కంఠంతో చెబుతున్నారు. సమయం దొరికితే హాయిగా తిని తొంగోకుండా.. తమకు తాము లైఫ్‌ను బిజీగా చేసుకొని తద్వారా కొంత ఒత్తిడికి లోనయితే ఆరోగ్యానికి మంచిదట. హార్టు, లివరు, లంగ్స్, జీర్ణ వ్యవస్థ.. ఇలా కొన్ని జీవ్య వస్థలకు స్వల్ప ఒత్తిడి మంచి చేస్తుందట. టీచర్లు, డాక్టర్లు, ఐటి ఉద్యోగులు.. ఇలా తమ ఉద్యోగ విధులలో భాగంగా నిత్యం ఎంతోకొంత ఒత్తిడికి లోనయ్యే వారిపై తీవ్ర పరిశోధనచేసి మరీ నిర్ధారణకు వచ్చారు. వారికి ఓ డైరీని ఇచ్చి డ్యూటీకి వెళ్లే ముందు ఆ తర్వాత.. ఆరోజు ఏంచేయాలి?.. ఎం చేయాలనుకున్నారు?.. ఏంచేసారు? ఎంత ఒత్తిడికి లోనయ్యారు?..



ఒత్తిడిని ఎలా ఎదుర్కొన్నారు?..., ఇలా అన్నింటినీ రాయించారట. ఆ డేటాను వారి మెడికల్ టెస్టుల రిజల్టుతో పోల్చి చూసారు. ఎంతో కొంత ఒత్తిడిలో పని చేస్తేనే.. చేయగలిగితేనే ఆరోగ్యానికి మంచిదని తేల్చారు. ఒత్తిడలో రకరకాల రసాయన ప్రకియలు శరీరంలో జరిగి కొంత మంచి చేస్తాయట. కోరి కష్టాలు తెచ్చుకోమని అంటుంటే కొంత వింతగా ఉంది కదూ! రక రకాల మందులు వాడటం కన్నా ఒత్తిడితో యుద్ధం చేయటం మన చేతిలో పనేగా!!

తెలంగాణలో 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీచేయాలి

టి.జెఎసి చైర్మన్ కోదండరామ్

ఆమనగల్లు, జనవరి 16, ప్రభాతవార్త: తెలంగాణలో 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వెంటనే వాటిని భర్తీచేసి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని రాజకీయ ఐకాస చైర్మన్ ప్రొ.కోదండరామ్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఉద్యోగాల భర్తీని క్యాలండర్ రూపంలో వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి ఇప్పటికే ఎన్నొమార్లు విన్నవించామని ఆయన గుర్తు చేశారు. మంగళవారం ఆమనగల్లు మండలం కోనాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన తెలంగాణ అమరవీరుల సంస్మరణసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. తెలంగాణ విద్యార్థి ఐకాస వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గొడుగు వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రొ.కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వస్తే మానిధులు, మానీళ్ళు, మాఉద్యోగాలు మాకే దక్కుతాయని దృఢసంకల్పంతో 1250 మంది విద్యార్థులు ప్రాణత్యాగం చేసి ప్రత్యేక రాష్ట్రం సాధనకు మార్గం చేశారని కోదండరాం గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఎంతో మంది ప్రాణత్యాగం చేస్తే వచ్చిందో ప్రతిఒక్కరూ గుర్తు చేసుకోవాలని ఆయన అన్నారు. ప్రతిఒక్కరూ గౌరవంతో బ్రతకాలని అమరవీరులు కలలు కన్నారని, ఏఆశయం కోసం వారు ప్రాణత్యాగం చేశారో వాటిని సాధించేవరకు ప్రతి తెలంగాణ బిడ్డల ముందు ఉన్న ప్రధాన బాధ్యతని కోదండరాం పేర్కొన్నారు. ప్రొ.జయశంకర్‌సార్ చివరికోరిక అయిన తెలంగాణ వచ్చేదాకా పోరాడండి, వచ్చిన తరువాత అభివృద్ధి కోసం పోరాటం చేయండండి అన్న సార్ ఆకాంక్షను నెరవేర్చడానికి ప్రతి తెలంగాణ బిడ్డ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వం పారిశ్రామిక రంగంలో కాలుష్యరహితమైన చిన్నచిన్న కంపెనీలను తీసుకువచ్చి స్థానికులు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో పండించిన పంటలకు గిట్టుబాటుధరలు లేక సాగుకు తెచ్చిన అప్పును తీర్చలేక 3800 మంది రైతన్నలు తనువు చాలించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అత్యధికంగా సిద్దిపేట నియోజకవర్గం నుండి రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని కోదండరాం అన్నారు. అలాగే తలకొండపల్లి మండలంలో జిహెచ్ఎంసి ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డు మూలంగా వాతావరణం కాలుష్యానికి గురై పంట పొలాలు, భూగర్భజలాలు, ప్రజల ఆరోగ్యం దెబ్బతింటాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని లేని యెడల మరో ఉద్యమానికి సిద్దం అవుతామని ఆయన హెచ్చరించారు. కోనాపూర్ గ్రామం ప్రతిఏడాది తెలంగాణ అమరవీరులను స్మరించుకోవడం ఎంతో సంతోషదాయకమైన విషయమని, విద్యార్థుల బలిదానాలతో వారి కుటుంబాలలో మాత్రం క్షోభను మిగిలించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అమరవీరుల త్యాగాలను గుర్తచేసుకుని వారి కలలు, ఆశయాలను సాధించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు గ్రామస్తులు కోదండరాంకు ఎదురేగి స్వాగతం పలికారు. కార్యక్రమంలో టి.జేఏసి నాయకులు ప్రొ.పురుషోత్తం, వెంకటరెడ్డి, జిల్లా జేఏసి కన్వినర్ చల్మారెడ్డి, బాలాజీసింగ్, యాదిలాల్, పాపిశెట్టిరాము, రాజు, కుమార్, రాములు, శ్రీను, సంజీవ, గణేష్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం కోనాపూర్ సమావేశంలో మాట్లాడుతున్న ప్రొ. కోదండరామ్

సంప్రదాయబద్ధంగా ప్రారంభమైన నాగోబా జాతర

ప్రత్యేక పూజలు నిర్వహించిన కలెక్టర్ దివ్యదేవరాజన్

హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త: గిరిజనుల ఆరాధ్యదైవం నాగోబాజాతర అంగరంగవైభవంగా ఆరంభమైంది. వేలాదిగా తరలివచ్చిన భక్తులతో మంగళవారం అర్ధరాత్రి సంప్రదాయబద్ధంగా ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ దివ్య దేవరాజన్ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లో జరుగుతున్న ఈ జాతరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచే కాకుండా సమీపంలోని ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, ఝార్ఖండ్ తదితర రాష్ట్రాల నుంచి వేలాది సంఖ్యలో భక్తులు ఈ జాతరకు తరలివచ్చారు. నాగోబా జాతర ప్రారంభం సందర్భంగా మెస్రం వంశీయులు మర్రిచెట్టు వద్ద నిర్వహించిన సంప్రదాయ ప్రత్యేక పూజలో జిల్లా కలెక్టర్ దివ్యదేవరాజన్ పాల్గొన్నారు. జిల్లాలోని కేస్లాపూర్‌లో సంప్రదాయబద్ధంగా జరిగే ఈ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది ఎదురు కాకుండామంత్రి జోగు రామన్న ఎప్పటికప్పుడు వివిధశాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించారు. తాత్కాలిక మరుగుదొడ్ల నిర్మాణంతోపాటు భక్తులకు తాగునీటి సౌకర్యం, ప్రాథమిక చికిత్సకోసం వైద్యశిబిరాలను ఏర్పాటు చేశారు. జాతరకు చేరుకునేందుకు అవసరమైన చోట్ల రోడ్ల నిర్మాణం చేపట్టి పూజకు అవసరమైన సామాగ్రిని సమకూర్చారు. జాతరలో చెత్తను వేయడానికి డస్టుబిన్లను ఏర్పాటు చేసి శానిటేషన్ సిబ్బందిని నియమించి జాతరకు వచ్చి వెళ్లే దారులలో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి మత్తు పదార్థాలు రాకుండా ముందు జాగ్రత్తలు చేపట్టారు. ప్రత్యేక సిసి కెమెరాలు కేటాయించి కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటుచేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. వేలాది మంది హాజరయ్యే జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా దాదాపు 700 మంది పోలీసులతో ఆ విభాగం ఉన్నతాధికారులు గట్టి బందోబస్తుఏర్పాటుచేస్తున్నారు. మరోవైపు, మంగళవారం రాత్రికి పవిత్ర గంగాజలంతో మెస్రం వంశీయులు కుటుంబ సమేతంగా నాగోబా జాతర జరగనున్న కెస్లాపూర్‌కు చేరుకున్నారు. నాగోబా ఆలయ పరిసర ప్రాంతంలోని మర్రిచెట్ల వద్ద విశ్రాంతి తీసుకుని మర్రిచెట్ల వద్ద గంగాజలంతో బస చేసిన మెస్రం వంశీయులు సంప్రదాయ ప్రత్యేక పూజలు చేశారు. హస్తల మడుగు నుంచి తీసుకున్న పవిత్ర గంగాజలం ఝరిను మర్రిచెట్ల ప్రాంతంలోని మోత్కాకు చెట్టుపై గంగాజలం జారినిపెట్టి తెల్లవస్త్రంతోకట్టి భద్రపరిచారు. నైవేద్యాలతో కూడిన బుట్టలను మెస్రం వంశీయుల మహిళలు తమ సంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలకు ఉంచారు. గంగాజలంతో ఇంద్రాదేవి ఆలయానికి చేరుకుని అక్కడి నుంచి సంప్రదాయ వాయిద్యాలు వాయించారు. మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. మెస్రం వంశీయులు తమ ఎడ్లబండ్లను మర్రిచెట్ల వద్ద వదిలి ప్రత్యేక గుడారాలను ఏర్పాటు చేసుకున్నారు. రాత్రి 8 గంటల తరువాత వివిధ గ్రామాల నుంచి మెస్రం వంశీయులకు చెందిన పటేళ్లు కెస్లాపూర్ గ్రామానికి చేరుకున్నారు. పటేళ్లు కెస్లాపూర్‌కు చేరుకిని బస చేస్తున్న విషయం మెస్రం వంశీయులకు కోత్వాల్ మెస్రం తిరుపతి సమాచారం అందించారు. మెస్రం వంశీయుల పీఠాధిపతి మెస్రం వెంకట్‌రావుతో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన మెస్రం వంశీయులు మర్రి చెట్ల వద్దకు రావాలని ఆహ్వానించారు.రాత్రి మర్రిచెట్ల వద్ద ఉన్న ఖాళీ స్థలంలో గద్దెను ఏర్పాటు చేశారు.

జల్లికట్టు క్రీడలో ప్రమాదం - ఇద్దరు మృతి

- 50 మందికి తీవ్రగాయాలు
- రామనాథపురంలో కట్టుతప్పిన క్రీడ
- ప్రేక్షకుల గ్యాలరీలోకి చొచ్చుకొచ్చిన ఎద్లు
- రిజిస్టర్‌కాని ఎద్లను బరిలో పరీక్షించటంతో ప్రమాదం



సంక్రాంతి సంబరాలలో భాగంగా జోరుగా సాగుతున్న జల్లికట్టు క్రీడ (ఫైల్)

రామనాథపురం (తమిళనాడు), జనవరి 16, ప్రభాతవార్త: సంక్రాంతి సంబరాలలో తమిళనాడులో ఎప్పుడూ ప్రధాన ఆకర్షణగా నిలిచే జలికట్ట క్రీడ మంగళవారం రామనాథపురంలో కట్టు తప్పింది. బరిలోకి దిగిన ఎడ్లను నియంత్రించ లేకపోవటంతో క్రీడను చూడటానికి వచ్చిన జన సమూహంలోకి ఎడ్లు చొచ్చుకొని పోయాయి. ఈ ఘటనలో ఇద్దరు చనిపోగా 50మందికి తీవ్రంగా గాయాలయ్యాయి. జల్లికట్టు క్రీడను ఆరంభించే ముందు ఎడ్లను తయారుచేసే విధానంలో భాగంగా బరిలో పరీక్షిస్తారు. అలాగే మంగళవారం ఉదయం 11గంటల ప్రాంతంలో మంజువిరట్టును నిర్వహిస్తున్న సమయంలో ఎడ్లు నియంత్రణను కోల్పోయాయి. వాటిని అదుపు చేయలేకపోవటంతో వీక్షకుల సమూహంలోకి చొచ్చుకొని పోవటంతో ప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా జనంలో తొక్కిసలాట మొదలవటంతో ప్రమాదం జరిగినట్లు జిల్లా అధికారులు తెలిపారు. ఇటీవల సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిని నిబంధనల ప్రకారం జల్లికట్టులో పాల్గొనే ఎడ్లను ముందుగా రిజిస్ట్రేషన్ చేయాలి. అయితే మంగళవారం కొందరు ఎడ్లను రిజిస్టర్ చేయకుండా బరిలోకి వదదిలారని, వాటిని నియంత్రించలేక పోయారని అధికారులు తెలిపారు. మృతిచెందిన వారిని కారైకూడి జల్లాకు చెందిన రామనాథన్(38), పుదుక్కోటై జిల్లాకు చెందిన కాశీ(25)లుగా పోలీసులు గుర్తించారు. గాయపడిన వారికి తిరుపట్టూర్ ప్రభత్వ అసుపత్రిలో చికిత్స చేస్తున్నారు.

విద్యుత్ అవాంతరాలకు చెక్

త్వరలో అందుబాటులోకి ఆధునాతన టెక్నాలజీ
డిస్ట్రిబ్యూషన్ ఆటోమేషన్.. రిమోట్‌తో నియంత్రణ

హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం నిరంతర విద్యుత్ సరఫరా చేపట్టిన నేపథ్యంలో విద్యుత్ అంతరాయాలు లేకుండా సరఫరా చేసేందుకు విద్యుత్ పంపిణీ సంస్థలు చర్యలు చేపడుతున్నాయి. అవాంతరాలను అదిగమించి సత్ఫలితాలు సాధించేందుకు సరఫరాలో ఉత్పన్నమైయ్యే ఫెల్యూలర్‌లను త్వరిత గతిన మార్చే కార్యక్రమాలను చేపట్టే దిశలో డిస్కంలు దృష్టి సారించాయి. దీనిలో భాగంగా అవాంతరాలు అధిగమించేందుకు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ డిస్ట్రిబ్యూషన్ ఆటోమేషన్ ప్రాజ ెక్టుకు అందుబాటులోకి తెచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. ఏదైన విద్యుత్ లైన్లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగితే ప్రతామ్నాయ ఫడీర్ ద్వారా విద్యుత్‌ను అందించేందుకు రిమోట్ సహాయంతో కేవలం 5నిమషాల్లోనే సమస్యను పరిష్కారం అయ్యే టెక్నాలజీని అందుబాటులోకి తెస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇండస్ట్రీయల్ ఏరియా, ఇండస్ట్రీయల్ పార్కులలో ఎలాంటి అవాంతరాలు లేకుండా నిరంతర విద్యుత్ అందించేందుకు త్వరలో ఈ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ప్రాజెక్టును చేపట్టబోతున్నారు. భవిష్యత్తులో గ్రేటర్ పరిధిలోని అన్ని ప్రాంతాలతో పాటు అన్ని జిల్లా కేంద్రాలకు ఈ టెక్నాలజీని విస్తరింప జేయాలని డిస్కంలు సన్నాహాలు చేస్తున్నాయి. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ డిస్ట్రిబ్యూషన్ ఆటోమేషన్ ప్రాజెక్టును అమలు చేసేందుకు శ్రీకారం చుడుతోంది. గ్రేటర్‌తో పాటు రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్, నల్లగొండ, సంగారెడ్డి జిల్లాల పరిధిలోని 28 పారిశ్రామిక ప్రాంతాలు, 94 పారిశ్రామిక వాడల్లో డిస్ట్రిబ్యూషన్ ఆటోమేషన్ ప్రాజెక్టు పనుల కోసం అసక్తి వ్యక్తీకరణను ఆహ్వానిస్తూ డిస్కం తాజాగా టెండర్లను కూడా ఆహ్వానించింది. 280కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ కూడా చేపట్టింది. ఈ ఏడాది లోపు ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు డిస్కం వర్గాలు తెలిపాయి. విద్యుత్ సరఫరాలో ఎక్కడైనా అంతరాయం కలిగితే విద్యుత్ సిబ్బంది ఆయా ప్రాంతాలకు చేరుకుని సరఫరా లోపాన్ని గుర్తించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు గంటల కొద్ది సమయం పడుతోంది. అయితే ఇలా సిబ్బంది ద్వారా మరమ్మత్తులు చేసే వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కొనసాగుతూనే ఉంటుంది. ఇలా వేచి చూడకుండా స్కాడా కార్యాలయం నుంచి రిమోట్ సహాయంతో ప్రత్యామ్నాయ ఫీడరు ద్వారా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించిన తరువాత తిరిగి సాంకేతిక సమస్య ఏర్పడిన ఫీడరుకు మరమ్మత్తులు చేపట్టనున్నారు. దేశ వ్యాప్తంగా ప్రైవేటు విద్యుత్ పంపిణీ సంస్థల ద్వారా విద్యుత్ సరఫరా జరుగుతున్న అహ్మదాబాద్, ముంబాయి, ఢిల్లీ, కోల్‌కతా వంటి నగరాల్లో మాత్రమే ఈ ఆధునాతన సాంకేతి విధానం డిస్ట్రిబ్యూషన్ ఆటోమేషన్ సౌకర్యం అందుబాటులో ఉంది. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఈ ప్రాజెక్టును ప్రారంభానికి నోచుకుంటే హైదరాబాద్ దేశంలోనే ఐదవ నగరంగా నిలువనుంది. హైదరాబాద్ నార్త్, సైబరాబాద్, హబ్సిగూడ, మేడ్చల్, రాజేంద్రనగర్, సరూర్‌నగర్, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, మెదక్, నల్లగొండ విద్యుత్ సర్కిళ్ల పరిధిలోని 127 సబ్ స్టేషన్‌లలో 451 విద్యుత్ ఫీడర్లు, 13530 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల పరిధిలో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. తెలంగాణ విద్యుత్ పంపణీ సంస్థలు చేపట్టే వివిధ సంస్కరణల్లో భాగంగా పారిశ్రామిక ప్రాంతాలకు డిస్ట్రిబ్యూషన్ ఆటోమేషన్ సదుపాయం కల్పించడం ద్వారా భవిష్యత్తులో రాష్ట్రం గణనీయమైన అభివృద్ధి సాధించే అవకాశం ఉన్నట్లు పారిశ్రామిక వర్గాలు పేర్కొంటున్నాయి.

GOVT OF INDIA/MIN OF DEFENCE
MILITARY HOSPITAL, SECUNDERABAD- 500015
REGISTRATION OF VENDORS 2018-19

Applications are invited for Registration of Vendors for supply Expendable & Non-Expendable Medical Stores through Govt local purchase in the following categories:-

(a) Medicines & consumables (b) Surgical & Orthopaedic items (c) Dental items & consumables (d) Intraocular Lenses (e) Hearing aids (f) Vaccines & Sera (g) Medical gases (h) Radiology Films & Consumables (i) Laboratory kits, chemicals & consumables.

Application forms with details of required documents are available at the Main Office of Military Hospital, Secunderabad.

Last date of submission of application forms with requisite documents is 31 Jan 2018.

Decision of The Vendor Registration Board will be final.

Presiding Officer, Vendor Registration Board MH Secunderabad.

వార్త


మీ శత్రువుకోసం మీరు రాజేసిన నిప్పు మీ శత్రువుకంటే మిమ్మల్నే ఎక్కువగా కాలుస్తుంది.

-ఫ్రాన్సిస్ బేకన్

విస్తరిస్తున్న కిడ్నీల వ్యాపారం

ఆశ అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందితే పరిస్థితులు దారుణంగా తయారు అవుతాయి. కష్టపడకుండా తెల్లారేసరికి కోటీశ్వరులు కావాలనే అత్యాశాపరుల ధనదాహానికి ఎందరో అమాయకులు బలైపోతున్నారు. సంపాదన ఆరాటంలో నైతికవిలువలు పట్టించుకోవడం లేదు. వారి ఘాతుకాలకు అంతులేకుండాపోతున్నది. పేదరికం నిరుద్యోగం తదితర అవసరాల్లో ఉన్న అమాయకులే పెట్టుబడిగా వ్యాపారంచేసే దళారుల అరాచకాలు అంతకంతకూ పెరిగిపోతున్నాయి.తెలుగు రాష్ట్రాల్లో అంతకంతకూ జడలు విప్పుతున్న కిడ్నీల ర్యాకెట్ ఆందోళన రేకెత్తిస్తున్నది. ఇది ఇప్పటికిప్పుడు ప్రారంభం కాలేదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. ఎన్నోసార్లు బయటపడింది. పోలీసుల దృష్టికి వచ్చిన సందర్భాలున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు, అరెస్టులు చేశారు. అయినా ఇవి ఆగక పోగా మరింత పెరుగుతున్నాయి. ప్రధానంగా ఉద్యోగాలు కోసం అన్వేషించే నిరుద్యోగులను ఎరవేసి నమ్మించి కిడ్నీలు తస్కరిస్తున్నారు. గతంలో 2014లో పట్టభద్రుడైన ఒక యువకుడిని ఇలా మాయమాటలతో కొలంబో తీసుకువెళ్లి కిడ్నీని తొలగించే ప్రయత్నం చేశారు. ఈ ప్రక్రియలోనే ఆ యువకుడు మరణించాడు. దీంతో ఆ యువకుడు గుండెపోటుతో మరణించాడని రికార్డులు సృష్టించి ఈ సమాచారం హైదరాబాద్‌లోని ఆయన కుటుంబసభ్యులకు అందించారు. కొలంబో నుండి ఆ మృతదేహాన్ని తెప్పించి కుటుంబసభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. అయితే అంత్యక్రియలు తరువాత ఆ కుటుంబసభ్యులకు కొన్ని అనుమానాలు వచ్చాయి. ఇంట్లో విశాఖపట్టణం వెళుతున్నట్లు చెప్పిన ఆ యువకుడు కొలంబో ఎందుకు వెళ్లినట్లు? ఎవరు తీసుకవెళ్లారు? అన్నిటికంటే ముఖ్యంగా విమాన ఛార్జీలకు ఎవరు డబ్బులిచ్చారు? తదితర ప్రశ్నలకు జవాబులు దొరకకపోవడంతో ఆ యువకుని ఇమెయిల్స్‌ను పరిశీలించడంతో విస్తుపోయే విషయాలు వెలుగుచూశాయి. ఖంగుతిన్న ఆ యువకుని కుటుంబసభ్యులు మొత్తం సమాచారం పోలీసులకు అందించి, కిడ్నీని తొలగించి, చంపేసి ఉంటారని ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి ఈ రాకెట్‌కు చెందిన సమాచారాన్ని సేకరించారు. తెలుగు రాష్టాలకు సంబంధించి ఇది మొదలుకాదు చివరిది కాదు. ఆ తరువాత ఎన్నో సంఘటనలు జరిగాయి, జరుగుతున్నాయి. ఎంతోమంది నిరుద్యోగులను, ముఖ్యంగా గ్రామీణప్రాంతం నుండి తల్లితండ్రులకు చెప్పకుండా పారిపోయి నగరాలకు,పట్టణాలకువచ్చి రోజువారీ కూలీలుగానో హోటల్ కార్మికులగానో పనిచేస్తూ ఫుట్‌పాత్‌లపైనో.. రైల్వే ప్లాట్‌ఫారమ్‌లపైనో బసచేస్తూ జీవనం సాగిస్తున్న అమాయక యువకులకు ఎర వేస్తున్నారు. వేలాది రూపాయలు ఇస్తామని ఆశచూపడమేకాక మంచి భోజనం వసతి కల్పిస్తున్నారు. ఆ తరువాత వారికి వైద్యపరీక్షలు చేయించి వారి ఆరోగ్య పరిస్థితి కిడ్నీల వివరాలు, రక్తం గ్రూపు తదితర వివరాలు సేకరిస్తున్నారు. అవసరం వచ్చినపుడు వారిని తీసుకుపోయి అవసరమైన పేషెంట్‌కు అమర్చే ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ముఠాలతో కొందరు డాక్టర్లు, మరి కొన్ని ఆస్పత్రుల యాజమాన్యాలు చేతులు కలుపుతున్నాయి. ఇటీవల హైదరాబాద్‌లోని కాంటినెంటల్ ఆసుపత్రిలో జరిగిన కిడ్నీ ఆపరేషన్లు నిబంధనలకు విరుద్ధంగా జరిగాయని ఆ ఆస్పత్రిలో పనిచేస్తున్న ఒక డాక్టరే పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే తాజాగా గుంటూరులోని వేదాంత ఆసుపత్రిపైకూడా ఇలాంటి ఆరోపణలు వచ్చాయి. మరికొన్ని సందర్భాల్లో ఆర్థిక పరిస్థితులతో కిడ్నీలు అమ్ముకోవడానికి సంసిద్ధత వ్యక్తం చేయడం మరింత ఆందోళన కల్గించే అంశం. గతంలో గుంటూరుజిల్లాలో వ్యవసాయ సంక్షోభంలో చిక్కుకున్న కొందరు రైతులు ఆ పరిస్థితుల నుండి బయటపడడానికి మరోమార్గం కానరాక ఏకంగా తమ కిడ్నీలు అమ్ముకునేందుకు సిద్ధమైన సంఘటనలు తెలుగు ప్రజలను కలిచివేసింది. దీంతో కళ్లు తెరిచిని ఆనాటి పాలకులు ఈ విషయంపై దృష్టిపెట్టారు. ఈ కిడ్నీలు వ్యాపారాన్ని నియంత్రించేందుకు కొన్ని నిర్దిష్టమైన నిబంధనలు రూపొందించారు. రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో కమిటీలు వేశారు. కొన్ని ఆస్పత్రులపై నిఘాపెట్టారు. పోలీసుశాఖను రంగంలోకి దించారు. ఈ హడావుడితో కొంతకాలం ఈ వ్యాపారానికి బ్రేక్‌పడినట్లు కన్పించింది. ఆ తరువాత అధికారుల కళ్లుకప్పి యథాప్రకారం జరుగుతున్నదనేందుకు ఇటీవల జరుగుతున్న ఉదంతాలు చెప్పకనే చెపుతున్నాయి. తెలుగురాష్ట్రాల్లో ఎందరో యువకులు ఒకే కిడ్నీతో బతుకీడుస్తున్నారు. మన దేశంలో కిడ్నీమార్పిడికి కొంతమేరకైనా పటిష్టమైన చట్టాలున్నా పొరుగునున్న శ్రీలంకలో అలాంటి చట్టాలేవీ అమల్లో లేవు.అందుకే అటు పేషెంట్లను ఇటు కిడ్నీ సేకరించాల్సిన యువకులను ఆ దేశానికి తరలించి అపరేషన్లు చేస్తున్నారు. అన్నీ సజావుగా జరిగిపోతే ఈ ఉదంతాలు ఏవీ వెలుగులోకిరావడంలేదు. ఆపరేషన్ సమయంలో విఫలమైనపుడుమాత్రం ఇవి వెలుగులోకి వస్తున్నాయి. బాధిత కుటుంబాలు ఫిర్యాదులు చేసినపుడు పోలీసులు కేసు నమోదుచేసుకుని దర్యాప్తుపేరుతో కొంత హడావుడి చేస్తున్నారు. ప్రజల్లోకూడా ఈ విషయంపై చర్చలు జరగడం, ఆ తరువాత మరచిపోవడం సర్వసాధారణమైపోయింది. పోలీసులు అంతకుతగినట్లుగానే వ్యవహరిస్తున్నారు. వారికున్న పరిమితులు, కారణాలు వారికున్నాయి. అందుకే 2014నాటి కేసు ఇంతవరకూ ఒక కొలిక్కిరాలేదు. ఈ విషయంలో ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర పాలకులు శ్రద్ధ తీసుకోవాలి. చట్టాలుచేశాం, నిబంధనలు రూపొందించాం, ఆ చట్టాలు నిబంధనలు వాటిపని అవి చేసుకపోతాయనుకుంటే ఈ వ్యాపారం మరింత పెరుగుతుంది. పేదరికం పెరిగేకొద్దీ ఇలాంటివి అంతకు రెట్టింపుస్థాయిలో పెరిగిపోతాయనేవిషయం పాలకులకు తెలియందికాదు. ఈ వ్యాపారాన్ని అరికట్టేందుకు నిర్దిష్టమైన చర్యలు తక్షణం చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సమాజంలో ప్రతి ఒక్కరూ హింసను విడనాడి దయాగుణం అలవర్చుకోవాలి. బుద్ధుడి బోధనలు అందరికీ అనుసరణీయం.



- రామ్‌నాథ్ కోవింద్
రాష్ట్రపతి

వలస కార్మికులను రెండో తరగతి పౌరులుగా బిజెపి పరిగణించడం ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదు. ఈ చర్యలు బిజెపి వివక్షాపూరిత ఆలోచన ధోరణిని సూచిస్తున్నాయి.



-రాహుల్‌గాంధీ
కాంగ్రెస్ అధ్యక్షుడు

ప్రజావాక్కు



చెట్లను నరకకండి.. నాటండి

తెలంగాణ రాష్ట్రంలో అనేక గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తూ రోడ్డు సౌకర్యాలు కూడా కల్పిస్తున్నారు. రోడ్ల వెడల్పులో భాగంగా పెద్దఎత్తున చెట్లను నరికివేయడాన్ని చూస్తుంటే గుండెమండిపోతుంది.రోడ్లన్నీ ఎడారులుగా మారిపోతున్నాయి. జాతీయ, గ్రామీణ రోడ్ల పక్కన చెట్లే ఉండటంలేదు. కాంట్రాక్టర్ల నుంచి పర్సంటేజీలు వస్తే చాలు పర్యావరణం, సమాజం ఏమైపోతేనేమన్నట్లు అధికారులువ్యవహరిస్తున్నారు. కాంట్రాక్టర్లు, అధికారులు, ఇతరసిబ్బంది కలిసిభారీ వృక్షాలను కూకటి వేళ్లతో కూల్చివేయడం పట్ల చూపుతున్న ఉత్సాహంలో పదోవంతు శ్రద్ధాసక్తులను సైతం చెట్లు నాటడంలో చూపడం లేదు. ఒక చెట్టు నరికితే రెండు చెట్లు నాటాలన్న నినాదంతో పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం ముందుకు కదలాలి.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

సొంత భవనాలు నిర్మించాలి

జిల్లా కేంద్రాల్లో చాలా శాఖాలకు సొంత భవనాలు లేవు. చాలా వరకు భవనాలు అన్నీ అద్దె భవనాలలో నడుస్తున్నాయి. అంతేకాక ఈ అద్దె భవనాలు ప్రజలకు చాలా దూరంలో అరకొర వసతులతో ఉంటున్నాయి. ఎక్కువ శాతం ఈ భవనాలు ఎక్కువ దూరంలో ఉండటంతో, ప్రజలు అక్కడికి చేరుకోవడానికి వ్యయప్రయాసలతో వెళ్లవలసి వస్తుంది. జిల్లాకు నిత్యం వివిధ పనులతో తరచు వెళుతుంటారు. అలా వెళ్లేవారు ఈ కార్యాలయాలు చాలా దూరంలో ఉండటం వల్ల నానా అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు అనువైన ప్రదేశాలలో ఉండాలి. అలా వుంటేనే ప్రజలకు చాలా సౌకర్యవంతంగా ఉంటుంది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్, గద్వాల జిల్లా

ప్రేక్షకులను తప్పుదారి పట్టిస్తున్నారు

టి.విలలో ప్రసారమవుతున్న అనేక పోటీ కార్యక్రమాలు ప్రేక్షకులను తప్పుదారి పట్టిస్తున్నాయి.ఏదైనా పోటీ అంటే గెలుపు, ఓటములు సహజం. ఓటమిని తేలికగా తీసుకొని,గెలిచినవారిని మనస్ఫూర్తిగా అభినందించడం హుందాతనం. అయితే టి.విలలో ప్రసారమయ్యే నాట్య, పాటల, పోటీల కార్యక్రమాలలోనూ, ఇతర పోటీలలోనూ ఎలిమినేషన్‌ను శోకపర్వం చేస్తున్నారు.ఈ పోటీలద్వారా ప్రేక్షకులకు ఏమి చెబుతున్నారో ఎవరికీ అర్థంకావడం లేదు.

-ఎస్.శ్రీధర్, హైదరాబాద్

చైన్ స్నాచింగ్‌లు పెరుగుతున్నాయి

హైదరాబాద్ మహానగరం మొదలుకొని పలు పట్టణాలలో చైన్ స్నాచింగ్‌లు నిత్యకృత్యమైపోతున్నాయి. మహిళలు ఒంటరిగానైనా లేదా కుటుంబ సభ్యులతో నడుచుకుంటూ వెళ్లినా సరే బైక్‌పై దుండగులువస్తూ మహిళల మెడలోని గొలుసును తెంపి వేగంగా పారిపోతున్నారు. ఎన్ని సంఘటనలు జరుగుతున్నా వీటిని ఆపే ప్రయత్నం జరగడంలేదు.ఇలాంటి నేరాలు జరిగితే వారిని వెంటాడి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించాలి.

-సరికొండశ్రీనివాసరాజు, వనస్థలిపురం

మి-టూ మహిళలకు ఉత్తేజం

మహిళలు బలపడింది. తనపైజరిగే దాడుల్ని ఎదుర్కొనేందుకు సమాయత్తమైంది. మగాళ్ల దాష్టీకాలను ప్రపంచానికి తెలియచేయాలని ఉద్యమించింది. ఎంతటి ఉన్నతస్థితిలో ఉన్నా తమపై మగాళ్లు చేసే అత్యాచారాలను,అవహేళనలను ఇకపై సహించేది లేదంటూ అటువంటి వారికి తగిని బుద్ధి చెప్పేందుకు 'మి-టూ' అనే సంస్థను నెలకొల్పిన ప్రపంచ మహిళల్ని ఉత్తేజపరుస్తోంది. స్త్రీగా తాను నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం వెతుక్కుంటూ ప్రగతిని కోరుకొంటోంది.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

ఇదేనా రోడ్ల తీరు?

నగరాల్లో పట్టణాల్లో ఉన్న రోడ్లను ఎవరూ పట్టించుకోరు. ఇక గ్రామాల్లోని పరిస్థితి వేరే చెప్పనవసరం లేదు. స్థానికులు ఎన్ని విజ్ఞప్తులు చేసినా పెడచెవిన పెడుతుంటారు. ఏ కేంద్ర మంత్రో లేక వారికన్న పెద్దవారో పర్యటనకు వస్తున్నారంటే రోడ్ల మరమ్మతు కార్యక్రమాలను చేపడుతుంటారు. అధ్వాన్నంగా ఉన్న రోడ్లను అందగా తయారు చేస్తుంటారు. వారలా వెళ్లగానే యధాస్థితి ఏపార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఇదే తీరు.

-మిథునం, హైదరాబాద్

ధరలను తగ్గించాలి

దీర్ఘకాలంగా నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల మధ్య తరగతి వారికి గుండెదడ పుట్టిస్తుంటే నిరుపేదలు బతుకుల మీద ఆశలు వదులుకోవలసి వస్తోంది. ఒక్కసారి పెరిగిన ధరలను ఎక్కువ ఆదాయం గల వర్గాల వారే తట్టుకోలేకపోతున్నారు. బియ్యం, నూనెలు, పప్పులు, తదితర వస్తువుల ధరలు కొన్నేళ్ల క్రితంతో పోల్చుకుంటే దాదాపు రెట్టింపు అయ్యాయి.

-జి. శ్రీనివాస్, కరీంనగర్‌జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

ఆహార ధాన్యాల కొనుగోలుకు కేంద్రం స్వస్తి!

పెట్ల వెంకటేశం

రైతుల నుంచి ఆహార ధాన్యాలను కొనుగోలు చేసే ప్రక్రియకు కేంద్ర ప్రభుత్వం స్వస్తి పలకనుంది. ఈ భారం రాష్ట్రాలపై వేస్తూ ఎంతో కొంత సబ్సిడీ ఇచ్చి చేతులు దులుపుకోడానికి యత్నిస్తోంది. శాంతాకుమార్ కమిటీ సిఫారసుల ప్రకారం రైతుల నుంచి కనీస మద్దతు ధరకు వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయరాదని కేంద్రం నిర్ణయించినట్టు స్పష్టమవుతోంది. దీనికి బదులుగా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆహార ధాన్యాల కొనుగోలు కోసం 30శాతం సబ్సిడీ అందిస్తుంది. సాధారణంగా కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ దిగబడులను ఫుడ్ కార్పొరేసన్ ద్వారా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయడం పరిపాటి. ఓపెన్ మార్కెట్‌లో ధరలు అకస్మాత్తుగా పడిపోయినప్పుడు ఎఫ్‌సిఐ కొనుగోలువల్ల కొంతవరకు నష్టం భర్తీఅవుతుంది. అయితే ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను పునర్ వ్యవస్థీకరించడానికి కేంద్ర ప్రభుత్వం మాజీ హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి ఆధ్వర్యాన ఉన్నతస్థాయి కమిటీని నియమించింది. ఈ కమిటీ తన అధ్యయన నివేదికను 2015జనవరి 21న ప్రధాని మోడీకి సమర్పించింది. నివేదిక అందిన మూడేళ్ల తరువాత దీన్ని అమలు చేయడానికి కేంద్రం నిర్ణయించింది. ఈనివేదిక ప్రకారం ఇకపై రైతుల నుంచి ఆహారధాన్యాలను ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు చేయబోదని, రాష్ట్ర ప్రభుత్వాలే కొనుగోలు చేపట్టాలని సూచిస్తూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు లేఖలు పంపింది. ఈ కొనుగోలుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం 30 శాతం సబ్సిడీ ఇస్తుందని వివరించింది. రైతులకు కనీస మద్దతు ధర కల్పించడం ఏటా ఎదురవుతున్న సమస్యే. ఈ సమయంలో రాజకీయపార్టీలు ఈఅంశాన్ని తమ రాజకీయ ప్రయోజనాలకు వినియోగించు కొంటున్నాయి. ఓటు బ్యాంకు రాజకీయాల ప్రభావం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలు కనీస మద్దతు ధర మించి అదనంగా చెల్లిస్తూ ఆహార ధాన్యాలను రైతుల నుంచి కొనుగోలు చేస్తే ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆ రాష్ట్రం నుంచి ఎక్కువగా ధాన్యాల సేకరణ చేయబోదని శాంతాకుమార్ కమిటీ తన నివేదికలో వెల్లడించింది. ఇదే విధంగా ఓటు బ్యాంకు రాజకీయ దృష్టితోనే కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ గోధుమలు, వరిధాన్యం కనీస మద్దతు ధరలను పెంచేస్తున్నట్టు నివేదిక అభిప్రాయపడింది.

ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, హర్యానా, మధ్యప్రదేశ్, ఒడిశా, పంజాబ్ తదితర రాష్ట్రాలు ఆహారధాన్యాల సేకరణలో అపారమయిన అనుభవాన్ని గడించాయని దీనికి తగ్గట్టు సరయిన వ్యవస్థను రూపొందించాయని కమిటీ పేర్కొంది. కేంద్రప్రభుత్వ ప్రస్తుత ప్రతిపాదనను పంజాబ్ ప్రభుత్వం వ్యతిరేకించింది. వ్యవసాయరంగానికి చాలా హాని కలిగిస్తుందని ఘాటుగా విమర్శించింది. కేంద్రం ఇవ్వనున్న 30 శాతం సబ్సిడీ చాలా స్వల్పమని, కనీసం 50 శాతం వరకయినా పెంచాలని తెలంగాణ వ్యవసాయ విభాగ కార్యదర్శి సి.పార్థసారధి పేర్కొన్నారు. ఈ సమస్యపై చర్చించడానికి రాష్ట్ర ప్రభుత్వాల అధికార యంత్రాంగంతో జనవరి 20న న్యూఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం సమావేశం నిర్వహిస్తుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీని 40 శాతం వరకు పెంచగలదన్న ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు. పండిన పంటలకు గిట్టుబాటు ధర లభించనప్పుడు రైతు నిరాశతో విసిగిపోతున్నాడు. అదేప్రధాన సమస్య. ధర కోసం నిలదీసినప్పుడు సర్కారు నిర్బంధానికి గురవుతున్నాడు. అయితే పంటకు కనీస మద్దతు ధర పెంచితే సమస్య పరిష్కారం అవుతుందా? కొందరు విశ్లేషకులు కనీస మద్దతు ధర పెంచితే ఆహార ద్రవ్యోల్బణానికి దారితీస్తుందని మరికొందరు రైతులు ఆదాయం పెరుగుతుందని విశ్లేషిస్తున్నారు. ఈరెండు వాదాలు తప్పుడు అభిప్రాయం కలిగినవే. కనీస మద్దతు ధర అంటే రైతు శ్రమకు తగిన ఫలితం అందించడమే. వాస్తవానికి ఇది రైతులకు భద్రత కల్పించే బీమా వంటిది. అంతేకాక రైతుల్లో చాలా మందికి కనీస ధర విధానం ఉందని కూడా తెలియదు. కేంద్ర ప్రభుత్వం 23 రకాల కనీస మద్దతు ధర నిర్ణయించింది.కానీ అధికారికంగా బియ్యం, గోధుమల



సేకరణవరకే కనీసమద్దతు ధరను అధికార యంత్రాంగం పరిమితం చేసింది. అదీ కూడా కేవలం కొన్ని రాష్ట్రాల్లోనే అమలు చేయడంపై దృష్టి కేంద్రీకరించింది.పంజాబ్, హర్యానా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో దీనిపై అవగాహన చాలా పరిమితంగా ఉంటోంది. జాతీయ నమూనా సర్వే (ఎన్ఎస్ఎస్)2013 వ్యవసాయదారుల కుటుంబాల పరిస్థితిపై నిర్వహించిన నమూనా సర్వేప్రకారం ధాన్యం, గోదుమలకు కూడా రైతుల్లో మూడింట రెండొంతుల మంది కన్నా తక్కువ మందికే కనీస మద్దతు ధరపై అవగాహన ఉంది.ఇతర పంటల విషయంలో కనీసమద్దతు ధరపై అవగాహన శూన్యమే. అంతేకాక నిర్దిష్ట నిష్పత్తిలో స్థానికప్రయివేట్ వ్యాపారులకు అమ్ముడవు తోంది. చిన్నరైతుల రుణంతోసంబంధం పెట్టుకుని ఎవరైతే రుణసాయంచేశారో వారికే తమపంటలను అమ్మడం ఆనవాయితీగా వస్తోంది.

2004 నుంచి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు తమ బడ్జెట్లలో వ్యవసాయరంగానికి రుణపరపతి పెంచుతూ ఆ మేరకు పంట రుణాలు ఇవ్వడానికి బడ్జెట్ కేటాయింపులు పెంచడం ప్రారంభించారు. అయినా ఎన్ఎస్ఎస్ డేటా ప్రకారం 40 శాతం కన్నా ఎక్కువ మంది రైతులు ప్రయివేట్ వడ్డీ వ్యాపారులపైనే రుణాల కోసం ఆధారపడుతున్నారు.రుణదాతలే పంట కొనుగోలుదారులైన వ్యాపారులు. రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా విశ్లేషణ ప్రకారం వ్యవసాయానికి అందుతున్న మొత్తం రుణాల్లో కాలానుగుణంగా ప్రత్యక్ష సాయంకన్నా పరోక్షరుణసాయమే పెరుగుతోంది. అంటే భారీస్థాయిలో వ్యవసాయరంగానికి రుణపరపతి పెరిగినట్టు కనిపిస్తుంది. కానీ వ్యవసాయ, వాణిజ్యసంస్థలు, కార్పొరేషన్ వృద్ధి చెందడానికి ఉపయోగపడుతున్నాయి. రైతులకు నేరుగా అందేది ఏదీ లేదు. పర్యవసానంగా మార్జినల్, చిన్న రైతులు వాణిజ్యం, పెట్టుబడిదారుపైనే ఆధారపడటం తప్పడం లేదు. వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధర కల్పనలో ప్రాంతాల వారీగా వ్యత్యాసం,పంటల సేకరణ, వ్యవసాయపరమైన రుణసౌకర్యం తదితర మౌలిక సమస్యలు పరిష్కారమైతే కానీ కేవలం కనీస మద్దతుధర పెంచడంవల్ల ఎక్కువ మంది రైతులకు ఎలాంటి ప్రయోజనం నెరవేరదు.మార్కెట్‌కు పంట ఎక్కువగా వచ్చి చేరినప్పుడు వివిధ రాష్ట్రప్రభుత్వాలు సరిగ్గా స్పందించక మౌనపాత్ర వహిస్తున్నాయి. కనీస మద్దతు ధరకన్నా తక్కువగా ధర దిగజారినప్పుడు జోక్యం చేసుకునిపంట సేకరణకు సిద్ధపడుతున్నాయి. కానీ అనేక సందర్భాల్లో పంట మార్కెట్ సీజన్ దాటాకనే అధికారయంత్రాంగం స్పందిస్తోంది. అప్పుడు సేకరణకు నిర్ణయిస్తోంది. చివరకు రైతులు వ్యాపారుల దయాదాక్షిణ్యాలపైనే తమపంటలను విడిచిపెట్టి వారెంత ఇస్తే అంత పుచ్చుకుంటున్నారు. దీని ప్రకంపనాలు చివరకు తమ పంటను తామే దగ్ధం చేసుకునే వరకు వెళ్తున్నాయి. లేదా నిరసనగా రోడ్లపైనే తమ పంటను విసిరేసి వెళ్లిపోతున్నారు. వ్యవసాయ ఆదాయానికి, వ్యవసాయేతర ఆదాయానికి మధ్య చాలా తేడా ఉంటున్నట్టు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. గ్రామీణ యువతలో నగర జీవన శైలి వైపు మక్కువ పెరగడం వల్ల వివిధ వ్యవసాయ కార్యక్రమాల ద్వారా ఆదాయం పెంచుకోడానికి ఒత్తిడి పెరుగుతోంది. కానీ తాము కోరుకున్న స్థాయిలో పంటసాగు వల్ల ఆదాయం రావడం లేదు. దీనికి విరుద్ధంగా మార్కెట్‌రంగం విస్తరించడం,వ్యవసాయ పెట్టుబడులవిధానాల్లో మార్పులు ఫలితంగా వ్యవసాయ పెట్టుబడుల వ్యయాలు బాగా పెరుగుతున్నాయి. అపరాలు, తృణధాన్యాలు,పప్పుధాన్యాల సాగువల్ల వచ్చే ఆదాయాలు 2004-05, 2013-14లో బాగా తగ్గాయని వ్యవసాయ మంత్రిత్వశాఖ, రైతు సంక్షేమ విభాగాల విశ్లేషణ వెల్లడిస్తోంది. ఆ సమయంలో కనీస మద్దతు ధర తగిన విధంగా పెరిగినా దాని ప్రభావం కనిపించలేదు. వరిధాన్యాన్ని సాగు చేసే 18 ప్రధాన రాష్ట్రాల్లో 50 రాష్ట్రాల్లో ఆదాయం బాగా తక్కువగా వచ్చింది. ఆరు రాష్ట్రాల్లో వ్యతిరేక ఫలితాలు కనిపించాయి. ఏడు రాష్ట్రాల్లో బొటాబొటిగా ఆదాయం పెరుగుదల కనిపించింది. ఉద్యానవనాలు తోటల పెంపకంవల్ల కూడా ఆదాయం కచ్చితంగా రాలేదు.దీనికి కారణం వ్యవసాయ మదుపులకు ఎక్కువ పెట్టుబడి పెట్టవలసి రావడమే. అలాగే కార్పొరేట్‌లో ధరలు నిలకడగా లేకపోవడం, అత్యంత బాధాకరమయిన విషయం ఏమిటంటే ఎరువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. 1991-92, 2013-14 సంవత్సరాల్లో యూరియా ధర 69 శాతానికి, డిఎపి (డై అమోనియం ఫాస్ఫేట్) పొటాష్ ధరలు 300 శాతం, 600 శాతం క్రమంగా పెరిగాయి.

9వేల 'శత్రు'ఆస్తుల విలువ లక్ష కోట్లు


కె.అమర్

మనదేశం నుంచి ఇతర దేశాలకు వలసపోయిన వారి ఆస్తులనుగుర్తించి ప్రస్తుత మార్కెట్ రేటుప్రకారం వాటివిలువను నిర్ణయించి వేలంద్వారా విక్రయించడానికి కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు హోం మంత్రిత్వశాఖ రంగం సిద్ధం చేస్తోంది. దేశం మొత్తం మీద ఇటువంటి ఆస్తులు 9400 వరకు ఉన్నట్టు అంచనా. ఇక్కడ కొన్నేళ్లు నివాసం ఉండి ఆ తరువాత చైనా లేదా పాకిస్థాన్ దేశాల పౌరసత్వం తీసుకున్న ఆస్తులు ఇవి. వీటిని శత్రు ఆస్తులు (ఎనిమీ ప్రాపర్టీస్) అని అంటారు. దీనికి సంబంధించిన ఎనిమీ ప్రాపర్టీ చట్టాన్ని ఇప్పుడు సవరించారు. దీని ప్రకారం దేశ విభజన సమయంలో కానీ లేదా తరువాతయినా ఎవరైతే భారత దేశం విడిచిపెట్టి ఆయా దేశాలకు వెళ్లి అక్కడి పౌరసత్వం పొందారో వారి తాలూకు ఇక్కడి ఆస్తులపై వారికి ఎలాంటి చట్టపరమయిన హక్కు ఉండదు. ఈ ఆస్తులపై ప్రస్తుతం సర్వే నిర్వహిస్తున్నారు. ఇప్పటికి 6289 ఎనిమీ ప్రాపర్టీస్‌పై సర్వే పూర్తయింది. ఇంకా మిగతా 2991 ఆస్తులపై సర్వే జరుగుతున్నట్టు ఉన్నతాధికార వర్గాలు కేంద్రహోంశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు వెల్లడించాయి. ఇప్పటికి సర్వే పూర్తయిన ఆస్తులను వీలయినంత త్వరగా వేలం వేయాల్సిందిగా హోంమంత్రి ఆదేశించారు. ఇటువంటి ఆస్తుల విలువ ప్రస్తుత మార్కెట్ ప్రకారం లక్ష కోట్ల రూపాయలకు మించి ఉంటుందని తేలింది. అందువల్ల ప్రభుత్వ ఆర్థిక వనరుల అవసరాల దృష్ట్యా ఈ ఆస్తుల అమ్మకం తక్షణం నిర్వహించాలని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ స్పష్టంచేశారు.ఇదేవిధంగా దేశవిభజన సమయంలో పాకిస్థాన్ నుంచి భారత దేశానికి వచ్చి స్థిరపడిన వారి ఆస్తులను పాకిస్థాన్ ప్రభుత్వం ఏనాడో వేలం వేసింది. రాష్ట్రాల్లో ఎక్కడయితే ఎనిమీ ప్రాపర్టీస్ ఉన్నాయో వాటిని గుర్తించడానికి వీలుగానోడల్ ఆఫీసర్లను నియమించాలని హోం మంత్రిత్వశాఖ రాష్ట్రాలను ఆదేశించింది.ఆయా ఆస్తులను గుర్తించడంతోపాటు ప్రస్తుతం అవి ఎవరి ఆధీనంలో ఉన్నాయో కూడా సమగ్రంగా వివరాలు సేకరించి నోడల్ ఆఫీసర్లు ప్రభుత్వానికి అందించాల్సి ఉంటుంది. ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం వాటి విలువ ఎంతో పరిగణించవలసి ఉంటుంది. దేశం మొత్తం మీద ఉన్న 9280 ఎనిమీ ప్రాపర్టీస్ అత్యధికంగా 4991 ఆస్తులు ఉత్తరప్రదేశ్‌లో ఉండగా, రెండవస్థానం పశ్చిమబెంగాల్‌లో 2735 ఆస్తుల వరకు ఉన్నాయి. న్యూఢిల్లీలో 487 ఆస్తులు ఉన్నాయి. ఈ ఆస్తుల్లో ఎక్కువ శాతం ముఖ్యమయిన ప్రాంతాల్లోనే ఉన్నాయి. వీటిలో ఎక్కువ భాగం వాణిజ్య కూడలి ప్రాంతాలుగా వర్థిల్లుతున్నాయని మంత్రిత్వశాఖ అధికార వర్గాలు వివరించాయి.

భూదాన భూములు మాయం

ఇదే విధంగా భూదాన భూముల వివరాలు కూడా సరిగ్గా రికార్డుల్లో ఉండడం లేదు.ఆచార్య వినోభావే భూదాన ఉద్యమం ముమ్మరంగా సాగించినప్పుడు 1951లో దాదాపు 23,034 ఎకరాలు ఈ జాబితాలో చేరాయి. ఇందులో భూసా ్వములు 14,720 ఎకరాలను దానం చేశారు. రానురాను అక్రమార్కుల ఆక్రమణల వల్ల 4800 ఎకరాలు రికార్డులలో కనబడకుండాపోయాయి. 13,101 ఎకరాలకు ఎలాంటి సర్వే నెంబర్లులేవు. 19,929 ఎకరాలకు మాత్రమే సర్వే నెంబర్లు ఉన్నాయి. 1951లో తెలంగాణలోని పోచంపల్లి గ్రామానికి వచ్చారు. ఒకప్పుడు ఈ గ్రామం నల్లగొండ జిల్లాలో ఉండేది. ఆ తరువాత ఇప్పుడు యాదగిరి భువనగిరి జిల్లాలో చేరింది. భూదాన యజ్ఞబోర్డు తనిఖీలో 11,470ఎకరాలు మాత్రమే ఇబ్రహింపట్నం, కందుకూరు, హయత్‌నగర్ ప్రాంతాల్లో బయటపడ్డాయి.

మంటలు ఆర్పే సిబ్బందికే ప్రమాదాలా?



కనుకుల
యాదగిరి రెడ్డి

ప్రమాదాలునివారించే సిబ్బందికే భద్రత కరువై ప్రమాదాల బారిన పడవలసిన పరిస్థితి ఏర్పడుతోంది. రాష్ట్ర వైపరీత్యాల నివారణ, అగ్నినివారణ, భద్రతా సర్వీస్ విభాగం ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కోడానికి కావలసిన రక్షణ పరికరాలు, దుస్తులు, హెల్మెట్లు, సూట్లు,మాస్కులు లేకపోవడమే ప్రధాన కారణం. ఇప్పటికే ఈ విభాగానికి సిబ్బంది కొరత పట్టి పీడిస్తుండగా కావలసిన భద్రతా పరికరాలు లేకపోవడం కోరి ప్రమాదాన్ని తెస్తోంది. తెలంగాణలో ఏటా సరాసరిన 8000అగ్ని ప్రమాదాలు నమోదవుతున్నాయి.అగ్నిమాపక సిబ్బంది ఎక్కడ ఏఅగ్ని ప్రమాదం జరిగినా తక్షణంమంటలను ఆర్పడం తమ బాధ్యత. కానీ ఈ సాహసంతో తమ ఒంటికి మంటలంటుకునే ప్రమాదాలు కూడా తరచుగా జరుగుతున్నాయి. ఇటీవలనే హైదరాబాదనగరంలో జరిగిన పెట్రోలు ట్యాంకర్ అగ్ని ప్రమాదంలో మౌలాలి ఫైర్ స్టేషన్ నుంచి ఫైర్ ఇంజన్లు వచ్చాయి. ఈ సిబ్బందిలో ముగ్గురికి చెవులు, చేతులకు కాలిన గాయాలు కావడం గమనార్హం. ఈ ముగ్గురూ తమకు తాము సరిగ్గా రక్షించుకోలేకపోయారు సరికదా మిగతా సిబ్బంది కూడా వీరిని సరిగ్గా కాపాడలేకపోయారు. సిబ్బందిలో ఒక రు కేప్ హెల్మెట్ పెట్టుకోవడంతో మంటలు అంటుకుని గాయ పడ్డాడు. ఇటువంటి కేప్ హెల్మెట్లు ఏమాత్రం రక్షణ కల్పించవు. 'నా చెవి వెనుక భాగం కాలింది. సగం హెల్మెట్‌నే ధరించడంతో ఇది జరిగింది. ముఖం అంతా కప్పి ఉండే ఇటంర్నేషనల్ గ్రేడ్ ఫైర్ ఫై టింగ్ హెల్మెట్‌లు తమకు అందిస్తే ఇటువంటి ప్రమాదాలు జరగవని గాయపడిన ఫైర్ ఫైటర్ ఎం. భీమ్‌రావు చెప్పారు.

ఇదే సమయంలో ఫైర్ స్టేషన్లలో వసతులు ప్రస్తావించవలసి ఉంది.సనత్‌నగర్ ఫైర్ స్టేషన్‌లో సిబ్బంది అవసరాలకు ప్రత్యేకించి టాయిలెట్లు లేవు. అదే కాంపౌండ్‌లోసిబ్బంది మూత్రవిసర్జన చేయవలసి వస్తోంది. ఫైర్ స్టేషన్ల అధ్వాన్న స్థితికి ఇదొక తార్కాణం. ఈ స్టేషన్‌ను ఎర్రగడ్డ ప్రాంతంలో తరలించడానికి స్థలాన్ని పరిశీలిస్తున్నామని రీజినల్ ఫైర్ ఆఫీసర్ వి. పాపయ్య చెప్పారు. ఇటువంటి పరిస్థితే కూకట్‌పల్లి ఫైర్ స్టేషన్ వద్ద కనిపిస్తోంది. జెఎన్‌టియు క్యాంపస్‌లో చిన్న షెడ్డునే ఫైర్ స్టేషన్‌గా నిర్వహిస్తున్నారు. ఇక్కడ పార్కింగ్ స్థలం అంటూ ఏదీ లేదు. 'కనీస సిబ్బందితో, కనీస పరికరాలతో ఎలాంటి ప్రమాదం అయినా ఎదుర్కొనేలా శిక్షణ ఇచ్చారు. ఆ విధంగానే సర్దుకుని పోతున్నాం'అని సుందర్ రాజ్ అనే ఫైర్ ఫైటర్ చెప్పారు. ఇటీవలనే ఈయన ఫైర్ సర్వీస్‌లో చేరారు. తెలంగాణ స్టేట్ డైసాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సేఫ్టీ సర్వీసెస్ డిపార్టుమెంట్ (టిఎస్‌డిఆర్ఎఫ్ఎస్‌డి)ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.గోవింద్ తమ దీనస్థితిని వివరిస్తూ సిబ్బంది మంటలను ఆర్పడానికి కావలసిన భద్రతాపరికరాలు, మాస్కులు, సూట్లు, తదితరాలన్నీ సరిగ్గా లేవని పేర్కొన్నారు. కనీస భద్రత కూడా కరువైందని ఆరోపించారు. మ్యూచువల్ ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ స్కీమ్ 'రక్షణ' కింద ఫైర్‌ఫైటర్స్,ఆఫీసర్లు అగ్ని ప్రమాదానికి గురై గాయలపాలయినా, మృతి చెందినా మూడు లక్షల నుంచి ఆరు లక్షల రూపాయల వరకు ఆర్థికసాయం అందుతుంది. ఫైర్ ఫైటర్ల జీవిత భద్రతకు ప్రత్యేకించి ఎలాంటిబీమా పాలసీ లేకపోవడం గమనార్హం. ప్రభుత్వ పరిధిలోని ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ఫైర్ ఫైటర్స్, ఆఫీసర్లు రూ.500,రూ.1000 వంతున ప్రతినెలా రిటైర్ మెంట్ అయ్యే వరకు చెల్లిస్తుంటారు. ఎవరైనా తీవ్రంగా గాయపడితే వారికి అయ్యే వైద్య ఖర్చులను ప్రభుత్వం ఈ పథకం కింద భర్తీ చేస్తుంది. ఈ సమస్యల సుడిగుండంలో సతమతమవుతూ తెలంగాణలో అగ్ని ప్రమాదాల నివారణవిభాగం పేరుకేఉంది తప్పచర్యలు తీసుకోవడంలో నిస్సహాయత కనిపిస్తోందన్న విమర్శలు మాత్రం ఎక్కువగా వినిపిస్తున్నాయి. పరిశ్రమలు,విద్యాసంస్థలు, వాణిజ్య సముదాయాలు ఇలా ఎన్నో ఉన్నా ప్రమాదాల నుంచి ముఖ్యంగా అగ్ని ప్రమాదాల నుంచి రక్షించుకోడానికి వీలుగా ఎలాంటి భద్రత ఏర్పాట్లు చేశారో పర్యవేక్షించాల్సిన యంత్రాంగం లంచాలకు లొంగి చూసీచూడనట్టు వ్యవహరిస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. కొన్ని కోట్ల మంది జనాభా గలిగిన భాగ్యనగరంతో సహా మిగతా నగరాల్లో కూడా అగ్ని ప్రమాదాలను నివారించే ఫైర్‌స్టేషన్లు తగిన న్నిలేవు. రాష్ట్రంలో గతంలోఫైర్ అవుట్‌పోస్టులను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో మొత్తం 15ఫైర్ అవుట్ పోస్టులున్నాయి.ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు అప్పటి ప్రభుత్వం 2003, 2004 సంవత్సరాల్లో జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఇవి ఏర్పాటు అయ్యాయి.ఇవన్నీ ప్రయివేట్ యాజమాన్యాల ఆధీనంలో కాంట్రాక్టు పద్ధతిపై నడుస్తున్నాయి. కొన్ని నెలలక్రితం నగరంలోని రాజేంద్రనగర్‌లో అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఆరుగురు కార్మికులు బలయ్యారు. ఆ ప్రమాదాన్ని అరికట్టడానికి రాజేంద్రనగర్‌లోని ఫైర్ అవుట్ పోస్టు సిబ్బంది ఎంతో శ్రమపడాల్సి వచ్చింది. అయితే ఇక్కడ గుర్తించాల్సిన అంశం ఏమిటంటే ఫైర్ అవుట్ పోస్టులను ఎవరైతే నిర్వహిస్తున్నారో వారు అనేక అవ కతవకలకు పాల్పడుతున్నారు. కాంట్రాక్టర్ల చెప్పుచేతుల్లో పనిచేసే సిబ్బందికి చాలా తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని అగ్ని ప్రమాదాల నివారణ విభాగం ప్రధాన కేంద్రానికి ఫిర్యాదులుఅందాయి.ఈ ఫిర్యాదులపై ఉన్నతాధికారులు దర్యాప్తు చేయగా నెలకు 6500 మాత్రమే సిబ్బందికి చెల్లిస్తున్నట్టు బయటపడింది.అవుట్‌పోస్టులో ఫైర్‌మెన్‌తో కలిపి 16 మంది ఉద్యోగులు ఉండాలి.వీరందరికీ అగ్ని ప్రమాదాలను ఎలా నివారించాలో శిక్షణ ఇస్తారు. అయితే అవుట్ పోస్టుకు వెళ్లే కాల్స్ చాలా వరకు సమీపాన ఉన్న ఫైర్ స్టేషన్‌కు పంపడం సాధారణంగా జరుగుతోంది. దీనికి కారణం అవుట్ పోస్టులో పూర్తిస్థాయిసమర్థులైన సిబ్బందిసౌకర్యాలు లేకపోవడమే.ఈ అవుట్ పోస్టులను నిర్వ హించే కాంట్రాక్టర్లకు ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం ఏటా 20 లక్షల రూపాయలు చెల్లిస్తోంది. ఈ మొత్తాన్ని వారు సిబ్బందికి జీతాలు, ఇతర అత్యవసరాలకు వినియోగించాల్సి ఉంటుంది. కానీ ఇవన్నీ సక్రమంగా జరగడం లేదు. అందువల్ల ఫైర్ అవుట్ పోస్టు లను క్రమబద్ధీకరించడానికి అగ్ని ప్రమాదాల నివారణ విభాగం ప్రభుత్వానికి కొన్ని ప్రతిపాదనలు పంపింది.ఇందులో ప్రధానమయి నది కాంట్రాక్టు కింద తీసుకున్న 250 మంది సిబ్బందిని హోమ్ గార్డులుగా పరిగణించడం. ఈవిధంగా వారిని గుర్తిస్తే వారంతా అగ్ని ప్రమాద నివారణ విభాగం పర్య వేక్షణలోకి వస్తారు. ప్రస్తు తానికి ఈ సిబ్బందిపై అగ్నిమాపక శాఖ నియంత్రణ ఏదీ లేదు. అలాగే ఈ అవుట్ పోస్టు సిబ్బంది రెగ్యు లర్ ఫైర్‌మెన్‌లా అంత సామర్థ్యం కలిగిన వారు కాదు. దీనివల్ల ప్రమాదాలు జరిగేటప్పుడు ఈ సిబ్బంది తమ సామర్థ్యాన్ని చూప లేకపోతున్నారు. అవుట్ పోస్టులను రెగ్యులర్ ఫైర్ స్టేషన్ల మాదిరి పోల్చిచూడలేం. వీటన్నిటినీ క్రమబద్ధీకరించి అవుట్ పోస్టుల స్థానే ఫైర్ స్టేషన్లు నెలకొల్పాలని అగ్నిమాపక శాఖ ప్రభుత్వాన్ని కోరుతోంది. ప్రస్తుతం తెలంగాణరాష్ట్రంలో 96 ఫైర్ స్టేషన్లు ఉన్నాయి. వీటిలో20 కిపైగా హైదరాబాద్‌నగరంలోనే ఉన్నాయి.

ఏటా నగరంలో చోటు చేసుకుంటున్న వేలాది అగ్ని ప్రమాదాల్లో భారీ సంఖ్యలో ప్రాణనష్టం సంభవిస్తోంది. ఆస్తినష్టం భారీస్థాయిలో చోటుచేసుకుంటున్నా వీటిని నివారించేందుకుచర్యలు కాన రావట్లేదు. నగరానికి వలసవచ్చిన ఆరుగురు కార్మికులు రాజేంద్రనగర్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో మృతిచెందారు. చిన్న స్థలంలో పదులసంఖ్యలో కార్మికులతో ఎయిర్‌కూలర్ల తయారీని నిర్వహించడాన్ని అధికారులు ముందుగా గుర్తించి ఉన్నాఇలాంటి నష్టం తప్పేది.అత్తాపూర్ పీవీ ఎక్స్‌ప్రెస్‌వే పిల్లర్ నెం.159వద్ద ఓ ఎయిర్‌కూలర్ గోదాంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ప్రమోద్ అనేవ్యక్తి తగిన జాగ్రత్తలు పాటించకుండా కూలర్లు తయారు చేయడం కార్మికులు గోదాంలో నిద్రిస్తుండగా బయట తాళం వేయడంతో లోపల ఉన్న వారు మంటలనుంచి తప్పించుకోలేక పోయారు. చివరకు మంటల్లో ఆరుగురు కాలిబూడిదైపోయారు. ఇలాంటి పరిశ్రమలు రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో చాలానే నడుస్తున్నాయి.ఏ ఒక్కదానికీ అనుమతిలేదు. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండానే ఇవి కొనసాగుతున్నా అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు.వారు ఇచ్చే లంచాలకు ఆశపడి ఉపేక్ష వహిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కాటే దాన్, గగన్‌పహాడ్,పారిశ్రామికవాడలతో పాటు నొనెం బర్, చింత ల్‌మెట్, ఎంఎంపహాడీ, హ్యాపీహోమ్స్, కిషన్‌బాగ్, శివరాంపల్లి తదితర ప్రాంతాల్లో కూలర్లను తయారు చేసే కుటీర పరిశ్రమలు చాలానే ఉన్నాయి. వీటిలో ఏ ఒక్కదానికి అనుమతులు లేవు. హైదరాబాద్ మహానగరంలో పలు ప్రదేశాల్లో అగ్ని ప్రమాదాలు జరిగి ఏటా చాలా మందిప్రాణాలు కోల్పోతున్నారు. వీటిని నిలువరించేందుకు రూపొందించిన నిబంధనలను ఎక్కువ మంది పట్టించుకోవట్లేదు.జనసందోహంతో ఉండే ప్రదేశాల్లో విధిగా అగ్ని ప్రమాద నివారణ పరికరాలు ఏర్పాటు చేయాలనే నిబంధనలు ఆచరణలో కార్యరూపం దాల్చడం లేదు. ఫలితంగా అగ్ని ప్రమాదాల్లో భారీ స్థాయిలో ఆస్తినష్టంతో పాటు చాలామంది ప్రాణాలను కోల్పోతున్నారు.ఇలాంటి పరిస్థితులను ముందస్తుగా గుర్తించి సంబంధిత భవన యాజమాన్యాలు, నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టాలి.

Dwaraka

పొలిటికల్ పవర్ ముందు తలదించిన 'ఖాకీ'

- కృష్ణా జిల్లాలో జోరుగా సంక్రాంతి జూదాలు - జాడ లేని జూద నివారణ కమిటీలు

గన్నవరం(కృష్ణా), విజయవాడ, జనవరి 16, ప్రభాతవార్త: పొలిటికల్ పవర్.... ముందు పోలీస్ పవర్... పనిచేయలేదు. సంక్రాంతి జూదాలను ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించటమంటూ పోలీస్ అధికారులు 10రోజుల ముందు నుండి ఊదర గొట్టినా....చివరికి పొలిటికల్ 'పవర్'కు దాసోహమన్నారు. పోలీస్ హెచ్చరికలు, కోర్టు ఉత్తర్వులను ఆదేశాలను లెక్క చేయకుండా రాజకీయనాయకులు బరితెగించటం జూదాల నివారణకు డివిజన్, మండలస్థాయిలో కమిటీలు ఏర్పాటుచేసినట్లు పోలీస్ అధికారులు చేసిన ప్రకటనలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయి. సంక్రాంతి మూడురోజుల పాటు ప్రజాప్రతినిధుల కనుసన్నల మధ్య కృష్ణా జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల సంక్రాంతి జూదాలు యధేచ్ఛగా సాగాయి. 14వతేదీ మధ్యాహ్నం వరకు పోలీసులు జూదాలను అడ్డుకున్నా తరువాత ప్రజాప్రతినిధులు నేరుగా రంగప్రవేశం చేయటంతో పోలీసులు పక్కకు తప్పుకున్నారు. దీంతో సంక్రాంతి సంబరాలపేరిట జూదాలకు తెరలేచింది. 14వతేదీ మధ్యాహ్నం నుండి ప్రారంభమైన సంక్రాంతి జూదాలు 16వతేదీరాత్రి వరకు కొనసాగాయి. కోడిపందాల పేరుతో పలు ప్రాంతాల్లో బరిలు ఏర్పాటుచేయగా, పేరుకి కోడిపందాలే అయినప్పటికీ పేకాట, జూదమే ప్రధానంగా సాగటం గమనార్హం. గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం అంపాపురం, గన్నవరం మండలం గోపవరపుగూడెం, ఉంగుటూరు మండలం ఇందుపల్లిలో భారీజూదశిబిరాలు ఏర్పాటు చేసారు. కోర్టు ఉత్తర్వులను దిక్కరించి కోళ్ళకు కత్తులు కట్టిమరీ పందాలు వేసారు. కత్తులు కట్టిన కోళ్ళు ఒకదానిని ఒకటి కత్తులతో పొడుచుకుంటుంటే పెందెంరాయుళ్ళు ఉత్సాహంతో ఆస్వాదించారు. రణరంగంలో మరణించిన కోళ్ళను రూ.2వేలవరకు కొనుగోలు చేసారు. ఈపందాల రూపంలో లక్షలాది కోళ్ళు దెబ్బలపాలుకాగా, ఇంతేసంఖ్యలో మృత్యువాత పడ్డాయి. గన్నవరం నియోజకవర్గంలో జాతీయరహదారి పక్కనే అంపాపురం గ్రామంలోని రియల్ వెంచర్‌లోది పెద్దబరి కాగా ఇక్కడ తెలుగుదేశం నాయకులు ఆధ్వర్యంలో సాగిన ఈజూదాల్లో నిర్వాహకులు కోటి రూపాయలకు పైగా సంపాదించినట్లు సమాచారం. ఇక్కడ లక్షల్లో పందాలు కాసే పెద్దబరితోపాటు, మరో 5చిన్న బరులు ఏర్పాటుచేయగా, కోతముక్క కేంద్రాలు నాలుగు ఏర్పాటుచేసారు. దీంతో పాటు చిన్న జూదరుల కోసం చిన్న చిన్న జూదాలు నిర్వహించారు. ఇక్కడ జూదశాలలను విభజించిన నిర్వాహకులు మూడు రోజుల పాటు



అంపాపురంలో తలపడుతున్న కోళ్లు

రోజువారీగా వేరే వ్యక్తులకు లీజుకు ఇచ్చేసారు. ఒక్కో కోతముక్క శిబిరం నుండి రోజుకి రూ.3 లక్షలు లీజుగా వసూలు చేసినట్లు సమాచారం. లీజుతోపాటు పోలీస్, రెవెన్యూ, మీడియా పేరుతో లీజుకు తీసుకున్న వారి నుండి వసూళ్ళు చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇక్కడ ఒక్కో కోడిపందెం రూ.5వేల నుండి రూ.10లక్షల వరకు సాగింది. కోడిపందాల్లో పందెం కాసిన నగదు నుండి 10 శాతం నిర్వహణా ఖర్చుల పేరుతో వసూలు చేసారు. ఈమూడురోజుల్లో ఇక్కడకు భారీసంఖ్యలో జూదరులు రావటంతో కోట్లాదిరూపాయలు చేతులు మారాయి. ఈశిబిరాలకు వచ్చే జూదరులకు అన్ని వసతులు ఏర్పాటుచేసారు. రాత్రిళ్ళు ఆటలు కొనసాగించేందుకు జనరేటర్‌లుపెట్టి మరీ లైటింగ్ ఏర్పాటుతోపాటు, జూదశిబిరం వద్దే పలావుబళ్ళు, బడ్డీకొట్లు, ఇస్‌క్రీములు, బెల్టుదుకాణాలను లీజు పద్ధతిపై బయటి వ్యక్తులకు ఇచ్చారు. పగలు రాత్రి తేడా లేకుండా ఇంత తతంగం జరుగుతున్నా పోలీసులు పట్టించుకోక పోవటంపై పెద్దఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. గత ఏడాది కన్నా ఈఏడాది ఎక్కువ మండి జూదరులు ఇక్కడకు వచ్చినట్లు అంచనా. గోపవరపుగూడెం, అంపాపురం బరిల్లో పలు కొట్లాటలు, ఘర్షణలు చోటుచేసుకున్నాయి.

కృష్ణాజిల్లా వ్యాప్తంగా జగ్గయ్యపేటమండలం షేర్‌మహ్మద్‌పేట, చిలకల్లు, జి.కొండూరు మండలం వెలగలేరు, మైలవరంమండలం వెల్వడం, విజయవాడ సమీపంలోని, పోరంకి, ఈడ్పుగల్లులో పందాలను ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ప్రారంభించగా, గొడవర్రులో ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ పందాలను ప్రారంబించాడు. ఇంకా గుడివాడ, మచిలీపట్నం, బంటుమిల్లి, మోపిదేవి, ఘంటసాలలోనూ, నూజివీడు మండలం పోతిరెడ్డిపల్లి, సుంకొల్లు, యం.ఎన్.పాలెం తదితర ప్రాంతాల్లో భారీజూదశిబిరాలు ఏర్పాటుచేసారు. నూజివీడు డివిజన్‌లో చిన్న బరికి లక్ష, పెద్దబరికి రూ.5లక్షల వరకు పోలీస్ అధికారులకు అందచేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

పోలీసులపై సడలుతున్న నమ్మకం

జూదాలను నిలువరిస్తామంటూ పోలీసులు చేసిన ప్రకటనలు ఉత్తగాలి మాటలు కావటంతో పోలీసులపై ప్రజలకు నమ్మకం సడలిపోయే ప్రమాదం ఉంది. గత కొన్ని రోజులుగా ఐపిఎస్ అధికారులు జూదాలు అరికడతామంటూ విపరీతంగా ప్రచారం చేసారు. వీరి మాటలను ప్రజల నమ్మినా నమ్మకపోయినా జూదాలు మాత్రం ఆగకపోవటంతో ఐపిఎస్ అధికారులు చెప్పిన మాటలకే విలువలేకుండా పోవటంతో పోలీసులు చెప్పే మాటలు, చేసే చేష్టలకు పొంతన ఉండదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుత ఘటనలతో ఇక ముందు పోలీస్ అధికారులు ఏం చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితిలేకుండా పోయింది. దీంతో మొత్తం పోలీస్ వ్యవస్థపైనే నమ్మకం సడలిపోయే దుస్థితి నెలకొంది. ఇదిలా ఉండగా ఇంత భారీగా జరుగుతున్న జూదాలు కనిపించని పోలీసులు చిల్లర జూదాలు ఆడుతున్న సామన్య జూదరులను, అనామకులను అరెస్టులు చేయటం శోచనీయం. బారీజూదాలను అరికట్టలేని పోలీసులు తమను అరెస్ట్‌చేయటం దారుణమని, వారికి ఒకన్యాయం మాకు ఒక న్యాయమా అని ప్రశ్నిస్తున్నారు. కేవలం జూదా లను అపలేక పోతే ఎప్పుడైనా మతఘర్షణలు, కులఘర్షణలు చోటుచేసుకుంటే వాటిని అపగల సత్తా పోలీసులకు ఉందా అన్న అనుమానం తలెత్తుతుంది.

ఏటా పెరుగుతున్న జూదరులు

సంక్రాంతి పేరుతో జరుగుతున్న జూదాలకు కొత్తవారు ఎక్కువగా ఆకర్షితులవుతున్నారు. ముఖ్యంగా యువత, చిన్నారులు సైతం జూదాల్లో పాల్గొంటున్నారు. మూడురోజులపాటు అడ్డూఅదుప లేకుండా జూదాలుసాగుతుండటంతో యువత పెద్ద ఎత్తున తరలివచ్చి కోతముక్క ఆటాడుతున్నారు. ప్రతిఏటా జూదశాలల వద్ద పెరుగుతున్న యువ కుల తాకిడి ఈవిషయాన్ని తేటతెల్లం చేస్తుంది. మూడురోజులు పాటు జూదాల్లో పాల్గొన్న వీరంతా ఆతరువాత జూదవ్యసనానికి బానిసలుగా మారు తూ తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారు. రాష్ట్రాభివృద్ధికి, దేశాభివృద్ధికి పాటు పడాల్సిన యువత ఈవిధంగా జూదరులుగా మారటం ఏమాత్రం క్షేమం కాదు. రాష్ట్రజనాభాలో కేవలం 0.05శాతం కన్నా తక్కవమందే జూదంఅడుతారన్నది ఒక అంచనా. వీరికోసం ప్రభుత్వం నిబంధనలు సడలించటం జూదాలకు అనుమతులు ఇవ్వటం అవసరమా అన్న చర్చ తలెత్తుతుంది. సంక్రాంతి సంబరాల పేరుతో జూదాలను నిర్వ హించి డబ్బుపోగేసుకోవటం ప్రజాప్రతినిధులకు అలవాటుగా మారింది.

కోర్టు ఆదేశాలు అమలు చేయలేరా?

రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా నడుచుకోవాల్సిన బాధ్యత, ప్రజాప్రతినిధులు, ప్రజలు, అధికారులపై ఉండగా, ప్రస్తుతం పేకాట కోడిపందాలు నిర్వహించటం కోర్టు ఆదేశాలను దిక్కరించటమే అవుతుంది. కోర్టు ఆదేశాలను అమలు చేయటంలో విఫలమైన పోలీసు వ్యవస్థపై కోర్టు ఏవిధంగా స్పందిస్తుందో వేచి చూడాల్సిందే.

ప్రతిఒక్కరూ గోవులను పూజించాలి

ఉవ రాష్ట్రపతి వెంకయ్యనాయుడు



సోమవారం అక్షర విద్యాలయం గోశాలలో గోపూజ చేస్తున్న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు దంపతులు

నెల్లూరు (వెంకటాచలం), జనవరి 16, ప్రభాతవార్త: గోవులను ప్రతి ఒక్కరు పూజించాలని పెద్దలకాలం నుంచి గోవులను పూజించేవారని, నేటి తరం యవత కూడా గోవులను పూజించాలని పిలుపునిచ్చారు. శ్రీపొట్టి శ్రీరాములునెల్లూరు జిల్లా వెంకటాచలంలోని అక్షర విద్యాలయంలో సోమవారం గోశాలలో గోవులకు ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు కుటుంబ సభ్యులు గోపూజ నిర్వహించారు. గతంలో వ్యవసాయ పనులన్నింటిని పశువుల ద్వారా చేసేవారని, అయితే ఇప్పుడు గోవులు నశించిపోతున్నాయని, గోవులను రక్షించుకోవాల్సిన నన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మన పెద్దలను స్మరించుకోవాలని, ప్రతి ఏడాది వచ్చే సంక్రాంతి రోజున వారిని గుర్తు చేసుకోవాలన్నారు. పండుగల విశిష్టత గురించి తెలుసుకుని పండుగలకు ప్రతి ఒక్కరు స్వంత గ్రామాలకు వచ్చి ఉమ్మడిగా కుటుంబ సభ్యులతో కలిసి పండుగ జరుపుకుంటే అంతకంటే ఆనందం మరొకటి లేదన్నారు. ప్రతి ఒక్కరు సంస్కృతి, సంప్రదాయలను కాపాడాలన్నారు. అయన వెంట స్వర్ణభారత్ మేనేజింగ్ ట్రస్టీ దీపా వెంకట్, ఉపరాష్ట్రపతి సతీమణి ఉషమ్మ, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రైతుల నుంచి తక్షణం ధాన్యాన్ని కొనండి

మద్ధతు ధర చెల్లించి రైతులను ఆదుకోండి: సిఎం చంద్రబాబు

అమరావతి, జనవరి 16, ప్రభాతవార్త: ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు అమ్మకంలో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించి తక్షణం ధాన్యం కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పౌరసరఫరాలశాఖను ఆదేశించారు. పట్టిసీమ నీటితో అధిక దిగుబడులు వచ్చినపపటికీ పౌరసరఫరాలశాఖ ఆంక్షల మూలంగా రైతులు కల్లాల్లోనే ధాన్యాన్ని నిల్వ ఉంచుకోవాల్సిన దుస్థితి నెలకొందన్న విషయం తెలిసి సీఎం చంద్రబాబు ఆవేదనకు గురయ్యారు. రైతుల నుంచి దాన్యం కొనుగోలుపై ఆంక్షలు విధించి ఇబ్బందులు గురు చేస్తున్న కృష్ణాజిల్లా రెవిన్యూ యంత్రాంగంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు, రైస్ మిల్స్ అసోషియేషన్ నాయకులు ఉండవల్లిలోని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ధాన్యం కొనుగోలులో ముఖ్యంగా కృష్ణాజిల్లాలో పౌరసరఫరాలశాఖ ఆంక్షలుతో ఎదురవుతున్న సమస్యలను వివరించారు. ఆ విషయంపై పౌరసరఫరాల కమిషనర్ రాజశేఖర్, కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ విజయకృష్ణను పిలిపించి మాట్లాడారు. రైతుల వద్ద నున్న ధాన్యాన్ని తక్షణం కొనుగోలు చేసి సమస్య పరిష్కరించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ధాన్యానికి మద్ధతు ధర చెల్లించాలని కూడా ఆదేశించారు.

రంగంపేటలో 'జల్లికట్టు'కు పోటెత్తిన జనం

ఇద్దరికి గాయాలు.. ఆకట్టుకున్న నారా బ్రాహ్మిణి, దేవాన్ష్



మంగళవారం చిత్తూరు జిల్లాలో జల్లికట్టు పోటీలలో ఉత్సహాంతో పాల్గొన్న యువత

చంద్రగిరి, జనవరి 17, ప్రభాతవార్త: జల్లికట్టు పోటీలలో పశువుకొమ్ములకు కట్టే కట్టెడకోసం ఉరకలేసిన ఉత్సహాంతో యువత ఎగిసిపడింది. చిత్తూరు జిల్లా, ఆరేపల్లి రంగంపేట, శేషాపురం గ్రామాలలో మంగళవారం పలకల పండుగ (జల్లికట్టు) అంగరంగ వైభవంగా జరిగింది. సంక్రాంతి సంబరాలలో ముఖ్యమైన పశువుల (కనుమ) పండుగ వేడుకగా నిర్వహించడం రైతన్నలకు ఆంకాక్ష. సంప్రదాయానుసారం సంక్రాంతికి రైతు పండించిన పంటలను నూర్పిడి గావించి ఇళ్ళలోని గాదెలకు చేర్చుతారు. ఏడాది కాలం తమకు వ్యవసాయ సాగులో సాయంగా నిలిచిన పశువులను పూజించుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. కనుమ పండుగ రోజున పశువులను శుభ్రంగా కడుగుతారు. ఆపై వాటి కొమ్ములను పైపైమెరుగులు దిద్ది వాటికి రంగులు అద్ది అందంగా ముస్తాబు చేస్తారు. ఒక చెక్కను అందంగా మలచి దానికి పశువుకొమ్ముకు దతారు. ఆ విధంగా సిద్దమైన పశువును జనంమధ్యలోకి విడిచిపెడతారు. పౌరుషంతో రంకెలేసే ఆ పశువును నిలువరించిన వారు ధీరుడుగా ఫీలవుతాడు. ఈ జల్లికట్టును తిలకించడానికి జిల్లా నలుమూల నుండే కాకుండా కర్ణాటక నుండి యువత పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ క్రమంలో ఇద్దరు వ్యక్తులు గాయపడినట్లు తెలిసింది.

మీతిమిరిన యువత ఉత్సాహం

జల్లికట్టు సంబరాలను తిలకించేందుకు తరలివచ్చిన యువకులు, పెద్దలు, పిల్లలు వ్యత్యాసం లేకుండా మద్యం మత్తులో మునిగితేలారు. ఈలలు కేరింతలు, అరుపులతో పండుగ సంబరాలను అంబరాన్నంటేలా చేశారు.

ముఖ్యమంత్రి రాకతో పటిష్ట బందోబస్తు

సిఎం చంద్రబాబు సంక్రాంతి సంబరాలను తన స్వగ్రామంలో జరుపుకునేందుకు కుటుంబంతో సహా ఇక్కడే వుండటంతో డిఐజి ప్రభాకర్‌రావు, అర్బన్ ఎస్పీ అభిషేక్ మహంతి, ఏఎస్పీ స్వామి, ఇతర సిఐలు, ఎస్‌ఐలు, సిబ్బంది పెద్దఎత్తున రంగంపేటకు చేరుకుని పర్యవేక్షించారు. ప్రశాంతంగా జల్లికట్టు ముగియడంతో పాటు ముఖ్యమంత్రి పర్యటన పూర్తికావడంతో పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు.

ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన బ్రాహ్మిణి, దేవాన్ష్

పశువుల పండుగలో నిర్వహించిన జల్లికట్టుకు హీరో బాలక్రిష్ణ కుమార్తె, ముఖ్యమంత్రి కోడలు వారి ముద్దుల మనవడు దేవాన్ష్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పటిష్ట బందోబస్తు నడుమ తల్లీ కుమారుడు ఎద్దుల బండిపై ఊరేగారు. ప్రజలను వీరి ఆహ్లాదకర ఊరేగింపు విశేషంగా ఆకట్టుకున్నది.

రోషం చూపిన పశ్చిమ కోడి

ఏలూరు, జనవరి 16, ప్రభాతవార్త: పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రతీ ఏడాదిలాగే ఈ ఏడాది కూడా రాజకీయ కోడి తన రోషం ప్రదర్శించింది. న్యాయస్థానం ఆదేశాలు, పోలీసుల హెచ్చరికలను బేఖాతరు చేస్తూ పందాల నిర్వాహకులు వారు అనుకున్నదే తడవుగా పందాలను గత రెండు రోజులుగా నిర్వహించారు. కోర్టు ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు అనేక ప్రాంతాల్లో బరులను ఖాళీ చేయించి వందలాది మందిపై కేసులు నమోదు చేసి కోళ్ళను స్వాధీనం చేసుకున్నప్పటికీ ఎక్కడా కూడా పందాల నిర్వాహకుల్లో వీసమెత్తు బెరుకు కూడా కనిపించకపోవడం ఆశ్చర్యం కలిగించింది. జిల్లా వ్యాప్తంగా జిల్లా ఎస్పీ ఎం.రవిప్రకాష్ ఆదేశాల మేరకు అన్ని సబ్ డివిజన్లలోని డిఎస్పీల ఆధ్వర్యంలో కోడిపందాలు, పేకాట స్థావరాలు, గుండాట శిబిరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భారీగానే నగదు స్వాధీనం చేసుకోవడంతో పాటు వందలాది మంది జూదరులపై కేసులు నమోదు చేశారు. పోలీసులు బరులను ఖాళీ చేయించి వెళ్ళిన వెంటనే సమీపంలో మరొక ప్రాంతాన్ని ఎంచుకుని మరీ పందాల నిర్వాహకులు రాక్షస క్రీడ నిర్వహించారంటే వీరికి చట్టాల పట్ల ఎంత గౌరవం వుందో అర్థం చేసుకోవచ్చు. సాంప్రదాయం ముసుగులో జరిగిన ఈ కోడి పందాల్లో కోట్ల రూపాయలు చేతులు మారాయి. ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జిల్లా నేతలు ఈ కోడిపందాల నిర్వహణపై అనేక ఆశలు పెట్టుకున్నారు. అయితే కోడిపందాలను నిలువరించాలంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్ధిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో పోలీసులు కోడి పందాలపై ఉక్కుపాదం మోపారు. ఆయా సర్కిళ్ళ పరిధిలో సిబ్బందితో దాడులు చేసి అనేక ప్రాంతాల్లో కోడిపందాలను అడ్డుకోగలిగారు. అయితే ప్రధాన ప్రాంతాల్లో కోట్లలో జరిగే పందాలను అడ్డుకోవడంలో కొంత మేర విఫలం చెందారనే చెప్పవచ్చు. ప్రధానంగా భీమవరం, పెదవేగి, లింగపాలెం, నిడదవోలు, కొవ్వూరు, నరసాపురం, పాలకొల్లు తదితర మండలాల్లోని పలు గ్రామాల్లో భారీ బరులు వేసి కోడిపందాలు యధేశ్చగా నిర్వహించారు. ఈ ప్రాంతాల్లో జరిగే కోడిపందాలను తిలకించడానికి సినీ నటులతో పాటు పారిశ్రామిక వేత్తలు, బడాబాబులు హాజరయ్యారు. కోడిపందాలకు నిర్వాహకులు ప్రైవేట్ సెక్యూరిటీ ఏర్పాటు చేసుకుని వారికి వాకీటాకీలు ఇచ్చి ఎవరినీ లోనికి అనుమతించకుండా మరీ పందాలు జరిపారంటే అతిశయోక్తికాదేమో. కొన్ని ప్రాంతాల్లో జరిగే పందాల వద్దకు పోలీసులు సైతం వెళ్ళలేనంత రాజకీయ ఒత్తిడి పెంచారని తెలుస్తుంది. పశ్చిమగోదావరి జిల్లాలో ఈ నెల 14, 15, 16 తేదీల్లో మొత్తం 224 బరులను పోలీసులు ధ్వంసం చేయగా 2,466 మందిని అరెస్ట్ చేశారు. 124 పేకాట కేసులు నమోదు కాగా 497 కోడిపందాల కేసులు నమోదవ్వడంతో ఈ రెండింటి కేసుల సంఖ్య 639కు చేరుకుంది. పేకాటలో మొత్తం రూ.27 లక్షల 32,085 వేలు స్వాధీనం చేసుకోగా కోడి పందాల్లో రూ.13 లక్షల 69,403 వేలు స్వాధీనం చేసుకోవడంతో మొత్తం రూ.41 లక్షల 1,488 వేలు నగదు పోలీసులు పేకాట, కోడిపందాల రాయుళ్ళ నుండి స్వాధీనం చేసుకున్నట్లైంది. జిల్లావ్యాప్తంగా 951 కోడిపంజులు, 1,173 కోడి కత్తులు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 15వ తేదీ జిల్లాలో 54 పేకాట కేసులు నమోదు కాగా 303 మందిని అరెస్ట్ చేసి వారి నుండి రూ.10 లక్షల 68,370 వేల నగదు సీజ్ చేశారు. అదే విధంగా కోడిపందాలపై 196 కేసులు నమోదు చేసి 703 మందికి అరెస్ట్ చేశారు. అలాగే 463 కోడి కత్తులు, 349 కోళ్ళు స్వాధీనం చేసుకుని రూ.5 లక్షల 53,070 వేల నగదు సీజ్ చేశారు. 16వ తేదీన జిల్లాలో 40 పేకాట కేసులు నమోదు కాగా 190 మందిని అరెస్ట్ చేసి వారి నుండి రూ.7 లక్షల 75,445 వేలు నగదు స్వాధీనం చేసుకున్నారు. కోడిపందాలపై 146 కేసులు నమోదు చేసి 486 మందిని అరెస్ట్ చేయడంతో పాటు 296 కోళ్ళు, 406 కోడి కత్తులు స్వాధీనం చేసుకుని రూ.3 లక్షల 59,208 నగదు సీజ్ చేశారు. కనుమ రోజైన మంగళవారంకూడా జిల్లాలో అనేక ప్రాంతాల్లో కోడిపందాలు, పేకాట, గుండాటలు జరుగుతూనే వున్నాయి. వాటిని నియంత్రించే పనిలో పోలీసులు నిమగ్నమవుతూనే వున్నారు. మంగళవారం సాయంత్రానికి పైన తెలిపిన విధంగా కేసులు నమోదయ్యాయి. మంగళవారం రాత్రి కూడా అనేక ప్రాంతాల్లో పందాలు కొనసాగుతూనే వున్నాయి. ఈ నెల 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు జిల్లాలో వివిధ ప్రాంతాల్లో జరిగిన కోడిపందాలు, పేకాటలో సుమారు రూ.150 కోట్లకు పైబడి సొమ్ము చేతులు మారినట్లు పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ పశ్చిమగోదావరి జిల్లాలో పందాల నిర్వాహకులు వారనుకున్న విధంగానే రాజకీయ నేతల అండదండలతో కోడిపందాలు నిర్వహణ పూర్తి చేశారని చెప్పవచ్చు.

కన్నులపండగగా పురుషోత్తముడికి పార్వేట ఉత్సవం

మండపం సమీపంలో బాణాలేసిన అర్చకులు



తిరుమల పార్వేట మండపం వద్ద స్వామివారి తరపున బాణాలు వేస్తున్న అర్చకులు

తిరుమల, జనవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి మంగళవారం పార్వేట ఉత్సవం అంగరంగవైభవంగా జరిగింది. శేషశైలంలో అర్చావతారంలో వేంచేసివున్న శ్రీనివాసునికి మకరసంక్రమణానికి మరుసటిరోజు కనుమపండుగన పార్వేట ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. మంగళవారం తెల్లవారుజామున స్వామి వారికి ఆరాధనలు పూర్తయిన తరువాత శ్రీమలయప్పస్వామి వెండి తిరుచ్చిలో వేంచేశారు. వెంటనే ప్రదక్షిణంలేకుండా స్వామివారు పార్వేటమండపానికి చేరుకున్నారు. ఈ మండపంలో పుణ్యావాహం నిర్వహించిన తరువాత మంచెలో వేంచేశారు. స్వామివారికి ఆరాధనము, నివేదన ఇచ్చి హారతులు అయిన అనంతరం ఉభయదార్లకు తాళ్ళపాకవారికి, మఠం వారికి మర్యాదలు జరిగాయి. స్థాన బహుమాన పూర్వకంగా గోష్టి వినియోగం జరిగింది. మండపం నుంచి శ్రీమలయప్పస్వామి, శ్రీకృష్ణస్వామి బయలుదేరి ప్రాంణానికి వేంచేశారు. అక్కడ శ్రీకృష్ణస్వావివారిని సన్నిధి గొల్లపూజ చేసిన చోటుకు తీసుకెళ్ళి పాలువెన్న ఆరగింపుచేయించి హారతి నివేదించారు. అనంతరం శ్రీమలయప్పస్వామివారి సన్నిధికి వేంచేపుచేశారు. తరువాత గొల్లసమర్పించిన పాలువెన్న శ్రీమలయప్పస్వామివారికి నివేదించి హారతి ఇచ్చారు. అనంతరం గొల్లకు బహుమానం జరిగింది. శ్రీమలయప్పస్వామి ముందుకు కొంతదూరం పరుగెత్తి(స్వామి తరపున అర్చకులు)బాణాలు వేసి వెనుకకు వచ్చారు. ఇలా మూడుసార్లు చేశారు. ఈ పార్వేట ఉత్సవం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. అక్కడ నుంచి శ్రీమలయప్పస్వామి ఊరేగింపుగా మహాద్వారం వద్దకు విచ్చేశారు. అక్కడ హాథీరాంజిమఠంవారికి బెత్తము ఇచ్చి తిరువీధుల ఉత్సవంలో పాల్గొన్నారు. ఇదే సమయంలో శ్రీకృష్ణస్వామి సన్నిధికి విచ్చేశారు. మలయప్పస్వామి ఆలయమాఢవీధుల్లో ఉత్సవం పూర్తయి మహద్వారం వద్దకుచేరుకోగానే హాథీరాంజీమఠం వారినుంచి బెత్తము తీసుకుని సన్నిధిలోకి చేరుకున్నారు. దీంతో పార్వేట ఉత్సవం వేడుక ఘనంగా ముగిసింది.

షుగర్ ఫ్యాక్టరీలు మూయించింది సిఎం చంద్రబాబే: జగన్

వడమాలపేట, జనవరి 16, ప్రభాతవార్త: చిత్తూరు జిల్లాలోని రెండు సహకార చక్కెర ఫ్యాక్టరీలను మూయించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని వైయస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా చిత్తూరు జిల్లా నగరి నియోజకవర్గంలోని వడమాలపేట మండలంలో మంగళవారం ఆయన పాదయాత్ర అమ్మగుంట నుంచి ప్రారంభమై పత్తిపుత్తూరు, పూడిక్రాస్, అప్పలాయగుంట, యనుమలపాళం, తిరుమణ్యం, వేమాపురం, గొల్లకండ్రిగ, వడమాల, వడమాలపేట, పాదిరేడు గ్రామాల వరకు జరిగింది. వడమాలపేటలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు హెరిటేజ్ డెయిరీ పెట్టి పాడిరైతులను, అదేవిధంగా గాలేరు-నగరి, హంద్రీ-నీవా ప్రాజెక్టులను పూర్తి చేయకుండా రైతులను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు వందల అబద్ధపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు రైతు, డ్వాక్రా రుణమాఫీతో పాటు నిరుద్యోగభృతి చెల్లించకుండా మోసం చేశారని దుయ్యబట్టారు. అలాగే ప్రజలు ఆశీర్వదిస్తే రాబోవు ఎన్నికలలో తమ పార్టీ అధికారంలోని వచ్చి నవరత్నాల కార్యక్రమాలు అమలు చేసి అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. నగరి నియోజకవర్గంలోని అగ్నికుల క్షత్రియకులస్థులకు బిసి సర్టిఫికేట్స్ ఇవ్వకుండా కుంటున్నది చంద్రబాబేనని అన్నారు. బిసిలపై ఎన్నికలపుడు కపటప్రేమ చూపిస్తారని, ఆపై చేసేది ఏమీలేదన్నారు. బిసిలపై నిజంగా ప్రేమవుంటే బిసిలు అధికంగా వున్న కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు ఎందుకు పోటీ చేస్తారని ప్రశ్నించారు. రాబోవు ఎన్నికలలో తమ పార్టీ అధికారంలోకి వస్తే 45 ఏళ్ళకే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాలకు పింఛన్లు ఇస్తానని, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రోగులు ఇతర రాష్ట్రాల ఆస్పత్రులలో కూడా వైద్య సేవలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఆర్కె రోజా, నారాయణస్వామి, పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి, ఎంపిపి మురళీధరరెడ్డి, జడ్పీటిసి సురేష్‌కుమార్, మండల కన్వీనర్ సదాశివయ్య, చిత్తూరు పార్లమెంటు కన్వీనర్ జంగాలపల్లి శ్రీనివాసులు, రాజంపేట పార్లమెంటు సభ్యుడు మిధున్‌రెడ్డి, వైసిపి నాయకులు అమ్ములు, చక్రపాణిరెడ్డి, కెజె కుమార్, దిలీప్‌రెడ్డి, లక్ష్మీపతిరాజు, వందలాది మంది కార్యకర్తలు వున్నారు.



వడమాలపేటలో జగన్‌ను ఆశీర్వదిస్తున్న అవ్వ

పర్యాటకశాఖకు అంతర్జాతీయ అవార్డులు

మార్చి 9న బెర్లిన్ వేదికగా అవార్డులు ప్రధానోత్సవం

అమరావతి, జనవరి 16, ప్రభాతవార్త: రాష్ట్ర పర్యాటక రంగానికి అవార్డులపరంపర కొనసాగుతోంది. రాష్ట్ర విభజన అనంతరం 13జిల్లాల పరిధిలో పర్యటక రంగం పరంగా చేపడుతున్న ప్రాజెక్టులు ఇప్పటికే ఫలితాలను ఇస్తూ రాగా, వివిధ జాతీయ, అంతర్జాతీయ స్థాయి సంస్థలు పర్యాటక శాఖకు అవార్డులు అందిస్తున్నాయి. తాజాగా పసిఫిక్ ప్రాంత పర్యాటక రచయితల సంస్థ ఆంధ్రప్రదేశ్ టూరిజంకు అవార్డు ప్రకటించింది. మార్చి 9వ తేదీన బెర్లిన్ వేదికగా జరిగే అవార్డుల ప్రధానోత్సవంలో అతిరథ మహారథుల సమక్షంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతికశాఖ కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా అవార్డును అందుకోనున్నారు. సాగరతీర పర్యాటకంలో ఉత్తమ ఆగమన కేంద్రం విభాగలో ఈ అవార్డును అందిస్తున్నట్లు, పట్వా ప్రధాన కార్యదర్శి సాగర్ అహ్లువాలియా రాష్ట్ర పర్యాటక శాఖకు సమాచారం అందించారు. ఈ సందర్భంగా పర్యాటకశాఖ కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా మాట్లాడుతూ విభజన అనంతరం ఎదురవుతున్న ఇబ్బందులను సైతం అధికమించి సమగ్ర అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను అమలు చేస్తుండగా, దీనిని జాతీయ, అంతర్జాతీయ స్థాయి సంస్థలు గుర్తించడం ముదావహమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రోత్సాహంతో ఈ విజయాలను సాధించగలుతున్నామని తెలిపారు. ఈ క్రమంలో పర్యాటకశాఖ ఉద్యోగుల పనితీరు ప్రశంసనీయమైనదని మీనా వివరించారు.

కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించండి

సిఎం కెసిఆర్‌కు మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి వినతి



సమస్యలపై ముఖ్యమంత్రి కెసిఆర్‌కు వినతిపత్రాన్ని అందిస్తున్న గురునాథ్‌రెడ్డి

కొడంగల్,జనవరి 16ప్రభాతవార్త: అన్ని రంగాల్లో వెనుకబడిన కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో రాష్ట్ర మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, మహేందర్‌రెడ్డి, జూపల్లి క్రిష్ణారావు,ఎమ్మెల్సీ పి.నరేందర్‌రెడ్డిలతో కలసి సీఎం కెసిఆర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందిస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఈ ప్రాంత సమస్యలపై వినతి పత్రాన్ని అందిస్తూ ఏకరువు పెట్టారు.ప్రధానంగా కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గిలో ఆర్టీసీ బస్ డిపో, పోలీస్ సర్కిల్ కార్యాలయం ఏర్పాటుతో పాటు కొడంగల్‌లో ఫైర్‌స్టేషన్, దౌల్తాబాద్, బొంరాస్‌పేట్ మండల కేంద్రాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మంజూరీ చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి వినతిపై స్పందించిన సీఎం కేసీఆర్ వాటికి సంభందించి వెంకటే మంజూరీ చేయాలని అధికారులను ఆదేశించినట్లు టీఆర్‌ఎస్ వర్గాలు పేర్కొన్నాయి. మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి నాయకత్వంలో కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజాప్రతినిధులు,నాయకులు ప్రతాప్‌రెడ్డి,దోమరాజేశ్వర్, హన్మంత్‌రెడ్డి, బాల్ సింగ్‌నాయక్, మధుసుదన్ యాదవ్ తదితరులున్నారు.

మామ ఇంటికి అల్లుడి కన్నం

హైదరాబాద్ (పంజాగుట్ట), జనవరి 16 ప్రభాతవార్త: మామ ఇంటికే కన్నం వేసిన అల్లుడిని ఎస్సార్ నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం ఎస్సార్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పంజాగుట్ట ఎసిపి ఎ. విజయ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ వహీదుద్దీన్, డిఐ సతీష్‌లతో కలిసి పశ్చిమ మండల డిసిపి వెంకటేశ్వరరావు వివరాలు వెల్లడించారు. నగరంలోని రాంనగర్‌లో నివసించే జిమ్ ట్రైనర్ హ్యారీ ఆంటోని పాస్కల్ (34) గత సంవత్సర కాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాదపడుతున్నాడు. తన ఆర్థిక ఇబ్బందులకు తొలగించుకునేందుకు దొంగతనం చేయాలకున్నాడు. దీంతో తన సొంత మామఇంటికే కన్నం వేయాలని నిర్ణయించుకున్నాడు. గత నెల 31న ఎస్సార్‌నగర్‌లోని బీకే గూడ తులసీ నగర్‌లోని తన మామ బి. ఆంటోని ఇంటికి వెళ్లి 18తులాల బంగారు ఆభరణాలు, రెండున్నర లక్షలనగదును తస్కరించాడు. అడ్డువచ్చిన మామ అత్త ఆంటోనమ్మను గాయపరిచి పరారయ్యాడు. అంతేకాకుండా పోలీసులు పట్టుకోకుండా చోరీ చేసిన స్థలంలో మిర్చి పౌడర్‌ను చల్లాడు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని సీసీ కెమెరాలను పరిశీలించగా ఆంటోని అల్లుడిపై అనుమానం వచ్చింది. దీంతో అతడిని విచారించగా దొంగతనం చేసినట్లు అంగీకరించారు. నిందితుని వద్ద నుంచి పది తులాల బంగారు ఆభరణాలు, లక్షా పదివేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు డిసిపి తెలిపారు. సీసీ కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడిని పట్టుకున్నందుకు క్రైంటీంను ఈ సందర్భంగా డిసిపి అభినందించారు. రివార్డు కోసం సిపికి సిఫార్సు చేస్తానని పేర్కొన్నారు.



హ్యారీ ఆంటోని పాస్కల్

రేపటి నుంచి హైదరాబాద్ బుక్‌ఫెయిర్



మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బుక్‌ఫెయిర్ అధ్యక్షుడు జూలూరీ గౌరీశంకర్, కార్యదర్శి చంద్రమోహన్

హైదరాబాద్(పంజాగుట్ట), జనవరి 16 ప్రభాతవార్త: పుస్తకాల విశిష్టతను తెలియజేసేందుకు ఈ నెల 18 నుంచి 28 వరకూ నగరంలోని ఎన్‌టీఆర్ స్టేడియంలో హైదరబాద్ బుక్‌ఫెయిర్‌ను నిర్వహించనున్నట్లు బుక్‌ఫెయిర్ అధ్యక్షుడు జూలూరీ గౌరీ శంకర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కార్యదర్శి చంద్రమోహన్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ నగర ప్రజలకు పుస్తకాల విశిష్టతను తెలియజేయడంతో పాటూ అద్వితీయమైన పుస్తకాలను అందుబాటులోకి తెచ్చేందుకు ఈ బుక్‌ఫేయిర్‌ను ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. దళిత మేధావి భాగ్యరెడ్డి వర్మ పేరుతో ఈ బుక్‌ఫేయిర్‌ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రధర్శన వేదికకు సినారే, వేదికకు బోయ జంగయ్య, ప్రధర్శన ద్వారానికి కథా రచయిత అచ్చమంబా పేర్లను పెట్టినట్లు వివరించారు. పుస్తకప్రదర్శనకు ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడును, ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి కెసి ఆర్‌ల తోపాటు పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులను ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. పదిరోజుల పాటు జరిగే ఈ బుక్‌ఫేయిర్‌లో 320 స్టాల్స్ కొలువు దీరుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు, జర్నలిస్ట్‌లకు ఉచిత ప్రవేశం ఉంటుందని, పుస్తక విక్రయాలతో పాటూ పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.

అర్చకులకు ఇనాం భూముల పట్టాపాస్ పుస్తకాలు ఇవ్వాలి: గంగు ఉపేంద్రశర్మ



అర్చక సమాఖ్య రాష్ట్ర స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న సమాఖ్య కార్యనిర్వాహక అధ్యక్షుడు గంగు ఉపేంద్రశర్మ.చిత్రంలో భద్రకాళి శేషు, భాస్కరబట్ల రామశర్మ,నరసింహాచార్యులు తదితరులు

హైదరాబాద్ జనవరి 16 ప్రభాతవార్త: ఇనాం భూములపై అధారపడి జీవనం కొనసాగిస్తూ దేవుళ్లకు సేవలు కొనసాగిస్తున్న అర్చకులకు ఇనాం భూములకు హక్కులు కల్పించాలని తెలంగాణ అర్చక సమాఖ్య కార్యనిర్వాహక అధ్యక్షుడు గంగు ఉపేంద్రశర్మ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సర్వ హక్కులతో అర్చకులకు పట్టాపాస్ పుస్తకాలు పంపిణి చేయాలని కోరారు. మంగళవారం బర్కత్‌పురలోని అర్చక భవన్‌లో తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశంలతో ఆయన మాట్లాడారు. దేవాలయాల ఇనాం భూములకు అర్చకుల పేర్లను అనుభవదారునిగా నమోదు చేస్తూ అర్చకుల పేర్లమీదనే పట్టా పాస్‌బుక్‌లు ఇవ్వాలని ముఖ్యమంత్రి కెసిఆర్‌కు విజ్ఞప్తి చేశారు. అర్చకుల జీవన భృతికోసం నాడు దాతలు ఇచ్చిన భూములను నేడు లాక్కొనే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మార్చి 11న రాష్ట్ర వ్యాప్తంగా ఒకేరోజు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణి చేయడానికి సిఎం కెసిఆర్ నిర్ణయించారని, ఇదే రోజు రైతులతో పాటు అర్చకులకు కూడా ఇనాం భూముల పట్టాపాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరారు. ఇనాం భూములపై ఆధారపడిన అర్చకులకు కూడా ఎకరానికి ఎనిమిది వేలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే సహకార బ్యాంకుల ద్వారా రుణాలు, ఎరువులు, విత్తనాల సబ్సీడీ అందించాలన్నారు. చల్లా కొండయ్య కమిషన్ సిఫార్సుల మేరకు గత ప్రభుత్వాలు రూపొందించిన దేవాదాయ ధర్మాదాయ చట్టంలో ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఎన్ని మార్పులు చేసినా ఏదో ఒక సమస్య ఉత్పన్నమవుతూ దేవాలయాల ఆసిత్వాన్ని దెబ్బతీసే విధంగా మారుతోందని, ఈ చట్టాన్ని పూర్తిగా తొలగించి తెలంగాణ దేవాలయాలకు ప్రత్యేక చట్టం తీసుకురావాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు.

పాపికొండల్లో హాట్స్ నిర్వాహకుల దాష్టీకం

-పర్యాటకులను చితకబాదిన వైనం -పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు

భద్రాచలం,జనవరి 16,ప్రభాతవార్త: పాపికొండల విహారయాత్రలో పర్యాటకులకు చేదు అనుభవం ఎదురైంది. హాట్స్ నిర్వాహకులు పర్యాటకులను చితకబాదిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. తూర్పుగోదావరిజిల్లా కొల్లూరు హాట్స్ నిర్వాహకుడు కైకల సత్యనారాయణ అనుచరులు పర్యాటకులపై వీరంగం వేశారు. ఖమ్మం పట్టణానికి చెందిన పర్యాటకులు సంక్రాంతి వేళ పాపికొండలను తిలకించేందుకు లాంచీలో వెళ్లారు. నిర్వాహకులు పర్యాటకులకు కొల్లూరు భోజనాలు పెడతారు. అయితే అవి సరిగా లేవని కొందరు పర్యాటకులు ఆరోపించారు. తమ భోజనాలకే వంకలు పెడతారా.? అంటూ నిర్వాహకులు కైకల సత్యనారాయణ అనుచరులు పర్యాటకులను చితకబాదారు. పిల్లా, పాపా, పెద్ద, చిన్నా, ఆడా, మగా అనే భేదం లేకుండా అందరినీ కర్రలతో చితకబాదారు. వారి వద్ద ఉన్న విలువైన వస్తువులను కూడా లూటీ చేశారు. దిక్కున్న చోట చెప్పుకోండంటూ వారిని బెదిరించారు. పాపికొండల సాక్షిగా కొల్లూరులో ఈ ఆటవిక, అరాచక రాజ్యం గత కొంతకాలంగా కొనసాగుతూనే ఉంది. అనుమతి లేకుండా గిరిజన ప్రాంతంలో ఓ గిరిజనేతర వ్యక్తి హాట్స్ వేసి ప్రభుత్వానికి పైసా కట్టకుండా దోచుకుంటున్నాడు. దీనిపై గతంలో అనేక ఫిర్యాదులు వచ్చినా అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. హాట్స్‌లో నిబంధనలకు విరుద్ధంగా మందుపార్టీలు, వ్యభిచారం నడుస్తున్నాయని కూడా ఆరోపణలు ఉన్నాయి. కానీ అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. దెబ్బలు తిన్న పర్యాటకులు లాంచీలో పోచవరం చేరుకుని, వరరామచంద్రాపురం పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తమపై కైకల సత్యనారాయణ అనుచరులు దాడి చేశారని వారు అందులో పేర్కొన్నారు. నిర్వాహకులపై చర్యలు తీసుకుని, తమ వస్తువులను తమకు ఇప్పించాలని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు.



గాయాలు చూపుతున్న ఒక పర్యాటకుడు



విలేకరులతో ఆవేదన వ్యక్తం చేస్తున్న కుటుంబాలు

మేము కాదంటున్నా మాపై దాడి చేశారు: సంక్రాంతి సందర్భంగా సరదాగా విహారయాత్ర చేద్దామని బందుమిత్రులతో కుటుంబ సమేతంగా పాపికొండలు వద్ద ఉన్న కొల్లూరులో బస చేసిన తమపై నిర్వాహకులు దాడి చేసారని పర్యాటకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు. వివరాలాలలోకి వెళితే ఖమ్మంలో ఉంటున్న తమ ఇంటికి హైదరాబాద్ నుండి సంక్రాంతి పండుగకు చుట్టపు చూపుగా వచ్చిన వారితో కలిసి పి కిషోర్, లాల్‌బహుదూర్, నరేంద్ర, హరి, చెన్నకేశవ, పావని, రేణుక, అనురాధ, స్నేహ తదితరులు 16 మంది కుటుంబాలతో పాపికొండలులోని కొల్లూరు హట్‌లలో రూంలు అద్దెకు తీసుకున్నారు. టిక్కెట్‌లను భద్రాచలంలో బుకింగ్ చేసుకుని ఒక్కొక్క టిక్కెట్‌కు రూ.1850లు చెల్లించారు. పర్యటనలో భాగంగా సోమవారం మధ్యాహ్నం భోజన సమయంలో ఎవరో గుర్తుతెలియని పర్యాటకులు ఆహార పదార్థాలు బాగాలేవంటూ ఆందోళన చేసి అక్కడ నుండి వెళ్ళిపోయారు. అనంతరం అక్కడకు చేరుకున్న నిర్వాహకులు కైకాల సత్యనారాయణ ఆధ్వర్యంలో తాతారావు, బాబి, శ్రీను కొందరు గుర్తుతెలియని వ్యక్తులు సుమారు 20మంది తమపై వాగ్వివాదానికి దిగి మీరే ఆహారం బాగా లేదన్నారంటూ, తమను కొట్టడం ప్రారంభించారని, ఎందుకు అని ప్రశ్నించిన తమపై వెదురు కర్రలతో ఇష్టం వచ్చిన రీతిగా బాదడంతో ఏమి చేయాలో, దిక్కు తోచని పరిస్థితి ఏర్పడిందని పర్యాటకులలో మహిళలు కన్నీటి పర్యంతమయ్యారు. తమ వారిపై దాడి చేయ వద్దంటూ అడ్డుపడ్డ మహిళలను సైతం వారు కొట్టి, గెంటివేసారని తమకు గాయాలయ్యాయని మహిళలు విలపించారు. తమ మెడలోని బంగారు గొలుసు, రూ. 3వేలు నగదు పోగొట్టుకున్నామని. పండుగ రోజున ఆనందంగా విహారయాత్రకు వచ్చిన తమకు ఇటువంటి పరిస్థితి ఏర్పడడంపై వారు విచారం వ్యక్తం చేసారు. తమకు జరిగిన ఈ సంఘటనపై పోలీసు కేసు పెట్టడం జరిగిందని, ఉన్నతాధికారులకు కూడా ఈ విషయంపై ఫిర్యాదు చేస్తామని ముందు ముందు ఇటువంటి సంఘటనలు ఇంకెవరికి జరగకూడదని వారు అన్నారు. నిర్వాహకులు కైకాల సత్యనారాయణ, తాతారావులు ప్రధమ పాత్రలు పోషించారని దాడి చేసిన వారందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కొల్లూరులో ఎటువంటి భద్రతా ఏర్పాట్లు లేవని, ఏదైనా సంఘటన జరిగితే పర్యాటకులకు దిక్కులేని పరిస్థితి ఉన్నదని వెంటనే ఇటువంటి సంఘటనలుఎదురుకాకుండా అధికారులు చర్యలు తీసుకోవలసి ఉందని వారు ఆవేదనతో తెలిపారు.

సిద్దిపేట వైద్య కళాశాలకు అనుమతి నిరాకరణ

సరైన సంఖ్యలో బోధనా సిబ్బంది లేరని కేంద్రానికి ఎంసిఐ లేఖ -నిర్ణీత గడువులో తలోపాలు సవరిస్తే అనుమతిస్తామని స్పష్టీకరణ

హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం సిద్దిపేటలో ఏర్పాటు చేయతలపెట్టిన వైద్యకళాశాలకు భారతీయ వైద్యమండలి (ఎంసిఐ) అనుమతి నిరాకరించింది. ఈమేరకు కళాశాలకు అనుమతిని నిరాకరిస్తూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. వైద్యకళాశాల నిర్వహణకు సరైన సంఖ్యలో బోధనా సిబ్బంది లేనందున ఈ నిర్ణయం తీసుకున్నామనీ, నిర్ణీత గడువులో ఈ కొరతను తీర్చి మరోసారి దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతీ జిల్లాలో వైద్య కళాశాలను ఏర్పాటు చేస్తామని టీఆర్ఎస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. ఇందుకు అనుగుణంగానే రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే ఆయా జిల్లాలలో మెడికల్ కళాశాలల ఏర్పాటుకు రంగం సిద్ధం చేసింది. ఇందులో భాగంగానే వైద్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న మహబూబ్‌నగర్ జిల్లాలో కళాశాల ఏర్పాటు ప్రక్రియ దాదాపు పూర్తయింది. ఈ ఏడాది కొత్తగా సిద్దిపేట, సూర్యాపేటలో వైద్య కళాశాలలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో భాగంగా సిద్దిపేటలో మెడికల్ కళాశాల ఏర్పాటుకు చకచకా ఏర్పాట్లు పూర్తి చేస్తూనే 2018-19 విద్యా సంవత్సరంలో 150 ఎంబీబీఎస్ సీట్లకు అనుమతి ఇవ్వాలని దరఖాస్తు చేసుకుంది. అయితే, ఇటీవల సిద్దిపేటకు వచ్చిన ఎంసిఐ తనిఖీ బృందం 14 శాతం బోధనా సిబ్బంది కొరత ఉన్నట్లు గుర్తించింది. అటానమీ, ఫిజియాలజీ, బయోకెమిస్ట్రీ విభాగాలకు సంబంధించిన భవనాల నిర్మాణం ఇంకా పూర్తి కాలేదని పేర్కొంది. అలాగే, తనిఖీ సమయంలో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పెద్ద శస్త్ర చికిత్సలు ఏమీ జరగలేదని గుర్తించింది. ఇలాంటి కీలకమైన లోపాలు ఉన్నందున సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అనుమతి ఇవ్వలేమని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. ఈ పరిస్థితులలో సిద్దిపేటలో నెలకొల్పబోయే మెడికల్ కళాశాల ప్రభుత్వ రంగంలోనిది కాబట్టి మరోసారి దరఖాస్తు చేసుకుంటే ఎంసిఐ అనుమతి ఇచ్చే అవకాశం ఉంటుందని వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు. ఎంసిఐ బృందం తనిఖీలకు వచ్చిన సమయంలో లోపాలను గుర్తించి వాటిని సరిదిద్దుకోవాలని సూచించడం సాధారణ విషయమేననీ, వాటిని నిర్ణీత గడువులో సరిచేస్తామని హామీ పత్రం ఇస్తే అనుమతి వచ్చే అవకాశం ఉంటుందని స్పష్టం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం సిద్దిపేటలో వైద్య కళాశాల ఏర్పాటు విషయంలో చాలా పట్టుదలతో ఉంది. దీనికి సంబంధించి స్వయంగా సీఎం కేసీఆర్‌తో పాటు మంత్రి హరీష్‌రావు వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో పలుమార్లు సమావేశం నిర్వహించారు. కళాశాల ఏర్పాటుకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేసి అవసరమైన నిధులను సైతం మంజూరు చేశారు. ఇప్పటికే కళాశాలకు సెమి అటానమస్ హోదా కల్పిస్తున్నట్లు ప్రకటించారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావుకు సిద్దిపేట ప్రాంతంతో ఉన్న అనుబంధం దృష్ట్యా భవన నిర్మాణ పనులు, బోధనా సిబ్బంది నియామకం ప్రక్రియను వెంటనే పూర్తి చేసి మరోసారి అనుమతి కోసం దరఖాస్తు చేయనున్నట్లు పేర్కొన్నారు. దీనిపై ఇప్పటికే కార్యాచరణ ప్రణాళికను సైతం రూపొందించినట్లు సమాచారం. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి మరో ఆరు నెలల సమయం ఉన్న దృష్ట్యా ఎంసిఐ నిబంధనల మేరకు అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఇదిలా ఉండగా, కరీంనగర్, సంగారెడ్డిలలో సైతం మెడికల కళాశాలలను ఏర్పాటు చేయాలని అక్కడి ప్రజాప్రతినిధుల నుంచి ఒత్తిడిలు వస్తున్నాయి. సంగారెడ్డికి రావలసిన మెడికల్ కళాశాలను సిద్దిపేటకు తరలించుకు పోయారని ఆరోపిస్తున్నారు.

స్థానిక సంస్థల్లో పరోక్ష ఎన్నికలను ఏ ప్రజాప్రతినిధి ఆమోదించరు

మొండిగా వ్యవహరిస్తే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు

విద్య పట్ల ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదు: రావుల



హైదరాబాద్, జనవరి 16 ప్రభాతవార్త: స్థానిక సంస్థల్లో పరోక్ష ఎన్నికలకు ఏ ప్రజాప్రతినిధి ఆమోదించరని ప్రతిపక్ష పార్టీల వ్యక్తులపై కుట్ర చేస్తున్నారని తెలంగాణ తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖరరెడ్డి అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 1981 నుంచి స్థానిక సంస్థలకు ప్రత్యక్ష ఎన్నికలే ఉన్నాయని, పరోక్ష ఎన్నికలను ప్రతిపక్షాలు, స్థానిక సంస్థలు, సర్పంచ్‌లు, ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు. మొండిగా వ్యవహరిస్తే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. స్థానిక సంస్థలకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. పోలీసుల పదోన్నతుల అవినీతిపై మీడియాలో వస్తున్నాయన్నారు. తమ రాజకీయ అవసరాల కోసం వారిని బెదిరించి, ప్రలోభాలు పెట్టి, బలవంతంగా బాహాటంగానే అవినీతికి పాల్పడుతున్న ఈ ప్రభుత్వానికి కనీసం చీమకుట్టనట్లుగా ఆలేదన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లపై దాడులు, చెప్పిన మాట వినకుంటే బదిలీలుచేయడం జరుగుతున్నాయన్నారు. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కేంద్ర సలహా సంఘం దేశంలో అమలవుతున్న విద్యావిధానంపై వాటిలో ఉన్న లోపాలు, సౌకర్యాలు, అసౌకర్యాలపై 65వ సమావేశం నిర్వహిస్తుంది. ముఖ్యంగా దేశంలో బాలికల విద్యామెరుగు, భద్రత, ఆరోగ్యంపై ఈ సమావేశంలో చర్చ నిర్వహిస్తారన్నారు. కేంద్ర సలహా సంఘానికి మన రాష్ట్రం నుంచి కూడా సూచనలు, సలహాలు కోసం రాష్ట్ర ప్రభుత్వం వెల్లడం సంతోషకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పలు నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానంగా విద్యా పట్ల ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదన్నారు. విద్యా నిర్లక్ష్యం చేయబడిన సబెక్టుగా చెప్పక తప్పడం లేదన్నారు.

కేజి టూ పిజికు ఉచిత విద్యా అన్న ప్రభుత్వం విద్యార్థులు లేరనే సాకుతో గ్రామీణ ప్రాంతాలలో పాఠశాలలను మూసివేస్తుందన్నారు. ఒక్కో విద్యార్థికి రూ.300ఆటో చార్జీలు ఇస్తాం, పక్కఊరిలో వెళ్లి చదువుకోవాలని జి.ఓ.నెంబర్. 99 చెబుతున్నారన్నారు. దేశంలో ఇలాంటి విధానం ఉందా అంటూ ప్రశ్నించారు. ఉన్న స్కూల్లను మూసివేసి, పక్క ఊళ్లో వెళ్లి చదువుకోమని చెప్పడం లోపభూయిష్టమైందన్నారు. విద్యాపట్ల రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత రహితంగా వ్యవహ రిస్తుందన్నారు. ప్రాథమిక విద్యను పూర్తిగా నాశనం చేశారని, గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి నుంచి విద్యార్థులు ఉంటారనే విషయం ప్రభుత్వానికి తెలియదా అంటూ ప్రశ్నించారు. గురుకుల పాఠశాలకు వెళ్లడానికి ప్రాథమిక పాఠశాలలను మూసేసి గురుకుల పాఠశాలకు విద్యార్థులను ఎలా పంపుతారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి కిలోమీటరుకు ఒక ప్రాథమిక పాఠశాల, ఐదు కిలోమీటరుకు ప్రాథమిక ఉన్నత పాఠశాల, 10కిలోమీటరుకు ఉన్నత పాఠశాల, మండలానికో జూనియర్ కళా శాల, డివిజన్‌కో ఇంజనీరింగ్ కళాశాల, జిల్లాకో మెడికల కళాశాలు కట్టించారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలను ప్రోత్సహిస్తుం దన్నారు. మూడు సంవత్సరాలలో పాఠశాలలను మూసివేయడం వల్ల 10 లక్షల మంది పిల్లలు డ్రా పవుట్ అయ్యారన్నారు. ఢిల్లీలో జరిగే సమా వేశంలో గొప్పలు చెప్పడం కాదన్నారు. 4200 స్కూళ్లలో టాయిలెట్ నిర్మాణం చేయ డానికి కేంద్ర ప్రభుత్వం ఒక్కోక్క స్కూళ్లకు రూ.2.10లక్షలు ఇస్తే 9నెలల తరువాత రంగారెడ్డి జిల్లాలోని మంచాల మండలంలో ఒకే స్కూళ్లో టాయిలెట్ మాత్రమే నిర్మాణం చేశారన్నారు.

చదవకుండా గ్రామీణ పిల్లలు గొర్రెలు, చేపల, పందుల పెంపకం, వ్యవసాయానికి, బాల కార్మికులుగా మగ్గుతుంటే మన దేశం ఎలా అభివృద్ధి చెందుతుందన్నారు. వ్యవసాయానికి, బాల కార్మికులుగా మగ్గుతుంటే మన దేశం ఎలా అభివృద్ధి చెందుతుందన్నారు. ఒక తెలంగాణ రాష్ట్రంలో మూడున్నర ఏళ్ల కాలంలో 10 లక్షల మంది విద్యార్థులు స్కూల్ల నుంచి దూరం అయితే, ఏం ప్రగతి సాధించామో ఢిల్లీలో విజ్ఞాన్ భవన్‌లో దీని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో విద్యావిధానంపై తెలుగుదేశంలో పార్టీ తరుపున విద్యాశాఖ మంత్రికి లేఖరాయనున్నట్లు తెలిపారు. బాలికలకు చదువుల నుంచి దూరం చేసే హక్కు మీరు ఎవరు ఇచ్చారని, 65వ సలహా మండలికి వెళ్తున్న మీరు ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. పక్క రాష్ట్రంలో ఇప్పటికే రెండు డిఎస్సీ పూర్తిచేశారని, తెలంగాణ విద్యా శాఖ మంత్రి ఎప్పుడుచూసినా త్వరలోనే డిఎస్సీ, త్వరలో డిఎస్సీ అంటూ మూడున్నర సంవత్స రాలుగా ఇప్పటి వరకు ఒక్కటి పూర్తిచే యాల న్నారు. కోట్ల రూపాయలు సంపాదించుకునే వారు విద్యా లేకుంటే ఏవిధంగా సంపాదించు కుంటా రన్నారు. హాస్టల్స్ విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, విద్యాపట్ల నిర్లక్ష్యం చేసి భావితరాలకు ఏం సందేశం ఇస్తారని ఆయన ప్రశ్నించారు.

కందుల కొనుగోళ్ల పరిమితిని పెంచాలి

కేంద్రాన్ని కోరనున్న మంత్రి హరీశ్ రావు -పెండింగ్ చెల్లింపులు వారంలోగా క్లియర్ చేయాలని అధికారులకు ఆదేశం

హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త : కందుల కొనుగోళ్ళ పరిమితిని పెంచాలని బుధవారం ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ మంత్రికి విజ్ఞప్తి చేయాలని తెలంగాణ మార్కెటింగ్ శాఖ మంత్రి హరీశ్‌రావు నిర్ణయించారు. ఈ సీజన్‌లో కందులు లక్షా 50 వేల మెట్రిక్ టన్నులకు పైగా దిగుబడి రానుందని అంచనా అయితే 33 వేల మెట్రిక్ టన్నులు కొనేందుకు మాత్రమే కేంద్రం సుముఖత చూపింది. ఇప్పటివరకు 26,200 మెట్రిక్ టన్నుల కందులు మార్కెట్‌కు వచ్చినట్లు అధికారులు మంత్రికి తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థలో వస్తున్న కొత్త పరిణామాలను నిరంతరం పరిశీలించాలని, రైతులకు మేలు చేకూర్చే కొత్త పద్దతులను ప్రవేశపెట్టాలని మంత్రి హరీశ్ రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో మార్కెటింగ్ పై సమీక్ష నిర్వహించారు. వివిధ వ్యవసాయ ఉత్పత్తులు, రైతులకు లభిస్తున్న కనీస మద్దతు ధరలు, చెల్లింపులను సమీక్షించారు. తెలంగాణ రాష్ట్ర రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా కొత్త విధానాలను ప్రవేశపెట్టాలని కోరారు. గతంలో లాగా పాత పద్దతులలో పనిచేయవద్దని సిబ్బందిని కోరారు. రైతులకు జవాబుదారిగా పనిచేయాలని, కోరారు. వివిధ జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న చెల్లింపులను వారంలో పూర్తి చేయాలని ఆదేశించారు. కందుల కొనుగోళ్లకు సంబంధించిన చెల్లింపుల పెండింగ్‌పై హరీశ్‌రావు అసంతృప్తి వ్యక్తం చేశారు. 145 కోట్ల కందుల రైతులకు, 21 కోట్ల మొక్క జొన్న రైతులకు చెల్లించవలసి ఉందని మంత్రి అన్నారు. వీటిని వెంటనే చెల్లించాలని ఆదేశించారు. ఇకపై తాను జిల్లాలు పర్యటించినపుడు తప్పనిసరిగా వ్యవసాయ మార్కెట్ కమిటీలను సందర్శిస్తానని స్పష్టం చేశారు. కొనుగోలు తర్వాత రైతులకు చెల్లింపుల్లో జాప్యం జరిగితే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటానని అన్నారు. గడ్డి అన్నారం మార్కెట్‌ను కోహెడకు తరలించనున్నందున అత్యాధునిక హంగులూ, సాంకేతిక పరిజ్ఞానంతో దాని ఏర్పాటు కోసం మూడు ప్రైవేటు సంస్థలు ప్రజెంటేషన్ ఇచ్చాయి. 15 రోజుల్లో కోహెడ మార్కెట్ ఏర్పాటు, ఆధునీకరణ, వ్యయం, ఇతర వివరాలతో డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టును సమర్పించాలని ఆయా సంస్థల ప్రతినిధులను మంత్రి కోరారు. ఈ సమీక్షా సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి పార్థసారథి, కమిషనర్ డాక్టర్ జగన్మోహన్, మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మిబాయి, డిప్యూటీ డైరెక్టర్లు లక్ష్మణుడు, రవికుమార్, మార్క్‌ఫెడ్, హాకా, మార్కెట్ కార్యదర్శులు పాల్గొన్నారు.



మంగళవారం అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి హరీష్‌రావు

లైంగిక బాధితులకు ఆసరా



శృంగవరపు రచన

'టైమ్ ఈజ్ అప్' అనే కొత్త మూవ్‌మెంట్ హాలీవుడ్‌లో మొదలైంది. 'మీ టూ' ఉద్యమానికి ఇది ఒక కార్యాచరణ రూపం! 'మీటూ' ఇంతవరకు లైంగిక వేధింపులపైనే సాగింది. 'టైమ్స్ అఫ్' మాత్రం యు.ఎస్.లోని అన్ని రంగాల్లో ఉన్న లైంగిక బాధితుల కోసం న్యాయపోరాటం చేయబోతుంది. నటీమణులు, రచయిత్రులు, మహిళా డైరెక్టర్లు, ఇతర రంగాల్లోని ప్రముఖ మహిళలందరితో కలిసి మొత్తం 300 మంది టైమ్స్ అప్‌లో సభ్యులుగా ఉన్నారు. వర్క్‌ప్లేస్..అది హాలీవుడ్ అయినా, అగ్రికల్చర్ ఫీల్డ్ అయినా, పనిచేస్తున్నవారు సుప్రసిద్ధులైనా, సామాన్య మహిళలైనా వాళ్ల కంప్లైంట్ తీసుకుని లీగల్‌గా ఫైట్ చేయడం, దోషులకు వీలైనంత త్వరగా శిక్ష వేయించడం టైమ్స్ అప్ లక్ష్యం. ఇందుకు అవసరమైన ఖర్చుల కోసం ఇప్పటికే ఈ ప్యానెల్ 13.4 మిలియన డాలర్ల విరాళాలను సేకరించగలిగింది. టార్గెట్ అమౌంట్ 15 మిలియన్ డాలర్లు. కేట్ బ్లాంచెట్, ఆష్‌లీజడ్, నటాలీ పార్ట్‌మెన్, మెరిల్ స్ట్రీప్, రషీదా జోన్స్ వంటి ఉద్ధండ మహిళలు ప్యానెల్‌లో ఉన్నారు. 'లైంగికంగా వేధిస్తున్న మగవాళ్లను బయటకులాగకపోవడం వల్లనే..వేధింపులకు అంతం లేకుండా పోతోంది. ఒక మామూలు మహిళ వెనుక కూడా పెద్ద సైన్యమే ఉందన్న భయం అంటూ ఒకటి ఉంటే చెయ్యి వెయ్యడానికే కాదు, మాట అనడానికి కూడా మగాళ్లు భయపడతారు' అనే అర్థంతో



జనవరి 1న 'టైమ్స్ అప్' అనే ప్రకటన విడుదల చేసింది. ఆ ప్రకటన 'డియర్ సిస్టర్స్' అనే మాటతో మొదలై..'సాలిడారిటీ' అనే పదంతో పూర్తయ్యింది. సాలిడారిటీ అంటే 'మేమున్నాం' అని ధైర్యమివ్వడం. ఇది హాలీవుడ్ 'స్త్రీ శక్తి' చిత్రం. స్త్రీలను 'ఆకాశంలో సగభాగం' అని చైనా విప్లవ నాయకుడు మావో అన్నారు. స్త్రీ, పురుషుల మధ్య అసమానతలను నిరసిస్తూ బిబిసి చైనా ఎడిటర్ క్యారీ గ్రేసీ ఇప్పుడు తన నిరసన గళం వినిపించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రైవేటు సంస్థలలో స్త్రీల కన్నా పురుషులకు ఎక్కువ జీతాలు ఇవ్వడం నేరం అని ఈ జనవరి 1న ఐస్‌ల్యాండ్ కొత్త చట్టాన్ని అమల్లోకి తెచ్చింది. హాలీవుడ్ నిర్మాత హార్వీ వైన్‌స్టీన్ లైంగిక వేధింపులకు నిరసనగా జనవరి 8వ గోల్డెన్ గ్లోబ్ అవార్డు ఫంక్షన్‌కు అంతా నల్లదుస్తులు ధరించి వచ్చారు. ఇప్పుడు బిబిసి చైనా ఎడిటర్ క్యారీ గ్రేసీ రాజీనామా వార్త ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. చూస్తుంటే ఈ ఏడాది 'మహిళా విప్లవం' ఏదో రాబోతున్నట్లే ఉంది. శుభపరిణామమే. బిబిసి చైనా ఎడిటర్ క్యారీ గ్రేసీ రాజీనామా చేశారు! లక్ష్యా ఎనభైవేల పౌండ్ల జీతాన్ని వదులుకొని లండన్ తిరిగొచ్చేశారు. 'న్యూస్ రూమ్‌లో చిన్న ఉద్యోగం ఇవ్వండి చాలు' అని అన్నారు. బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్‌కి ఊహించని పరిణామం అది. రాజీనామా లేఖొచ్చి టేబుల్ మీద పడగానే బోర్డు రూమ్ ఉలిక్కిపడింది. బిబిసిలో సియర్ జర్నలిస్టు గ్రేసీ 30 ఏళ్ల అనుభవం. 'ఈక్వల్ పే' లేదని ఈ అకస్మాత్తు రాజీనామా చేశారు. తనకు లేదని కాదు. అసలు బిబిసిలోనే లేదని 'డబ్బు ముఖ్యం కాదు నాకు సమానత్వం కావాలి. నాకొక్కదానికే కాదు. బిబిసిలో పనిచేస్తున్న మహిళలందరికీ కావాలి' అని గ్రేసీ బహిరంగ లేఖ రాశారు. వెంటనే ఆమెకు మద్దతుగా 130 మంది ఉన్నతస్థాయి బిబిసి జర్నలిస్టులు ఒక ప్రకటన విడుదల చేశారు. అవార్డు విన్నింగ్ జర్నలిస్టు గ్రేసీని తిరిగి చైనా ఎడిటర్‌గా పునర్నియమించాలని ఆ ప్రకటన డిమాండ్. అలా చేయాలంటే, బిబిసి 'ఈక్వల్ పే' విధానాన్ని అమలు చేయాల. స్త్రీ, పురుష సిబ్బందికి సమాన వేతనాలు ఇవ్వాలి. ఒకే హోదాలో ఉన్నవారికి స్త్రీల కన్నా, పురుషులు యాభైశాతం అధికంగా జీతాలను పొందుతున్నారని, అదంతా రహస్యంగా జరిగిపోతోందని తన దృష్టికి వచ్చిన వెంటనే గ్రేసీ బయటికి వచ్చేసారు. ప్రస్తుతం ఆమె జీతం ఏడాదికి లక్ష్యాముప్ఫై వేల పౌండ్లు. ఆ మొత్తాన్ని లక్షా ఎనభైవేల పౌండ్లకు పెంచేందుకు గత అక్టోబర్‌లోనే బిబిసి పేపర్లు కూడా తయారుచేసింది. కానీ గ్రేసీ వద్దన్నారు. 'అందరికీ పెంచాలి' అని కండిషన్ పెట్టారు. 'ఈక్వల్ పే' కోసం గత జూలైలో సిబ్బంది నుంచి బిబిసిపై ఒత్తిడి వచ్చినప్పుడు అత్యున్నత స్థాయిలో జీతాలు ఎలా ఉన్నాయన్నదీ ఆ సంస్థ ఒక నివేదికను విడుదల చేయవలసి వచ్చింది. అప్పుడే గ్రేసీ తన అభ్యంతరాలను వ్యక్తం చేశారు. అప్పుడే ఆమెకు జీతం పెంచడానికి బిబిసి సంసిద్ధత వ్యక్తం చేసింది. అప్పుడే గ్రేసీ తనకొక్కదానికే జీతం పెంచడంపై విముఖతను వ్యక్తం చేశారు. ఇప్పటికి ఆరు నెలలు గడిచాయి. ఎక్కడి జీతాలు అక్కడే ఉన్నాయి. మహిళలు ఎక్కడివారు అక్కడే ఉన్నారు. పురుషులకు దీటుగా పనిచేస్తున్నప్పటికీ పురుషులకన్నా తక్కువ జీతాలు పొందుతున్నారు. ఇది గ్రేసీని బాధించింది. ఆగ్రహం తెప్పించింది. రిపోర్టింగ్‌లో రోజూ చచ్చిబతికే పరిస్థితులుండే చైనాలో సైతం ఎడిటర్‌గా పనిచేయడానికి నాలుగేళ్ల క్రితమే సిద్ధపడి వచ్చిన క్యారీ గ్రేసీ చివరికి మనసు చంపుకుని మాత్రం ఆ హోదాలో పనిచేయలేకపోయారు. చైనాలో నిక్కిచ్చి ఎడిటర్‌గా పని చేయడం నిత్యం డ్రాగన్‌లతో పోరాటమే. పాలకుల బెరింపులు ఉంటాయి. పోలీసుల వేధింపులు ఉంటాయి. ఎడిటరే స్వయంగా రిపోర్టింగ్‌కి వెళతేనేగానీ సమాచారం సేకరించలేనంత గుంభనంగా, పకడ్బందీగా చైనా యంత్రాంగం ఉంటుంది. ఆ కష్టాలేవీ ఇప్పుడు రాజీనామా చేశాక గ్రేసీ ఏకరువు పెట్టడం లేదు.

మగువ మనసు

'చీకటి మీద టైమ్‌ను ఫోకస్ చేసే గొప్ప వృత్తిలో ఉన్నప్పుడు మన దగ్గర చీకటిని చూడలేకపోతే సమాజాన్ని వేలెత్తి చూపే నైతిక హక్కు మనకు ఎలా ఉంటుంది?' అని గ్రేసీ ప్రశ్నిస్తున్నారు. నిజాలు దాస్తుందని చైనాకు పేరు. ఎడిటర్‌గా ఇంతకాలం ఉన్న గేసీ ఆ నిజాలను బయటకు రప్పించారు. బిబిసికి జీతాలను దాచే అలవాటుందని తెలిశాక ఆమె బయటకు వచ్చారు. క్యారీ గ్రేసీ బయటకు రావడం అంటే అసమానతలను బయటకు తేవడమే! ఇవన్నీ ప్రపంచవ్యాప్త స్త్రీ సాధికారత వెలుగులు.

ఆధ్యాత్మికత, దేశభక్తి, మహిళల భద్రత ఇలా ఎన్నో అంశాలపై గజల్స్ రాసి ఆలపిస్తున్న కేసిరాజు శ్రీనివాస్ అలియాస్ గజల్ శ్రీనివాస్ లైంగిక వేధింపుల కేసులో అరెస్టయ్యాడు. తాను బ్రాండ్ అంబాసిడర్‌గా పనిచేస్తున్న సంస్థలోని ఉద్యోగినినే వేధించాడు. బాధితురాలు పక్కా సాక్ష్యాలతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆయన బాగోతం బయటపడింది. పలుకుబడి ఉన్న వ్యక్తులకు భయపడి లైంగిక వేధింపులను పెదవి బిగించి ఓర్చుకుంటున్న స్త్రీలు ఎందరో. వారందరికి ఆమె ఆదర్శం. అంతేకాదు ఓ చిరు ఉద్యోగిని అయినా, మరో స్త్రీ ప్రలోభపెట్టినా, బెదిరింపులు ఎదురైనా కీచకుడికి బుద్ధి చెప్పడం కోసం స్టింగ్ ఆపరేషన్ చేసి మరి తన ఆత్మగౌరవాన్ని నిలుపుకుని నిలబడిన ఆమె నిజమైన స్త్రీ శక్తి సాక్షాత్కారమే. ఈ ఉదంతంలో ఇద్దరు స్త్రీలున్నారు. పలుకబడి, వెనుక అండ గమనిస్తే ఇద్దరూ బలహీనులే. ఒకరు పార్వతి, మరొకరు బాధితురాలు. పార్వతి లొంగిపోవడంతో ఆ మాదిరే బాధితురాలిని కూడా సహకరించాలని వేధించాడు అతను. లేదంటే ఉద్యోగం నుండి తీసేస్తానని, ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికేట్ ఇవ్వకపోవడంతోపాటు మరెక్కడా ఉద్యోగం రాకుండా వేస్తానని బెదిరించేవాడు. పార్వతి సైతం అతనికి అనుకూలంగా వ్యవహరిస్తూ బాధతురాలిపై అనేకసార్లు ఒత్తిడి తీసుకువచ్చింది. 'నేను చేస్తున్నట్లే సార్‌కు చెయ్యి. అప్పుడే మంచి జీతంతోపాటు సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగం ఇప్పిస్తాడు. ఆయన చాలా పెద్దోడు. నాకు చేసినట్లే నీకు పెళ్లి కూడా చేస్తాడు' అని పార్వతి కూడా బాధితురాలపై ఒత్తిడి తీసుకువచ్చేది. ఈ వేధింపులు తారాస్థాయికి చేరడంతో అనేకసార్లు తిరస్కరించిన బాధితురాలు కొన్ని సందర్భాలలో పార్వతితో కలిసి రెండుమూడు గంటల పాటు అతని కాళ్లు నొక్కేది. దీంతో మరింత రెచ్చిపోయిన ఆ కీచకుడు ఆ గదిలో నగ్నంగా, అర్ధన్నంగా ఉండి బాధితురాలిని పార్వతి ద్వారా పిలిపించుకునేవాడు. ఆమెను బలవంతంగా ఆలింగం చేసుకోవడం, చేతులతో అభ్యంతరకరంగా తడమటం చేసేవాడు. వీటిని భరించలేక బాధితురాలు హెచ్చరిస్తే బెరింపులకు దిగేవాడు. ఫోన్ ద్వారా, వాట్సాప్ చాటింగ్ ద్వారానూ హింసించేవాడు. ఇన్ని ఓర్పుగా భరిస్తూనే ఆ కీచకుడు బెడ్‌రూమ్‌లో వినియోగిస్తున్న రూమ్‌లో రహస్య కెమెరాలు ఏర్పాటే చేసింది.

ఇందులో అతని రాసలీలు రికార్డయ్యాయి. బాధితురాలి దృక్కోణం నుండి చూస్తే నిజంగా స్త్రీ ఎంత ధైర్యంగా తెలివితో సమస్యను పరిష్కరించుకోవచ్చో ఇటువంటి దుర్మార్గులకు ఎలా బుద్ధి చెప్పవచ్చు అర్థమవుతుంది.

ముందు చెప్పి, తరువాత హెచ్చరించి, ఆ తరువాత ఆ కీచకుడి కుటుంబ సభ్యుల దృష్టికి కూడా తీసుకువెళ్లి ఆ తరువాత స్టింగ్ ఆపరేషన్ చేపట్టిన ఆమె ధైర్యం..

క్యారీగ్రేసీ లాంటి అంతర్జాతీయ స్త్రీ శక్తి తాసులో నిలబడుతుంది. ఏది ఏమైనా 'టైమ్ ఈజ్ అప్ మూవ్‌మెంట్' ఓ పక్క క్యారీ గ్రేసీ నిరసన ఇంకోపక్క తప్పిన గజల్‌కు గుణపాఠం నేర్పిన ధీరవనిత ఇటు భారతదేశం మొత్తానికి అంతర్జాతీయంగా 'స్త్రీ' శక్తి స్వరూపిణిగా మారి తనను తానే కాపాడుకునే కోణం వచ్చింది అనుకుంటా! ❐



'టైమ్స్ అఫ్' లోని హాలీవుడ్ సభ్యులు

మరిన్ని వార్తలకు
vaartha.com
క్లిక్ చేయండి

లావవుతుంటే...

లావు తగ్గాలనుకునేవారు సమతులిత ఆహారం తీసుకుంటూ, చక్కని ఎక్సర్‌సైజ్ చేస్తూ నువ్వుల నూనెతో శరీరాన్ని మసాజ్ చేసుకుంటే లావు తగ్గి నాజూకుగా ఉంటారు. ముందు లావు అవటానికి కారణాలేమిటో తెలుసుకుందాం.

వంశపారంపర్యం, థైరాయిడ్‌సమస్య, ఆహార నియమాలు సరిగా పాటించకపోవడం, శారీరక శ్రమ లేకపోవడం. ఆఫీసులో ఎక్కువగా డెస్క్‌వర్క్, భోజనం చేయగానే నిద్రపోవటం

వంశపారంపర్యం: దీని వల్ల వచ్చిన లావు సమస్య అయితే చిన్నతనం నుంచి ఎక్సర్‌సైజ్ చేస్తూ ఆహార నియమాలు పాటించాలి.

కొంతమంది థైరాయిడ్ సమస్యతో లావయిపోతారు. అటువంటి వారు ఎండ్రోక్రైనాలజిస్ట్ (హార్మోన్స్‌కి సంబంధించిన డాక్టర్)ని సంప్రదించాలి. ఆయన సలహా మీద మందులు వాడుతూ యోగాసనాలు వేస్తే లావు తప్పక తగ్గుతారు.

చాలామంది ఆహార విషయంలో చాలా అశ్రద్ధ చూపుతారు. లావు అవ్వగానే తిండి తగ్గించుకోలేక బాధపడతారు.

మరికొంతమంది లావు అవ్వగానే తిండి పూర్తిగా తగ్గించి నీరసించిపోయి హాస్పిటల్స్ పాలవుతారు.

మితిమీరి తినకూడదు. అస్సలు తినకుండా నాజూకు పోకూడదు. సమతులిత ఆహారం తీసుకుంటే ఏ బాధా ఉండదు.

లావు తగ్గాలంటే స్వీట్లు, చాక్లెట్లు, ఐస్‌క్రీములు, కేకులు, పేస్ట్రీలు తినకండి. ఇవన్నీ చాలా ఖరీదైనవి. మాలాంటి మధ్యతరగతి మహిళలు ఎక్కడ తింటున్నాం? కాని మేమెందుకు లావు అవుతున్నాం అని కొంతమంది మహిళలు సందేహాలు వ్యక్తం చేస్తారు. బంగాళాదుంప, బీన్స్, చిక్కుళ్లు, కాలీఫ్లవర్, చిలగడదుంప, అరటిపండ్లు, నెయ్యి, వేపుళ్లు, నూనె వస్తువులు, పకోడీలే, బజ్జీలు మొదలైనవి మీరు తినకుండా ఉంటే ఖచ్చితంగా సన్నబడతారు.



శారీరక శ్రమ లేకపోవడం

ఇదివరకు ఇంటిపని, బట్టలపని అవన్నీ ఎవరికి వారే చేసుకునేవారు. కాని ఇప్పుడు పనిమనిషి, చాకలిమనిషి తప్పకుండా ఉంటున్నారు. ప్రతి స్త్రీకి రోజుకు 220 కేలరీల శక్తి కావాలి. కాని రోజుకు ఎన్ని కేలరీల శక్తి నష్టపోతుందో తెల్సుకుందాం.

కిటికీలు దులపడం, పక్కదుప్పట్లు మార్చడం వల్ల 200-250 కేలరీలు

వంటపాత్రలు శుభ్రపరచడం వల్ల-100-200కేలరీలు

బట్టలు ఇస్త్రీ చేయడం వల్ల -100-200కేలరీలు

బట్టలు ఉతకడం వల్ల-250-325కేలరీలు

వంట వండడం వల్ల-125-200కేలరీలు

కూర్చోడం వల్ల -15-25కేలరీలు

ఒక గంటలకు 5కి.మీ నడవడం వల్ల-200-250కేలరీలు

పుస్తకాలు చదవడం వల్ల -5-125 కేలరీలు

టైప్, డస్క్‌వర్క్ వల్ల - 55-125కేలరీలు

దీనిని బట్టి మీరు అంచనా వేసుకోండి. ఏ పనుల వల్ల మీ శక్తి ఎన్ని కేలరీలు నష్టపోతుందో.

ఉద్యోగినులు ప్రొద్దున పదిగంటల నుంచి లంచ్ అవర్ ఒంటిగంట వరకు కూర్చుని తరువాత లంచ్ చేసి పది నిమిషాలు రెస్ట్ తీసుకుని మరలా సాయంకాలం ఐదు గంటల వరకు ఆఫీసులో కూర్చుని వర్క్ చేయడం వలన పొత్తికడుపు, నడుము పెరిగిపోతాయి.

అందువల్ల వాళ్లు తప్పకుండా తెల్లవారు జామున లేచి పావుగంట ఎక్సర్‌సైజ్‌కి కేటాయించవలసిందే.

దీనివల్ల పొత్తికడుపు పెరగడమే కాకకుండా త్వరగా లావవుతారు.

క్రమశిక్షణతో చిన్నపాటి వ్యాయామాలను పాటిస్తే మీరు కూడా సన్నగానే ఉంటారు ఎప్పటికీ. ❐

రోగులకు పాదరక్షలు

కాళ్ల సమస్యలతో బాధపడే మధుమేహ రోగులు, ముఖ్యంగా మహిళలు హవాయి చెప్పులకు దూరంగా ఉండడమే మంచిదంటున్నారు పరిశోధకులు. ప్రతిసంవత్సరం భారత్‌లో మధుమేహ రోగుల్లో ఇన్‌ఫెక్షన్లవల్ల కాళ్లు తీసివేసే కేసులు వేలల్లో నమోదవుతున్నాయి.

మధుమేహ రోగులకు నొప్పి అంత త్వరగా గ్రహణకు రాకపోవడం వల్ల గాయాలు, పుళ్లుగా మారి తగ్గడానికి చాలా సమయం తీసుకుంటాయి. తీవ్రమయిన మధుమేహ పరిస్థితుల్లో ఇన్‌ఫెక్షన్ వచ్చి కాళ్లు తీసివేయాల్సి వస్తుంది. మధుమేహ రోగి గాజు ముక్కమీద గానీ, గుండుపిన్నులు, బ్లేడు వంటి వాటి మీద కాళ్లు వేసి గాయమయినా వెంటనే గుర్తించలేరు. ఈ కారణంగా ఆ గాయాలు పుళ్లు గా మారే వరకు పెద్దగా పట్టించుకోకపోవడం, చివరికి ఇన్‌ఫెక్షన్ వచ్చినపుడు డాక్టర్ దగ్గరికి వెళ్లినా ఫలితం లేకపోవడం వల్ల కాలు తీసివేయడం మినహా గత్యంతరం ఉండదు. సాండిల్స్ కూడా వేళ్లను గట్టిగా పట్టి ఉంచేవి వాడకుండా ఉండడమే మంచిది. ఒత్తిడికి వేళ్ల పుళ్లుపడే అవకాశం ఉంది. అలాగే ఎక్కువ ఎండ ఉన్న సమయంలో వట్టికాళ్లతో నడవడం అంత మంచిది కాదు. గుళ్లు, గోపురాలకు వెళ్లిన సమయంలో ప్రదక్షిణలు చేసేటపుడు ఎండగా ఉన్నా పట్టించుకోకుండా ప్రదక్షిణలు చేస్తారు. ఎండ సమయంలో కాళ్లకు చెప్పులు లేకుండా నడవడం వల్ల ఎండవేడికి కాళ్లు కాలి ఇది పాదాల అల్సర్‌కు దారితీస్తుంది. కాబట్టి మధుమేహ రోగులు చెప్పుల ఎంపికలో ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలి. ❐



వంకాయ పచ్చిపులుసు



కావలసినవి

వంకాయ-ఒకటి పెద్దది
ఉల్లిపాయ-ఒకటి
చింతపండు-నిమ్మకాయంత
పచ్చిమిర్చి-2
బెల్లం తురుము-ఒకటిన్నర టేబుల్‌స్పూన్
కొత్తిమీర-టేబుల్‌స్పూన్
నీళ్లు-ఒకటిన్నర కప్పులు
ఉప్పు-రుచికి సరిపడా

పోపుకోసం

నూనె-ఒక టేబుల్‌స్పూన్
ఎండుమిర్చి-2
ఆవాలు, జీలకర్ర-ఒక టేబుల్‌స్పూన్, మినపప్పు-ఒక టేబుల్ స్పూన్
ఇంగువ-పావు టీస్పూన్
వెల్లుల్లిరేకలు-3(మెదుపుకోవాలి) ,కరివేపాకు-రెండు రెబ్బలు

తయారుచేసే విధానం

వంకాయకి నూనె రాసి చిన్నమంట మీద పూర్తిగా కాల్చి, చల్లార్చి పై పొట్టు తీసి గుజ్జు తీయాలి. వెడల్పాటి గిన్నెలో వంకాయ గుజ్జు, ఉల్లితరుగు, పచ్చిమిర్చి, చింతపండు పులుసు, బెల్లం తురుము, ఉప్పు, నీటిని కలపాలి. పాత్రలో నూనె వేడయ్యాక ఆవాలు, జీలకర్ర, మినపప్పు వేయించాలి. వెల్లుల్లిరేకలు, కరివేపాకు, ఇంగువ కలిపి వెంటనే చింతపండు వంకాయ మిశ్రమాన్ని బాగా కలిపితే వంకాయపచ్చిపులుసు రెడీ. తయారు చేయడం సులభం. రుచి కూడా అమోఘం.❐

కానుక

- పకోడీల పిండిలో కొద్దిగా పెరుగు కలిపితే పకోడీలు మృదువుగా వస్తాయి.
- బ్రెడ్ స్లయిసెస్ మాడినప్పుడు రెండు స్లయిసెస్‌ని కలిపి రుద్దితే మాడిన భాగం రాలిపోతుంది.
- ఎండిన పూరీలని మరోసారి నూనెలో వేయిస్తే అవి తాజాగా అవుతాయి.
- బ్రెడ్ ఎండిపోయిన లేదా టోస్ట్ మిగిలిపోయినా దాంతో, ఓ తమాషా వంటకం క్షణాల్లో చేయొచ్చు. ఉల్లిపాయ, టమాట, పచ్చిమిరపకాయ ముక్కల్ని వేయించి ఆ బ్రెడ్ ముక్కల్ని అందులో వేయించి దింపి పైన కొద్దిగా మసాలాపొడి, కొత్తిమీర చల్లి తినొచ్చు. అనుకోని అతిథులు వచ్చినపుడు పై వంటకాన్ని వాళ్లకోసం చేయవచ్చు.
- పళ్లతో జామ్ జెల్లీలని చేసేప్పుడు ఆ పండ్లని ఉడకపెట్టే, నీళ్లలో కొద్దిగా నిమ్మరసం



నీతిని బోధించే మహాభారతం

ఆధ్యాత్మికం

రాయబారము కొరకు పాండవుల వద్దకు వెళ్లి తిరిగి వచ్చిన సంజయుడు కౌరవసభలో అందురు వినునట్లు పాండవుల సందేశాన్ని, వారి బలాన్ని వివరిస్తాడు. అంతా వినిన ధృతరాష్ట్రునకు భయాందోళనలు కలుగుతాయి. పాండవులతో యుద్ధము వద్దని సంధి చేసుకోవటం మంచిదని భీష్మద్రోణాదులు విదుర,సంజయులు ఎంతో చెబుతారు సుయోధనునకు. అయినా వాడు వినడు. యుద్ధంలో పాండవులును ఎదుర్కొగల సత్తా తనకు, తన మిత్రుడు కర్ణునకు ఉందని చెబుతాడు. అంతా వినిన విదురుడు అన్నదమ్ముల మధ్య విరోధము వినాశనానికి హేతువవుతుందని చెబుతాడు. ఈ సందర్భంలో ఒక ఇతిహాసాన్ని పేర్కొంటాడు. ఒక కిరాతకుడుండేవాడు. పక్షులను వలవేసి పట్టి జీవించేవాడు. ఒకసారి అడవికి వెళ్లి వల ఒకచోట పరచి తాను దూరంగా ఒక చెట్టు వెనుక దాక్కున్నాడు. ఇంతలోనే రెండు పక్షులు ఒక్కసారిగా వచ్చి వలకు చిక్కుకున్నాయి. కానీ భయపడక ఆ వలను ఎత్తుకుని ఆకాశంలోకి ఎగిరిపోయాయి. కిరాతకుడు వాటిని గమనిస్తూ అవి ఏ వైపు ఆకాశంలో పోతుంటే ఆ వైపు వాడు కూడా భూమిపై నడుస్తూ వాటిని వెంబడించాడు. వానికి దొరక్కపోయినా వాడు చాలా సేపు వాటి వెంటబడ్డాడు. దీన్ని గమనించిన ఒక మునివానితో "ఓరీ మృగవ్యాధా! నీ చెయిదంబు చూడ నాకాశ్చర్యముదయించుచున్నది. విహంగములాకాశంబున నెగరుచుండ నీవు వాని ననుసరించి పరువులెత్తుచుంటివే? నీకు శరీరాయాసంబు దక్క లాభమేమైనానుండునా?" (పేజి338-ఉద్యోగపర్వము) అని అడిగాడు. దానికి ఆ బోయవాడు నేను మూర్ఖుడనై వాటిని వెంబడించడం లేదు. అవి పరస్పర ప్రేమానురాగాలున్నంతవరకు నాకు చిక్కవని తెలుసు, కానీ అవి తమలో తాము కలహించుకొంటే నాకు తప్పక దక్కుతాయి. ఆ సమయం కొరకు ఎదురుచూస్తూ వాటిని వెంబడిస్తున్నానని చెప్పి వెళ్లిపోయాడు.

కొంతసేపటికి వాడనుకొన్నట్లే ఆ పక్షులు రెండూ కలహించుకుని వలతో పాటు క్రిందపడ్డాయి. ఆ కిరాతకుడు మెల్లగా వచ్చి ఆ రెండు పక్షులను పట్టి చంపి, తిని తన వలతో హాయిగా ఇంటికి వెళ్లాడు అని చెప్పి విరోధము వినాశనాన్ని తెస్తుందని హెచ్చరించాడు విదురుడు. వివేకముతో ప్రవర్తించమని బోధ చేశాడు. అవివేకము ఎంతటి హానికరమో తెలియచేయటానికి తనకు తన వారికి అంతకు ముందు కలిగిన ఒక అనుభవాన్ని చెప్పాడు. ఒకసారి కొంతమంది కిరాతకులతో కలిసి గంధమాదనగిరికి వెళ్లారు. సిద్ధ,సాధ్య, గంధర్వులు స్వేచ్ఛా విహారం చేసే స్థలమది. ఒకచోట గొప్పతేనె పెఱ కనపడింది. దానిచుట్టూ క్రూరసర్పంబులుండి ఆ మధువు ఇతరులకు దక్కకుండా కాపుకాచాయి. ఆ తేనె తాగిన వానికి జనన మరణాలుండవని, గ్రుడ్డివారికి చూపు వస్తుందని, ముసలి వారికి యవ్వన మొస్తుందని తెలిసింది. ఆ మాటలు వినిన కిరాతకులు ఆ తేనెకు ఆశపడి వివేకాన్ని కోల్పోయి రాబోయే ప్రమాదాన్ని గుర్తించక ఆ తేనె పెఱ దగ్గరకు పోబోయారు. విషసర్పాలు వారిని కరచాయి. వాళ్ల ప్రాణాలు విడిచారు. దురాశ, అవివేకము అలాంటి వినాశనానికే దారితీస్తాయని చెప్పాడు విదురుడు. శ్రేయోభిలాషులందరి మాటలను పెడచెవిన పెట్టాడు దుర్యోధనుడు, ఫలితం అనుభవించాడు. వంశనాశనాన్ని కొని తెచ్చుకొన్నాడు. మహాభారతంలోని ఉద్యోగపర్వం లోనున్న ఎన్నో అంశాలు నేటి మానవునికీ అవసరమైన నీతిని బోధించగలవు. గ్రహించి ఆచరిస్తే సుఖశాంతులు లభిస్తాయి. కేవలం కాలక్షేపం కోసం చదువవలసిన గ్రంథం కాదు మహాభారతం. మహాభారతమనే నావలో ప్రయాణం చేస్తే సులభంగా దాటవచ్చు. ఈ సంసార సాగరాన్ని జీవనయానం ఆహ్లాదకరంగా ఉంటుంది. గ్రంథపఠనం, పురాణశ్రవణం ఫలప్రదమవుతాయి. ఇది నిజం.

- రాచమడుగు శ్రీనివాసులు

రాజకీయ నేపథ్యంలో సినిమాలు ?





తాజాగా సూపర్‌స్టార్స్ రజనీకాంత్‌తోపాటు కమల్‌హాసన్ కూడ రాజకీయాల్లో చేరటంతో వారుకూడ ఎన్నికల కంటే ముందు రాజకీయ నేపథ్యం ఉన్న చిత్రాలనుచేయాలని భావిస్తున్నారని అంటున్నారు. ఇక కమల్‌హాసన్ ఇప్పటికే విశ్వరూపం2 విడుదలచేసి శంకర్ దర్శకత్వంలో తాను అవినీతిపై వదిలిన అద్భుతచిత్రం భారతీయుడు కి సీక్వెల్ చేయనున్నారు.. ఇక రజనీ కూడ 2.0 కాలా తర్వాత ఓ రాజకీయ నేపథ్యం ఉండే చిత్రాన్ని చేయాలని ఉద్దేశ్యంతో ఉన్నారు. ముదల్వన కి సీక్వెల్‌ని ఆయన ప్లాన్ చేస్తున్నట్టు తెలుసోతంది. మరి ఈచిత్రానికి కూడ శంకరే దర్శకుడనే ప్రచారం జరుగుతున్నా కూడ ఆయన రంజిత్ షాతో ముందు వెళ్లే అవకాశాలే ఎక్కువ కన్పిస్తున్నారు. ఏదెలా ఉన్నా వేచి చూడాల్సిందే మరి

మరిన్ని సినిమా వార్తలకు
vaartha.com
క్లిక్ చేయండి



వర్కవుట్ అయ్యేనా?

నాజూకుదనానికి నిలువెత్తు చిరునామాగా పేరున్న ఇలియానా కొన్నాళ్లపాటు టాలవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా రాణించింది. వరుస క్రేజీ ప్రాజెక్టుతో దాదాపు యంగ్ హీరోలందరితోనూ జత కట్టింది. ఈ గోవా బ్యూటీ.. తర్వాత బాలీవుడ్‌లో అవకాశం రావటంతో సౌత్‌కు టాటా చెప్పేసి ముంబైకి చేరుకుంది.. ఇలియానా తొలి హిందీ చిత్రం బర్ఫీ సూపర్‌హిట్ అవటంతోపాటు నటనపరంగానూ కాస్త గుర్తింపు తెచ్చుకుంది.. సౌత్‌లో అన్ని రొటీన్ సినిమాలే చేశానంటూ కాస్తంత చిన్నచూపు చూసి మాట్లాడింది.. కానీ బాలీవుడ్‌లో ఛాన్సలు అంతంతగానే వచ్చాయి.. ప్రస్తుతం చేతిలో సినిమాలేవీ లేకపోవటంతో టివి సీరియళ్లలో నటించాలని భావిస్తోందట.. నటనలో ఇలియానా స్పెషాలిటీ ఏంటంటే ఎవరైనా తడుముకోకుండా చెపే ్పది ఆమెలోని గ్లామర్ కంటెంట్ గురించే..



కథ నచ్చితేనే చేస్తా

సాయి పల్లవి ప్రస్తుతంయూత్‌తోపాటు అందరినీ ఆకట్టుకుంటోన్న హైబ్రిడ్ భామ.. మలయాళం ప్రేమమ్‌లో మలర పాత్రతో మెఇప్పంచిన ఈతమిళ మ్మాయి తన అందంతో అభినయంతో తెలుగు ప్రేక్షకులను ఫిదాచేసింది.. తెలంగాణ యాసలో భానుమతి పాత్రలో పెంకిపిల్లగా ప్రేక్షకులతోపాటు విమర్శకులను ఆకట్టుకుంది.. అయితే భానుమతి క్యారెక్టర్‌లో ఇగోలను పండించిన సాయిపల్లవికి నిజజీవితంలో కూడ ఇగో ఎక్కువేనని రూమర్లు వచ్చిన సంగతి తెలిసిందే.. ఎంసిఎ సందర్భంగా నానికి సాయిపల్లవికి మధ్య ఇగో ప్రాబ్లమ్స్ వచ్చాయని టాక్‌వచ్చింది.. ఆతతర్వాత అటువంటిదేమీ లేదని నాని క్లారిటీ ఇచ్చారు.. ఆ తర్వాత దిల్‌రాజు చెప్పిన కథనుసాయి పల్లవి రిజెక్టు చేసిన సంగతి తెలిసిందే.. రెమ్యూనరేషన్ సరిపోకనే ఆమె ఆ కథకునోచెప్పిందని పుకార్లు వచ్చాయి. తాజా ఆ పుకార్లపై సాయి పల్లవి స్పందించింది.. ఈ సినిమా కథ తనకు న్చలేదని అందుకే చేయలేదని తెలిపింది.. అయితే తనకు ఎక్కువ రెమ్యూనరేషన్ ఆఫర్ చేసినా ఆసినిమాను తరిస్కరించానని కొందరు ప్రచారం చేస్తున్నారని వాటి గురించి తాను పట్టించుకోనని తెలిపింది. కథ నచ్చకపోతే ఆసినిమా చేయనని తేల్చి చెప్పింది.. తాను మాత్రం కథలో విషయంలో పాత్రల విషయంలో కాంప్రమైజ్ కానని చెప్పింది.



ఛాన్స్ వచ్చింది కానీ

కొంతమంది హీరోయిన్లు ఒక్క సినిమాకే స్టార్ హీరోయిన్లు అయిపోతారు. అర్తి అగర్వాల్, సమంత, సాయిపల్లవి, ఆ కేటగిరీ అనమాట.. కొంతమంది మాత్రం కష్టపడి కొన్నిసినిమాలు చేస్తూ వచ్చి మధ్యలో ఒక్క సినిమాతో బ్రేక్ తెచ్చుకుని నిధానంగా స్టార్‌హీరోయిన్లు అవుతారు.. అప్పట్లో సిమ్రాన్, ఆ తర్వాత ఇపుడు రకుల్.. అలాంటికోవకే చెందుతారు.. అయితే గ్లామర్‌కే కాదు పర్యాయపదంగా పేరు పొందిన ఇటువంటి స్టారీమణులు. సడన్‌గా గ్లామర్ వద్ద అనగానే అవకాశాలు కూడ సన్నగిల్లిపోతాయి..చూస్తుంటే ఇపుడు రకుల్ పరిస్థితి అదే తరహాలో ఉందని అన్పిస్తోంది. తెలుగులోప్రస్తుతం అమ్మడు ఇంకా ఏ సినిమా సైన్ చేయలేదు.. ఉండటానికి మూడు నాలుగు అవకాశాలు ఉన్నా కూడ అమ్మడ ఏది సైన్ చేయలేదు.. టాలీవుడ్‌లో అందరూ గ్లామర్ పాత్రలే ఇస్తున్నారని కాబోలు. అమ్మడుహిందీ వైపు చూస్తోందని అంటున్నారు. ఆల్‌రెడీ ఫిబ్రవిరి 9న ఈమె నటించిన అయ్యారి సినిమా రిలీజ్ కానుండగా, ఇపుడు అజయ్ దేవగన్ సరసన తనకు తదుపరి సినిమాలో హీరోయిన్‌గా చేసే అవకాశం వచ్చిందని ప్రకటించింది రకుల్.. లవ్ రంజన్ అనే దర్శకుడు తీస్తున్న సినిమాలో అజయ్‌అండ్ టబు మెయిన్ లీడ్‌లో నటిస్తుంటే.. రకుల్ మరో ముఖ్యమైన పాత్రను చేస్తోందట.నిజానికి సౌత్‌లో స్టార్లు అయిన హీరోయిన్లు అందరూ.. బాలీవుడ్‌లో అజయ్ దేవగన్ , అక్షయ్‌కుమార్‌లతో సినిమాలు చేసినవారే.. కాజల్ అండ్ ఇలియానా తమనా ్న అందుకు ఉదాహరణగానే చెప్పుకోవచ్చు. అయితే రకుల్ విషయంలో పరిస్థితి ఎలా ఉంటుందో వేచిచూడాల్సిందే.

ఇంకో మల్టీస్టారర్!

ఈ మధ్యే తమిళ యువ కథానాయకుడు కార్తీతో కలిసి నాగ్ నటించిన ఊపిరి మంచి ఫలితాన్నించింది.. ఇపుడు నానితో కలిసి శ్రీరామ్ ఆధిత్య దర్శకత్వంలో ఒక మల్టీస్టారర్ చేయటానిక రెడీ అవుతున్నసంగతి తెలిసిందే.. ఈ సినిమా సెట్స్‌మీదకు వెళ్లకముందే నాగ్ పేరుతో మరో మల్టీస్టారర్ వార్తల్లోకి వచ్చింది. అందులో నాగార్జునతో కలిసి నటించే హీరో అంటూ ప్రచారంలో ఉన్న హీరో ఎవరో తెలిస్తే ఆశ్చర్యపోవల్సిందే. తమిళంలో ఎలాంటి బ్యాగ్రౌండ్ లేకుండా కేవలం తన టాలెంట్‌తో స్టార్ హీరోగా ఎదిగిన ధనుష్‌తో కలిసి నాగ్ ఓ మల్టీ లాంగ్వేజ్ మల్టీస్టారర్ చేయబోతున్నట్టుగా ప్రచారం జరుగుతోంది.. ఈ కాంబినేషన్‌లో సినిమా తీసేదెవరన్నది తెలియలేదు.. కానీ ఇద్దరూ కలిసి ఓ కథ గురించి చర్చించినట్టుగా గుసగుసలు విన్పిస్తున్నాయి.. నిజంగా ఇది నిజమైతే ఇటు నాగ్ అభిమానులకు, అటు ధనుష్ అభిమానులకు అనందాన్నిచ్చే విషయమే అంటున్నారు.





ఫిబ్రవరి 16న రాజరథం

నిరూప్ భండారీ, అవంతిక శెట్టి జంటగా అనూప్ భండారి దర్శకత్వంలో జాలీ హిట్స్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తున్న చిత్రం రాజరథం.. ఈచిత్రాన్ని ఫిబ్రవరి 16న విడుదల చేయనున్నారు.. ఈసందర్భంగా దర్శకుడు, సంగీత దర్శకుడు అనూప్ భండారీ మాట్లాడారు.. ఈసినిమాకు దర్శకత ంతోపాటు సంగీతం కూడ సమకూర్చటం జరిగిం దన్నారు. ఇందులో మొత్తం ఏడు పాటలు ఉంటాయని అన్నారు. నిర్మాత ల్లో ఒకరైన అజయ్‌రెడ్డి గొల్లపల్లి మాట్లాడుతూ, బ్యూట ిఫుల్‌మ్యూజిక్ అచిత్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్దటం జరిగిం దన్నారు. రొమాంటిక్ ఎంటర్ టైనర్‌గా రూపొందిన చిత్రమన్నారు.





ప్రపంచ అందగాడు

తాజాగా బాలీవుడ్ హార్ట్ త్రోబ్ హృతిక్ రోషన్ మరో ఘనత సాధించాడు.. ఒక అంతర్జాతీయ వెబ్‌సైట్ ఇచ్చిన ర్యాకింగ్స్‌లో ప్రపంచంలోని అందమైన నటుల్లో హృతిక్ రోషన్ నెంబర్ వన్ ప్లేస్ సాధించాడు.. ఇంటర్నేషనల్ స్టార్స్ రాబర్ట ్ట పాటిన్సన్ 2, క్రిస్ ఎనాన్స్ 4, హ్నెనీ కానిల్ 8, టాం హిడెల్ స్టన్ 9, దాటేసి మరీ దీని కొట్టేశాడు.. హృతిక్ రోషన్‌కి ఇవి కొత్తేమీ కాదు.. గతంలో కూడ సెక్సీయెస్ట్ ఆసియన్ మెన్ హాటెస్ట్ స్టార్ ఆఫ్‌ది ప్లానెట్ డైటిల్స్‌ను కూడ గెలుచుకున్న హృతిక్ ఇది మాత్రం చాలా చాలా స్పెషల్‌గా ఫీల్ అవ్వాలి అంటున్నారు. ఇంతవరకు ఏ భారతీయుడు సాధించని ఘనత ఫాన్స్‌కు గిఫ్ట్‌గా ఇచ్చారు అని అంటున్నారు.



బెంగాల్‌లో రిల్ పెట్టుబడులు ఐదు వేల కోట్లు

గ్లోబల్ సదస్సులో ముఖేష్ అంబానీ

ముంబయి,జనవరి 16: పశ్చిమబెంగాల్‌లో పెట్రో రిటైల్ వ్యాపారం, టెలికాంరంగాల్లో ఐదువేల కోట్ల రూపాయల పెట్టుబడులు పెడుతున్నట్లు రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్‌ముఖేష్ అంబానీ వెల్లడించారు. మొబైల్ ఫోన్లు, సెట్‌టాప్ బాక్సుల తయారీ కేంద్రం ఏర్పాటుచేసేందుకు సాధ్యాసాధ్యాలను తమ కంపెనీ పరిశీలిస్తోందని ముఖేష్ వెల్లడించారు. బెంగాల్ గ్లోబల్ బిజినెస్ సదస్సులో మాట్లాడుతూ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ప్రశంసించారు. ఆమె నాయకత్వంలో వెస్ట్ బెంగాల్ బెస్ట్ బెంగాల్‌గా మారుతోందని అన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ రూ.4500కోట్ల పెట్టుబడులకు కట్టుబడి ఉందని, రాష్ట్రప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తే మున్ముందు రూ.15వేల కోట్ల వరకూ తాము పెట్టుబడులు పెడుతుంటామని అన్నారు. ప్రభుత్వ విధివిధానాలు, మౌలికవసతులు కల్పించడంలో సీఎం మమతా బెనర్జీ ఎంతో కృషిచేస్తున్నారని, ఆమె వల్లనే తాము ఇక్కడ ఉత్పత్తియూనిట్ల ఏర్పాటుకు సంసిద్ధత తెలియజేస్తున్నట్లు వెల్లడించారు. నాలుగోతరం హైస్పీడ్ మొబైల్, ఇంటర్నెట్ నెట్‌వర్క్ రిలయన్స్ జియోకు అనుబంధ ఉత్పత్తులే అధికమని అన్నారు. ఐదువేల కోట్లు పెట్టుబడులు జియోలో పెడుతున్నట్లు వివరించారు. రిటైల్, రిట్రో రిటైల్ రంగాల్లో వచ్చే కొన్నేళ్లలోనే పెట్టుబడులు ఊపందుకుంటాయన్నారు. అంతేకాకుండా భాగస్వామ్యంతో కలిసి అత్యాధునిక ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తిరంగ యూనిట్లను పశ్చిమబెంగాల్‌లో ఏర్పాటు చేయాలని యోచిస్తున్నామని, హైటెక్ టెక్నాలజీలకు బెంగాల్‌ను



హబ్‌గా తీర్చిదిద్దాలన్నదే తమ తాపత్రయమని అన్నారు. వినియోగరంగ ఎలక్ట్రానిక్ ఉత్పత్తులుమొబైల్‌ఫోన్లు, సెట్‌టాప్ బాక్సులు, ఇతర ఉత్పత్తులపరంగా ఈహబ్‌ను తీర్చిదిద్దుతామని అన్నారు. 2015లోనే పబ్లిక్ వైఫై ఎక్స్పీరియన్స్ జోన్‌ను పార్క్ వీధిలో ప్రారంభించామని, రాష్ట్రంలో జియోకు 1.2కోట్లమంది చందాదారులున్నారని అంబాని వెల్లడించారు. డిజిటల్ ఆర్థికవ్యవస్థద్వారానే సాంప్రదాయ ఆర్థిక వ్యవస్థ వృద్ధిని రెట్టింపుచేయగలమని అన్నారు. జియో 100 శాతం జనాభాను 2018లోపే చేరుకుంటుందని అన్నారు. బెంగాల్‌ను ఆప్టిక్ ఫైబర్‌నెట్‌వర్క్‌తో కలపడంద్వారా ఈ ప్రాజెక్టును చేరుకుంటామని అన్నారు. రిలయన్స్ జియో సేవా కేంద్రాలను దేశవ్యాప్తంగా ఏర్పాటుచేస్తున్నది ప్రభుత్వం నుంచి పౌరులకు జి2సి సేవలను చేరవేయడం లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వివరించారు. గ్రామాలు, చిన్నపట్టణాల్లో డిజిటల్ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రాధాన్యం పెంచుతామని, ఇ-కామర్స్ మద్దతుతో వ్యవసాయరంగానికి, చిన్న మధ్యతరహా సంస్థలకు సైతం ప్రోత్సాహం ఇస్తున్నట్లు వివరించారు. గతంలోనే ఆర్థికవృద్ధి మందగమనానికి బెంగాల్ గుడ్‌బై చెప్పిందన్నారు. దేశంలో నాలుగో అతిపెద్ద రాష్ట్రంగా ఆర్థికవృద్ధి పెరుగుతోందని, జాతీయ సగటుకంటే ఎక్కువ అంటే 15.64శాతం వృద్ధిని సాధించిందన్నారు. మౌలికవసతుల రంగంలో పెట్టుబడులు అనుకూలించని అంతర్జాతీయ మేధావి వర్గాలుసైతం కోల్‌కతాను భారతీయ మెట్రోనగరాల స్థాయికంటే ఆశాజనకంగా ఆర్థికపనితీరు చూపిస్తున్నట్లు వెల్లడించారన్నారు. ముంబైతర్వాత కోల్‌కతాకే ఆపేరుదక్కిందన్నారు. బెంగాల్ కూలతలో రాష్ట్రంమరింత ముందడుగువేస్తోందన్నారు. బిజినెస్ సానుకూల అంటే నేడు బిజినెస్‌అని అర్థమైందన్నారు. ప్రభుత్వ సానుకూల దృక్పథమే పెట్టుబడులు పెంచేందుకు దోహదం చేస్తోందన్నారు.

సముద్రగర్భంలో ఆర్‌కామ్ కేబుల్‌ప్రాజెక్టు

న్యూఢిల్లీ, జనవరి 16: రిలయన్స్ కమ్యూనికేషన్స్ సముద్ర గర్భంలో కేబుల్ నిర్మాణ ప్రాజెక్టును చేపడుతోంది. రూ.68వేల కిలోమీటర్ల నిడివిగల కేబుల్‌ప్రాజెక్టు యూరోప్, ఆసియా దేశాలనడుమ నిర్మించేప్రాజెక్టును చేపట్టింది. ఈ ప్రాజెక్టు విలువ 600 మిలియన్ డాలర్లుగా కంపెనీ చెపుతోంది. ఈప్రాజెక్టువల్ల భారత్ నుంచి ఇటలీకి కనెక్టివిటీ కలుగుతుంది. వెస్ట్‌నుంచి హాంకాంగ్ తూర్పువైపు ప్రాజెక్టుద్వారా కనెక్టివిటీ పెరుగుతుంది. దీనివల్ల రాబడులు ఐదేళ్లలోనే మూడురెట్లు పెరుగుతాయని అంచనా. గ్లోబల్ క్లౌడ్ ఎక్స్ఛేంజి అనుబంధంగా ఈప్రాజెక్టును నిర్మిస్తోంది. కంపెనీ మంగళవారం ముంబైలో ఈ ప్రాజెక్టు వివరాలను వెల్లడించింది. 2020 మూడోత్రైమాసికం నుంచి ఈ ప్రాజెక్టు సాధ్యం అవుతుందని ఏడాదికి వంద కోట్ల డాలర్ల రాబడులకు పుష్కల అవకాశాలున్నాయని ఆర్‌కామ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ బిల్ బార్నే వెల్లడించారు. కొత్త కేబుల్‌ప్రాజెక్టు తనమొత్తం కెపాసిటీని ప్రస్తుత సామర్థ్యానికి పదిరెట్లు ఎక్కువ సామర్థ్యంతో ఉంటుందని ఆర్‌కామ్ వెల్లడించింది. రూ.45వేల కోట్ల రుణ భారంతో సతమతం అవుతున్న అనిల్ అంబానీ ఆధ్వర్యంలోని కంపెనీ ఇటీవలే వైర్‌లెస్ బిజినెస్‌నుంచి వైదొలిగింది. ప్రస్తుతం ఎంటర్‌ప్రైజ్ విభాగంపైనేమొగ్గుచూపించింది. కొత్త ఆర్‌కామ్ కంపెనీ చిన్నకంపెనీగా వస్తోంది. గతనెలలోనే కంపెనీ తన స్పెక్ట్రమ్ మొత్తాన్ని సోదరుడు రిలయన్స్ జియోముఖేష్ అంబానీకి విక్రయించింది. రూ.23వేల కోట్లకు విక్రయించింది. కేబుల్‌ప్రాజెక్టుకు ఆర్థికభాగస్వాములున్నారు. 30వరకూ ఉంది. కంపెనీ మొత్తంగా 700మిలియన్ డాలర్ల ముందస్తు విక్రయాలద్వారా సమీకరిస్తుంది. మొత్తంప్రాజెక్టు 600మిలియన్ డాలర్లుగా అంచనావేసింది. ఇప్పటికే అలిబాబా



వంటి మెగా భాగస్వాములతో టైఅప్ చేసుకుంది. సుమారు 300 మిలియన్ డాలర్లు సమీకరించిందని అంచనా. ఐటి టెలికాం రంగాల కార్యకలాపాలను వచ్చే ఐదు నుంచి పదేళ్ల వ్యవధిలో మరింతపెంచుతామని కేబుల్ బిజినెస్‌పైనే ఎక్కువ పెట్టుబడులు పెడుతున్నట్లు తెలిపారు. ఈ కేబుల్ అవకాశాలు ప్రపంచ వ్యాప్తంగా 75శాతం యువతకు చేరాయని అందు వీరిసంఖ్య లోనూ విద్యావంతులకే ఎక్కువ ఆసక్తి పెరిగిందని అన్నారు.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
విప్రో	331.90	4.88
హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు	1903.70	0.48
హెచ్‌సిఎల్	948.75	4.61
ఇన్ఫోసిస్	1122.90	3.93
టిసిఎస్	2850.85	3.77
గ్లెన్‌మార్క్	625.75	0.43
సన్‌ఫార్మా	578.10	0.29
ఇక్రా	3963.50	0.28
నెస్లేఇండియా	7757.75	0.14
క్రిసిల్	1956.10	0.14
ఎసిసి	1848.95	1.22

మార్కెట్ నష్టాలు (బిఎస్‌ఇ)

టాటాపవర్	93.75	-4.19
ఐడిఎఫ్‌సిబ్యాంకు	60.05	-6.54
రిల్‌ఇన్‌ఫ్రా	537.20	-3.83
ఎన్ఎండిసి	148.35	-3.82
డిఎల్ఎఫ్	257.30	-3.67
జెట్‌ఎయిర్‌వేస్	791.70	-3.48
కోల్‌ఇండియా	291.50	-4.57
ఇండిగో	1182.05	-3.24
టైటాన్	890.45	-3.13
అదానిపవర్	42.25	-4.52
ఎన్‌సిసి	126.90	-5.09

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

ఫామ్‌గేట్	(Farmgate)	90
డ్రెస్స్‌డ్	(Dressed)	112
విత్ స్కిన్	(with skin)	162
స్కిన్‌లెస్	(Skinless)	185

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (17 - 1 - 2018) NECC RATES

వందకు, రూ.లలో Rs.per 100 eggs

హైదరాబాద్	402	Hyderabad
(రిటైల్ ధర రూ.4.60		(Retail Price Rs.4.60)
విజయవాడ	400	Vijayawada
గోదావరి	400	Godavari
విశాఖపట్నం	400	Visakha
వరంగల్	404	Warangal
చిత్తూరు	398	Chittoor
చెన్నై	405	Chennai
ముంబయి	444	Mumbai
న్యూఢిల్లీ	443	New Delhi
కోల్‌కతా	440	Kolkata
బెంగళూరు	405	Bangalore
నమక్కల్	395	Namakkal

బులియన్ ధరలు

	16 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30180	30090
22 క్యారెట్లు (10గ్రా)99.5	28300	28210
వెండి .999 (కేజి)	41832	42051
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30150	30070
22 క్యారెట్లు (10గ్రా)99.5	28270	28190
వెండి .999 (కేజి)	41815	42045
చెన్నయ్		
24 క్యారెట్లు10గ్రా)	30210	30090
22 క్యారెట్లు	28330	28210
వెండి బార్ (కేజి)	41824	42066
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	30250	30010
22 క్యారెట్లు (10గ్రా)	28370	28220
వెండి (కేజి)	41864	42074
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30210	30090
22 క్యారెట్లు (10గ్రా)99.5	28330	28210
వెండి .999 (కేజి)	41832	42051
విశాఖపట్నం		
24 క్యారెట్లు10గ్రా)	30210	30090
22 క్యారెట్లు	28330	28210
వెండి బార్ (కేజి)	41832	42059

ముందుగానే ఇండిగో టేకాఫ్!

న్యూఢిల్లీ, జనవరి 16: ప్రయాణికులపై చేయి చేసుకోవడం, విమానం నుంచి ప్రయాణికులను లాగిపడేయడం, ఇలా ఏదో ఒక వివాదంతో నిత్యం వార్తల్లో నిలుస్తోంది ప్రైవేట్ విమానయాన సంస్థ ఇండిగో. తాజాగా ఈ సంస్థ మరోసారి వార్తల్లో కెక్కింది. ఈ సారి ఏకంగా కొందరు ప్రయాణికులను వదిలేసి షెడ్యూలు టైం కంటే ముందుగానే విమానం టేకాఫ్ అయి వెళ్లిపోయింది. సోమవారం రాత్రి ఈ ఘటన జరిగింది. ఇండిగోకు చెందిన ఓ విమానం షెడ్యూల్ ప్రకారం సోమవారం రాత్రి 10.50గంటలకు గోవా ఎయిర్‌పోర్ట్ నుంచి హైదరాబాద్ బయల్దేరాలి. అయితే ఈ షెడ్యూల్ కంటే 25 నిమిషాలు ముందుగానే విమానం టేకాఫ్ అయ్యింది. అర్ధరాత్రి 12.05గంటలకు హైదరాబాద్ రావాల్సి ఉండగా, 11.40గంటలకే విమానం గమ్యాన్ని చేరుకుంది. ముందుగానే వెళ్లిపోవడం వల్ల 14 మంది ప్రయాణికులు విమానం ఎక్కలేకపోయారు. దీంతో వారంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే దీనిపై ఇండిగో కూడా స్పందించింది. వారి కోసం పలుసార్లు అనౌన్స్‌మెంట్లు చేసినా సదరు ప్రయాణికులు విమానం ఎక్కలేదని, అందుకే వెళ్లిపోయామని చెప్పింది. రాత్రి 10.45గంటలకే బోర్డింగ్ గేటును మూసేశారు. వారంతా ఆలస్యంగా 10.33గంటలకు గేటు వద్దకు చేరుకున్నారు. మా సిబ్బంది వారి కోసం అనేక సార్లు



అనౌన్స్‌మెంట్లు చేశారు. ఫోన్ ద్వారా వారిని సంప్రదించాలని ప్రయత్నించారు. ప్రయాణికుల ఫోన్‌నంబర్ల కోసం వారిట్రావెల్ ఏజెంట్‌తో మాట్లాడారు. అయితే వారి ఫోన్ నంబర్లు ఇచ్చేందుకు ఆ ఏజెంట్ నిరాకరించారు. తామే వారికి చెబుతామన్నారు అని ఇండిగో అధికార ప్రతినిధి తెలిపారు. అయితేఇందులో మాతప్పేం లేకపోయినా, మంగళవారం ఉదయం వారికిమరో విమానంలోత ప్రయాణం కల్పించాం. అందుకు వారి నుంచి ఎలాంటి ఛార్జీలు కూడా తీసుకోలేదు అని పేర్కొన్నారు.

రూ.3లక్షల కోట్లకు చేరిన హెచ్‌డిఎఫ్‌సి

హైదరాబాద్, జనవరి 16: గృహరుణ రంగానికి చెందిన హెచ్‌డిఎఫ్‌సి అరుదైన ఘనతను సాధించింది. ఈ సంస్థకు చెందిన షేర్లధరలు పెరగడంతో సంస్థ విలువ రూ.3లక్షల కోట్లను దాటింది. క్యూఐపి ద్వారా రూ.13,000కోట్లను సేకరిస్తున్నట్లు వార్తలు రావడంతో షేర్ ర్యాలీ చేసింద. ప్రస్తుతం అత్యధిక రూ.1,878వద్ద ట్రేడ్ అవుతోంది. ఈ ఏడాది ఇప్పటి వరకు షేరు ధర 9.8శాతం పెరిగింది. గతంలో రూ.3లక్షల కోట్ల మార్కెట్ విలువను దాటిన భారతీయ కంపెనీలు ఏడు మాత్రమే. రిలయన్స్ ఇండస్ట్రీస్, టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐటిసి, మారుతి సుజుకి ఇండియా, ఓఎన్‌జిసి, మాత్రమే ఈ ఘనతను అందుకున్నాయి. ప్రస్తుతం రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ విలువ అత్యధికంగా రూ.6లక్షల కోట్లు. ఆ తర్వాతి స్థానాల్లో టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకులు ఉన్నాయి.

ఆధార్ గోప్యతపై వీడని సందేహం

పుణె, జనవరి 16: యునిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యూఐడిఎఐ) ఎన్నిసురక్షిత ఫీచర్లు తీసుకొచ్చినా, ఆధార్ డేటా భద్రతపై అనుమానాలు మాత్రం ఆగడం లేదు. ఆధార్‌డేటా భద్రతను బలోపేతం చేసేందుకు యూఐడిఎఐ కొత్తగా తీసుకొచ్చిన ఫేస్ అథెంటికేషన్, వర్చ్యువల్ ఐటి ఫీచర్లు, ఆధార్ డేటా సురక్షితమైనది కాదని తెల్చుతున్నాయని నిపుణులు పేర్కొన్నారు. దీంతో ఆధార్ డేటా భద్రతపై మరింత ఆందోళన రేకెత్తుతోంది. వివిధ సేవా కార్యకలాపాలను అవసరమైన ఆధార్ నంబర్ స్థానంలో వర్చ్యువల్ ఐడీని యూఐడిఎఐ ప్రవేశపెట్టింది. ఆధార్‌కు బదులు వర్చ్యువల్ ఐడీని చూపించి సేవలను పొందవచ్చని పేర్కొంది. ఆధార్ సంఖ్యలో 12 అంకెలు ఉంటే వర్చ్యువల్ ఐడీలో 16 అంకెలు ఉంటాయి. అయితే వర్చ్యువల్ ఐడీ ప్రవేశపెట్టడమంటే, ఆధార్ నంబర్ స్టోరేజ్ ప్రమా



దంలో ఉందని ఒప్పుకున్నట్టేనని ఈ-గవర్నెన్స్ నిపుణుడు అనుపమ్ సరఫ్ చెప్పారు. ఒకవేళ అలా కాకపోతే, వర్చ్యువల్ ఐడీ అవసరమేలేదని పేర్కొన్నారు. అంతేకాకుండా ఈ వర్చ్యువల్ ఐడీని ప్రవేశపెట్టడం తన సొంత ఆధార్ చట్టాన్ని సరిగ్గా అమలు చేయలేకపోవడాన్ని సూచిస్తుందని తెలిపారు. యూఐడిఎఐ అందించే టెక్నాలజీ పరిష్కారాలు కూడా నిబంధనలను ఉల్లంఘిసు_్తన్నాయని, దీనిలో ఇకెవైసి రికార్డుల్లో నమోదయ్యే ఆధార్ నంబర్ కూడా ఉన్నాయని పేర్కొన్నారు. వర్చ్యువల్ ఐడీకి, బ్యాంకులు, టెలికాంకంపెనీలు,విద్యాసంస్థలు, ఆసుపత్రులు, ప్రభుత్వఆఫీసులు స్టోర్‌చేసే ఆధార్ నంబర్లకు పెద్ద తేడా ఏమీ ఉండదని చెప్పారు. కాగా ఆధార్ డేటాపై నమోదైన పిటిషన్లను సర్వోన్నత న్యాయస్థానం రేపు (జనవరి 17)విచారించబోతుంది. ఈ నేపథ్యంలో యూఐడిఎఐ తీసుకొచ్చిన కొత్త ఫీచర్లపై ఆందోళనలు వ్యక్తమవడం గమనార్హం.

ఆన్‌లైన్‌లో పతంజలి ఉత్పత్తులు

న్యూఢిల్లీ, జనవరి 16: ప్రముఖ ఆయుర్వేద సంస్థ పతంజలి తమ దూకుడుకు మరింత పెంచింది. తన ఉత్పత్తులతో దిగ్గజ ఎఫ్ఎంసిజి కంపెనీలకు దడ పుట్టిస్తున్న సంస్థ తాజాగా మరో కీలక నిర్ణయాన్ని వెల్లడించింది.ఆన్‌లైన్ మార్కెట్‌లోకి ఎంట్రీ ఇచ్చినట్లు తెలిపింది. ఇకపై హారిద్వార్‌నుంచి హార్ద్వార్ దాకా (హారి ద్వారా నుంచి ప్రతి గమ్మం దాకా) అని తమ ప్రపంచస్థాయి ఉత్పత్తులను అందించనున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు పలు ప్రముఖ ఇ-రీటైలర్లు, అగ్రిగేటర్లతో తమ భాగస్వామ్యాన్ని ప్రకటించింది. దీంతో ఇక మీదట ఫ్లిప్‌కార్ట్, బిగ్ బాస్కెట్ వంటి ఇతర ఇ-కామర్స్ సైట్‌లలో కూడా అందుబాటులోకి వస్తున్నాయి. దీనికి సంబంధించి యోగా గురురాందేవ్ మంగళవారం న్యూఢిల్లీలో కీలక ప్రకటన చేశారు. పతంజలి ఆయుర్వేద ఉత్పత్తులు ఇకపై అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, షాప్‌క్లూస్,



బిగ్ బాస్కెట్, నెట్ మెడ్, వన్ ఎంజీ అఫీషియల్ ద్వారా కొనుగోలు చేయవచ్చు. ఇ-కామర్స్ సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు పతంజలి సిఇఒ ఆచార్య బాలకృష్ణ ప్రకటించారు. పలు గృహ అవసరాలతో పాటు, ఆయుర్వేద మందులు, పానీయాలు లాంటి పలు రకాల ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చింది. ఇటీవల సోలార్ ఉత్పత్తులపై దృష్టి పెట్టిన సంగతి తెలిసిందే. మరోవైపు ఈ ఉత్పత్తులు ఇప్పటికే ఇతర విక్రయదారుల ద్వారా అనేక ఆన్‌లైన ప్లాట్‌ఫాంలలో లభ్యమవుతున్నప్పటికీ ఇప్పుడిక ఇకపై ఒక క్రమపద్ధతిలో కస్టమర్ల ముంగిళ్లకు అందుబాటులోకి రానున్నాయి.

కళకళలాడిన బులియన్ మార్కెట్

న్యూఢిల్లీ, జనవరి 16: బంగారం ధరలు పదిగ్రాములకు మరో వందరూపాయలు పెరిగి మొత్తం రూ.31,050లవద్ద కొనసాగాయి. జ్యూయెలరీ మార్కెట్‌లో రిటైలర్లు పెళ్ళిళ్ల సీజన్ సందర్భంగా కొనుగోళ్లు పెంచడమే ఇందుకు మూలమని నిపుణులు చెపుతున్నారు. వెండిధరలు కూడా వంద రూపాయలు పెరిగి కిలో రూ.40,300కి చేరింది. పారిశ్రామిక యూనిట్లు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు పెరగడమే ఇందుకుకీలకం. స్థానిక పరిస్థితులతోపాటు ఆసియా మార్కెట్లధోరణులు కూడా కొంతకీలకం అయ్యాయి. అంతర్జాతీయ విపణిలో బంగారం ధరలు 0.08శాతం పెరిగి ఔన్స్ ఒక్కింటికి 1340.70 డాలర్లుగా నిలిచాయి. వెండిధరలు కూడా 0.03శాతంపెరిగి ఔన్స్ ఒక్కింటికి 17.34డాలర్లుగా నడిచాయి. ఇక రూపాయి పతనం కూడా కొంతమేర డాలర్ ఆధారిత పసిడి దిగుమతులుకావడంతో మరికొంత ప్రియం అయింది. దేశ రాజధానిపరిసర బులియన్ మార్కెట్లలో



99.9 కేరట్లు, 99.5 కేరట్ల స్వచ్ఛమైన బంగారం ధరలు రూ.100 చొప్పున పెరిగి రూ.31,050లు, రూ.30,900 లుగా కొనసాగాయి. అంతకుముందు ఆలుగు ట్రేడింగ్ దినాల్లో రూ.475వరకూ పెరిగింది. సవర్లలో చూస్తే బంగారంధరలు రూ.50 పెరిగి ఎనిమిది గ్రాములు రూ.24,800కు చేరింది. బంగారంతోపాటే వెండిధరలు కూడా రూ.100వరకూ పెరిగి కిలో ఒక్కింటికి రూ.40,300గా నిలిచాయి. వారం వారం పంపిణీకిందచూస్తే రూ.85పెరిగి రూ.39,665గా నడిచింది. వెండి నాణేలు ప్రతి వంద నాణేల కొనుగోళ్లకు రూ.75 వేలు, అమ్మకాలకు రూ.76వేల వంతున ధరలు పలికాయి.

బలహీనపడిన రూపాయి

ముంబై, జనవరి 16: దేశీయ కరెన్సీ రూపాయి మంగళవారం నాటి ట్రేడింగ్‌లో డాలర్‌తో పోల్చుకుంటే వెలవెల బోయింది. దాదాపు 12పైసలు నష్టపోయింది. ఇటీవల స్థిరంగా రూపాయి నేడు 12పైసలు బలహీనపడి 63.61వద్ద కొనసాగుతోంది. బంగారం, చమురు ఎగుమతుల, దిగుమతుల మధ్య వ్యత్యాసం పెరగడం దీనికి కారణమని ఎనలిస్టులు పేర్కొంటున్నారు. పుంజుకున్న డాలర్ విలువ, ముడిచమురు, బంగారం దిగుమతులు గణాంకాలనుమంత్రిత్వశాఖవెల్లడించడంతో రూపాయి బలహీనపడిందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. డిసెంబరులో దిగుమతులు, ఎగుమతుల మధ్య వ్యత్యాసం 14.88బిలియన్ డాలర్లుగా నమోదైంది. అటు దేశీయ స్టాక్‌మార్కెట్లు లాభాలతో ప్రారంభమైన లాభనష్టాల మధ్య ఊగిసలాడు తున్నాయి. అయితే ఐటి సెక్టార్‌లో భారీగా నెలకొన్న కొనుగోళ్ల మార్కెట్లు బాగా మద్దతిస్తున్నాయి. కాగా సోమవారం రూపాయి 14పైసలు బలపడింది. దేశీయ ఈక్విటీ



మార్కెట్లు రికార్డుస్థాయిలో ముగియగా, ఎగుమతిదారులు డాలర్ అమ్మకాలపై అమెరికా కరెన్సీకి వ్యతిరేకంగా 63.49పాయింట్ల వద్ద ముగిసింది.

సెన్సెక్స్‌కు వాణిజ్యలోటు షాక్

నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబయి,జనవరి 16: స్టాక్ మార్కెట్లలో బిఎస్ఇ సెన్సెక్స్ ఇంట్రాడే గరిష్టాల నుంచి దిగజారింది. సుమారు 70 పాయింట్లకు పైగా క్షీణించింది. ట్రేడర్లు,ఇన్వెస్టర్లు దేశ వాణిజ్య లోటు 14.88 బిలియన్ డాలర్లకు పెరగడం పట్ల అప్రమత్తంగా వ్యవహరించడంతో కొంతమేర కొనుగోళ్లు మందగించాయి. 2016 డిసెంబరులో 10.54బిలియన్ డాలర్ల వాణిజ్యలోటు గణనీయంగాపెరిగింది. ముందురోజుముగింపు 34,877.71 వద్ద ప్రారంభించినా సెన్సెక్స్ ఇంట్రాడేలో



34,936.03 పాయింట్లకు తాకింది. కనిష్టంగా 34,735.55 పాయింట్లవద్ద నిలిచింది. 30షేర్ బిఎస్ఇ సూచీ సెన్సెక్స్72.46 పాయింట్ల దిగువన 34,771.05 పాయింట్లవద్ద స్థిరపడితే ఎన్ఎస్ఇ 50షేర్‌నిఫ్టీ సూచి 4.1 పాయింట్ల దిగువన 10,700.45 పాయింట్లవద్ద స్థిరపడింది. ఐటి, టెక్ సూచీలు మినహా ఇతర బిఎస్ఇ విభాగసూచీలన్నీ ప్రతికూల జోన్‌లోనే ముగిసాయి. వీటిలో రియాల్టీ సూచి 3.51శాతం, మెటల్ 2.83శాతం, పిఎస్‌యు 2.26శాతం చమురుగ్యాస్ 1.84శాతం దిగజారితే ఐటి, సూచి 3.32శాతం, టెక్‌సూచీ 2.45శాతం పెరిగాయి. బిఎస్ఇలో టాప్ ఐదు లాభాల సంస్థల్లో విప్రో 4.88శాతం, ఇన్ఫోసిస్ 3.93శాతం, టిసిఎస్3.77శాతం, ఐసిఐసిఐబ్యాంకు 1.43శాతం, డా.రెడ్డీస్ 1.38శాతం, పెరిగితే ఇతర నష్టపోయిన సంస్థల్లో కోల్ ఇండియా 4.57 శాతం, రిలయన్స్ 2.54శాతం, టాటామోటార్స్ 2.3శాతం, టాటాస్టీల్ 2.16శాతం, ఐటిసి 2.06 శాతం చొప్పున దిగజారాయి. ఇక డిసెంబరునెల వాణిజ్యలోటు మూడేళ్ల గరిష్టానికి చేరింది. ఎక్కువ దిగుమతి బిల్లులు బంగారం,ముడిచమురు ఎక్కువ భారం మోపాయి. చమురు శుద్ధిసంస్థలు ముడిచమురుధరలు పెరగడంతో షేర్లు దిగజారాయి. ఒపెక్ దేశాలు రష్యాలో ముడిచమురుకు భారీ డిమాండ్ పెరిగింది. హిందూస్థాన్‌పెట్రోలియం, భారత్‌పెట్రోలియం కార్పొరేషన్లు రెండుశాతానికి పైగా దిగజారితే ఇండియన్ ఆయిల్ కార్ప్ .7శాతం దిగజారింది నిఫ్టీ ఇంధనసూచి 1.6శాతం దిగజారింది. ముడిచమురు ధరలు పెకరిగితే చమురుశుద్ధి సంస్థల లాభదాయకత దెబ్బతింటుంది. ఇక ఐటి సేవల సంస్థల షేర్లు ఇన్ఫోసిస్ టిసిఎస్ కంపెనీల షేర్లువిప్రో కంపెనీల షేర్లుపెరిగాయి. మోర్గాన్ స్టాన్లీ ఈ కంపెనీల స్టాక్ 2018లో భారీ రికవరీ ఉంటుందనిఅంచనా. నిఫ్టీ ఐటిసూచి మూడుశాతం పెరిగింది.విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు 32.92 కోట్ల పెట్టుబడులు పెట్టారు. దేశీయసంస్థాగత ఇన్వె స్టర్లు 173.28కోట్లు విలువైన షేర్లను విక్రయించారు. ఆసియా మార్కెట్లషేర్లు గరిష్టంగా పెరిగాయి. యూరోమారకం విలువలు మూడున్నరేళ్ల గరిష్టస్థాయికిచేరాయి.యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు తన మానిటరీ ఉద్దీపనలను తగ్గించాలని నిర్ణయించడమే ఇందుకు కీలకం. ఆసియాపసిఫిక్ షేర్లుజపాన్ బైట ప్రాంతంలో 0.4శాతంపెరిగాయి. అమెరికా మార్కెట్లు సోమవారం ప్రభుత్వసెలవు దినంగా పాటించాయి. ఆస్ట్రేలియా షేర్లు 0.3శాతం దిగజారాయి. మైనింగ్‌కంపెనీలు చైనాలోముడిఇనుము ధరలను తగ్గించడమే ఇందుకు కీలకంగా నిపుణుల అంచనా. మెటీరియల్ మైనింగ్ సూచి 0.8శాతం దిగజారింది. బిహెచ్‌పి బిల్లిటన్, రియో టింటో లిమిటెడ్ సంస్థలుమెగాప్రాజెక్టులు1శాతానికిపైగా దిగజారాయి.

భారత్‌మార్కెట్‌కు లెక్సస్ ఎల్ఎస్

న్యూఢిల్లీ, జనవరి 16: భారత్‌మార్కెట్‌లోనికి విదేశీ ఫ్లాగ్‌షిప్ బ్రాండ్ లెక్సస్ ఎల్ఎస్ బ్రాండ్ అత్యాధునిక కారుప్రవేశించింది. హైబ్రిడ్ ఎలక్ట్రిక్ సెడాన్‌గా పేరుపొందినఅఎక్సస్ ఎల్ఎస్‌సౌకర్యం పనితీరులో ఎంతో నైపుణ్యంతో ఉంది. ఎల్ఎస్ 500 హెచ్ అత్యాధునిక, కఠినతరమైన రోడ్లపై సైతం సజావుగా నడుస్తుందని కంపెనీ ప్రకటించింది. నాలుగుడోర్ల కూపే అప్పీల్‌తో సిక్స్‌లైట్ క్యాబిన్‌తో ఉంటుంది. అల్ట్రారిజిడ్‌గ్లోబల్ నైపు



ణ్యంతో విలాసవంతమైన ప్లాట్‌ఫామ్‌తో పనితీరు గరిష్టస్థాయిలో ఉంటుంది. ఫార్ములా వన్ టెక్నాలజీ స్ఫూర్తితో 3.5ఎల్ వి6 పెట్రోల్‌ఇంజిన్‌తో శక్తివంతమైన, 310.8కె విలిథియంఇయాన్ బ్యాటరీతో మిళితమై ఉంటుంది. బిఎస్6 నిబంధనలకు అనుగుణంగా 15.38 కిలోమీటర్ల మైలేజి ఇస్తుంది. లెక్సస్ ఇండియా అధ్యక్షుడు పిబి వేణుగోపాల్ మాట్లాడుతూ మిషెలిన్ స్టార్డ్ రెస్టారెంట్లలో భోజనరం చేయడం, అత్యుత్తమ రిసార్టుల్లో సెలవులు గడిపేవారికోసం ఈకారును రూపొందించామన్నారు. ఈనెల 15నుంచే బుకింగ్‌లు ప్రారంభించామన్నారు. ఎక్స్ షోరూం ధరలు లగ్జరీగ్రేడ్ 1,77,21,000, అల్ట్రాలగ్జరీ గ్రేడ్1,82,21,000,డిస్టింక్ట్‌గ్రేడ్ 1,93,71,000 లుగా ఉంటాయి. ఇతర వివరాలను లెక్సస్ ఇండియా డాట్‌కో డాట్‌ఇన్ వెబ్‌సైట్ నుంచి పొందవచ్చని వేణుగోపాల్ వెల్లడించారు.

రిలయన్స్ జియో 100% క్యాష్‌బ్యాక్ ఆఫర్

ముంబై, జనవరి 16: రిలయన్స్ జియో సర్‌ప్రైజ్ క్యాష్‌బ్యాక్ ఆఫర్ సోమవారంతో ముగియడంతో, తాజాగా మరో కొత్త క్యాష్‌బ్యాక్ ఆఫర్‌ను ప్రకటించింది. 398రూపాయలు, ఆపై మొత్తాల రీఛార్జ్‌లపై మొత్తం 700రూపాయల వరకు అంటే 100శాతానికి పైగా క్యాష్‌బ్యాక్‌ను పొందనున్నట్లు జియో పేరొ ్కంది. రిలయన్స్ జియో వెబ్‌సైట్ ప్రకారం 100 శాతానికి పైగా క్యాష్‌బ్యాక్ ఆఫర్ జియో ప్రైమ్ మెంబర్లకు అందుబాటులో ఉన్నట్లు తెలిసింది. 2018 జనవరి 31 వరకు ఈ ఆఫర్ అందుబాటులో ఉంచనున్నట్లు జియో వెబ్‌సైట్ పేర్కొంది. రెండు విధాలుగా యూజర్లు 700 రూపాయల వరకు క్యాష్‌బ్యాక్‌ను పొందనున్నారు. ఒకటి జియో టారిఫ్ ప్లాన్ రీఛార్జ్, రెండు డిజిటల్ వాలెట్ల రీఛార్జ్‌ల ద్వారా ఈ క్యాష్‌బ్యాక్ యూజర్లకు లభిస్తుంది. 398 రూపాయల, ఆపై మొత్తాల ప్రతి రీఛార్జ్‌పై తన ప్రైమ్ మెంబర్లకు జియో 100శాతం క్యాష్‌బ్యాక్‌ను గ్యారంటీ ఇస్తోంది. ప్రతి రీఛార్జ్‌పై 400రూపాయల విలువైన క్యాష్‌బ్యాక్‌ను, 500రూపాయల ఎనిమిది ఓచర్ల రూపంలో అందిస్తోంది. ఇవి కస్టమర్ల అకౌంట్‌లోకి వెంటనే క్రెడిట్ అవుతాయి. మైజియో యాప్‌లో మై ఓచర్లలో ఇవి కనిపిస్తాయి. ఈ ఓచర్లను తర్వాత చేసుకునే 300రూపాయలు, ఆపై మొత్తాల రీఛార్జ్‌లపై రిడీమ్ చేసుకోవచ్చు. దిగ్గజ డిజిటల్ వాలెంట్లతో




జియో భాగస్వామ్యం ఏర్పరచుకుంది. ఈ భాగస్వామ్యంలో భాగంగా ఫ్రీఛార్జ్, మొబిక్విక్, పేటిఎం, అమెజాన్ పే, ఫోన్‌పే, భీమ్, యాక్సిస్‌పే ద్వారా పేమెంట్ చేసిన జియో ప్రైమ్ మెంబర్లకు ఇన్‌స్టాంట్ క్యాష్‌బ్యాక్ కింద రూ.300 వరకు అందిస్తుంది. అంటేమొత్తంగా 700రూపాయిల వరకు క్యాష్‌బ్యాక్ జియో ప్రైమ్ మెంబర్లకు ఆఫర్ చేస్తుంది.

సదరన్ హెల్త్‌ఫుడ్స్‌కు రూ.15కోట్ల పెట్టుబడి

హైదరాబాద్, జనవరి 16: సహజసిద్ధ ఆహార ఉత్పత్తుల బ్రాండ్ నేచురల్ హెల్త్ ఫుడ్ ప్రాడక్ట్స్ అయిన మన్నాఫుడ్స్ తయారీదారు సదరన్ హెల్త్ ఫుడ్స్‌లో రూ.15కోట్ల మేర పెట్టుబడిగా పెట్టింది. మన్నాఫుడ్స్ వేడిపాలల్లో వెంటనే సిద్ధం చేసుకోగల, సాంప్రదాయంగా ఇంట్లోనే చేసుకునే సత్‌మవ్వును మరింత అభివృద్ధిచేస్తూ, తృణధాన్యాలు,చిరు ధాన్యాలు, పప్పుధాన్యాలమిశ్రమంగా మన్నా హెల్త్ మిక్స్‌ను తన ప్రముఖ ఉత్పత్తిగా అందిస్తోంది. మన్నాఫుడ్స్ మోర్గాన్‌స్టాల్టీతో కలిసి భాగస్వామ్యం వహిస్తున్నందుకు, అదేవిధంగా భారతదేశంలో హెల్త్‌ఫుడ్ రంగంలో విజయవంతంగా దూసుకుపోతున్నందుకు ఎంతో ఆనందంగాఉందని కంపెనీప్రమోటర్ ఐఎస్ఎకె నాజర్ తెలిపారు. అర్జున్‌సైగరల్, కోహెడ్, మోర్గాన్ స్టాన్లీ ప్రైవేట్ ఈక్విటీ ఆసియా ఇన్ ఇండియా మాట్లాడుతూ, అత్యంత వేగంగా వృద్ధి చెందుతూ, కస్టమర్లకు సహజమైన, ఆరోగ్య కరమైన, అత్యంత నాణ్యత కలిగిన ఉత్పత్తులను నిరంతరం పంపిణీ చేస్తున్న మన్నా వంటి బ్రాండ్‌కు మద్దతును అందిస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.

నా పేరును బయటకులాగి అప్రతిష్ట పాల్జేస్తున్నారు

జడ్జిల లాంజ్‌లో సుప్రీం జస్టిస్ అరుణ్ మిశ్రా కన్నీటి పర్యంతం



సుప్రీంకోర్టు, - (ఇన్‌సెట్‌లో) సుప్రీం జస్టిస్ అరుణ్ మిశ్రా

న్యూఢిల్లీ, జనవరి 16: నన్ను లక్ష్యంగా చేసుకుని విమర్శలు, ఆరోపణలు రావడంపై సుప్రీం న్యాయమూర్తి అనిల్ మిశ్రా కన్నీటిపర్యంతమయ్యారు. అత్యున్నత న్యాయ వ్యవస్థలో నా పేరును అనవసరంగా బైటకులాగి రాద్ధాంతం చేస్తున్నారని ఆయన ఆక్రోశించారు. ప్రతిరోజూ జడ్జిల లాంజిలో మొత్తం 25 మంది న్యాయమూర్తులు తేనీరు సేవించడం సాంప్రదాయంగా వస్తున్నది. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో సుప్రీం ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా సమక్షంలోనే అనిల్ మిశ్రా ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. మిశ్రా పేరును అనవసరంగా నలుగురు న్యాయమూర్తులు ప్రజల్లోకి తెచ్చారని, ఛీఫ్ జస్టిస్‌పై ఆరోపణలు చేస్తూ నా పేరును ఎందుకు వాడారో అర్థం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ప్రజల్లో నన్ను అప్రతిష్ట పాల్జేయడానికే ఆయన తన మనోగతాన్ని వెల్లడించారు. తన సామర్ధ్యం గురించి ఇపుడు సందేహాలు వెల్లడయ్యే పరిస్థితి ఎదురైందన్నారు. అధికారికవర్గాల సమాచారం ప్రకారం జస్టిస్ అరుణ్ మిశ్రా పేరును నలుగురు జడ్జిలు సుప్రీం చీఫ్ జస్టిస్‌కు రాసిన లిఖితపూర్వక లేఖలో ఉటంకించారని తెలిసింది. తనకు అందరు ప్రధాన న్యాయమూర్తులుసైతం కీలకమైన కేసులు కేటాయించారని, అందువల్లనే తన పనిలో పనిభారంకూడా ఎక్కువైందని మిశ్రా వెల్లడించారు. తీవ్ర అస్వస్థతతో ఉన్నప్పటికీ గడచిన మూడు నెలల్లోనూ నాలుగు వేల కేసులకు పైగా పరిష్కరించి తీర్పులు చెప్పడం జరిగిందని అన్నారు. ఒక్కసారిగా కన్నీటిపర్యంతం అవడంతో ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా కలుగచేసుకుని ఆయనను జడ్జిల ఛాంబర్ నుంచి తోడ్కొని వెళ్లిపోయారని సమాచారం. నలుగురు న్యాముర్తులుసైతం జస్టిస్ మిశ్రాను సముదాయించే ప్రయత్నం చేసారని వినికిడి. ఆయన ప్రతిష్టను దిగజార్చే ఉద్దేశం తమకు ఎంతమాత్రం లేదని వారు పదేపదే మిశ్రాకు చెప్పారు. జస్టిస్ జె.చలమేశ్వర్, రంజన్ గగోయ్, ఎంబి లోకూర్, కురియన్ జోసెఫ్‌లు జనవరి 12న మీడియాతో మాట్లాడుతూ చీఫ్ జస్టిస్ కొన్ని బెంచ్‌లకు మాత్రమే ప్రాధాన్యత నిస్తున్నారని, కీలకమైన కేసులు ఆ బెంచ్‌లకే కేటాయింపులు చేస్తూ తమను కించపరుస్తున్నారని అన్నారు. నాలుగు నెలల క్రితమే ఒక లేఖనుసైతం సిజెకు ఇచ్చినట్లు వెల్లడించారు. అదేక్రమంలో జస్టిస్ బిహెచ్ లోయా మిస్టరీ మరణంపై దాఖలైన రెండు పిటిషన్లనుసైతం జస్టిస్ అరుణ్ మిశ్రాకే వచ్చాయి. లోయా మృతిపై స్వతంత్ర దర్యాప్తు జరగాలంటూ రెండు పిటిషన్లు దాఖలైన సంగతి తెలిసిందే. శుక్రవారమే ఈ రెండు పిటిషన్లు ఆయన నిర్వహిస్తున్న బెంచ్‌కు కేటాయింపు జరిగింది. అయితే ఈ నలుగురు న్యాయమూర్తులు సిజెను ఈ కేసులను జస్టిస్ అరుణ్ మిశ్రా రోస్టర్ నుంచి మినహాయించాలని, ఇది ఎంతో కీలకమైన కేసు అయినందున ఐదుగురు జడ్జిలున్న బెంచ్ విచారణ జరపాల్సి ఉందని వారు అభ్యంతరాలు వ్యక్తం చేసారు. షేక్ సొహ్రాబుద్దీన్ బోగస్ ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన కేసులను విచారిస్తున్న జడ్జి లోయా మరణం మిస్టరీగా ఉందని రెండు పిటిషన్లను దాఖలుచేసారు. సొహ్రాబుద్దీన్ కేసులో సీనియర్ గుజరాత్ పోలీస్ అధికారులు, బిజెపి అధ్యక్షుడు అమిత్‌షావంటి వారిపేర్లున్నాయి. అయితే అమిత్‌షా ఈ కేసు నుంచి విముక్తిపొందారు. నలుగురు న్యాయమూర్తులు తమ లేఖలో అరుణ్ మిశ్రా పేరును కానీ, ఆయన చిరునామా కూడా ప్రస్తావించనప్పటికీ, లోయాకేసును తీవ్రంగా పరిగణించాలని ప్రధాన న్యాయమూర్తికి స్పష్టం చేసారు. మంగళవారం నాటికిసైతం సిజెఐ, న్యాయమూర్తుల మధ్య నెలకొన్న అభిప్రాయ బేధాలు పరిష్కారం కాలేదు. అందిన వివరాల ప్రకారం చూస్తే ప్రధాన న్యాయమూర్తి ఫుల్‌బెంచ్ కోర్టు సమావేశానికి ఆసక్తి చూపించడం లేదని తెలిసింది. ఈ సంక్షోభం పరిష్కారానికి మొత్తం న్యాయమూర్తులందరితో సమావేశం ఒక్కటే పరిష్కారమని అటు బార్ కౌన్సిల్, ఇటు సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్లు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. పాలనాపరంగా తానెలాంటి తప్పులూ చేయలేదని అందువల్ల పూర్తి కోర్టు సమావేశం అవసరం లేదని సిజెఐ అభిప్రాపడుతున్నట్లు న్యాయవాద వర్గాల్లో వినిపిస్తోంది. అయితే ఈ సంక్షోభం సమసిపోవాలంటే.. మరో రెండు, మూడు రోజులు పడుతుందని అటార్నీ జనరల్‌వంటి ఉన్నతస్థాయి న్యాయనిపుణులు చెపుతున్నారు.

'సుప్రీం' సంక్షోభానికి రెండు, మూడు రోజుల్లో పరిష్కారం

అటార్నీ జనరల్ వేణుగోపాల్

న్యూఢిల్లీ, జనవరి 16: సుప్రీం సీనియర్ న్యాయమూర్తులు, ప్రధాన న్యాయమూర్తిలమధ్య నెలకొన్న సంక్షోభం మరో రెండుమూడురోజుల్లో సమసిపోతుందని అటార్నిజనరల్ కెకెవేణుగోపాల్ వెల్లడించారు. ఇప్పటికీ అసంపూర్తిగానే ఉన్నదని, మరో రెండుమూడురోజుల్లో పూర్తిగా పరిష్కారం అవుతుందని ఆశాభావం వ్యక్తంచేసారు. ఈనెల 12వ తేదీ ఎగిసిన ఈ సంక్షోభం నలుగురు న్యాయమూర్తులు మీడియా సమావేశంతో మొత్తం బహిర్గతం అయింది. దీనిపై రెండురోజుల్లోనే సమసిపోతుందని చెప్పిన అటార్నిజనరల్ తాజాగా మంగళవారం మరో రెండుమూడురోజుల్లో పరిష్కారం అవుతుందని భావించారు. ఇప్పటికీ అసంపూర్తిగానే ఉందని అన్నారు. న్యాయమూర్తులు, సుప్రీం ఛీఫ్‌జస్టిస్‌ల మధ్యఇదే విధానం కొనసాగుతుందా అన్న అంశంపై ఆయన మాట్లాడుతూ ఇప్పటికీ అదే కొనసాగుతున్నదని అన్నారు. నలుగురు న్యాయమూర్తులు, ప్రధాన న్యాయమూర్తితో చర్చించిన దాఖలాలున్నాయా అన్న అంశంపై ఆయన స్పందిస్తూ అలాంటివేమీ తాను చేయలేదని స్పష్టంచేసారు. నలుగురు సీనియర్ న్యాయమూర్తులు సోమవారంనుంచే తమతమ అధికారిక పనులు ప్రారంబించారు. వేణుగోపాల్ ఒకదశలో వీరి వైఖరిపై టీకప్పులో తుపాను చందంగా ఉందని వ్యాఖ్యలుచేసారు. నలుగురు న్యాయమూర్తులు కొన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారని, సర్వోన్నత న్యాయస్థానంలో కేసుల కేటాయింపుతో సహా అన్నింటా వివక్ష కొనసాగుతోందని వారు వాదించారు. సుప్రీం వ్యవస్థలో కొన్ని అవకతవకలు, లోపాలు ఉన్నాయని వారు వెల్లడించారు.సిజెఐ దీపక్ మిశ్రా ఆదివారం బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏడుగురు సభ్యుల ప్రతినిధివర్గాన్ని కలిసారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వికాస్ సింగ్‌ను కూడా కలిసారు. ఈ సంక్షోభానికి మూలకారణం అన్వేషిస్తున్నామని, త్వరలోనే గుర్తించి పరిష్కారం అవుతుందని సాధారణ స్థితి నెలకొంటుందని భరోసా ఇచ్చారని న్యాయవాదుల ప్రతినిధిబృందం వెల్లడించింది.

సుప్రీం సమస్యను గజిబిజి, గందరగోళం చేయొద్దు

ఎన్‌డిఎ ప్రభుత్వానికి కాంగ్రెస్ హితబోధ

న్యూఢిల్లీ, జనవరి 16: సుప్రీంకోర్టు న్యాయమూర్తుల, ప్రధాన న్యాయమూర్తిల మధ్య నెలకొన్న వివాదంపై ఆర్‌ఎస్‌ఎస్ ప్రతినిధులతో విమర్శలు చేయిస్తూ సమస్యను మరింత జటిలం చేయవద్దని, గజిబిజి గందరగోళం సృష్టించవద్దని కాంగ్రెస్ బిజెపికి హితవు పలికింది. న్యాయవ్యవస్థపై ఆర్‌ఎస్ఎస్ ప్రతినిధులతో బిజెపి విమర్శలు గుప్పిస్తోందని దేశం మొత్తం సీనియర్ న్యాయమూర్తులు లేవనెత్తిన అంశాలు పరిష్కారం కావాలని కోరుకుంటుంటే.. బిజెపి ప్రభుత్వంమాత్రం ఈ కేసును మరింత గజిబిజి చేస్తోందని కాంగ్రెస్‌నేత రణదీప్‌సింగ్ సూర్జేవాలా విమర్శించారు. దేశ ప్రజాస్వామ్యానికిసైతం ముప్పు ఏర్పడుతుందని న్యాయమూర్తులు వెల్లడించిన సందేహాలను నివృత్తిచేయాల్సిన బాధ్యత కేంద్రానికి లేదా? అని ఆయన ట్విట్టర్‌లో విమర్శించారు. ఆర్‌ఎస్‌ఎస్‌కు చెందిన అఖిల భారతీయ సాహ్ బౌధిక్ ప్రముఖ్ ప్రతినిధి జె.నందకుమార్ నలుగురు న్యాయమూర్తులపై ఘాటైన విమర్శలు చేసారని, ఈ విమర్శల వెనుక ఖచ్చితంగా రాజకీయ కుట్ర ఉందని, జనవరి 13న తన ఫేస్‌బుక్‌లో విమర్శలు వ్యక్తంచేసారు. మళయాళంలో రాసిన ఈ ఫేస్‌బుక్ పోస్టుకు సంబంధించి నందకుమార్ జడ్జిల సంక్లిష్ట మీడియా సమావేశాన్ని తప్పుపట్టారు. న్యాయవ్యవస్థపై ప్రజలకున్న నమ్మకాన్ని వమ్ముచేసే లక్ష్యంతో ఈ సమావేశం నిర్వహించారని నందకుమార్ వ్యాఖ్యానించారు. జలాలను విషతుల్యం చేసినట్లుగా ఈ మీడియా సమావేశాన్ని ఆయన ఆక్షేపించారు. సుప్రీం ప్రధాన న్యాయమూర్తి కేసుల కేటాయింపులో వివక్ష చూపిస్తున్నారని, కొన్ని కీలకమైన కేసులను ఎంపికచేసిన బెంచ్‌లకు మాత్రమే కేటాయించడాన్ని జస్టిస్‌లు జె.చలమేశ్వర్, రంజన్ గగోయ్, కురియన్ జోసెఫ్, మదన్ బి లోకూర్ విమర్శించిన సంగతి తెలిసిందే. దీనిపై నందకుమార్ చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ ఘాటుగా స్పందించింది.

లాలూప్రసాద్ రెండో అల్లుడికి ఇడి సమన్లు

మనీలాండరింగ్‌లో నిధుల బదలాయింపు అనుమానం



ఆర్‌జెడి అధినేత లలూప్రసాద్

న్యూఢిల్లీ, జనవరి 16: ఎన్‌ఫోర్సుమెంట్ డైరెక్టరేట్ అధికారులు ఆర్‌జెడి అధినేత లలూప్రసాద్ యాదవ్ రెండో అల్లుడు రాహుల్ యాదవ్‌కు సమన్లు జారీచేసారు. రైల్వే హోటళ్ల కేటాయింపు కుంభకోణం, అవినీతి కేసులకు సంబంధించి మనీలాండరింగ్ కేసులు నమోదు చేసిన ఇడి అధికారులు లలూప్రసాద్ రెండో అల్లుడిని విచారించేందుకు సమన్లు జారీచేసారు. ఈకేసులో రాహుల్ యాదవ్ నుంచి తన అత్త లలూప్రసాద్ సతీమణి రబ్రీదేవికి సొమ్మును బదలాయించినట్లు ఇడి సందేహాలు వ్యక్తం చేసింది. లలూప్రసాద్ నాలుగో కుమార్తె రాగిణిని రాహుల్ యాదవ్ వివాహం చేసుకున్నాడు. విచారణాధికారి ముందు హాజరుకావాలని, బుధవారం తమ కార్యాలయానికి రావాలని ఢిల్లీ అధికారులు రాహుల్‌కు సమన్లు జారీచేసారు. ఇడి ఇప్పటికే లలూప్రసాద్ అల్లుడు శైలేష్‌కుమార్‌ను విచారిస్తోంది. మీసాభారతి భర్త అయిన శైలేష్‌ను ఈ కుంభకోణంలో ఇమిడి ఉన్న ఆస్తులను కొనుగోలు చేసారన్న ఆరోపణలున్నాయి. మెస్సర్స్ మిషైల్ ప్యాకర్స్ అండ్ ప్రింటర్స్ పేరుతో ఈ లావాదేవీలు జరిగినట్లు ఇడి సందేహించింది. ఈ సంస్థతో మీసాకు సంబంధాలున్నాయి. రాష్ట్రీయ జనతాదళ్ ఎంపి కూడా అయిన మిసాతోపాటు మిసాభారతి భర్త శైలేష్‌కుమార్‌కుసైతం సంబంధం ఉందని అనుమానిస్తోంది. ఈ కేసులో రాహుల్ యాదవ్ తన వివరణ ఇవ్వాలని ఇడి కోరింది. సుమారు ఒక కోటి రూపాయలు బదిలీ వ్యవహారం, మరికొన్ని సందేహాలను నివృత్తి చేయాలని డిలైట్ మార్కెటింగ్ తరపున ఉన్న అనుమానాలను రాహుల్ యాదవ్‌పై ఇడి గుప్పిస్తోంది. ఈ కేంద్ర దర్యాప్తు సంస్థ ఇప్పటికే రబ్రీదేవి, ఆమె కుమారుడు తేజస్వి యాదవ్‌లను ప్రశ్నించింది. తేజస్వి ఒకప్పుడు బీహార్ ప్రభుత్వ ఉప ముఖ్యమంత్రిగా కూడా కొనసాగారు. నితీష్‌కుమార్ ఆర్‌జెడితో సంబంధాలు తెంచుకుని బిజెపితో కలవడంతో ఆర్‌జెడి, బిజెడి సంబంధాలు తెగిపోయాయి. గత ఏడాది జూలైలోనే ఇడి లలూప్రసాద్ ఆయన కుటుంబసభ్యులపై కేసులు నమోదు చేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈ కేసులు నమోదయ్యాయి. అంతకు ముందు సిబిఐ లలూప్రసాద్ మరికొందరిపై ఎఫ్ఐఆర్ నమోదుచేసింది. రైల్వేమంత్రిగా ఉన్న హయాంలో యుపిఎ-1 ప్రభుత్వ హయాంలో రెండు ఐఆర్‌సిటిసి హోటళ్ల నిర్వహణను ప్రైవేటు సంస్థలకు అప్పగించినందుకుగాను భారీ ముడుపులు స్వీకరించారన్నది అభియోగం. 2004లో జరిగిన ఈ వ్యవహారంపై పాట్నాలో కీలకమైన ప్రాంతంలో స్థలాలు పొందడం ద్వారా ఈ హోటళ్ల నిర్వహణను అప్పగించారన్నది సిబిఐ వాదన. బీనామీ కంపెనీలు కలిగి ఉన్న కేంద్ర మాజీ మంత్రి ప్రేమ్‌చంద్ గుప్తా, సతీమణి సరళా గుప్తా పేరిట ఉన్న కంపెనీ నుంచి లబ్ధిపొందినట్లు సిబిఐ అభియోగాలు మోపింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌సైతం లలూప్రసాద్ ఆయన కుటుంబసభ్యులపై మనీలాండరింగ్ నిరోధక చట్టాల పరిధిలో సిబిఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా కేసులు నమోదుచేసింది. ఈ నేరంలో నిందితులు డొల్లకంపెనీలద్వారా నిధులు బదిలీచేసారని అభియోగాలు చేసింది. సిబిఐ ఎఫ్ఐఆర్‌లో వినయ్‌కొచ్చర్, విజయ్‌కొచ్చర్ సుజాతా హోటల్స్ డైరెక్టర్లుగా వ్యవహరిస్తున్నారు. డిలైట్ మార్కెటింగ్ కంపెనీ ఇపుడు లారా ప్రాజెక్టులుగా పేర్కొంటున్న కంపెనీ ఐఆర్‌సిటిసి మేనేజింగ్ డైరెక్టర్ పికె గోయల్‌ను కూడా ఈకేసులో నిందితులుగా చేర్చారు. గత ఏడాది జూలై 5న సిబిఐ ఎఫ్ఐఆర్ రిజిస్టరు చేసింది. సుజాతా హోటల్స్‌కు కాంట్రాక్టు ఇచ్చేందుకుగాను రాంచి, పూరీలోని హోటళ్ల నిర్వహణకుగాను భారీ లబ్ధిపొందారని, క్విడ్‌ప్రోకో చోటుచేసుకుందని అభియోగాలు నమోదు చేయడంతో ఎన్‌ఫోర్సుమెంట్ డైరెక్టరేట్ కూడా రంగంలోకి దిగింది.


పిటిషనర్లకు అన్ని దస్త్రాలు అందచేయండి!

జస్టిస్ లోయా మృతి కేసుపై మహారాష్ట్రకు సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ, జనవరి 16: జస్టిస్ బిహెచ్ లోయా మృతి కేసుకు సంబంధించిన అన్ని దస్త్రాలను పిటిషనర్లకు అందచేయాలని సుప్రీంకోర్టు మంగళవారం మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. సిబిఐ స్పెషల్ జడ్జి మృతి మిస్టరీగా ఉందని, స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని పిటిషన్లు దాఖలైన దరిమిలా సుప్రీం ఈ ఆదేశాలు జారీచేసింది. జస్టిస్ అరుణ్ మిశ్రా, ఎంఎం సంతానందగౌండర్ ఉన్న బెంచ్ లోయా పోస్టుమార్టం నివేదిక, అన్ని దస్త్రాలను కోర్టుకు నివేదించిన తర్వాత వీటిని పిటిషనర్లకుసైతం ఇవ్వాలని కోరింది. 48 ఏళ్ల జస్టిస్ లోయా సొహ్రాబుద్దీన్ బోగస్ ఎన్‌కౌంటర్ కేసును విచారిస్తున్నారు. ఇదే కేసులో బిజెపి ఛీఫ్ అమిత్‌షా కూడా నిందితులుగా ఉన్నారు. తదనంతరం షా ఈ కేసు నుంచి బైటపడ్డారు. లోయా కేసు నలుగురు సుప్రీంజడ్జిలు సిజెఐ దీపక్ మిశ్రాపై ఆరోపణలు చేసేందుకు కీలకమైంది. మిశ్రా కేసుల కేటాయింపులో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ ఎంపికచేసిన కొన్ని బెంచ్‌లకే కేసులు కేటాయిస్తున్నారని అన్నారు. లోయా గుండెపోటుతో నాగ్‌పూర్‌లో మృతిచెందారు. 2014 డిసెంబరు 1న ఆయన మృతిచెందారు. తన సహచరుని కుమార్తె వివాహానికి వెళ్లి తిరిగివస్తూ చనిపోయారు. ఈ బెంచ్ పైనే ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు రెండు దాఖలయ్యాయి. లోయా మృతిపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేసారు. ఎలాంటి తేదీలు స్పష్టం చేయకుండా ఈ విచారణను వారం రోజుల తర్వాత వాయిదావేసారు.సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే మహారాష్ట్ర ప్రభుత్వం తరపున వాదిస్తున్నారు. కీలకమైన రహస్యమైన సమాచారాన్ని బహిరంగపరచలేమని, పిటిషనర్లకుసైతం ఇవ్వలేమని అందులోనూ పిటిషనర్లు ఒకరు జర్నలిస్టు, మరొకరు కాంగ్రెస్ నాయకుడని అన్నారు. పిటిషనర్లు తమ వాదనను వినిపిస్తూ తాము కోర్టుకు దాఖలుచేసిన సమాచారాన్ని పరిశీలించాల్సి ఉందని, మరింత వాదనలు వినిపించేందుకు ఈ దస్త్రాలు అవసరమని వాదించారు. సుప్రీం బెంచ్ కూడా పిటిషనర్లు ఈ కేసుకు సంబంధించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండటం సబబేనని అభిప్రాయపడింది. ఈ దస్త్రాలను పిటిషనర్ల కౌన్సెల్‌కు చూపిస్తామని, అయితే వీటిని బహిరంగపరచలేమని, వీటిని రహస్య దస్త్రాలుగా భద్రపరిచామని మహారాష్ట్ర తరపున వాదించిన కౌన్సెల్ హరీష్ సాల్వే పేర్కొన్నారు. అయితే బెంచ్‌మాత్రం వారం రోజులలోపు అన్ని దస్త్రాలను పిటిషనర్లకు అందచేయాలని ఆదేశించింది. అలాగే పిటిషనర్లు కూడా ఈ దస్త్రాలో వేటినీ కూడా బహిరంగపరచబోమని సుప్రీంబెంచ్‌కు హామీ ఇచ్చారు.

విహెచ్‌పినేత ప్రవీణ్ తొగాడియా అదృశ్యం!

నన్ను ఎన్‌కౌంటర్ చేయాలని చూస్తున్నారు: ప్రవీణ్ తొగాడియా



ప్రవీణ్ తొగాడియా

అహ్మదాబాద్, జనవరి 16: విహెచ్‌పి నేత డా. ప్రవీణ్ తొగాడియా అకస్మాత్తుగా అదృశ్యం అయ్యారన్న వార్తలు బిజెపి, విహెచ్‌పి,ఆర్ఎస్ఎస్ వర్గాలను కలవరపరుస్తున్నాయి. అహ్మదాబాద్ పోలీసులు ఆయన ఆచూకి కనుగొనేందుకుగాను నాలుగు ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటుచేసి విస్తృత గాలింపుచర్యలుచేపట్టినట్లు జాయింట్ కమిషనర్ జెకెభట్ వెల్లడించారు. ఆయన్ను ఇప్పటివరకూ గుజరాత్ పోలీసులుకానీ, అటు రాజస్థాన్ పోలీసులు కానీ అరెస్టులు చేయలేదని అన్నారు. విహెచ్‌పి కార్యకర్తలు ఆయన అభిమానులు తొగాడియాను పోలీసులు అరెస్టులు చేసారని ప్రచారం చేయడంతో పోలీసులు వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. నగరంలోని విహెచ్‌పి కార్యాలయంనుంచి ఉదయం 10.45 గంటలకు వెళ్లినట్లు సమాచారం ఉందని, ఆయన ఎక్కడ ఉన్నారన్న ఆచూకీకోసం ప్రయత్నిస్తున్నట్లు జాయింట్ కమిషనర్ వెల్లడించారు. దశాబ్దకాలం నాటి కేసుకు సంబంధించి తొగాడియాను రాజస్థాన్ పోలీసులు అరెస్టులు చేసారన్న సమాచారాన్ని కూడా ఆయన కొట్టివేసారు. డాక్టర్ తొగాడియాకు జడ్‌ప్లస్ సెక్యూరిటీ కవర్ ఉందని, అయితే సోమవారం ఆయన ఎలాంటి సెక్యూరిటీ గార్డులను వెంటబెట్టుకుని వెళ్లలేదని, విహెచ్‌పి కార్యాలయంనుంచి ఒక ఆటోలో ఒక గడ్డం మనిషితో కలిసి వెళ్లినట్లు తెలిపారు. విహెచ్‌పి నాయకుడిపై అరెస్టువారెంటుతో రాజస్థాన్ పోలీస్ బృందం అహ్మదాబాద్‌కు వచ్చిందని, రాజస్థాన్ పోలీసులకు తమ బృందం సహకారం అందించిందని, తొగాడియా నివాసం, విహెచ్‌పి ఆఫీస్‌కు సైతం వెళ్లారని, అయితే ఎక్కడా ఆయన్ను గుర్తించలేదని జాయింట్ కమిషనర్ భట్ వెల్లడించారు. విహెచ్‌పి నాయకులతో అహ్మదాబాద్ పోలీసులు టచ్‌లోనే ఉన్నారని, డా.తొగాడియా ఆచూకీకోసం అన్నివర్గాలను సంప్రదిస్తున్నట్లు వెల్లడించారు. తొగాడియాను అక్రమంగా అదుపులోకి తీసుకున్నారన్న వార్తలు వెలువడటంతోనే వందలాదిగా విహెచ్‌పి కార్యకర్తలు సోలా పోలీస్ స్టేషన్‌వద్దకు చేరుకుని దేశవ్యాప్త నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. కొందరు స్థానిక నేతలు రాజస్థాన్, గుజరాత్ పోలీసులు సంయుక్తంగా తొగాడియాను ఎన్‌కౌంటర్ చేస్తారన్న భయాందోళనలు సైతం వ్యక్తంచేసారు. గుజరాత్ విహెచ్‌పినేత రాన్‌ఛోంద్ భాయ్ భార్వాద్‌మాట్లాడుతూ ప్రవీణ్‌భాయ్ అదృశ్యం అయ్యారని, ఆయనమొబైల్ స్విచ్ ఆఫ్‌చేసి ఉందని, ఆయన ఎక్కడ ఉన్నదీ ఆచూకి ఇప్పటికీ తెలియరాలేదని అన్నారు. మంగళవారం తొగాడియా మాట్లాడుతూ కొందరు వ్యక్తులు తన వాణిని నొక్కిపెట్టేందుకు కుట్రలుచేస్తున్నారని, రామ్‌జన్మభూమి, రైతుల సమస్యలు, గోవధవంటి అంశాలపై తనను మాట్లాడనీయడం లేదని అన్నారు. కన్నీటి పర్యంతం అయిన తొగాడియి (62) మీడియా సమావేశంలోనే ఈ ఆరోపణలు చేసారు. పోలీసులు అవసరమైతే తనను ఎన్‌కౌంటర్‌చేస్తారన్న భయాందోళనలు వ్యక్తంచేసారు. దశాబ్దకాలంనాటి పాత కేసులో తనను లక్ష్యంగా చేసుకున్నారని, తన వాణిని నొక్కిపెట్టే కుట్ర చేస్తున్నారని అన్నారు. రాజస్థాన్ పోలీస్ టీమ్ తనను అరెస్టుచేసేందుకు వచ్చిందని, ఒక వ్యక్తి తనకు చెప్పిన సమాచారం ప్రకారం తనను ఎన్‌కౌంటర్‌లో చంపాలని చూస్తున్నారని ఆయన స్పష్టంచేసారు. రాజస్థాన్ పోలీసులు దశాబ్దకాలంనాటి పాతకేసులో విచారణకుగాను అరెస్టువారంటుపై అహ్మదాబాద్‌కు రావడంతో ఈ సంఘటన వెలుగులోనికి వచ్చింది. అయితే తదనంతరమే ఆయన అపస్మారక స్థితిలో ఆసుపత్రిలో చేరినట్లు తేలింది. హిందూమత స్వేచ్ఛావాణిని వినిపించనీయకుండా తనపై కుట్రలుచేస్తున్నారన్నారు. ఆసుపత్రి నుంచి రాగానే తాను రాజస్థాన్ కోర్టులో లొంగిపోతానని స్పష్టంచేసారు. సోమవారం ఉదయం తాను పూజచేసుకుంటున్న సమయంలో కొన్ని సందేశాలు వచ్చాయని, రాజస్థాన్ పోలీసులకు సంబంధించిన భారీ గ్రూప్ గుజరాత్ పోలీసులతోపాటు వచ్చిందని, తనను ఎన్‌కౌంటర్‌చేయాలని చూస్తోందని తొగాడియా ఆరోపించారు. తన సెక్యూరిటీ గార్డులకు చెప్పిన తర్వాత ఒకవిహెచ్‌పి కార్యకర్తతో కలిసి ఆటోరిక్షాలో తాను నగరంలోని తెల్‌తేజ్ ప్రాంతానికి వెళ్లానన్నారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి వసుంధరా రాజేతోకూడా మాట్లాడానని, హోంమంత్రి గులాబ్‌చంద్ కటారియాతో కూడా మాట్లాడానని తనను అరెస్టుచేసేందుకు రాజస్థాన్ పోలీసులు ఎవరూ గుజరాత్‌కు రాలేదని స్పష్టం చేసారన్నారు. అందువల్లనే తనకు మరింతగా అనుమానం పెరిగి తన మొబైల్‌ఫోన్లనుసైతం స్విచ్ఛాఫ్ చేసానన్నారు. తాను తన రాజస్థాన్ న్యాయవాదులతో మాట్లాడి అరెస్టు వారంట్‌ను రద్దుచేయించాలని కోరామన్నారు. అయితే కోర్టు జారీచేసినందున రద్దు కష్టం అవుతుందన్నారని అందువల్లనే తానుజైపూర్‌కు వెళ్లి కోర్టుముందు లొంగిపోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఎయిర్‌పోర్టుకు ఆటోరిక్షాలో వెళుతున్నపుడు తనకు అస్వస్థతచేకూరి మెదడు మొద్దుబారిందని, అందువల్లనే ఆటోడ్రైవర్‌ను ఆసుపత్రికి తీసుకెళ్లాలని కోరానని వెనువెంటనే తాను స్పృహతప్పినట్లు చెప్పారు. తిరిగి కోలుకోగానే తాను ఒక గుర్తుతెలీని ఆసుపత్రిలో ఉన్నట్లుతెలిపారు. చావంటే తనకు భయంలేదని, ఎన్‌కౌంటర్ అంటే అసలే భయంలేదని, అయితే చట్ట ప్రకారం తనను తాను రక్షించుకునేందుకు పోరాటం చేయకతప్పదన్నారు. గోవధపై జాతీయచట్టం తేవాలని, రామమందిరం,కాశ్మీరి హిందువల సమస్యలపై పరిస్కారానికి కృషిచేస్తుండటం, రైతుల పంటలకు గిట్టుబాటుధరలు లభించేందుకు తనవంతుగా కృషివంటివి నచ్చడంలేదని, అందుకే తన బాణిని అణగదొక్కేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. పాతకేసులు తిరగతోడారని, అందువల్ల తనను అరెస్టుచేయవచ్చని అన్నారు. వివిధ రాష్ట్రాల్లో తనను అరెస్టులుచేయడం ద్వారా తన వాణిని తొక్కిపెట్టాలని యోచిస్తున్నారని ఆరోపించారు. రాజస్థాన్ పోలీసులు తనను అరెస్టు చేయాలని వచ్చారని, అయితే తనకు గుజరాత్‌కోర్టు వారంట్ పంపించిందని, ముఖ్యమంత్రి విజయ్‌రూపాని ఇక్కడ, హోంమంత్రి ప్రదీప్‌సింగ్‌జడేజాలువంటి వారికి ఈ విషయంతెలయదా అని ఆయన అన్నారు. ఎవరి ఉత్తర్వులమేరకు పోలీసులు ఈ చర్యలు తీసుకుంటున్నారో సరైన సమయంలో అన్ని ఆధారాలతో బైటపెడతానని అన్నారు. అహ్మదాబాద్ కోర్టుజారీచేసిన వారంట్ మేరకు ఆయన కోర్టుకు ఈనెల 6వ తేదీ హాజరైనట్లు తెలిపారు. అంతేకాకుండా విహెచ్‌పితో ఉన్న కారణంగా సిబిఐ తన వైద్యులను కూడా హెచ్చరిస్తోందని అన్నారు. సోమవారం నుంచి తొగాడియా అదృశ్యం పెద్ద మిస్టరీగా మారింది. అయితే సీనియర్ పోలీస్ అధికారులు మాత్రం అటు రాజస్థాన్, ఇటు స్థానిక సోలా పోలీసులు ఆయన్ను అరెస్టుచేయలేదని అన్నారు. తొగాడియా లోబ్లడ్‌సుగర్ స్థాయిలతో బాధపడుతునానరని, షాహిబాగ్ ప్రాంతంలో ఆయన్ను అపస్మారక స్థితిలో చంద్రమణి ఆసుప్రతిలో చేర్చినట్లు తెలిసిందన్నారు. విహెచ్‌పి కార్యకర్తలు తొగాడియా అదృశ్యంపై రోడ్లపైకి వచ్చారని, పలుచోట్ల నిరసనలతో ట్రాఫిక్‌ను దిగ్బంధింపచేసారని అన్నారు.

కుల పంచాయతీలు చట్టవ్యతిరేకమే!

పంచాయతీ తీర్పులకు చట్టబద్ధతలేదు: సుప్రీం చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా



సుప్రీం కోర్టుప్రధాన న్యాయమూర్తి దీపక్‌మిశ్రా

న్యూఢిల్లీ, జనవరి 16: వర్ణాంతర వివాహం చేసుకున్న వయోజనులపై కులపంచాయితీలుపెట్టి వారిని వేధించడం చట్టవ్యతిరేకమని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి దీపక్‌మిశ్రా వ్యాఖ్యానించారు. ఇక వయోజనుడైన యువకుడు, మహిళ వివాహంచేసుకుంటే వారిని గ్రామాల్లో పంచాయితీలు, తీర్మానాలుచేసి వారిని ప్రశ్నించే అధికారాలు లేవని జస్టిస్ దీపక్‌మిశ్రా ఆధ్వర్యంలోని బెంచ్ వెల్లడించింది. ఎజె ఖాన్విల్కర్, జస్టిస్ డివై చంద్రచూడ్‌లు కూడా సభ్యులుగా ఉన్న బెంచ్ ఈ సందర్భంగా అమికస్ క్యూరీ ఇచ్చిన సలహాలపై ప్రభుత్వం స్పందించాలని బెంచ్ కోరింది. కోర్టునియమించిన అమికస్‌క్యూరీరాజు రామచంద్రన్ వర్ణాంతర వివాహాలుచేసుకెఉన్నయువతను వేధించి, చంపడం కుటుంబప్రతిష్ట నేపథ్యంలో వారిని చంపడం చట్టప్రకారం నేరమని సిఫారసుచేసారు. తమ కులం, గోత్రం కానివారిని వివాహమాడితే కుటుంబప్రతిష్టపేరుతో హింసించడం, చంపడం అత్యంత నేరమని ఎమికస్‌క్యూరీ తన సిఫారసులు చేసారు. సర్వోన్నత న్యాయస్థానం ఈకేసులో కేంద్రం సత్వరమే స్పందించాలని ఆదేశించింది. ఇలాంటి కులపంచాయితీలపై కేంద్రం తీసుకున్న చర్యలు కూడా వివరించాలని కోరింది. శక్తివాహిని అనే స్వచ్ఛందసంస్థ 2010లో ఈకులపంచాయితీలపై దాఖలుచేసిన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన సుప్రీం కేంద్రానికి, రాష్ట్ర ప్రభుత్వాలకుసైతం నోటీసులు జారీచేసింది. కుటుంబప్రతిష్ట నేపథ్యంలో జరిగే ఈ హత్యలను అరికట్టాలని కోరింది. కులంలేక మతం ఆధారితమైన సంస్థలు సామాజిక అంశాలపై ఇటీవల తీర్పులివ్వడం ఎక్కువయింది. వాటి కులపెద్దలు ఇచ్చే తీర్పులు తరచూ వివాదాస్పదం అవుతున్నాయి. హర్యానాలో ఒక కులపెద్దను ఇదే తీరుపై అక్కడి ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. అంతేకాకుండా హర్యానాలో అత్యాచార సంఘటనలు పెరగడానికి ఇలాంటి తీర్పులే కారణమని కూడా కొన్ని సంస్థలు ఆరోపించాయి. మత్తుపదార్థాలు సేవనం వల్లనే ఇలాంటి ఘాతుకాలకు ఆస్కారం కలుగుతోందని, పైగా కులపంచాయితీలు ఇందుకు మద్దతునిస్తున్నట్లు ఖాప్‌పంచాయిత్ లీడర్, జిందేర్ ఛాటర్ అనే ప్రతినిధిసైతం విమర్శించారు. అంతేకాకుండా వివాహ వయస్సును 18 నుంచి 16 ఏళ్లకు కుదించాలని దీనివల్ల అత్యాచార సంఘటనలు కూడా తగ్గుతాయని కొందరు చెపుతున్నారు. అమికస్ క్యూరి ఇచ్చిన సిఫారసులపై కేంద్రం తన వివరణ ఇవ్వకపోవడాన్ని సుప్రీం ప్రశ్నించింది. కేంద్రం సిఫారసులు ఇవ్వనిపక్షంలో అమికస్‌క్యూరి ఇచ్చిన సిఫారసులు ఆధారంగా ఉత్తర్వులు జారీచేస్తామని వెల్లడించింది. ఇక వయోజనుడైన యువకుడు, లేదా యువతిపై వ్యూహాత్మక, సమిష్టిదాడి జరిగితే అది ఖచ్చితంగా చట్టవిరుద్ధమని సుప్రీంబెంచ్‌తేల్చిచెప్పింది. తదుపరి విచారణను ఫిబ్రవరి ఐదవ తేదీకి వాయిదావేసింది. శక్తివాహిని సలహాలు, అమకిస్ క్యూరీ సిపారసులను పరిగణనలోనికి తీసుకున్న సుప్రీం కేంద్రాన్ని వివరణకోరింది. అంతేకాకుండా స్పష్టమైన ఉత్తర్వులు జారీచేసేముందు ఖాప్ పంచాయత్‌లు అంటే కులపంచాయితీలు వాటిపై అభిప్రాయాలను కూడా కోరింది. గౌరవ ప్రతిష్టల నేపథ్యంలో వర్ణాంతర వివాహం చేసుకున్న యువతీయువకులను చంపడం చట్టవిరుద్ధమని సుప్రీంకు పిటిషనర్లు తెలిపారు. కులపంచాయితీల ద్వారా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులు అరికట్టేందుకు యంత్రాంగాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు కేంద్రం వెల్లడించింది. పోలీసులు ఇలాంటిసంఘటనల్లో చురుకుగా వ్యవహరించలేకపోతున్నారన్న అభియోగాలపై కేంద్రం ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటుచేయాలని భావించింది. ఒక పైలట్‌ప్రాజెక్టుగా అమలు చేయాలన ఇసుప్రీం ఆదేశించింది. హర్యానా, ఉత్తరప్రదేశ్‌లోని మూడుజిల్లాల్లో ఇలాంటి కులపంచాయితీలు జోరుగా సాగుతున్నాయని, రోహతక్, జింద్ జిల్లాల పోలీసు సూపరింటెండెంట్లకు సైతం సుప్రీం సమన్లు జారీచేసింది. ఉత్తరప్రదేశ్‌లోని భాగ్‌పట్ సూపరిటెండెంట్‌ను కూడా కోర్టు సమన్లు జారీచేయడంతో ఈ హత్యలు,దాడులపై కొంద కదలిక వచ్చింది.

తెలంగాణలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంది

పిసిసి అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి



మందకృష్ణను పరామర్శించి వస్తున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తదితరులు

సైదాబాద్, జనవరి 16 ప్రభాతవార్త: తెలంగాణలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని టిపిసిసి అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. చంచల్‌గూడ జైలులోని మందకృష్ణ మాదిగ, ఒంటేరు ప్రతాప్‌రెడ్డిని పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రం వస్తే మరింత ప్రజాస్వామ్యం, మరింత స్వేచ్ఛ వస్తుందని అందరు అనుకున్నారని అయితే ముఖ్యమంత్రి కెసిఆర్ పరిపాలనలో ఆయన మరియు ఆయన కుటుంబ సభ్యులు నియంతృత్వ పోకడలు అనుసరిస్తూ నిర్లక్ష్య పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. ఎస్‌సి వర్గీకరణ కోసం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లానని ముఖ్యమంత్రి కెసిఆర్ చెప్పడం జరిగిందని అయితే ఆ హామీని నిలబెట్టుకోలేదన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని తన కార్యాలయంలో మందకృష్ణ నిరాహార దీక్షకు దిగితే రెండవ సారి ఆయనను అరెస్టు చేసి కేసులు పెట్టి జైలుకు పంపడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో గిరిజనులు, బిసిలు, దళితులు, మైనార్టీలు తమ వాణిని వినిపించే హక్కు, నిరసన తెలియజేసే హక్కు లేదా అని ఆయన ప్రశ్నించారు. పోలీసులు రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాలని, ఎవరి ఒత్తిడికి లోను కాకూడదని ఆయన హితవు పలికారు. కెసిఆర్ చెప్పే బంగారు తెలంగాణాలో గిరిజనులు, బిసిలు, దళితులు, మైనార్టీలకు మానవ హక్కులు ఉండవా అని ఆయన ప్రశ్నించారు. ఉస్మానియా యూనివర్సిటీలో నైరాశ్యంతో ఆత్మహత్యకు పాల్పడిన మురళిని పరామర్శించడానికి వెళ్లిన ప్రతాప్‌రెడ్డిని పోలీసులు తలుపులు బద్దలు కొట్టి అరెస్టు చేసి జైలుకు పంపించడం జరిగిందన్నారు. రెండోసారి హత్యాయత్నం కేసులు పెట్టి, కొత్త సెక్షన్లు పెట్టి ఆయనను మరోసారి జైలుకు పంపించారని అన్నారు.

ముఖ్యమంత్రి కెసిఆర్ కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని, ఇది అప్రజాస్వామిక ధోరణి అని అన్నారు. తెలంగాణా రాష్ట్రంలో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనపై యావత్తు తెలంగాణా సమాజం ఆలోచన చేయాలన్నారు. ఉత్తమ్‌కుమార్ రెడ్డి వెంట మాజీ మంత్రి శ్రీధర్‌బాబు, మాజీ ఎంపి మల్లు రవి, ఎమ్మెల్యే సంపత్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ రంగారెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ యాదవ్, పిసిసి ప్రధాన కార్యదర్శి వేణు గోపాల్‌రావు, రాజ్‌ఠాగూర్‌లు ఉన్నారు.



పట్టుబడిన క్యాట్‌ఫిష్

నిషేధిత చేపలు రవాణా చేస్తున్న ముఠా గుట్టురట్టు !

ఎయిర్‌పోర్టులో 3 లక్షల విలువైన చేపలు స్వాధీనం

శంషాబాద్, జనవరి 16, ప్రభాతవార్త: ప్రభుత్వం నిషేధించిన క్యాట్‌ఫిష్ రకం చేపలను అక్రమంగా రవాణా చేస్తున్న మూడు లక్షల రూపాయల విలువైన చేపలను ఎయిర్‌పోర్టు అధికారులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. భయంకర రమైన క్యాన్సర్ కారకమైన క్యాట్‌ఫిష్ రకం చేపలను ప్రభుత్వం నిషేధించింది. ఈ చేపలు తినడం వల్ల అనారోగ్యం పాలుకావడంతోపాటు క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉండటంతో వీటిని పెంచడాన్ని, రవాణా చేయడాన్ని ప్రభుత్వం నిషేధించింది.

పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కత్తా ప్రాంతం నుంచి విమానంలో తరలిస్తున్న ఈ చేపలను ఎయిర్‌పోర్టు అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు పెద్దరకం చేపలతోపాటు చెరువుల్లో పెంచడానికి వినియోగించే విత్తనరకం చిన్న చేపలను అక్రమంగా తరలిస్తున్నారు.

కోల్‌కత్తా నుంచి కర్నాటక రాష్ట్రంలోని బీదర్‌కు వీటిని తరలిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. సలభై నాలుగు బాక్సులలో ఉంచిన ఈ చేపల విలువ మూడు లక్షల రూపాయల వరకు ఉంటుందని అంచనా. ఏపలను స్వాధీనం చేసుకోవడంతోపాటు వీటిని రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు.

నాలుగేళ్లలో సిఎం చంద్రబాబు సాధించిందేమిటి?

సంకీర్ణ ప్రభుత్వంతో కేంద్ర మంత్రుల అపాయింట్‌మెంట్లు దొరకడం లేదు

ప్రజలను నాలుగు సంవత్సరాలుగా మభ్యపెడుతున్నారు

తాత్కాలిక భవనాలు నిర్మించడం తప్ప సాధించింది ఏమీ లేదు: బుగ్గన

హైదరాబాద్, జనవరి 16 ప్రభాతవార్త ప్రభుత్వం ఏర్పడిన నాలుగు సంవత్సరాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాధించినది ఏమీ లేదని, సంకీర్ణ ప్రభుత్వంతో కేంద్ర మంత్రుల అపాయింట్‌మెంట్లు కూడా చంద్రబాబుకు దొరకడం లేదని వైఎస్సార్సీ ఎమ్మెల్యే బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం వైఎస్సార్సీ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబుకు కేంద్రం అపాయింట్‌మెంట్లు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. యేడాదిన్నర పాటు ప్రధాని అపాయింట్‌మెంట్ చంద్రబాబుకు దొరకకపోవడం, కేంద్ర మంత్రి గడ్కారి కోసం ఆయన ఎక్కడికి వెళ్తే అక్కడికి ప్రత్యేక విమానాల్లో వెళ్లడం ఏమిటని నిలదీశారు. ప్రజలను నాలుగు సంవత్సరాలుగా మభ్య పెడుతున్నారని, తాత్కాలిక భవనాలు నిర్మించడం తప్ప సాధించింది ఏమీ లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడు మాట్లాడినా తాను రాష్ట్రం కోసం 30 సార్లు ఢిల్లీలో పర్యటించానని చెబు తున్నారని, కానీ నాలుగు సంవత్సరాలలో ఈ సంకీర్ణ ప్రభుత్వంలో రాష్ట్రానికి ఏం మేలు చేశారని ప్రశ్నించారు. తాత్కాలిక భవనాలు నిర్మించా రన్నారు. రాష్ట్ర విభజన చట్టంలోని ఒక్క హామిని కూడా చంద్రబాబు ప్రభుత్వం సాధించలేదన్నారు. విశాఖకు ప్రత్యేక రైల్వే జోన్, గుంటూరు-తెనాలి-మంగళగిరి మెట్రోరైలు, వైజాగ్-చెన్నై కారిడార్ ఏమైందన్నారు. ప్రత్యేక హోదా, దుగ్గిరాజు పట్నం పోర్టు, అమరావతి నిర్మాణం, పోలవరం ఇలా ఏది సాధించలేకపోయారన్నారు. దుగ్గరాజు పట్నం పోర్టు 13 షెడ్యూలులో ఉందని, 2018లోపే మొదటి ఫేజ్ పూర్తికావాల్సి ఉందని, ఇంకా సాధించలేదన్నారు. ఇప్పుడు నీతి అయోగ్‌పై కొత్త కథ చెబుతున్నారని, నాలుగు సంవత్సరాల తరువాత ఢిల్లీకి వెళ్లి ప్రధానికి వినతిపత్రం ఇవ్వడం హాస్యాస్పదం అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో రాజధానిని నిర్మించనున్నట్లు చంద్రబాబు చెప్పారని గుర్తుచేశారు.

సింగపూర్ కంటే అద్భుతమైన రాజధాని నిర్మిస్తామని చెప్పున్నారన్నారు. రూ.1500కోట్లు రాధాని కోసం, విజయవాడ డ్రైనేజీకి రూ.1000కోట్లు ఇచ్చారని కేంద్రం చెబుతుందన్నారు. హైదరాబాద్ నుంచి అమరావతికి ప్రభుత్వ ఉద్యోగులందరూ తరలించారని, అక్కడ తాత్కలికి భవనాల్లో పనిచేస్తూ ప్రభుత్వ ఉద్యోగులు, కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాజధాని కోసం లక్ష ఎకరాలు తీసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారన్నారు. పోలవరంపై కట్టుకథలు చెబుతున్నారన్నారు. విధి విధానాలు అంటూ కాలయాపన చేస్తుందని విమర్శించారు. రూ.16వేల కోట్ల అసలు నిర్మాణ వ్యయమని ఇప్పుడని రూ.58వేల కోట్లకు పెరిగిందన్నారు. ఎవరు ఇస్తారని రాగాలు తీయడం ఎందుకు అని బుగ్గన నిలదీశారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ అరిగిపోయినా టేప్ రికార్డులా అశాస్త్రీయమైన విభజన చేశారని, కట్టుబట్టలతో పంపేశారని విమర్శించారు. విమర్శల గురించి గొప్పలు చెప్పుకుంటు న్నారన్నారు. 2014 రాష్ట్ర విభజన నాటికి 90వేల కోట్ల అప్పు లుంటే సిఎం అయిన వెంటనే 1.20లక్షల కోట్లు అదనంగా అప్పు చేశారన్నారు. ప్రధానిని కోరింది సీట్లే పెంపేనని, 170 సీట్ల నుంచి 225 చేయాలని ప్రధానికి చంద్రబాబు కోరారన్నారు. ప్రధాని నుంచి ఏం సమాధానం వచ్చిందో చంద్రబాబే చెప్పాలన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షమే లేకుండా చేయాలన్నది చంద్రబాబు లక్ష్యమన్నారు. కులాల ప్రకారం చూస్తే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఇచ్చారా అంటూ ప్రశ్నించారు. ప్రతిపక్షం అంటే ఎమ్మెల్యేలు మాత్రమే కాదని, ఐదున్నర కోట్ల ప్రజలు కూడా అని చంద్రబాబు తెలిపారు. ఏడు మండలాలు ఆర్డినెన్స ద్వారా ఇవ్వమని దిగిపోయే ముందుకు యుపిఏ ప్రభుత్వం చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తూ అది కూడా తన ఘనతగా చెప్పుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా ముఖ్య మంత్రి తీరు మార్చుకుంటే రాష్ట్రం సమస్యల నుంచి బయటపడుతుందని, లేకపోతే ప్రజల ఆగ్రహానికి చంద్రబాబు కొట్టుకుపోతారన్నారు.

బడ్జెట్ సమావేశాల్లో బిసిలకు 50 వేల కోట్లు కేటాయించాలి

ప్రధాని మోడీకి లేఖ రాసిన ఆర్.కృష్ణయ్య

సైఫాబాద్, జనవరి 16 ప్రభాతవార్త: ఫిబ్రవరి మాసంలో ప్రారంభం కానున్న కేంద్ర బడ్జెట్‌లో బిసిలకు 50 వేలకోట్ల రూపాయలు కేటాయించాలని, పార్లమెంట్‌లో బిసి బిల్లు ప్రవేశపెట్టి చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య ప్రధాన మంత్రికి విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో బిసిలకు అన్యాయం జరుగుతున్నదని, ప్రత్యేకంగా బిసి సబ్‌ప్లాన్‌ను ఏర్పాటు చేయాలని, బిసికలు ప్రత్యేక మంత్రిత్వశాఖను కేటాయించాలని, హైకోర్టు, సుప్రీంకోర్టు జడ్జిల నియామకాలలో న్యాయం చేయాలని ఈ మేరకు ప్రదాని నరేంద్రమోదీకి ఒక లేఖ రాయడం జరిగిందని ఆయన మంగళవారం పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

దేశంలో బిసిలను దిక్కులేని వారిగా గత పాలకులు చేశారని, ప్రజాస్వామ్యానికి విలువలేకుండా చేశారని ఆయన ఆరోపించారు. జాతీయ బిసి కమిషన్‌కు ప్రధాన మంత్రి రాజ్యాంగ బద్ధమైన హోదా కల్పిస్తే ప్రతిపక్షాలు రాజ్యాసభలో వ్యతిరేకించడం శోచనీయమన్నారు. బిసిల విషయంలో ప్రధాన మంత్రి స్వయంగా జోక్యం చేసుకుని న్యాయం చేయాలని, వచ్చే బడ్జెట్ సమావేశాలు బిసిల డిమాండ్లను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు అఖిల పక్షాల ప్రతినిధి బృందంతో వెళ్ళి ప్రదనాఇ నరేంద్రమోదిని కలసి పార్లమెంట్‌లో బిసి బిల్లును పెటి ంచాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే బిసిలు పెద్ద ఎత్తున ఉద్యమిస్తారని, యుద్ధం తప్పదని ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. చట్టసభలలో బిసిలకు రిజర్వేషన్‌లు పెట్టాలని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అసెంబ్లీలలో తీర్మానాలు చేసి చేతులు దులుపుకున్నారని ఆయన ఆరోపించారు. బిసిల బిల్లుపై ఏ రాజకీయ పార్టీ నోరుమెదపకపోవడం సిగ్గుచేటని, బిసిల ఓట్లతో గెలిచిన రాజకీయ పార్టీలు బిసిలను విస్మరించడం తగదన్నారు. ప్రజాస్వామ్య దేశంలో అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి వారి జనాభా ప్రకారం వాటా కల్పించాలని, అప్పుడే దేశంలో సమగ్రత, సమైక్యత, శాంతి నెలకోంటుందని, దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన స్పష్టం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు గడిచినప్పటికి దేశంలో మేజారిటి ప్రజలైన 54 శాతం ఉన్న బిసిలకు విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలలో ఎంతో అన్యాయం జరిగిందని, ఇప్పటికైనా ప్రధాన మంత్రి జోక్యం చేసుకుని అన్ని రంగాలలో బిసిలకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన కోరారు.

వికారాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

ముగ్గురికి తీవ్ర గాయాలు

గుర్తు తెలియని వ్యక్తి దారుణహత్య,

గొడ్డలితో ఓ వ్యక్తిపై హత్యాయత్నం

విద్యుత్ షాక్‌తో రైతు మృతి



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గూళ్ళ రాములు, మహేష్, విజయేందర్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 16, ప్రభాతవార్త : వికారాబాద్ జిల్లాలో 24 గంటల్లో జరిగిన మూడు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందగా, ముగ్గురి పరిస్థితి విషమం, ప్రేమ వ్యవహారంలో ఒ బాలిక ఆత్యహత్య చేసుకోగా, ఒ గుర్తు తెలియని వ్యక్తిని దారుణ హత్య చేసిన సంఘటన తో పాటు పొలం వద్ద విధ్యుత్ షాక్‌కు గురై ఒ రైతు మృత్యువాత పడగా, పాత కక్షలను మనసులో పెట్టుకుని వ్యక్తిపై గోడ్డలి, కర్రలతో దాడి చేసి హత్య చేసేందుకు ప్రయత్నించిన సంఘటనలు మంగళవారం చోటుచేసుకున్నాయి. వివరాల్లోకి వెలితే... వ్కిఆరాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం రాత్రి బర్ల మహేందర్ (20)ద్విచక్ర వాహనంపై గిరిగెట్‌పల్లి నుండి వికారాబాద్ వస్తుండగా గుర్తు తెలియని బులోరా వాహనం ఢీ కొట్టడంతో సోమవారం రాత్రి 8.30 గంటల ప్రాంతంలో వికారాబాద్ పట్టణంలోని ఆలంపల్లి వద్ద చోటుచేసుకుంది. మంగలవారం రాత్రి 7.00 గంటల ప్రాంతంలో వికారాబాద్ - బార్వాద్ గ్రామాల మద్యన ఆర్టీసీ బస్సు ఎపీ 29, జెడ్ 0972, బైక్‌నం.ఎపి 28, డిఎన్ 5989ను ఢీకొట్టడంతో బైక్‌ను నడుపుతున్న గూళ్ళ రాములు (40) అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడు కోట్‌పల్లి మండలం రాంపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి, మోత్కువల్లి ఎల్లమ్మ దెవాలయను దర్శించుకుని తిరిగి వస్తుండగా ఎన్కెపల్లి గేటు వద్ద బస్సు ఢీకోని అక్కడిక్కడే మృతి చెందాడు. పోస్టుమార్ట నిమిత్తం మర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన్నట్లు హెడ్ కానిస్టేబుల్ రాములు తెలిపారు. కోట్‌పల్లి మండలం ఇ ందోల్ గ్రామానికి చెందిన మాణిక్‌రెడ్డి సుమారు (52) పోలం వద్ద ప్రమాదవశాత్తు విధ్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. వికారాబాద్ పట్టణనికి అనంతగిరి 5 కిలోమిటర్ల దూరంలో అనంతగిని కోడంల్లోని లోతు వాగు వద్ద కెరెల్లి నుండి అనంతగిరి పల్లికి వచ్చే రోడ్డులో సుమాను 25 సంవత్సరాల గుర్తు తెలియని యువకుడిని మెడకు ఉరివేసి దారుణంగా హత్యచేసి రోడ్డు పక్కన కల్వర్టుకింద పారేశారు. మృతిని తలపై బలమైన గాయాలున్నాయి. సంఘటన స్థలాన్ని డిఎస్‌పీ శిరీష, పోలీసు సిబ్బంది సంగటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

మరో సంఘటనలో పరిగి మండలం మాధాపూర్ గ్రామానికి చెందిన పర్మటి శంకరయ్యను అదె గ్రామానికి చెందిన బాల నర్సయ్య ఇంటికి పిలిపించుకుని కుటుంబ సభ్యులతో కలిసి గోడ్డలి, కర్రలతో తల దాడి చేయడంతో స్పృహ కోల్పోయ్యారు.

మృతి చెందాడని వదిలేసి వెల్లగా గ్రామస్తులు చూసి వారి కుటుంబ సభ్యులకు తెలుపగా గ్రామస్తులందరు కలిసి వెల్లి 108 సహాయంతో పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనలో శంకరయ్యకు వీపు, కడుపుపై బలమైన గోడ్డలి గాయాలు తగిలాయి. మోమిన్‌పేట్ మండలం ఎన్కతల గ్రామానికి చెందిన విజయేందర్‌రెడి (25), శంకర్‌పల్లి గ్రామానికి వెల్లి ఇంటికి తిరిగి వస్తుండగా దెవరంపల్లి గేటేవద్ద అడివి పందులను ఢీ కొట్టడంతో అదుపుతప్పి పడిపోయారు. ఈ సంఘటన సోమవారం అర్ధరాత్రి చోటుచేసు కోవడంతో ఎవరు చూడలేదు. మంగళవారనం ఉదయం అటుగా వెల్లెవారు చూసి 108 ద్వారా సంగారెడ్డి ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో హైద్రాబాద్‌లోని గాంధి ఆసుపత్రికి తరలించిన్నట్లు బాధితుని బంధువుల తెలిపారు. మరో సంఘటనలో యాలాల్ మండలం బెన్నూర్ గ్రామానికి చెందిన 13 సంవత్సరాలు బాలిక ప్రేమ వ్యవహారంలో కుటుంబ సభ్యులు మందలించారని మంగళవారం 2గంటల ప్రాంతంలో వంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటిచుకుంది. చికిత్స పోందుతూ సాయంత్రం 5.30 గంటలకు బాలిక మృతిన్నట్లు కుటుంబ సభ్యులు వాపోయారు. ఈ సంఘటనలపై బాధితుల, కుటుంబ సభ్యులు ఆయా పోలీస్ట్ేషన్ పరుధుల్లో పిర్యాదులు చేయగా కేసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

చర్చి ఫాదర్లు లైంగిక వేధింపులకు పాల్పడటం సిగ్గుచేటు

-చిలీ ప్రజలకు సంజాయిషీ ఇచ్చిన వాటికన్ పోప్

-అప్పటి నిర్ణయం తనకు బాధ కలిగిస్తోందన్న పోప్

-ప్రేమను పంచాల్సిన ఫాదర్లు వివాదాస్పదం కాకూడదు



చిలీ పర్యటనలో భాగంగా చిలీ అధ్యక్షురాలు మైఛెల్లీ బాఛెలెట్‌తో మాట్లాడుతున్న పోప్ ఫ్రాన్సిస్

సాంగియాగో(చిలీ),జనవరి16,ప్రభాతవార్త ప్రేమకు ఆప్యాయతకు చిహ్నంగా నిలవాల్సిన చర్చి ఫాదర్లు లైంగిక వేధింపులకు పాల్పడటం హేయమని, అటువంటి వారిని గతంలో వాటికన్ నియమించినందుకు చాలా బాధను సిగ్గును కలిగిస్తోందని దక్షిణ అమెరికా ఖండంలో పెద్ద దేశమైన చిలీలో వాటికన్ సిటి పోప్ ఫ్రాన్సిస్ మంగళవారం పర్యటిస్తూ వ్యాఖ్యానించారు.

దక్షిణమధ్య చిలీ ప్రాంతంలోని కేథలిక్ చర్చి లకు మతపెద్దగా ఉన్న బిషప్ ఫెర్నాండో కరడిమాపై లైంగిక వేధింపుల ఆరోపణలు రాగా ఆయన స్థానంలో బిషప్ జువన్ బారోస్‌ను పోప్ ఫ్రాన్సిస్ నియమించారు.

అయితే బిషప్ ఫెర్నాండో ఆరో పణలనుండి బయటపడేలా బిషప్ జువన్ వ్యాఖ్యలు చేసి మద్దత్తును తెలపారు. వీరిద్దరిపై అప్పట్లో చిలీ అంతటా నిరసనలు వెల్లువెత్తాయి. వాటికన్ పోప్‌పై కూడా చిలీలో అసహనం వ్యవక్తమైంది. అప్పటి తన నిర్ణయానికి మంగళవారం చిలీలో పర్యటనలో భాగంగా పోప్ విచారం వ్యక్తంచేసారు. చిలీ అధ్యక్షురాలు మైఛెల్లీ బాఛెలెట్ సమక్షంలో జరిగిన మొదటి అధికారిక సమావేశంలో మాట్లాడిన పోప్ చర్చి ఫాదర్లు లైంగిక ఆరోపణలు ఎదుర్కోవటం సిగ్గుచేటు అని అన్నారు.

కాంట్రాక్టు పద్ధతిపై మొగ్గు చూపుతున్న ఐటీ సంస్థలు

నైపుణ్యత ఉన్న వారినే ఎంచుకొంటున్న సంస్థలు

థర్డ్ పార్టీల ద్వారా నియామకాలు



హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త; ఐటీ సంస్థలు ఉద్యోగ నియామకాల్లో కాంట్రాక్టు పద్ధతికి అధిక ప్రాధాన్యాన్ని ఇస్తున్నాయి. గతంలో పలు ఐటీ సంస్థలు..అభ్యర్థులను క్యాంపస్, నేరుగా సంస్థల ద్వారా సెలక్షన్స్ చేసుకొని వారికి సంబంధిత కోర్సులపై సంస్థల్లోనే శిక్షణ ఇచ్చేవారు. మరి కొన్ని సంస్థలు థర్డ్ పార్టీ(కన్సల్‌టెంట్) ద్వారా ఉద్యోగాలను భర్తీ చేసేవారు. గతంలో థర్డ్ పార్టీ నియామకాలు 10 శాతం ఉంటే, ప్రస్తుతం అవి దాదాపు 45 శాతం వరకు పెరిగాయి. ఇప్పటికే దాదాపు సగం ఐటీ సంస్థలు ఇదే పద్ధతిని అనుసరిస్తున్నాయి. భాగ్యనగరంలో కూడా పలు సంస్థలు ఇదే దోరణికి అలవాటు పడ్డాయి. నగరంలో బేగంపేట్, మాధాపూర్, హైటెక్ సిటీ, కొండాపూర్, గచ్చిబౌలి, పోచారం, తదితర ప్రాంతాల్లో దాదాపు 1500కు పైగా చిన్న, పెద్ద ఐటీ సంస్థలు ఉన్నాయి. వీటిల్లో ప్రత్యక్షంగా సుమారు 4.5 లక్షల మంది నిపుణులు పని చేస్తున్నారు. గత ఏడాది నుంచి అనేక కంపెనీల్లో నైపుణ్యత, ఆటోమేషన్ పేరిట వేలాది మంది ఉద్యోగులను తొలగించిన సంగతి విధితమే. ఈ క్రమంలో చాలా మంది ఐటీ ఉద్యోగులు కూడా తాత్కాలిక ఉద్యోగానికే మొగ్గు చూపుతున్నారు. వాస్తవానికి ఐటీ సంస్థలు..నిపుణులని కొలువులోకి తీసుకున్నాక సదరు సంస్థ ఆరు నెలలు పాటు తాత్కాలిక ఉద్యోగిగా మాత్రమే పరిగణిస్తుంది. ఆ తర్వాత శాశ్వత ఉద్యోగిగా నియామకం చేసుకొని, ప్రాజెక్టుని బట్టి సంస్థలోనే పనిచేయాలా లేక క్లైయింట్ వద్ద నుండి పనిచేయాలా అని మేనేజమెంట్ నిర్ణయిస్తుంది. ఇటీవలే కాలంలో మహేశ్ అనే నిపుణుడు ఐటీ రంగంలో సుమారు ఆరు ఏళ్ల అనుభవం ఉంది. ఈయన రెండేళ్ల కాలంలోనే దాదాపు రెండు మూడు ఐటీ కంపెనీలు మారాడు. ఇటీవలే కాలంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల్లో తొలగింపులు అధికమైన విషయం తెల్సిందే. ఈ క్రమంలో అతనికి మూడు కంపెనీలలో ఉద్యోగం ఏలా దొరికిందా? అని తన తోటి సహచరులు ఆశ్చర్యానికి గురైనారు. దీనిపై ఆరా తీస్తే.. ఆ వ్యక్తి ఎప్పటికప్పుడు సాంకేతిక పరిజ్ఞానాల్లో నైపుణ్యత సాధిస్తూ, అధిక వేతనాలు ఇచ్చే కంపెనీల్లో కాంట్రాక్టు పద్దతిలో పనిచేస్తున్నాడు. ఇంకోక సందేహం కలిగే విషయం ఏమిటంటే..అతను థర్డ్ పార్టీ ద్వారా నియామకం పొంది, ఆయా కంపెనీల్లో ప్రాజెక్టు పూర్తయ్యే వరకు పని చేసి మళ్లీ కొత్త కంపెనీలోకి వెళ్తున్నాడు. ఈ మధ్యకాలంలో సాఫ్ట్‌వేర్ రంగంలో ఈ దోరణి భాగా ప్రాచుర్యమైంది. భవిష్యత్ కాలంలో ఐటీ రంగంలో ఈ పద్ధతి మరింత పెరగనుంది. సంస్థలకు లభించిన ప్రాజెక్టుని బట్టి, అధిక నైపుణ్యాలున్నా నిపుణులను థర్డ్ పార్టీ ద్వారా సంస్థలు తీసుకొంటున్నాయి. పలు సంస్థలు తమకు ఎలాంటి నిపుణులు కావాలో ముందే చెబితే, థర్డ్ పార్టీ ఏజన్సీలు అటువంటి నిపుణులను సంస్థలకు సమకూర్చుతున్నాయి. ఐటీ సంస్థలు కూడా నిబంధనలు సరిగ్గా ఉన్నాయా? వేతనాలు సక్రమంగా చెల్లిస్తునా న్నరా? అని ఆరా తీసి మరి నిపుణులను కొలువులోకి తీసుకుంటున్నాయి. థర్డ్ పార్టీ ఏజన్సీలు కూడా నైపుణ్యతను బట్టి నిపుణుడికి ఎంత చెల్లిస్తున్నారో చెబితే.. ఆ మొత్తంలో నుంచి దాదాపు 5 నుంచి 20 శాతం కమిషన్‌ను థర్డ్ పార్టీ ఏజన్సీలు తీసు కొంటు న్నాయి. కంపెనీల్లో ప్రాజెక్టు ఉన్నంత వరకే ఉద్యోగి ఉండటంతో పాటు ప్రత్యేక నైపుణ్యాలు ఉంటున్నాయి కాబట్టి అటువంటి వారికే ఐటీ సంస్థలు అధిక వేతనాలు ఇవ్వడానికి సిద్ధ పడుతున్నాయి. ఇక స్టార్టప్ కంపెనీల్లో కూడా ఇదే దోరణి నడుస్తోంది. ఒక వేళ నిపుణుడు మధ్యలో వెళ్లిపోయినా, మరల ఆ స్థానంలో మరో నిపుణుడిని నియమించే భాధ్యత థర్డ్ పార్టీ ఏజన్సీదే ఉంటుంది. కాబట్టి ఐటీ సంస్థలు కూడా ఈ విధమైన పద్ధతికే ఇష్టపడుతున్నాయి. వాస్తవంగా శాశ్వత ఉద్యోగులకు వేతనాలు, ఆరోగ్య భీమా, భవిష్యనిధి వంటి అనేక ప్రయోజనాలను కల్పించాల్సి ఉంటుంది. ఒక వేళ ప్రాజెక్టులు లేనప్పుడు కూడా ఉన్న ప్రాజెక్టులతో అందరి ఉద్యోగులకి జీతాలు చెల్లించాల్సి ఉంటోంది. కొన్ని సందర్భాలలో సంస్థలు కూడా తీవ్ర నష్టాలను కూడా ఎదుర్కోనాల్సి వస్తుంది. ఒక వేళ ఉద్యోగులను తొలగిస్తే, చట్టపరంగా కూడా సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఇలాంటి సమస్యలన్నీ ఎదుర్కోవడానికి ఇష్టపడని కంపెనీలు ప్రస్తుతం థర్డ్ పార్టీ ద్వారా నిపుణులను నియ మించుకొంటుంది. ఈ మధ్యకాలంలో శాశ్వత ఉద్యోగుల కంటే, తాత్కాలిక నిపుణులే అధిక నైపుణ్యత కలిగి, పని విషయంలో క్రమ శిక్షణతో చేస్తున్నారని పలు సంస్థల హెచ్‌ఆర్‌లు వెల్లడి స్తున్నారు. ఈ కాంట్రాక్టు నిపుణుల వలన సంస్దలు కూడా మెంటెనెన్స్ వ్యయం కూడా తగ్గుతుందని పలు కంపెనీలు భావిస్తున్నాయి. కొన్ని కంపెనీలు ముందు కాంట్రాక్ట్ పద్దతిలో నిపుణులను నియమించుకొని, వారి పనితీరు భాగా ఉంటే..కాంట్రాక్టు ఉద్యోగులను శాశ్వత ఉద్యోగునిగా నియామకం చేసుకుంటున్నాయి. గత కొంత కాలంగా అమెరికాలో ఈ పద్ధతి భాగా నడుస్తోంది. ప్రస్తుత కాలంలో పలు ఐటీ సంస్థలు నైపుణ్యత ఉన్న నిపుణుల వెంట పడుతున్నాయి. ఇప్పటికే ఆటోమేషన్ రంగంలో ఉన్నా కృత్రిమ మేధస్సు, సైబర్ సెక్యూరిటీల్లో అనేక ఉద్యో గాలున్నా, దానికి తగ్గ నైపుణ్యమున్న నిపుణులు అందుబాటులో లేరు. చాలా మంది నిపుణులు నాల్గైదు కంపెనీల్లో ఆఫర్లు తీసుకోని, అధిక వేతనం ఇచ్చే కంపెనీల్లోనే చేరుతున్నారు. దాంతో మొదట ప్రవేశం ఇచ్చిన కంపెనీలకు సమయం, ఖర్చు అంతా వృథా అవుతుందని పలువురు హెచ్‌ఆర్‌లు వాపోతున్నారు. గతంలో పది మంది ఆఫర్లు తీసుకొంటే ముగ్గురు మాత్రమే మిస్ అయ్యేవారని, కానీ ప్రస్తుతం ఆ సంఖ్య ఆరు నండి ఏడు వరకు పెరిగిందన్నారు. నిపుణుల కొరత ఉన్న విభాగాల్లో ఇది 70 శాతం వరకు ఉందని పలువురు సినియర్ నిపుణులు పేర్కొంటున్నారు. అధిక నైపుణ్యత కల్గిన వారు తప్పకుండా అధిక వేతనాలు ఇచ్చే కంపెనీలపై మొగ్గు చూపుతారు. సాధారణంగా ఒక నిపుణుడి నుంచి కంపెనీకి ఏవిధమైన ఉపయోగం లేకుంటే కూడా కంపెనీలు ఉద్యోగిని తప్పకుండా తొలగించే ప్రయత్నం చేస్తాయి. సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో జరిగే నియామకాల్లో అతి పెద్ద కంపెనీలవే దాదాపు 60 శాతం నియామకాలు ఉంటాయి. ఉద్యోగాల విషయంలో ఇవి ఏ పద్ధతిని పాటిస్తే, మిగిలిన కంపెనీలు కూడా అదే దోరణిని అవలంబిస్తాయి.

నా అనుచరులకు రాజకీయాలు వద్దు : అన్నా హాజారే

న్యూఢిల్లీ, జనవరి16,ప్రభాతవార్త సామాజిక ఉద్యమాతలో దేశాన్ని ఒక ఊపు ఊపే అభినవ గాంధీ అన్నా హాజారే తన వాలెంటీర్లు ఎవ్వరూ రాజకీయాలలోకి దిగకూడదని అలా అఫిడవిట్‌ను సవర్పిస్తేనే తన కార్యకర్తగా ఉండాలని కఠిన నిబంధ నలను పెట్టారు. అఫిడవిట్‌లో ఎలాంటి పరిస్థుతులలోనైనా సరే రాజకీయాలలోకి పోగూడదని, ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ రాజకీయాలతో సంబంధంలేది భవిష్యత్తులోనూ ఉందని ఆ అఫిడవిట్‌లో పేర్కొనాలని నిబంధ నలను పెట్టారు. గతంలో కేజ్రీవాల్ ఇలాగే నమ్మకంగా చెప్పి ఆ తర్వాత 2011లో ఢిల్లీలో సొంత పార్టీని పెట్టారు. ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. తన కార్యకర్తలు అనుచరులు రాజకీయాలలో చేరటం వల్ల ఉద్యమ లక్ష్యంను నైతికంగా దెబ్బతీసిట్లు అవుతుందని అన్నా హాజారే అభిప్రాయ పడ్డారు. అందుకే ఇకనుంచి కఠినంగా వ్యవవహానించాలని నిర్ణయించినట్లు ఆయన అనుచర వర్గాలు తెలిపాయి. మార్చి23నుండీ జరపబోయే రైతులు, లోక్‌పాల్ ఉద్యమంలోపు తన అనుచరుల దగ్గర అఫిడవిట్‌ను తీసుకోవాలని నిర్ణయించి నట్లు తెలుస్తోంది. లోక్‌పాల్‌ను మరింత పటిష్టంగా తయారుచేయాలని మర్చిలో ఉద్యమానికి అన్నాహజారే సిద్ధమవుతున్నారు.

Dwaraka

ప్రపంచ ఆర్థికవేదిక ప్లీనరీలో మోడీప్రసంగం

చివరిరోజు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రసంగం
70దేశాల అధిపతులతో ప్రపంచ ఆర్థికవేదిక సదస్సు



న్యూఢిల్లీ, జనవరి 16: స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగనున్న ప్రపంచ ఆర్థికవేదిక ప్రారంభ ప్లీనరీనుద్దేశించి ప్రధాని నరేంద్రమోడీ ప్రసంగిస్తుండగా ముగింపురోజున అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ప్రసంగిస్తారని నిర్వాహకులు వెల్లడించారు. మొత్తం 70దేశాలకు చెందినఅధిపతులు ఈ సమావేశానికి హాజరవుతున్నారు. అంతర్జాతీయసంఘాలకు చెందిన 38 మంది అధిపతులు ప్రపంచ వాణిజ్య సంస్థ, ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు, రెండువేల మందికిపైగా సిఇఒలు హాజరవుతున్న ఈ సదస్సులో భారత్‌నుంచి 100మందికిపైగా సిఇఒలు కూడా వస్తున్నారు. ఐదురోజులపాటు జరిగే ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సమావేశాలు ఈనెల 22వ తేదీ భారత్ ఆతిథ్యం ఇస్తున్న స్వాగత సభలతో ప్రారంభం అవుతాయి. ఈ సదస్సులో ఈ ఏడాది గతంలో ఎన్నడూ లేనివిధంగా అంతర్జాతీయ నేతలు హాజరవుతున్నారని, అంతర్జాతీయ భద్రత, పర్యావరణం, ప్రపంచ ఆర్థికవ్యవస్థలపై కీలకమైనప్రసంగాలుచేస్తారని జెనీవాలో అధికారికంగా ప్రకటించారు. ఐదురోజులపాటు జరిగే ఈ సదస్సును 400 సెషన్స్‌గా విభజించారు. ఈ సదస్సులో మున్నెన్నడూ లేనివిధంగా 21శాతం మందిమహిళాప్రాతినిధ్యం సైతం చోటుచేసుకుంటుందని, ఔత్సాహిక సామాజిక పారిశ్రామికవేత్త చేత్నా సిన్హా, ఐఎంఎఫ్ క్రిస్టినా లాగార్డే వంటివారు కూడా ఉన్నారు.

ప్రధాని మోడీ ఆరుగురు కేంద్రమంత్రులతో ఈ సదస్సులో పాల్గొంటున్నారు. ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ, పియూష్‌గోయల్; సురేష్‌ప్రభు, ధర్మేంద్రప్రధాన్, ఎంజెఅక్బర్, జితేంద్రసింగ్ వంటివారున్నారు. ఆంధ్రప్రదేశ్‌నుంచి చంద్రబాబునాయుడు, మహారాష్ట్రనుంచి దేవేంద్ర ఫడ్నవిస్‌లు ఈ సదస్సులో పాల్గొంటారు. 100 మంది సిఇఒలతో భారత ప్రాతినిధ్యం మొత్తం 129కి చేరింది. అమెరికానుంచి 780మంది పాల్గొంటుండగా బ్రిటన్ 266మంది, స్విట్జర్లాండ్ 233 మందితోను, చైనా 118 ప్రతినిధులు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. మహిళాప్రతినిధుల భాగ స్వామ్యం 12శాతం మొత్తం భారతీయులదే ఉంది. అమెరికానుంచి 27శాతం, బ్రిటన్‌నుంచి 24శాతం, జర్మనీనుంచి 22శాతం, స్విట్జ ర్లాండ్‌నుంచి 19శాతం,చైనానుంచి 19శాతం, ఫ్రాన్స్‌నుంచి 18శాం మంది మహిళాప్రతినిధులు హాజర వుతున్నారు.

ప్రపంచ ఆర్థికవేదిక 48వ వార్షిక సదస్సు అంతర్జాతీయ పరస్పరసహకారంపైనే ఎక్కువ గురిపెట్టింది. దేశాల్లో అంతర్గతంగా పెరుగుతున్న విభజన వాదం కూడా అజెండాలో ఉంది. వేదిక వ్యవస్థాపకచైర్మన్ క్లాస్ స్క్వాబ్ మాట్లాడుతూ దేశాలమధ్య నెలకొన్న విపరీతపోటీ, దేశాలమధ్య, సొసైటీలమధ్య విభజనవాదం ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా నెలకొన్నదని, సంఘటిత, సమీకృత కార్యాచరణ ప్రస్తుత తరుణంలో ఎంతో అవసరం అవుతుందని అన్నారు. జనవరి 23వ తేదీ భారత ప్రధాని మోడి ప్రసంగంతో ప్రారంభించిన సదస్సు 26వ తేదీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ప్రసంగంతో ముగుస్తుంది. జి7 దేశాలనుంచి ఎక్కువమంది ప్రతినిధులు వస్తున్నారు. పావోలో పాలోవో జెంటిలోఎని, ఇటలీ ప్రధానమంత్రి, యూరోపియన్ కమిషన్ ఛైర్మన్; ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుల మాక్రాన్, బ్రిటన్ అధ్యక్షురాలు థెరిస్సామే, కెనడా అధ్యక్షుడు జస్టిన్‌ట్రెడావు,వంటి వారు పాల్గొంటు న్నారు. జి20 దేశాలనుంచి చైనానుంచి రాజకీయ బ్యూరో సభ్యులు ల్యూహీ,అర్జెంటైనా అధ్యక్షుడు మౌరిసియో మాక్రి, దక్షిణాఫ్రికాడిప్యూటి అధ్యక్షుడు సైరిల్ రామాఫోసా,బ్రెజిల్ అధ్యక్షుడు మైఖేల్ టెమర్‌లు హాజరవుతున్నారు. ఆతిథ్యదేశంనుంచి స్విస్ సమాఖ్య అధ్యక్షుడు అలెయిన్ బెర్సెట్‌కూడా పాల్గొంటారు. 340మంది టాప్‌స్థాయి రాజకీయ నాయకులతోపాటు ఆఫ్రికానుంచి ప్రభుత్వ అధిపతులు పదిమందివరకూ పాల్గొంటారు. మధ్యతూరు, ఉత్తర ఆఫ్రికాదేశాలనుంచి తొమ్మిది మంది, లాటిన్ అమెరికా దేశాలనుంచి ఆరుగురు వస్తున్నారు. వీరిలో ఇథియోపియా ప్రధాని మైలమారియమ్ దెస్సాలెన్, జింబాబ్వే అధ్యక్షుడు ఎమ్మర్సన్ నంగాగ్వా,నైజీరియా ఉపాధ్యక్షుడు యెమీ ఒస్నిబాజో, లెబనాన్ అధ్యక్షుడు సాద్ ఆల్ హారీరీ, జోర్డాన్ రాజు అబ్దుల్లా2 బిన్ ఆల్ హుసైన్, ఇజ్రాయిల్‌ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, కొలంబియా అధ్యక్షుడు జువాన్‌మాన్యుల్ శాంటోస్ తదితరులున్నారు. బాలివుడ్ నటుడు షారుఖ్‌ఖాన్‌తోపాటు కేట్ బ్లాంచెట్, ఎల్టాన్‌జాన్ వంటి సినీతారలు మొత్తం 40 మందివరకూ సాంస్కృతిక ప్రతినిధులు కూడా పాల్గొంటున్నారు. సమాజంలో నెలకొంటున్న విభజన వాదాన్ని ఎలా అధిగమించాలన్న అంశంపై కూడా చర్చ కొనసాగుతుంది.

మానవత్వంలేని తల్లిదండ్రులు!!

-అమెరికా లోని కాలిఫోర్నియాలో రాక్షస జంట ఘాతుకం
-13మంది పిల్లలకు అహారం ఇవ్వకుండా హింస
-నీరసంతో ప్రమాదం అంచున పిల్లలు
-గొలుసులతో చీకటి గదులలో బంధించిన రాక్షసం



లాస్‌ఏంజిలిస్,జనవరి16,ప్రభాతవార్త పిల్లల పట్ల అమానుషంగా ప్రవర్తించే వారి వార్తలు మన దేశంలో తరచూ వస్తుంటాయి. కానీ ప్రపంచంలో ఆధునిక నాగరికతకు మూల బిందువు మేమే అని చెప్పుకొనే అమెరికాలో పరిస్థితులు మనకన్నా దయనీయంగా ఉన్నాయి. బిస్కెట్ల మాదిరి అమ్మే తుపాకీలు, డిప్రెషన్‌తో తుపాకీ మోత మోగించేవారు అక్కడ సర్వసాధారణం. ఇటీవల లాస్ ఏంజిలిస్‌లో ఓ జంట ఏకంగా 13మంది పిల్లలను తిండితిప్పలు పెట్టకుండా చీకటిగదిలో గొలుసులతో బంధించి హించించిన ఘటన కాలిఫోర్నియాలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అందులో ఓ 17ఏళ్ల అమ్మాయి తప్పించుకొని పోలీసులకు చెప్పటంతో విషయం వెలుగులోకి వచ్చింది. డేవిడ్(57),లూయిస్(49) దంపతులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. వారు హింసించిన వారిలో 10-29 ఏళ్ల వారు ఉన్నారని తెలిసి పోలీసులకు మాటరాలేదుట. వారు ఎందుకు పిల్లలను బంధించిందీ, ఎమిచేయాలనుకున్నదీ తెలియదని దర్యాప్తు జరుపుతున్నామని తెలిపారు.

మున్సిపాలిటీలు, కార్పోరేషన్ల అధికారుల సర్వేక్షణ్‌లో మాకు ప్రచారం అవసరం

డస్ట్‌బిన్‌లు, స్వచ్ఛ ఆటోలు ఇవ్వండి

హైదరాబాద్, జనవరి 16 ప్రభాతవార్త తెలంగాణ అంటే మున్సిపల్ కార్పోరేషన్ అంటే హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషనేనా? ఇక్కడున్న వారే ప్రజలా? మిగిలిన కార్పోరేషన్లు, మున్సిపాలిటీలు కావా అన్న అనుమానాలు స్థానికంగా ఉన్న ప్రజలతో పాటు అధికారులకు వ్యక్తమవుతుంది. హైదరాబాద్ నగరం రాజధాని నగరమే...అయినప్పటికీ మిగిలిన ప్రాంతాలపై దృష్టిసారించకపోవడంతో పరిస్థితులు ఎక్కడ వేసిన గొంగళి అన్నట్లు మారింది. అభివృద్ధి మొదలు అన్ని వ్యవహారాల్లో ప్రాధాన్యత ఇవ్వడం లేదన్న ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. తాజాగా దేశ వ్యాప్తంగా జరు గుతున్న స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో హైదారాబాద్‌తో పాటు మిగిలిన ప్రాంతాలలో జరుగుతున్న కార్యక్రమాలకు ప్రాధాన్యతతో పాటు ప్రచారం నిర్వహించాలన్న వాదన వినిపిస్తుంది. స్వచ్ఛ్‌భారత్ మిషన్ భాగంగా దేశంలోని 4041 మున్సిపల్ కార్పోరేషన్లు, మున్సిపాలిటీల మద్య స్వచ్ఛ్ సర్వేక్షణ్-2018 పేరుతో స్వచ్ఛ్ ర్యాకింగ్‌ను ఇచ్చే అతి పెద్ద సర్వేను కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ్ భారత్ మిషన్ నిర్వహిస్తుంది. ఫిబ్రవరి మొదటి వారంలో కేంద్ర బృందం నిర్వహిస్తుంది. ప్రతి నగరంలో మూడురోజుల పాటు కేంద్ర ప్రభుత్వ మున్సిపల్ వ్యవహారా శాఖ ప్రతినిధులు పర్యటించి ఆయా నగరాల్లో చేపట్టిన పారిశుధ్య కార్యక్రమాలను స్వయంగా పరిశీలించడంతో పాటు నగర వాసులను కలసి పలు ప్రశ్నలు అడగనున్నారు. అయితే ప్రభుత్వం స్వచ్ఛ్ సర్వేక్షణ్ విషయంలో హైదారాబాద్‌కు ఇచ్చిన ప్రాధాన్యత మిగిలిన మునిసిపాలిటీలు, కార్పోరేషన్‌లకు ఇవ్వడం లేదు. అంతకాకుండా ప్రచారంలో కూడా హైదారాబాద్ నగరం తప్ప మిగిలిన ప్రాంతాలను ఎందుకు గుర్తించడం లేదన్నది ప్రశ్నార్థకంగా మారింది. తెలంగాణాలతో చాలా ప్రాంతాలకు ఎంతో చారిత్రక నేపథ్యం ఉంది. సాంస్కృతికంగా ముందుకు ఉన్నాయి. స్థానికంగా ఉన్న అధికారులు కూడా స్వచ్ఛ్ సర్వేక్షణ్ మొదటి స్థానంలో ఉంచేందుకు ఎంతో శ్రమిస్తున్నారు. స్వచ్ఛత అంటే హైదారాబాద్‌కేనా మిగిలిన ప్రాంతాలకు వర్తించదా అన్నట్లు మారింది. మంత్రులు కూడా ఇక్కడికే పరిమితం అవు తున్నారు. దీంతో తెలంగాణలోని మిగిలిన నగరాలకు ప్రాధాన్యత దక్కడం లేదని అంటున్నారు.

ఇక స్వచ్ఛత నగరాల్లో భాగంగా హైదరాబాద్ నగరానికి ఆటోలు, డస్ట్ బిన్‌లు ఇచ్చారు. మరి మిగిలిన మున్సిపాలిటీలు, కార్పోరేషన్‌లల పరిస్థితి ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది. చాలా మున్సిపాలిటీలు ఆర్థిక సంక్షోభంలో ఉన్నాయి. వాటిని ఆదుకునే విషయంలో ప్రభుత్వం ఆశించిన స్థాయిలో నిధులు కేటాయింపులు చేయడం లేదు. స్వచ్ఛతలో భాగంగానే ఇంటింటి నుంచి తడి, పొడి చెత్త వేరు చేయడానికి 22 లక్షల కుటుంబాలకు రెండు డస్ట్‌బిన్ చొప్పున 44 లక్షల డస్బ్ఇన్‌ల పంపిణీతో పాటు 2000 స్వచ్ఛ్ ఆటోట్రాలీలను ఇప్పటికే ప్రవేశపెట్టారు. అంతేకాకుండా బహిరంగ మలమూత్ర విసర్జనను నిర్మూలనలో భాగంగా మరుగుదొడ్లు లేని 3300 గృహాలకు టాయిలెట్లను మంజూరీ చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే స్వచ్ఛత కోసం హైదరాబాద్ నగరానికి భారీగానే నిధులను కేటాయింపులు చేస్తున్నారు. సమీక్షలు కూడా హైదరాబాద్ నగరానికి సంబందించిన వాటిలో 10శాతం కూడా ఇతర ప్రాంతాలకు సంబంధించిన సమీక్షలు జరగడం లేదు. ఇలా చెప్పుకుంటూ పోతే హైదరాబాద్ నగరమే ప్రాధాన్యతగా మారిందని, తమను పట్టించుకోవడం లేదంటున్నారు.

అంతేకాకుండా గతంలో ముఖ్యమంత్రి వరంగల్ కార్పోరేషన్‌కు సంబంధించి రూ.300కోట్ల రూపాయలను ఇవ్వనున్నట్లు హామి ఇచ్చారు. దీనికి సంబంధించి చాలా వరకు పనులు ప్రతిపాదనల దశలోనే ఉన్నాయి. అంటే పరిస్థితి ఏవిధంగా ఉందో తెలిసిందే. ఈ ప్రతిపాదనలు పూర్తయ్యేదెప్పుడు? టెండర్లు పిలిచేదెప్పుడు? పనులు ప్రారంభ మయ్యే దెప్పుడోనన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇక కరీంనగర్ పరిస్థితి కూడా అదేవిధంగా ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే ఏ మున్సిపల్ కార్పోరేషన్‌లోగానీ, మున్సిపాలిటీలలో గానీ ఆర్థిక పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నాయి. అయితే ఉన్న వనరులతో స్థానికంగా పరిస్థితులను మెరుగపరస్తున్నప్పటికీ కనీసం ప్రచారం కూడా ఇవ్వడం లేదన్న వాదన కమిషనర్లు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీ, కార్పోరేషన్లపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కమిషనర్లు కోరు తున్నారు.

కొడంగల్ ఫైట్‌లో కొత్త ట్విస్ట్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి16:కొడంగల్ ఉపఎన్నిక వ్యవహారం తారాస్థాయికి చేరుతున్న పరిస్థితులు కనబడుతున్నాయి. కొడంగల్‌లో అభి వృద్ధి జరగకుండా టిఆర్ఎస్ మంత్రులు కుట్రలు చేసి అడ్డుకుంటున్నారంటూ ఇటీవల కాంగ్రెస్ నేత రేవంతరెడ్డి ఆరోపించారు. ఆరోపించడమే కాదు తన ఆరోపణల తాలుకూ కొన్ని డాక్యుమెంట్లను కూడా విడదల చేశారు. దీంతో కొడంగల్‌లో టిఆర్ఎస్ ఇరకాటంలో పడింది. నిధులు రాకుండా అడ్డుపుల్ల వేస్తున్నారంటూ ఉమ్మడి పాలమూరు జిల్లా మంత్రులపై రేవంత్ విమర్శలు చేశారు. బస్‌డిపో కోసం ఎప్పటి నుంచో తాము కోరుతున్నా రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అడ్డుకున్నారని కూడా రేవంత్ ఆరోపించారు. తాను డిపో కోసం భూమి దానం చేసినా తెలంగాణ సర్కార్ అడ్డుపుల్ల వేసిందని ఆరోపించారు. అసలు కొడంగల్ ఉప ఎన్నికలు వస్తాయా రావా అన్న అనుమానాలు ఇటు రేవంత్ వర్గంలో అటు టిఆర్ఎస్ వర్గంలో ఇప్పటికీ ఉన్నాయి. రేవంత్‌రెడ్డి రాజీనామా విషయంలో ఇప్పటికే అధికారపక్షం నుంచి బలమైన విమర్శలే ఎదుర్కొంటున్నారు. చంద్రబాబుకు రాజీనామా లేఖ ఇచ్చానని, విషయం తెలిసిన స్పీకర్ తగు చర్యలు తీసుకోవచ్చని రేవంత్ చెబుతున్నా ఆ వాదనలో బలం లేదని ఆయన వర్గీయులకు కూడా తెలుసు. ఏక్షణంలోనైనా మరో సారి రేవంత్ రాజీనామా చేయవచ్చని అధికార పార్టీ టిఆర్ఎస్ వర్గీయులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికార పక్షం రకరకాల వ్యూహాలు రచిస్తోంది. ఇంతకాలం రేవంత్‌రెడ్డి ఏదైతే విమర్శలు చేస్తూ అధికార పక్షానికి వాయిస్ లేకుండా చేశారో ఈ విషయంలో రేవంత్ విమర్శలకు కెసిఆర్ సర్కార్ చెక్ పెట్టింది. ప్రగతి భవన్‌లో మంగళవారం కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి నాయకత్వంలో కొడంగల్ స్థానిక ప్రజానిధులంతా ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పట్నం మహేందర్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావుతో పాటు ఎమ్మెల్సీ పట్నం నరేందర్‌రెడ్డి కూడా హాజరయ్యారు. కోస్గి మండలం కేంద్రంలో బస్ డిపో ,కొడంగల్ నియోజకవర్గంలో ఫైర్ స్టేషన్,కోస్గి మండల కేంద్రంలో పోలీస్ సర్కిల్ కార్యా లయం, దౌల్తాబాద్,బొమ్మరాస్‌పేట్ మండల కేంద్రాలలో జూనియర్ కాలేజీని మంజూరు చేయాలని సిఎం కెసిఆర్‌కు విన్నవించారు. వారి విన్నపాన్ని వెంటనే అమలు చేయాలని సిఎం కెసిఆర్ అధికారులను ఆదేశించారు. అన్ని డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రేవంత్ శిబిరం నుంచి మరో వాదన వినిపిస్తోంది. రేవంత్ కెసిఆర్ సర్కార్ తల వంచిందని వారు ప్రచారంలో పెట్టారు. ఇంతకాల కొడంగల్ అభివృద్ధిని అడ్డుకున్న ప్రభుత్వం ఇంత అనూహ్యంగా ఎందుకు మనసు మార్చుకుందో చెప్పాలంటున్నారు.

నేడు నెక్లెస్ రోడ్‌కు సిఎం కెసిఆర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధిహైదరాబాద్,జనవరి16: బుధవారం ఉదయం 10 గంటలకు నెక్లెస్ రోడ్డులో 102 మోటార్ బైక్ అంబులెన్స్ వాహానాలను టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రారంభించనున్నారు. తర్వాత 11-30 గంటలకు తూప్రాన్‌లో 50 పడకల అసుపత్రిని ప్రారంభిస్తారు. 12-20 గంటలకు గజ్వేల్ అభివృద్ధిపై సమీక్ష నిర్వహిస్తారు. 2-10 గంటలకు మార్కోక్ గ్రామ ప్రజలతో ముఖ్యమంత్రి కెసిఆర్ ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తారు. 3-10 గంటలకు ఎర్రవెల్లిలోని ఫామ్ హౌజ్‌కు వెడుతారు.

చట్టానికి తూట్లు...కమిషన్‌కు మించి దిగుమతి ఛార్జీలు

హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త : పేదలకు రేషన్ పంపిణీ చేసే చౌకధరల దుకాణాలను నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రభుత్వం పేదలకు సబ్సిడీపై అందించే సరుకులను పంపిణీ చేసే కీలకమైన వ్యవస్థ రేషన్ డీలర్లు. సరుకులు పంపిణీ చేసినందుకు ప్రభుత్వం వారికి చెల్లించే కమిషన్ డీలర్ల కడుపు నింపడం లేదు. ఆహార భద్రతా చట్ట ప్రకారం కమిషన్ చెల్లించడం లేదని రేషన్ డీలర్లు చాలా కాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రేషన్ సరుకుల్లో కోత విధిస్తూ కేవలం బియ్యానికే పరిమితం చేయడంతో డీలర్లకు లభించే కమిషన్ కూడా తరిగిపోయింది. దీంతో చాలీ చాలని కమిషన్ తో రేషన్ డీలర్ల బతుకులు దర్భరంగా మారాయి. ప్రజా పంపిణీ వ్యస్థలో ఈ పాస్ విధానం ప్రవేశపెట్టిన తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డీలర్ల కమిషన్ ను బియ్యంపై క్వింటాలుకు 70 రూపాయలు చేసింది. చట్టం ప్రకారం రూ.87 చెల్లించాలి. అయితే ఎలక్ట్రానిక్ మిషన్ల నిర్వహణ, సరుకుల పంపిణీ ఖర్చుల పేర ప్రభుత్వం క్వింటాలుకు రూ.17 చొప్పున మినహాయించుకుంటోంది. తెలంగాణ రాష్ట్రంలో చట్టం ప్రకారం కమిషన్ పెంపు ప్రతిపాదన ఇంకా కార్య రూపం దాల్చలేదు. కాగా కేంద్రం తెల్లకార్డులపై ఇచ్చే చక్కెరను రద్దు చేసింది. తెలుగు రాష్ట్రాల్లో చక్కెర పంపిణీ నిలిచిపోయింది. ఈ తరుణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జనవరి నెల నుండి తెల్లకార్డులపై అర కిలో చక్కెర పంపిణీ చేస్తోంది. అయితే డీలర్లకు క్వింటాలుకు రూ.15 కమిషన్ ఇస్తోంది. ఒక్కో రేషన్ షాపుకు దాదాపు 800 కార్డులు ఉంటాయి. కార్డుకు అరకిలో ప్రకారం ప్రభుత్వం ఒక్కో షాపుకు 4 క్వింటాళ్ళ చక్కెర కోటా ప్రభుత్వం విడుదల చేస్తోంది. అయితే రేషన్ షాపుల వద్ద చక్కెర అన్‌లోడ్ చేసుకోడానికి రేషన్ డీలర్లు క్వింటాలుకు రూ.10 నుండి రూ.15 వరకు చెల్లిస్తున్నట్లు డీలర్లు వాపోతున్నారు. ఇది పోనూ తూకంలో క్వింటాలుకు తరుగు కిలో నుండి కిలోన్నర ఉంటుంది. ఈ లెక్కన క్వింటాలుకు మరో 30 రూపాయలు మొత్తం కలిపి చక్కెరపై క్వింటాలుకు దాదాపు రూ.45 లు డీలర్ భరిస్తుండగా ప్రభుత్వం చెల్లిస్తున్న కమిషన్ రూ.15 మాత్రమేనని డీలర్లు అంటున్నారు. కార్డుపై ఇచ్చే చక్కెర అరికిలో పాకెట్ల ద్వారా ఇస్తే తరుగు ఉండదని అంటున్నారు. చక్కెరపై కనీసం కిలోకు రూపాయి చొప్పున క్వింటాలుకు రూ.100 ఇవ్వాలని రేషన్ డీలర్లు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం రేషన్ షాపులకు సరుకుల రవానాను కాంట్రాక్టర్లకు అప్పగించింది. ఇందుకు గాను ప్రభుత్వం వారికి కొంతమొత్తం చెల్లిస్తుంది. డీలర్ల వద్ద నిర్వహణ ఖర్చులు క్వింటాలుకు 17 రూపాయలు మినహాయించుకుంటున్నప్పటికీ బియ్యం, ఇతర నిత్యావసర సరుకులను అన్‌లోడ్ చేసుకోడానికి చార్జీలను డీలర్లే చెల్లించాల్సి వస్తోంది. అటు ప్రభుత్వం ఇటు కాంట్రాక్టర్లు చార్జీలు వసూలు చేస్తే డీలర్లు ఎలా బతికేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డీలర్లు నష్టపోతుంటే కాంట్రాక్టర్లు మాత్రం లబ్ధిపొందుతున్నారనే ఆందోళన డీలర్లలో వ్యక్తం అవుతోంది. సరుకుల దిగుమతి చార్జీలు ప్రభుత్వమే భరించాలని కోరుతున్నారు.

మైనారిటీల సంక్షేమానికి రూ.4,100 కోట్లు కేటాయించాలి

సిఎం కెసిఆర్‌ను కలిసిన ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి16: రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమం కోసం ఈసారి బడ్జెట్‌లో రూ. 4,100 కోట్లు ప్రతపాదించాలని ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసి కోరారు.

ఈమేరకు టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావును ప్రగతి భవన్‌లో కలిశారు.పాతబస్తీ అభివృద్ధిపై కూడా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర,రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై వారు చర్చించారు. డిప్యూటీ సిఎం మహమూద్ అలీ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

పండుగలో 'బరి'తెగించారు



కైకలూరులో బీభత్సంగా కోడి పందేలు

రూ. లక్ష నుండి 5లక్షల నజరానాలు

'కత్తి' దూసిన పందెంకోడి

గేట్లు ఎత్తేసిన ఖాకీలు

కోర్టు ఆదేశాలు బేఖాతర్

తెలుగు రాష్ట్రాల్లో యధేచ్ఛగా కోడిపందేలు

విజయవాడ సిటీ, జనవరి 16, ప్రభాతవార్త: సంక్రాంతి పందేల బరిలో రాజకీయ పుంజు కత్తి దూసింది. కోర్టు ఆదేశాలను భేఖాతరు చేస్తూ పోలీసులు నిబంధనల గేట్లు ఎత్తేయడంతో కృష్ణా జిల్లాలో కోడి పందేలు సంక్రాంతి పండుగ మూడురోజులూ యథేచ్ఛగా నిర్వహించారు. భారీ ఎత్తున బరులు ఏర్పాటు చేసి యథేచ్ఛగా కోడిపందేలు నిర్వహించారు. కైకలూరులో అత్యంత భారీగా కోడి పందేలు సాగినట్లు సమాచారం. రాష్ట్ర ఇంటలిజెన్స్ డిజి సొంతూరు అయిన నూజివీడు మండలం ముక్కోళ్ళపాడు లో భారీగా కోడిపందాలు జరిగినట్లు భోగట్టా. చల్లపల్లి మండలం, మోపిదేవి, మైలవరం, నూజివీడు మండలంలె పందెం రాయుళ్ళు భారీగా తెగబడ్డారు. సంక్రాంతి పండుగ మూడు రోజుల్లో సుమారు రు.600 కోట్ల పైగా కోడి పందేల శిబిరాల వద్ద చేతులుమారినట్లు అంచనా. ఈ పందేల్లో వందల సంఖ్యలో కోడి పుంజులు ప్రాణాలు కోల్పోయాయి. కోర్టు ఆదేశాలు న్నాయి. పందేలు నిర్వహిస్తే తాటతీస్తాం. క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. అంటూ పండుగ ముందు రోజు వరకు హెచ్చరికలతో హడావుడి సృష్టించిన పోలీసులు బోగి పండుగ ముందురోజు రాత్రి నుండే గేట్లు ఎత్తేశారు. దీంతో పందెం రాయుళ్ళకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు పోలీసులు ఎంత కట్టుదిట్టంగా వ్యవహరించినప్పటికి అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రజాప్రతినిథులు, నాయకులు తీవ్రమైన వత్తిడి తీసుకురావడంతో ఖాకీలు సంక్రాంతి బరిలో తోకముడవక తప్పలేదు. అన్ని జిల్లాల్లో ప్రజాప్రతినిథులు, అధికార పార్టీ నాయకులు సారధ్యం వహిస్తూ కోడిపందేల శిబిరాలు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యేలు, నాయకులే కోడిపందేల శిబిరాలను ప్రారంభించారు. విజయవాడలోని భవానీపురంలో అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిథులు కోడిపందేల శిబిరా లను ప్రారంభించారు. ఈవిధంగాకృష్ణా జిల్లాలో పందేల శిబిరాలను ఆయా ప్రాంత ఎమ్మెల్యేలు బహిరంగంగా ప్రారంభించడం విశేషం. ఒక్కొక్క పందెం లక్ష నుంచి పది లక్షల రూపాయల వరకు నిర్వహించగా వీటి మీద శిబిరం బయట బైట వ్యక్తులు వేలల్లో జూదం ఆడారు. జూద శిబిరాల వద్ద భారీ స్థాయిలో టెంట్లు వేసి పేకాట జూదం కూడా నిర్వహించారు. ఎక్కడ చూసినా మద్యం విక్రయాలు యథేచ్ఛగా సాగాయి. కోర్టు నిబంధనలను భూచిగా చూపిన పోలీసు అధికారులు పందేల నిర్వహణ అనుమతుల పేరుతో లోపాయికారీగా భారీగా ముడుపులు అందుకున్నట్లు ఆరోపణలున్నాయి. ఒక్కోశిబిరానికి స్థాయిని బట్టి లక్ష నుండి రు.5లక్షల వరకు శిబిరాల నిర్వహకులు పోలీసులకు ముడుపులు ముట్టజెప్పినట్లు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. శిబిరాల వద్ద స్టాల్స్ ఏర్పాటుకు, పేకాట శిబిరాలకు డబ్బులు వసూలు చేయడంతోపాటు ఒక్కో పందేనికి శిబిర నిర్వహణ పేరుతో లక్షల రూపాయలను వసూళ్ళు చేశారు. బోగి పండుగ ముందు రోజు వరకు పందెం బరులను ధ్వంసం చేయడంతోపాటు మైకుల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించిన పోలీసులు తమ ఫోన్లను స్విచ్ ఆపేసి పందేలు ప్రారంభించిన రోజు నుండి అజ్ఞాతవాసులైపోయారు. కృష్ణాజిల్లాలో విజయవాడ సమీపంలోని ఈడుపుగల్లు, పోరంకి, పెదపులిపాకల్లో భారీఎత్తున కోడి పందేలు నిర్వహించారు. ఈడుపుగల్లులో ఎమ్మెల్యే అనుచరులు పందేలకు తెరతీశారని అక్కడి స్థానికులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. గ్రౌండ్ పొట్టేళ్ల పోటీల ముసుగులో ప్రక్కనే కోడిపందేల శిభిరం యథేచ్ఛగా నిర్వహిం చారు. ఈ శిబిరాల వద్ద పార్కింగ్‌ల పేరుతో వాహనదారుల నుండి భారీగా వసూళ్లు చేశారు. కారుకు రు.100, మోటర్‌సైకిల్‌కు రు.50ల చొప్పున నిర్వాహకులు టాక్స్ వసూలు చేశారు. ఈ శిబిరం వద్ద ముందు రోజున సాక్షాత్తూ విజయవాడ జాయింట్ కమీషనర్ పందేలు నిర్వహిస్తే తాటతీస్తామని హెచ్చరించినప్పటికి కొన్ని గంటలకే ఇక్కడ పందేలు ప్రారంభమవడం విశేషం. ఈడుపుగల్లు, పోరంకిల్లో పందేలకు రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా హైదరాబాద్, ఇతర రాష్ట్రాల నుండి కూడా పందెం రాయుళ్ళు తరలివచ్చారు. మైలవరం, తిరువూరు నియోజకవర్గాల్లో పెద్దఎత్తున కోడిపందేల శిబిరాలు నడిపినట్లు సమాచారం.

టమోటా హబ్‌గా మదనపల్లి

తిరుపతి,జనవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి: త్వరలోనే తిరుమల తిరుపతి దేవస్థానములు (టీటీడీ) పాలక మండలిని నియమించనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. కొన్నికారణాల వల్ల నియామకాలు ఆలస్యం అయ్యాయని, త్వరలోనే పాలకమండలిని నియమించనున్నామని అన్నారు. ఆయన నాలుగు రోజుల పాటు తన స్వగ్రామమైన చిత్తూరు జిల్లా నారావారిపల్లిలో సంక్రాంతి పండుగను జరుపుకునేందుకు కుటుంబ సమేతంగా విచ్చేశారు. నాలగవ రోజైన మంగళవారం ఆయన నారావారిపల్లిలో ఆరు కోట్లరూపాయల ఖర్చుతో నిర్మించిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు.ఇందులో 30 పడకల ఆసుపత్రి ఉండగా, తరువాత నారావారిపల్లినుంచి రంగంపేట మీదుగా పుదిపట్ల నాలుగు రోడ్ల విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు.తరువాత ఆధునికీకరించిన టీటీడీ కల్యాణ మండలపంలో విలేకరులతో మాటాడారు. టీటీడీ పాలక మండలి నియామకం ఆలస్యం అయ్యిందని అంగీకరించారు. టీటీడీ పాలక మండలి చైర్మెన్‌గా పుట్టా సుధాకర్ యాదవ్‌ను నియమించనున్నట్లు వచ్చిన వార్తలపై వస్తున్న వ్యతిరేకత పట్ల ఆయన స్పందిస్తూ పత్రికలు రాసుకున్నవాటికి తాను బాధ్యుడుని కాదని వివరించారు. చిత్తూరు జిల్లాలో టమోటా పంటలు ఎక్కువగా ఉన్న మదనపల్లిని టమోటా హబ్‌గా మారుస్తామని తెలిపారు. అదేవిధంగా కుప్పంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. హంద్రీ-నీవా ప్రాజెక్టు పనులు కూడా ఆలస్యమయ్యాయని, అయితే వచ్చే సంవత్సరానికి తాగు నీరు, సాగునీరు అందజేస్తామని అన్నారు.

నెల్లూరు విమానాశ్రయం పనులు త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. నెల్లూరు,తిరుపతి, చెన్నైలతో ట్రైసిటీ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్‌ను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ మూడు ప్రాంతాల మధ్యలో పరిశ్రమలు వస్తాయని తెలిపారు. దీని ద్వారా నిరుద్యోగ సమస్య పూర్తిగా తీరుతుందని తెలిపారు.దీనిని స్పెషల్ ఎంప్లాయిమెంట్ జోన్‌గా అభివృద్ధిచేస్తామని అన్నారు. వచ్చేనెల 26వ తేదీ నుంచి మూడు రోజుల పాటు జరిగే సిఐఐ భాగస్వామ్య సదస్సుకు సంబంధించిన ప్రెస్‌మీట్ కొత్తఢిల్లీలో జరుగనుందని, అందులో పాల్గొనేందుకు ఢిల్లీకి వెళుతున్నట్లు ఆయన తెలిపారు. గత రెండు సంవత్సరాలు పెట్టుబడుల సదస్సును నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రతి సంక్రాంతిని స్వగ్రామంలో జరుపుకోవాలనే ఆలోచన తన సతీమణి భువనేశ్వరి ఆలోచన అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఇది ఒక నూతనమైన సంప్రదాయమని అన్నారు. ఆమె15 సంవత్సరాక్రితం ఆమె పట్టు బట్టి స్వగ్రామానికి తీసుకుని వచ్చారని తెలిపారు. కెరీర్ కోసం వివిధ ప్రాంతాలకు వెళ్లిన వారు సంక్రాంతికి స్వగ్రామానికి వచ్చి జన్మభూమికి సేవలందించాలని తెలిపారు. జెడ్పి చైర్ పర్సన్ గీర్వాణి చంద్రప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన కనుమ సంబరాలు

-కృష్ణాజిల్లా జగ్గయ్యపేటలో ఊరుమ్మడి పండుగ

జగ్గయ్యపేట, జనవరి 16, ప్రభాతవార్త : భారతీయతను ప్రతిబింబిస్తూ ప్రాచీన కళలకు ప్రాణం పోస్తూ కృష్ణాజిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ముక్త్యాల రోడ్‌లో పాతపేటగట్టుపై నాలుగురోడ్ల కూడలిలో సంక్రాంతి పండుగ శోభను ప్రతిబింబిస్తూ పల్లెటూరు వాతావరణంలో భారతీయ సంస్కృతిని ఆవిష్కరిస్తూ సంక్రాంతి- కనుమ సంబరాలు మంగళవారం వైభవంగా జరిగాయి. పట్టణంలోని ముక్త్యాల రోడ్‌లో పాతపేటగట్టుపై నాలుగురోడ్ల కూడలిలో సంక్రాంతి పండుగ శోభను ప్రతిబింబిస్తూ పల్లెటూరు వాతావరణంలో భారతీయ సంస్కృతిని ఆవిష్కరిస్తూ పాడిపంటలు- పశుసంపదలను లక్ష్మీ స్వరూపంగా అర్చించే కనుమ పండుగను ఘనంగా నిర్వహించారు. తప్పెటగుండ్లు, చెక్కభజన, డప్పులు, కోలాటాలు, పులివేషాలు, కాళికా శక్తి వేషాలు, బుట్టబొమ్మలు, గంగిరెద్దుల విన్యాసాలు, కర్రసాము, కోడిపుంజుల ఆటలు, గొర్రెపొటేళ్ల పోటీలు, భోగిమంటలు, పతంగుల పంపిణీ, రంగవల్లులు, ఆడపడుచులు పట్టుపరికిణీలతో చిందులు, పండ్లు పంచుతున్న గృహిణులు, తుడుకు కదంబ ప్రసాద వితరణలతో సంబరాలు అంబరాన్ని తాకాయి. వేడుకల్లో స్థానిక ఎంఎల్‌ఏ శ్రీరాం తాతయ్య చేసిన కర్రసాము ప్రదర్శన యువతను ఉర్రూతలూగించింది.

అందంగా అలంకరించిన ఎద్దుల బండిపై స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీరాం రామకృష్ణ, యార్డు చైర్మన్ మల్లెల గాంధీ, ఆడిటర్ పెనుగొండ బదరినారాయణ కనుమ పండుగ సభాస్థలికి రైతన్నల మాదిరిగా విచ్చేయగా ఆర్యవైశ్య యువజన విభాగం అధ్యక్షుడు నూకల బాలకృష్ణ (బాల), నిర్వాహక బృందం సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఆర్యవైశ్య పట్టణ, యువజన సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈవేడుకలు పట్టణవాసుల్ని విశేషంగా అలరించాయి. కృష్ణాజిల్లా అర్చక సమాఖ్య గౌరవాధ్యక్షుడు-శివాలయ స్థానాచార్యులు పిల్లలమర్రి నాగకృష్ణశర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా వేదిక జరిగింది. ఈకార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ఆయన సతీమణి శ్రీదేవి (అమ్మాజి), మాజీమంత్రి నెట్టెం రఘురామ్, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, పట్టణ ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు శ్రీరాం రామకృష్ణ, శ్రీరాం బ్రదర్స్ సౌజన్యప్రసాద్, ధనుంజయ (చిన బాబు), శ్రీరాం దొరబాబు, నందిగామ డిఎస్పి రాధేషేమురళి, స్థానిక సిఐ కెఎస్‌వి జయకుమార్, పట్టణ ఎస్ఐ జె శ్రీహరిబాబు, చిల్లకల్లు ఎస్ఐ సోమేశ్వరరావు, పట్టణ సంఘం కార్యదర్శి కొంకిమళ్ల మల్లికార్జునరావు (మల్లు), జిల్లా ఆర్య వైశ్య సంఘ నాయకులు దారుగుండ్ల వెంకటలక్ష్మీనారాయణ (కొండ), కొత్తా పురుషోత్తం, ఆర్యవైశ్య యువజన సంఘ అధ్యక్షుడు నూకల బాలకృష్ణ, కార్యదర్శి గెల్లా రాము, ఆర్యవైశ్య ప్రముఖులు పెనుగొండ బదరినారాయణ, కెవి శ్రీనివాసరావు, అత్తులూరి వెంకటేశ్వర్లు, నూకల కుమారరాజా, శ్రీరాం జయరామ్, కొప్పు సుధాకర్, పల్లిశెట్టి బాబ్జి, చిమ్మపల్లి చిన్నా, అత్తులూరి శ్రీనివాస రావు (చిన్నా), గుండా మోహన్, సామాజికవేత్త కర్లపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


కృష్ణాజిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణ నడిబొడ్డుపై కనుమ పండుగలో మహిళలు


గోమాతను పూజిస్తున్న టిటిడి ఇఒ అనిల్ కుమార్ సింఘాల్

గోమాతను పరిరక్షించుకుందాం

గోపూజ మహోత్సవంలో టిటిడి ఇఒ సింఘాల్

తిరుపతి,జనవరి 16 ప్రభాతవార్త: ప్రతి హిందువు కనుమపండుగరోజే గాకుండా ప్రతి విశేషమైన రోజుల్లో గోమాతను పూజించి భక్తికి చేరువకావాలని టిటిడి ఇవో అనిల్‌కుమార్‌సింఘాల్ పిలుపునిచ్చారు. టిటిడి తరపున ప్రతి గృహంలో గోపూజ చేసేందుకు ప్రజలు ఆసక్తికనబరచాలన్నారు. కనుమపండుగరోజు గోపూజ జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. హిందువులు పవిత్రమైన గోమాతను ప్రతి ఒక్కరూ ఆరాధించి పూజించుకోవాల్సిన అవసరం వుందన్నారు. మంగళవారం కనుమపండుగ సందర్భంగా టిటిడి తిరుపతిలోని ఎస్వీ గోసంరక్షణశాలలో గోపూజలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా గోమాతలకు పసుపు,కుంకుమ రాసి అన్నప్రసాదాలు అందించారు. కర్పూరహారతులిచ్చి పూజలు చేశారు. సాంప్రదాయబద్దంగా గోమాతలకు ప్రసాదం, అరటిపండ్లు, బెల్లం, బియ్యం తదితరాలను ఆహారంగా అందించారు.

ఈ కార్యక్రమంలో టిటిడి ఇవో అనిల్‌కుమార్ సింఘాల్ దంపతులు, తిరుపతి జెఇవో పోలా భాస్కర్, గోశాల ప్రత్యేక అధికారి డాక్టర్ హరనాధరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భక్తుల ఆనంద పారవశ్యంలో ఖాద్రీశుని పులిపార్వేట


పల్లకీలో తిరువీధుల్లో దర్శనమిస్తున్న స్వామి

కదిరి,(అనంతపురం జిల్లా) జనవరి16,ప్రభాతవార్త: ఖాద్రీశుని భక్తుల ఆనంద పర్వశంతో కన్నుల పండుగగా కనుమ పండగా కోలాహళంగా సాగింది. సంక్రాంతి పర్వదినం అనంతరం జరిగే కనుమ పండగ ఆదివారం ఖాద్రీలక్ష్మీనరసింహస్వామి అశ్వవాహనంపై పట్టణ పురవీధుల్లో భక్తులకు దర్శనమిస్తూ కదిరి సమీపంలోని కదిరి కొండ(లఘువమ్మకొండ)కు ఉదయం గం॥10-30లకు బయల్ దేరి పట్టణ పురవీధుల గుండా రాయచోటి రోడ్డు మీదుగా కదిరి కొండ చేరుకోవడంజరిగింది. స్వామి వెంట ఆలయపాలకమండలి చైర్మెన్‌వచ్చివులును నరేంద్రబాబు, ఆలయపాలక మండలి సభ్యులు, ఆలయ ఈఓ వెంకటేశ్వరరెడ్డి, పట్టణప్రముఖులు పాల్గొన్నారు. కదిరి కొండలకు చేరుకోగానే ఆలయ అర్చకులు స్వామివారికి అలంకరణలు చేసి పూజలు నిర్వహించి, పాలపొంగుల కార్యక్రమం చేపట్టతారు, ఈ కార్యక్రమం తిలకించడానికి కదిరి పట్టణవాసు లేకాక కదిరి పరిసరప్రాంతాలవాసులుతోపాటు కర్నాటక నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. గోందినామస్మరణలు, హరినామస్మరణలతో ఆప్రాంతం మారుమోగింది.

ఆనంద పర్వశంతో పులి పార్వేటలో పాల్గొన్న యువకులు: ఆనంద పర్వశంతో యువకులు కేరింతలు కొడుతూ పులి పార్వేటలో పాల్గొన్న యువకులు వేటలో ఒక్క ముక్క అయిన దక్కించుకోవాలన్న పట్టుదలతో పోటీలు పడి కుందేలు మాంసంకోసంమహా కుస్తీచేయడంజరిగింది, సాయం కాలం దాదాపు నాలుగు గంటలకు పార్వేట ప్రారంభంకావడంతో యువకులు కుందేలు మాంసంకోసం యువత పోటీలు పడటంతో ఎక్కడైన ప్రమాదం జరుగుతుందన్న భావనతో పోలీస్‌లు గట్టి భద్రతాచర్యలు చేపట్టారు. 4 కుందేలు వదిలే సమయానికి యువకులు గుమికూడి కుందేలు ఎక్కడ తప్పించుకొని పోతుందోనన్న ఆందోళనతో యువకులు కుందేలు వదిలేయగానే ఒక్కసారిగా కుందేలు చేజిక్కించుకొని ఎలాగైనా మాసంకోసం సంపాధించాలన్న పట్టుదలతో యువకులు ఎగపడ్డారు. యువతను అదుపుచేయడం ఎవరితరంకాలేదు, కుందేలు మాసం చేజిక్కించుకొంటే ఈ ఏడాది అనుకున్న అన్నిపనులు విజయ వంతమైతాయన్న బావన యువకుల్లో ఉన్నందున ఈ మాసం ముక్కకోసం యువకులు పడరాని పాట్లు పడి మాసం ముక్క దక్కించుకొంటుంటారు కొందరు. ఈ పార్వేటను తిలకించడానికి మహిళలు అధికంవగా వచ్చారు.

నేడే అప్పన్నస్వామి తెప్పోత్సవం

అడివివరం (విశాఖపట్నం), జనవరి 16, ప్రభాతవార్త సింహాచలం శ్రీవరాహాలక్ష్మీనృసింహస్వామి వార్షిక ఉత్సవాల్లో ప్రధానమైన స్వామి వారి తెప్పోత్సవం మహోత్సవం బహుళ పుష్యఅమావాస్య రోజైన బుధవారం సాయంసంధ్యవేళ కొండ దిగువున వరాహాపుష్కరిణిలో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు దేవస్థానం ఈఓ కె. రామచంద్రమోహన్ పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ ఉత్సవంలో భాగంగా అప్పన్నస్వామి హంస వాహనంపై వేణుగోపాలస్వామిగా ఉభయదేవేరులతో భక్తులకు దర్శనమివ్వనున్నారు. తెప్పోత్సవంగా పిలిచే ఈ వేడుకలో భాగంగా వరాహాపుష్కరిణి చుట్టూ విద్యుత్ కాంతులతో అలంకరించారు. హంసవాహనాన్ని సిద్ధం చేశారు. చెరువు చుట్టూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రక్షణ వలయాన్ని ఏర్పాటుచేశారు. రెండు ఇంజన్‌బోట్లతో పాటు 10 మంది గజఈతగాళ్లను ఏర్పాటు చేశారు.

గోవిందుని ఆలయంలో వైభవంగా గోదాపూలమాల సమర్పణ

తిరుమల,జనవరి 16 ప్రభాతవార్తప్రతినిధి: అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి మంగళవారం ఉదయం కనుమ పండుగ సందర్భంగా గోదాపూలమాలలు చేరాయి. తిరుపతి శ్రీగోవిందరాజస్వామివారి ఆలయంనుంచి వచ్చిన గోదాదేవిమాలలను టిటిడి ఇవో అనిల్ కుమార్‌సింఘాల్, జీయర్‌స్వాములు ఆలయంలోనికి తీసుకువెళ్ళారు. ధనుర్మాసం చివరిరోజు శ్రీవారి ఆలయంలో తిరుమలేశుని వక్షఃస్థల లక్ష్మిని గోదాదేవిగా భావించి పరిణయోత్సవాన్ని ఏకాంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి శ్రీగోవిందరాజస్వామి ఆలయంలోని(ఆండాళ్)గోదాదేవి ధరించిన పూలమాలను తిరుమలకు తీసుకువచ్చి శ్రీవారికి ధరింపజేశారు. దీంతో గోదాపరిణయోత్సవం శ్రీవారి ఆలయంలో వైభవంగా ముగిసింది. అంతకుముందు ఉదయం గోదాదేవి పూల మాలలను ప్రదక్షిణగా ఆలయమాఢవీధుల్లో శాస్త్రోక్తంగా, మంగళవాయిద్యాల, వేదమంత్రోచ్చరణల నడుమ జియ్యంగారి మఠంనుంచి ఆలయంలోనికి తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇవో కోదండరామారావు, ఆలయ ఓఎస్‌డి డాలరుశేషాద్రి, ఆలయ పేష్కారు అశోక్‌కుమార్, జియ్యంగార్లు, అర్చకులు పాల్గొన్నారు.


తిరుమలలో గోదాదేవి పూలమాలలను ఊరేగింపుగా తీసుకెళుతున్న ఇఒ ఎకెసింఘాల్,అర్చకులు

24న రథసప్తమి: ఏడువాహనాలపై దర్శనమివ్వనున్న శ్రీవారు



తిరుమల,జనవరి 16 ప్రభాత వార్తప్రతినిధి: సూర్య జయంతి పురస్కరించుకుని ఈనెల 24వతేదీ బుధవారం కలి యుగవైకుంఠం తిరుమలలో ఒకేరోజు శ్రీనివాసుడు ఏడువాహనాలపై ఊరేగుతూ భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఏడాది కోసారి స్వామివారికి జరిగే వార్షిక బ్రహ్మోత్సవాల్లో స్వామివారు తొమ్మిదిరోజులపాటు 16వాహనాలపై ఊరేగితే సూర్యజయంతి(రథసప్తమి) రోజు ఏడువాహనాలను అధిరోహించి భక్తులను కటాక్షిస్తారు. రథసప్తమి పర్వదినం సందర్భంగా తిరుమలనుసర్వాంగసుందరంగా ముస్తాబు చేస్తారు. తిరుమలలో భక్తులను స్వాగతిస్తూ ఆర్చిలు, కటౌట్లు ఏర్పాటుచేస్తారు. 24వతేదీ బుధవారం ఉదయం 5.30గంటల నుంచి రాత్రి 9గంటల వరకు స్వామివారు వివిధ వాహనాలను అధిరోహించి ఆలయ మాఢవీధుల్లో ఊరేగనున్నారు. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయంలో జరిగే ఆర్జితసేవలు సహస్రకళశాభిషేకం, కల్యాణోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవం, ఊంజల్ సేవ, వసంతోత్సవం, సహస్రదీపాలం కారసేవలను రద్దుచేసింది. అయితే సుప్రభాతం, తోమాల, అర్చనలు ఏకాంతంగా నిర్వహిస్తారు. వాహనసేవల్లో తొలుత ఉదయం 5.30గంటలకు సూర్యప్రభవాహనం, ఉదయం9గంటలకు చిన్న శేషవాహనం, 11గంటలకు గరుడవాహనం, మధ్యాహ్నం 1గంటకు హనుమంత వాహనం, మధ్యాహ్నం 2గంటలకు స్వామివారి చక్రస్నానం, సాయంత్రం4 గంటలకు కల్పవృక్షవాహనం, సాయంత్రం 6గంటలకు సర్వభూపాలవాహనం, రాత్రి 8గంటలకు చంద్రప్రభవాహనం ఊరేగుతాయి. ఈ వాహనాలను మలయప్పస్వామిఅధిరోహించి భక్తులను కటాక్షిస్తారు.

కొండపై తగ్గిన భక్తులు

తిరుమల,జనవరి 16 ప్రభాతవార్తప్రతినిధి: సంక్రాంతి పండుగ సెలవులు, వరుసవారాంతపుసెలవుల నేపథ్యంలో తిరుమలలో మంగళవారం సాయంత్రానికి భక్తులు తగ్గుముఖం పట్టారు. గతమూడురోజులు భక్తులు తిరుమలకు చేరుకోవడంతో కంపార్టుమెంట్లునిండిపోయి లైన్లు రోడ్డుపైకి చేరాయి. మంగళవారం సాయంత్రానికి భక్తులు తగ్గారు. సాయంత్రానికి 6గంటలకు వైకుంఠం-2లోని 4కంపార్టుమెంట్లలో భక్తులు వుంటూ 4గంటలు సమయం పడుతోంది. సాయంత్రం 6గంటలవరకు సుమారు 52,962 వేలమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అర్ధరాత్రికి 72వేలమంది భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.21కోట్లు రూపాయలు లభించింది.



అంగరంగ వైభవంగా శ్రీకాళహస్తీశ్వరుని గిరిప్రదక్షిణం

శ్రీకాళహస్తి, జనవరి 16 ప్రభాతవార్త: చిత్తూరుజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి శోభ చోటు చేసుకుంటుంది. వచ్చే నెల ప్రారంభమయ్యే మహాశివరాత్రికి స్వామి అమ్మవార్ల గిరిప్రదక్షిణలో కైలాసగిరుల్లో వెలసిన ముక్కోటి దేవతలకు ఆహ్వానంగానే సంక్రాంతి పండగలోని కనుమ రోజు గిరి ప్రదక్షిణ నిర్వహిస్తారు. ఈ నేపధ్యంలో మంగళవారం సోమాస్కందమూర్తిగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరుడు ఓ పల్లకిలో మరో పల్లకిలో దేవేరి జ్ఞాన ప్రసూనాంబ రాగా అంగరంగ వైభవంగా నిరాడంబరంగా గిరి ప్రదక్షిణ సాగింది. ఉత్సవంతో పాటు ఆలయ ఇఒ డి.భ్రమరాంబ వెంటరాగా సిబ్బంది పాల్గొన్నారు. టెంపుల్ సూపరింటెండెంట్ లోకేష్‌బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం వారి సిబ్బంది వెంటరాగా ముందుకు సాగింది. నాలుగు మాడావీధుల్లో స్వామి అమ్మవార్లు భక్తుల హారతులందుకొని ముందుకు సాగారు.

వెంట వచ్చిన నీలకంఠేశరస్వామి: ఆలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామంలో నీలకంఠేశ్వరస్వామిల కైలసగిరిల ప్రదక్షిణం అంగరంగవైభవంగా నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరస్వామి అమ్మవార్ల గిరిప్రదక్షిణం నిర్వహించడం ఆనవాయితీ. అనుబంధ ఆలయం అయిన ఊరందూరునుంచి ప్రతి ఏడాది వచ్చే అన్నపూర్ణసమేత నీలకంఠేశ్వరస్వామిల గిరి ప్రదక్షిణం అంగరంగవైభవంగా ఏర్పాటు చేశారు. ఉదయం ఊరందూరు గ్రామంలో స్వామి అమ్మవార్లకు ఆలయ అర్చకులు జనార్ధన్ శర్మ అఖండ హారతిని ఇచ్చారు. మాజీ శ్రీకాళహస్తి మండలాధ్యక్షుడు, మంత్రి గోపాలకృష్ణారెడ్డి సోదరులు బొజ్జల హరినాధ్‌రెడ్డి వెంటరాగా మేళతాళాలు, తప్పెట్ల మోతతో భారీ ఎత్తున బాణసంచాను కలుస్తూ ప్రారంభించారు. పట్టణంలో స్వామిఅమ్మవార్లకు భక్తులు అఖండ హారుతులుఇచ్చారు. స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షిణతో సుమారు 23 కిలో మీటర్లు 15 గ్రామాల ప్రజలు పరవశించారు. పులకరించి దర్శించుకున్నారు.

వాడ వాడల్లో విశేష హారతులు: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాల్లో కనుమ సందర్భంగా నిర్వహించే గిరిప్రదక్షిణ ఎంతో ప్రాశస్త్యాన్ని కల్గి ఉంది. ఈ ఉత్సవం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణగా చెప్పవచ్చు. ఈ గిరిప్రదక్షిణలో వేలాది మంది భక్తులు సుమారు 23 కిలో మీటర్లు నడచి వెళ్ళటం విశేషం. పట్టణంలోని అడుగుడుగునా భక్తులు హారతులిచ్చారు. తేరువీధిలోని అలయ ప్రధానార్చకులు స్వర్గీయ అయ్యావుగురుకుల్ అనే బాబూ గురుకుల్, ఎస్ఎంకె సదాశివగురుకల్ ఇళ్ళ వద్ద ఉత్సవాన్ని ఆపి విశేష హారతులిచ్చారు. జయరామారావువీధి, వెలమపాళెం వద్ద మహిళలు భారీ సంఖ్యలో స్వామి అమ్మవార్లకు హారతులిచ్చారు.


గిరిప్రదక్షిణకు బయలుదేరిన స్వామిఅమ్మవార్లతో ఇఒ డి.భ్రమరాంబ

దుర్గమ్మను దర్శించుకున్న దినేష్ కుమార్

విజయవాడ (ఇంద్రకీలాద్రి), జనవరి 16, ప్రభాతవార్త దుర్గమ్మను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ సతీ సమేతంగా మంగళవారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ఇన్‌చార్జి ఇఒ వైవి అనురాధ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు.

దావోస్ వీధుల్లో ఎపిప్రచార రథం

అమరావతి, జనవరి16 ప్రభాతవార్త: దావోస్ వీధుల్లో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతి రథం పయనిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు గల సానుకూల అంశాలను దావోస్ ప్రజలకు సవివరంగా వివరిస్తూ ముందుకు సాగుతోంది. ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు కోసం దావోస్ నగరంలో ఈ ప్రచార వాహనం కదులుతుంది.

దళితులపై ఆగడాలను అరికట్టండి
నవంబర్ 20న ఢిల్లీలో ధర్నా

విజయవాడ సిటీ, జనవరి 16, ప్రభాతవార్త: రాష్ట్రంలోనూ, దేశంలోనూ దళిత, బహుజనులు, మైనార్టీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని లేకుంటే ఉద్యమాలకు సిద్దంగా వున్నామని రాజారత్నం అంబేద్కర్ హెచ్చరించారు. మంగళవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో అధికారంలో వున్న బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో అధికారంలో వున్న తెలుగుదేశం ప్రభుత్వాలు ఒక పథకం ప్రకారం దళితులపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

నిందితులను అరెస్టు చేయాలి: పెదగొట్టిపాడు లో జనవరి 1 నూతన సంవత్సరం రోజున దళితులపై దాడులకు తెగబడ్డ వారిని అరెస్టు చేయాలని సమతాసైనిక్‌దళ్ నేషనల్ జనరల్ సెక్రటరీ మారుమూడి విక్టర్ ప్రసాద్ డిమాండ్ చేశారు.

నవంబర్ 20న ధర్నా: నవంబర్ 20న జంతర్ మంతర్ వద్ద 5 లక్షల మందితో ధర్నా నిర్వహిస్తామని రాజారత్నం అంబేద్కర్ తెలిపారు. దళితులపై నిరంకుశంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నిరసనలో దళితులు, మైనారిటీలు, బహుజనులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

కలకలం రేపుతున్న దేవాదాయశాఖ ఇఒశ్రీనివాసులు సస్పెన్షన్

- ఉన్నతాధికారుల ఫిర్యాదుతో నేడో రేపో కేసు నమోదు? - ఆలయాల పేరుతో విరాళాలు తీసుకుని స్వాహా..!

మడకశిర టౌన్, జనవరి 16 ప్రభాతవార్త: దేవాలయాల పరిరక్షణ, అభివృద్ధి కోసం పాటుపడాల్సిన దేవాదాయశాఖ అధికారులు అవినీతికి పాల్పడుతూ అటు భక్తులనే కాకుండా భగవంతుని కూడా మోసం చేసేందుకు వెనుకాడడం లేదు. ఇదే కోవలో మడకశిర నియోజకవర్గంలోని భక్తరహళ్ళి, జిల్లడగుంట దేవాలయాల ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న శ్రీనివాసులు నిబంధనలకు విరుద్ధంగా భక్తులతో విరాళాలు సేకరించి దుర్వినియోగం చేశారని ఆశాఖ ఉన్నతాధికారులు సస్పెన్షన్ చేయడం, పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేయడం కలకలం రేపుతోంది. ఫెవికాల్ వీరుడిలా హిందూపురం ప్రాంతంలోనే దశాబ్దాలుగా ఇఒగా పనిచేస్తూ ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులకు భజన చేస్తూ పబ్బం గడుపుకుంటున్నాడని గతంలో కూడా తీవ్ర విమర్శలు వచ్చాయి. ఆధ్యాత్మికంగా విరాజిల్లుతూ భక్తుల కోర్కెలు తీరుస్తూ ఆరాధ్యదైవంగా వెలుగొందుతూ వస్తున్న జిల్లడగుంట ఆంజనేయస్వామి, ఈ నేపథ్యంలోనే విలాస జీవనానికి అలవాటు పడిన పలువురు దేవాలయాల విస్తరణ అధికారులు(ఇఒ) ఇక్కడ పదవులు వెలగబెట్టుకోవడానికి అధికారంలో ఉండే నేతల చెంతకు వెళ్లి విధులు నిర్వర్తించేలా తమ పనులు చక్కబెట్టుకుంటూ వస్తున్నట్లు కూడా ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ నేపథ్యంలో గత ఏడాది భక్తరహళ్ళి గర్భగుడి అభివృద్ధి కోసం విరాళాల సేకరణ రహస్యంగా చేపట్టాడు. భక్తుల నుంచి వచ్చే ఒక్కరూపాయి కూడా హుండీలోనే వేయాలని తద్వారా దేవాదాయశాఖకు చెందుతుందని ఆలయాల్లో మనం బోర్డులు చూస్తుంటాం.. సాక్షాత్తు ఆ శాఖ అధికారే తమ శాఖ ఉన్నతాధికారులకు పంగనామాలు పెట్టి ఏకంగా రశీదు పుస్తకాలను ముద్రించుకుని జనం నుంచి డబ్బును వసూళ్లు చేసిన ఉదంతం వెలుగు చూసింది. గత ఏడాది మార్చి నుంచి వసూళ్లకు దిగగా అదే ఏడాది ఆగస్టులో ఓ భక్తుడు ఉన్నతాధికారులకు దీనిపై ఫిర్యాదు చేయడంతో భాగోతం వెలుగులోకి వచ్చింది. దీనిపై తీవ్రంగా స్పందించిన అధికారులు శ్రీనివాసులను నిలదీయడంతో సెప్టెంబర్ నెలలో దేవాదాయశాఖ ఖాతాలో రూ.73 వేలు మాత్రమే జమ చేసినట్లు సమాచారం. అసలు ఎంత సేకరించాడన్న విషయం ఇప్పటికీ లెక్క తేలలేదు. కాగా దేవాదాయశాఖలో కొందరు అధికారులకు మామూళ్ల చేరవేతతో సంబంధాలు ఉన్నాయని వారు లోపాయికారిగా ఇతనికి అండగా నిలుస్తున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీయకుండా పోలీసులు నిస్వార్థంగా విచారణ చేపట్టి భక్తుల విశ్వాసానికి ప్రాధాన్యత ఇస్తూ న్యాయం చేకూరుస్తారా లేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారికి అండగా నిలుస్తూ వస్తున్న కొందరి నేతల మాటలకు తలొగ్గి కేసు నీరుగారుస్తారా అన్నది చర్చనీయాశంగా మారింది.


భక్తరహళ్ళిలో వెలసిన ఆలయం

పక్కీర్‌పల్లె చెరువులో ముగ్గురు గల్లంతు

ఒకరు మృతి - ఇద్దరి కోసం గాలింపు

కడప క్రైం, జనవరి 16 ప్రభాతవార్త : కడప నగరం రిమ్స్ పోలీసు స్టేషన్ పరిధిలోని పక్కీర్‌పల్లె చెరువులో ముగ్గురు వ్యక్తులు గల్లంతు కాగా వారిలో ఒకరు ఈడిగ వీరయ్య (26) మృతి చెందగా, మరో ఇద్దరు గల్లంతు అయ్యారు. వారి కోసం పోలీసు బలగాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతున్నారు. స్థానికుల సమాచారం మేరకు సంక్రాంతి పండుగ చివరు రోజు కనుమ పండగలో భాగంగా పక్కీరు పల్లె చెరువు వద్ద కంపచెట్లలో కొంత మంది పేకాట ఆడుతున్నట్లు సమాచారం. అయితే పేకాట ఆడుతున్న సమయంలో బ్లూకోట్ పోలీసులు సైరన్ మోగిస్తూ రావడంతో పేకాట ఆడుతున్న వ్యక్తులు పరారైనట్లు సమాచారం. పరారైన వ్యక్తుల్లో ముగ్గురు చెరువులోకి దూకారు. వీరిలో ఈడిగ వీరయ్య అనే వ్యక్తి మృతి చెందగా మిగతా ఇద్దరు బాష, రవిలు గల్లంతు అయినట్లు సమాచారం. వారి కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు.

ఈ సంఘటన జరిగిందని తెలియగానే ఫైర్ ఇంజన్, పోలీసు రక్షక వాహానాలు, వన్‌టౌన్, టూటౌన్, చిన్నచౌకు, రిమ్స్ స్టేషన్ పోలీసు అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని పరిసరాలను పరిశీలించారు. కాని రిమ్స్ పోలీసు స్టేషన ఎస్.ఐ. అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈడిగ వీరన్న, భాష, రవిలు బహిర్భూమికి వెళ్ళారని వారు కాలు జారి చెరువులో పడ్డారని ఈడిగ వీరన్న భార్య చంద్రకళ పిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

విశాఖ జిల్లాలో గొర్రెలు, మేకలకు పెళ్లి


గొర్రెలు, మేకలకు పెళ్లిల్లు జరిపిస్తున్న కుల పెద్దలు

రావికమతం (విశాఖపట్నం), జనవరి 16, ప్రభాతవార్త: కనుమ పండగ రోజున మండలంలో గొల్లలపాలెం గ్రామంలో గొర్రెలు, మేకలు పెళ్లిల్లతో గ్రామంలో సందడి నెలకొంది. రాష్ట్రమంతా సంక్రాంతి సంబరాలు జరుపుకుంటుండగా ఆ గ్రామ యాదవులు మాత్రం మూగజీవాలైన గొర్రెలు, మేకలకు వివాహాలు జరిపించే పనిలో వున్నారు. ఆ గ్రామ పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాన్ని యాదవులు ఇప్పటికీ కొనసాగిస్తున్నారు. మూగజీవాలకు పెళ్లిల్లు జరిపిస్తే గొర్రెలు, మేకలు వృద్ధి చెందుతాయన్నది నమ్మకం. కనుమ పండగ రోజున వేకువజామునే లేచి మహిళలు తమ ఇళ్లను శుద్ధి చేసుకుని పసుపు, కుంకుమలతో పొలాల్లోకి గొర్రెలు, మేకల వద్దకు తరలివెళ్లారు. వివాహ తంతు మాత్రంగానే ముందుగా మందలోని కన్నెగొర్రె, పొటేళ్లను సిద్ధం చేసి వాటిని ఒక చోటకు చేర్చారు.

ఆడ, మగ గొర్రెలకు మధ్యలో పేరంటాలుగా మరో గొర్రెను వుంచి అప్పటికే సిద్ధం చేసిన బాసికాలను ఆడగొర్రె లేదా మేక మెడకు పొట్టేలు కొమ్ముకు కడతారు. అనం తరం యజమాని తాళి కట్టి అక్షితలు వేస్తారు. వివాహం అయిన తర్వాత గొర్రెలు, మేకలు యొక్క చెవి, తోక ముక్కలను కోసి వాటిని బుట్టలో వేసి పాలుపోసి ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ విధంగా చేయడం వల్ల సంతతి వృద్ధి చెందు తుందన్నా ఆ గ్రామ యాదవ సంఘ నాయకుడు మచ్చా సూర్య నారాయణ తెలిపారు.

బీరు తయారీకి చేరుతున్న పేదల బియ్యం

పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా కిలో ఒక రూపాయికే పంపిణీ అవుతున్న బియ్యం బీరు పరిశ్రమలకు ముడి సరుకుగా వినియోగమవుతున్న ఉదంతాలు బయట పడుతున్నాయి. కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల్లోని బీరు తయారీ పరిశ్రమ ఈ చౌకబియ్యాన్ని తమ ముడిసరుకుగా వినియోగిస్తున్నాయి. మార్కెట్లో కిలో 50 రూపాయలకు బియ్యాన్ని కొనేబదులు బ్రోకర్లద్వారా రేషన్‌బియ్యాన్ని కిలో 30 రూపాయల వంతున కొనుగోలు చేస్తున్నారు. రేషన్ డీలర్లు, పౌరసరఫరా సంస్థ గొడౌన్ల నిర్వాహకులు రైస్ మిల్లర్లు ఈ సబ్సిడీ బియ్యం మళ్లింపులో కీలక పాత్ర వహిస్తున్నారు. నాగర కర్నూల్ ప్రాంతంలో పౌర సరఫరాల విభాగం విజిలెన్స్ టీమ్‌లు ఇటీవల రైస్ మిల్లులపై దాడులు జరిపినప్పుడు ఈ అక్రమ బాగోతం గుట్టు రట్టయింది. ప్రజా పంపిణీ సబ్సిడీ బియ్యం ఎంత పెద్దమొత్తంలో బీరుకంపెనీలకు సరఫరా అవుతోందో బట్టబయలయింది. ఈ విధంగా బియ్యాన్ని అక్రమంగా తరలించే రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకొని వారి ఆస్తులను స్వాధీనం చేసుకొని తగిన చర్యలు చేపట్టనున్నట్టు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విధంగా ప్రభుత్వానికి వాటిల్లిన నష్టాన్ని భర్తీ చేసుకోనున్నది. నాగర్ కర్నూల్‌లో రెండు రైస్ మిల్లులపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి, గత ఏడాది హైదరాబాద్ లోని అన్ని రేషన్‌షాపుల్లో పైలట్

> మార్కెట్లో కిలో 50 రూపాయలకు బియ్యాన్ని కొనేబదులు బ్రోకర్లద్వారా రేషన్‌బియ్యాన్ని కిలో 30 రూపాయల వంతున కొనుగోలు చేస్తున్నారు. రేషన్ డీలర్లు, పౌరసరఫరా సంస్థ గొడౌన్ల నిర్వాహకులు, రైస్ మిల్లర్లు ఈ సబ్సిడీ బియ్యం మళ్లింపులో కీలకపాత్ర వహిస్తున్నారు. నాగర్‌కర్నూల్ ప్రాంతంలో పౌర సరఫరా విభాగం విజిలెన్స్ టీమ్‌లు ఇటీవల రైస్ మిల్లులపై దాడులు జరిపినప్పుడు ఈ అక్రమ బాగోతం గుట్టు రట్టయింది. ప్రజాపంపిణీ సబ్సిడీ బియ్యం ఎంత పెద్దమొత్తంలో బీరుకంపెనీలకు సరఫరా అవుతోందో బట్టబయలయింది.



స్కీంగా 'ఇ.పాస్' పద్ధతి ప్రవేశపెట్టినందున డీలర్లు ప్రజాపంపిణీ బియ్యాన్ని దారి మళ్లించడం కష్టమని, ఈ విధానాన్ని అన్ని జిల్లాలకు వర్తింపచేస్తామని సివిల్ సప్లయిస్ కమిషనర్ సివి ఆనంద్ పేర్కొన్నారు. ఇ పాస్ విధానం వల్ల ఎలాంటి అక్రమాలకు వీలుపడదని ముందుగానే భావించి కొంతమంది అక్ర మార్కులు గొడౌన్ల, రైస్ మిల్లుల్లోని బియ్యం నిల్వ లను అక్రమ మార్గంలో మళ్లించడానికి ప్రయత్ని స్తున్నారని, ఇలాంటి అక్రమాలపై తమకు సమగ్రసమాచారం అందిందని తెలిపారు. ఈ మేరకు విజిలెన్స్ దాడులు జిల్లాల్లో జరిగాయని చెప్పారు. అధికారులను గందరగోళ పర్చడానికి కొంతమంది మిల్లర్లు తమ మిల్లుల పేర్లను మార్చడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. సివిల్‌సప్లయిస్ విభాగంలోని కొంతమంది లంచగొండి అధికారులు జిల్లాల్లోని రైస్ మిల్లర్లతో చేతులు కలిపి ప్రజాపంపిణీ బియ్యాన్ని సులువుగా పక్కదారి పట్టించగలుగుతున్నారు. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు విపరీతంగా నష్టం వస్తోంది. పేదలకు అందవలసిన ఈ బియ్యం వారికి దక్కకుండా దళారులైన మోసగాళ్లకు లాభాల పంట పండస్తోంది. రైస్ మిల్లుల్లోని బియ్యం నిల్వలకు, పిడఎస్‌గొడౌన్ల లోని బియ్యం నిల్వలకు ఎక్కడా పొంతన లేకపోతున్నా పౌరసరఫరాల శాఖ సిబ్బంది కొందరు గొడౌన్ ఇన్‌చార్జీలతో మిల్లు యాజమాన్యాలతో కుమ్మక్కయి అక్రమ బాగోతాన్ని యధేచ్ఛగా సాగిస్తున్నారు. ఉన్నతాధికార వర్గాలకు ఈ విషయం తెలియకుండా జాగ్రత్త పడుతున్నారు. ఇవన్ని తెలిసి సివిల్ సప్లయిస్ కమిషనర్ హైదరాబాద్ నుంచి ప్రత్యేక నిఘా బృందాలను పంపి రైస్ మిల్లుల పై దాడులు చేయించారు. దీంతో కొన్నాళ్లుగా సాగుతున్న అక్రమాలన్నీ వెలుగులోకి వచ్చాయి. ఇటువంటి స్కామ్‌కు సహకరించాడన్న అభియోగంపై నాగర్‌కర్నూల్ లోని గొడౌన్ ఇన్‌ఛార్జీని తక్షణం సస్పెండ్ చేశారు. సివిల్‌సప్లయి అధికారులు కొందరు, మిల్లర్లతో చేతులు కలిపి పి డిఎస్ తం కూడా బయట పడింది. నాగర్‌కర్నూల్ జిల్లా లోని రెండు మిల్లుల నుంచి దారి మళ్లించిన పిడిఎస్ బియ్యం నిల్వలను మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్జర్ల గొడౌన్‌లో నిల్వ చేసినట్టు విజిలెన్స్ దాడుల్లో బయట పడింది. ఇదే బియ్యాన్ని రీసైకిల్ చేసి తిరిగి ప్రభుత్వానికి విక్రయిస్తున్నారు. 50 కిలోల బస్తా వంతున 1080 బస్తాలను ఈ పద్ధతిలో అమ్ముతున్నారు. కొంత పిడిఎస్ బియ్యం గన్నీ సంచుల్లో నింపుతున్నందున, ఇదే విధంగా ఇతర గన్నీ సంచుల్లో ఈ విధంగా నింపి ఎవరికీ అనుమానం రాకుండా రవాణా చేస్తున్నారు. సిరిసిల్ల జిల్లాలో జరిగిన దాడుల్లో ఏ మాత్రం నాణ్యత లేని బియ్యాన్ని మిల్లర్లు ప్రజా పంపిణీకి సరఫరా చేస్తున్నారని వెల్లడయింది. సరఫరాచేసే బియ్యంలో 10 శాతం మాత్రమే నూకలు ఉండవచ్చని నిబంధనలు చెబుతున్నాయి. కానీ దీనికి బిన్నంగా 35శాతం నూకలున్న బియ్యాన్నే సరఫరా చేస్తున్నట్టు దాడుల్లో బట్టబయలయింది. ఇదే విధంగా పౌల్ట్రీ ఫారాలకు, పౌల్ట్రీ దాణా పరిశ్రమలకు కుడా సబ్సిడీ బియ్యం చేరుతున్నట్టు వెల్లడయింది.

-వార్త రీసెర్చ్ డెస్క్

సచివాలయం పరిధిలో ఆంక్షలు

ఉల్లంఘిస్తే కఠిన చర్యలు :పోలీసు కమిషనర్ వివి శ్రీనివాస్‌రావు

హైదరాబాద్,జనవరి 16, ప్రభాతవార్త;నగరంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సచివాలయం పరిధిలో ప్రత్యేక ఆంక్షలు విదిస్తున్నట్లు నగర పోలీసు కమిషనర్ వివి శ్రీనివాస్‌రావు మీడియాకు తెలిపారు. సైఫాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సచివాలయం చుట్టు ప్రక్కల మూడు కిలోమీటర్ల పరిధిలో ఏ విదమైన సభలు, సమావేశాలకు అనుమతి లేదని వారు తెలిపారు. ఐదుగురు అంతకన్న ఎక్కువ మంది గుమిగూడరాదు. ఎలాంటి ఆయుదాలు దరించరాదు, బ్యానర్లు, ప్లకార్డులు,హానికలిగించే వస్తువులను ఏవి తీసుకోని వెళ్లరాదు, స్పిచ్, స్లోగన్స్ ఇవ్వరాదు ,దర్నాలు ,నిరసన కార్యక్రమాలకు అనుమతి లేదు. ఏ విదమైన దర్నాలైనా నరిసన కార్యక్రమాలు ఉంటే తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవల్సి ఉంటుందని పోలీస్‌కమిషనర్ వివరించారు. బహిరంగ ప్రదేశాలు,రహదారులపై శాంతి బద్రతలకు ,ప్రజలకు అసౌకర్యం కలిగించె వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో ప్రజాసంక్షేమం శాంతిబద్రతలను కాపాడడానికి సెక్షన్22(1)కింద హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్ కింద 1348పాస్లి (నాయిస్)(ఎ) ఎఫ్ 22(2)కింద నిషేద ఉత్తర్వులను జారి చేస్తున్నారు. కాగా ఈ ఆంక్షలన ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాగా ఈ ఆంక్షలు 19-01-2018 తేది ఉదయం 6గంటలనుండి 18-03-2018వ తేది వరకు ఈ ఆంక్షలు అమలులో ఉంటాయని తెలిపారు.

అణగారిన వర్గాలకు రిజర్వేషన్ ఫలాలు దక్కాలి :మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు

సైదాబాద్, జనవరి 16 ప్రభాతవార్త: అణగారిన వర్గాలకు రిజర్వేషన్ ఫలాలు దక్కినప్పుడే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కన్న కలలు నెరవేరుతాయని మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు అన్నారు. చంచల్‌గూడ జైలులోని మందకృష్ణ మాదిగను పరామర్శించిన అనంతర ం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన ఎస్‌సి వర్గీకరణ తీర్మాణం ఆంధ్రప్రదేశ్‌కు కూడా వర్తిస్తుందని అన్నారు. ఎస్‌సి వర్గీకరణ విషయంలో కేంద్రం చొరవ తీసుకుని పార్లమెంటులో బిల్లు పెడితే తాము సహకరిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



మంగళ వారం మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి రావెల కిషోర్‌బాబు

ఇప్పటికే చెప్పడం జరిగిందని, దానికి తామంతా కట్టుబడి ఉన్నామని అన్నారు. మాదిగల కోసం గత 23 సంవత్సరాలుగా నిరంతర పోరాటం చేస్తున్న మందకృష్ణకు మద్దతుగా ఆయనను తాను కలవడం జరిగిందన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో రెండు సార్లు ఎస్‌సి వర్గీకరణ తీర్మాణం చేయడం జరిగిందన్నారు. నూతనంగా ఏర్పడిన తెలంగాణాలో తీర్మాణం ప్రతిపాదించాల్సిన అవసరం ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్ర తీర్మాణం ఆంధ్ర ప్రదేశ్‌కు వర్తిస్తుంది కాబట్టి కొత్తగా మరోసారి తీర్మాణం చేయాలా వద్దా అన్న విషయం ఆంధ్ర ప్రదేశ్‌లో పరిశీలనలో ఉందన్నారు. చంద్రబాబు నాయుడు మొదటి నుంచి వర్గీకరణకు మద్దతుగా నిలిచారని అన్నారు. రెండు రాష్ట్రాల్లోని మాదిగలే కాకుండా దక్షిణ భారతంలోని షెడ్యూల్డ్ కుల్లాలోని ఉప కులాలు వర్గీకరణను కోరుకుంటు న్నాయని అన్నారు. ఉత్తర భారతంలో రిజర్వేషన్ల ఫలాలు దక్కని ఉపకులాల వారు కూడా వర్గీకరణను కోరుకుంటున్నారని అన్నారు. ఇప్పటికే పంజాబ్, హర్యాణాలలో వర్గీకరణ జరిగిందన్నారు. దేశ వ్యాప్తంగా రిజర్వేషన్ల ఫలితాలు, ఫలాలు అనేక కులాలకు అందడం లేదన్నారు. దేశ వ్యా ప్తంగా వర్గీకరణ కోసం జరుగుతున్న ఉద్యమాలను ఒకే వేదికపై తీసుకురావడానికి మందకృష్ణ ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

బెనజీర్‌ను హత్య చేసింది మేమే : పాక్ తాలిబన్ గ్రూప్

-పుస్తకాన్ని విడుదల చేసి ప్రకటించుకున్న తాలిబన్లు

-బెనజీర్ అమెరికాకు తొత్తుగా ఉండేవారని ఆరోపణ

-ముజాహిద్దీన్-ఇ-ఇస్లామ్‌పై దాడి చేస్తారనే హత్య

-ఇద్దరు ఆత్మాహుతి దళ సభ్యులు పాల్గొన్నారని ప్రకటన



పాకిస్థాన్ మాజీ ప్రధాని బెనజీర్ భుట్టో

కరాచీ(పాకిస్థాన్),జనవరి16,ప్రభాతవార్త:2007లో పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి బెనజీర్ భుట్టోను తామే చంపినట్లు అగ్ఘనిస్థాన్ తాలీబాన్లు దాదాపు దశాబ్దం తార్వాత ప్రకటించుకున్నారు. అప్పట్లో బెనజీర్ అమెరికాకు తొత్తుగా వ్యవహరించేదని,ఆమె తిరిగి అధికారంలోకి వస్తే పాకిస్థాన్‌లోని తాలీబాన్ గ్రూపులను నాశనం చేయాలని చూస్తున్న అమెరికాకు సహాయంచేస్తుందన్న అంచనాకి వచ్చామని..అందుకే తుదముట్టించామని ఆదివారం ఒ పుస్తకాన్ని విడుదల చేస్తూ అందులో ప్రకటించుకున్నారు.తారీక్-ఎ-తాలీబాన్ గ్రూప్‌కు చెందిన అబూ మన్సూర్ ఆసిమ్ ముఫ్తీ రాసిన పుస్తకం గత ఏడాది నవంబరు,30న ప్రచురించారు. అందులో అప్పటివిషయాలను ప్రస్తావిస్తూ.. ఆత్మాహుతి దళానికి చెంది బిలాల్,ఇక్రముల్లాలు బెనజీర్‌ను బాంబులతో ఆత్మాహుతికి పాల్పడి చంపివేసారని వివరించారు. పాకిస్థాన్‌లోని ముజాహిదీన్-ఇ-ఇస్లామ్ అతిపెద్ద తాలీబాన్ల గ్రూప్. అమెరికా ఒత్తిడితో పాక్‌లోని తాలీబాన్ల గ్రూప్‌లను తుదముట్టించేందుకు బెనజీర్ సిద్ధమయిందని పుస్తకంలో ఆరోపించారు. అందుకే దాడిచేసి చంపామని చెప్పకొచ్చారు.

దేశంలో 1.20 లక్షల కంపెనీల రద్దు

కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ వెల్లడి

న్యూఢిల్లీ,జనవరి16: నిబంధనలు పాటించనికారణంగా దేశవ్యాప్తంగా 1.20 లక్షల కంపెనీలను అధికారిక రికార్డులనుంచి తొలగిస్తున్నట్లు కేంద్రప్రభుత్వంప్రకటించింది. ఈ కంపెనీలద్వారా నిధుల బదిలీ వ్యవహారాలు జరుగుతున్నట్లు గుర్తించినప్రభుత్వం నల్లధన కట్టడికార్యాచరణకు ఈ కంపెనీలను రద్దుచేస్తున్నట్లుప్రకటించింది. ఇప్పటికే 2.26 లక్షల కంపెనీలను రిజిస్టరునుంచి తొలగించామని, ఈ కంపెనీలు సంస్థలనుంచి 3.09 లక్షలమంది డైరెక్టర్లను తొలగించ చడంజరిగిందని లేదా వారిని అనర్హులుగాప్రకటించామని కేంద్రంప్రకటించింది. తాజాగా మరో 1.20 లక్షల కంపెనీలను తొలగించాలనినిర్ణయించింది. గత వారంలో జరిగిన అత్యున్నతస్థాయి సమీక్షలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తేలింది. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ సహాయ మంత్రి పిపిచౌదరి ఈ సమావేశాన్ని నిర్వహించారు. రికార్డులప్రకారం నడుచుకోని కంపెనీలను రిజిస్టరునుంచి తొలగించే కార్యక్రమంవెంటనే చేపట్టాలని ఆదేశించారు. కార్పొరేట్‌మంత్రిత్వశాఖ నిబంధనల ప్రకారం విభిన్న కారణాలపై 1.20 లక్షలకంపెనీలను రద్దుచేయాలని మంత్రిత్వశాఖ నిర్ణయించింది. డిసెంబరు చివరివరకూ 2.26 లక్షలకంపెనీలను రిజిస్టర్లనుంచి తొలగించామని అంటే వీటిని పూర్తిగా రద్దుచేసినట్లు మంత్రిత్వశాఖ ప్రకటించింది. అక్రమ నిధుల రాకపోకలను కట్టడిచేసేందుకే ఈనిర్ణయం తీసుకున్నట్లు చెపుతోంది. మొత్తం 1157 కేసులను ఎన్‌సిఎల్ టిలో దాఖలుచేసామని అన్నారు. మొత్తం కేసుల్లో 180 కంపెనీలపై ఎన్‌సిఎల్‌టి ఉత్తర్వులు జారీచేసిందని, 128 కంపెనీలు ఇప్పటికే పునరుద్ధ రణజరిగి సంబంధిత రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ చట్టంపరిధిలో నియమనిబంధనలను అనుసరించి రిజిష్టరు చేసుకున్నాయన్నారు. ఇక992క ఒర్టుకేసులకు సంబంధించి డైరెక్టర్లపైఅనర్హత వేటు వేసే కేసులు వివిధ హైకోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయని,వీటిలో 190 కేసులను ఇప్పటికే పరిష్కరించినట్లు కార్పొరేట్ వ్యవహారాలశాఖ వెల్లడించింది. మంత్రిత్వశాఖలో జాప్యానికి గలకారణాలను అన్వేషించేందుకే వెనువెంటనే ప్రాధాన్యత క్రమంలోచర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది. మార్చి 31వ తేదీవరకూ కాండొనేషన్ ఆఫ్ డిలేస్కీం అమలులో ఉంటుందని కంపెనీలు ఈలోపు తమతమ రిటర్నులు దాఖలుచేసుకోవాలిస ఉంటుందని మంత్రిత్వశాఖ వెల్లడించింది. అనర్హత వేటు వేసిన తర్వాతనే కంపెనీలు స్పందిస్తున్నాయని, ఇపుడిపుడే మరిన్ని ఎక్కువ కంపెనీలు తమ వార్షిక రిటర్నులు దాఖలుచేసేందుకు ముందుకువస్తున్నట్లు తెలిపారు. ఎంసిఎ21కింద ఈ రిటర్నులు దాఖలుచేయాలిస ఉంటుంది. కంపెనీలుచట్టంప్రకారం ఎంసిఎ21 పోర్టల్‌పై దాఖలుచేయాల్సి ఉంటుంది. కంపెనీల డైరెక్టర్లు, కంపెనీ కార్యదర్శులకు నిర్దిష్టమైన గడువులోపు రిటర్నులు దాఖలుచేయాలని సందేశాలు పంపిస్తున్నట్లు తెలిపారు. అనవసర లిటిగేషన్, ప్రాసిక్యూషన్‌ను తగ్గించేందుకు ఈచర్యలు దోహదం చేస్తాయన్నారు. ఇన్వెస్టర్లకు నమ్మకం, విశ్వాసం పెంచేందుకు తమ మంత్రిత్వశాఖ కార్పొరేట్ సుపరిపాలనను ఖచ్చితంగా అమలుచేస్తున్నదని అన్నారు. నవీన భారతావనికి పారదర్శకమైన, బాధ్యతాయుతమైన సుపరిపాలన వ్యవస్థ ఆర్థికవృద్ధికి దోహదంచేస్తుందని మంత్రి పిపిచౌదరి అన్నారు.

హాజ్ సబ్సిడీ రద్దు పై ఒవైసీ స్పందన

అతిగా ప్రచారం చేస్తున్న మోడీ సర్కార్

తన ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని డిమాండ్

హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త : హాజ్ సబ్సిడీని రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై ఎంఐఎం అధినేత, పార్లమెంటు సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. హాజ్ సబ్సిడీని రద్దు చేసినట్లే హిందూ మేళాలు, ఆలయాలకు ఇచ్చే నిధులను కూడా నిలుపుదల చేస్తారా అని ఆయన ప్రశ్నించారు. లక్షల కోట్ల బడ్జెట్‌లో హాజ్ యాత్రీకులకు ఇచ్చే సబ్సిడీ కేవలం 200 కోట్లు అని దీనిపై మోడి ప్రభుత్వం అతిగా ప్రచారం చేస్తోందని విమర్శించారు.

రద్దు చేసిన సబ్సిడీ మేరకు వచ్చే బడ్జెట్‌లో మైనారిటీ విద్యకు కేటాయిస్తారా అని ఆయన ప్రశ్నించారు. హాజ్ సబ్సిడీని 2022 వరకు ఎత్తివేయాలని సుప్రీం కోర్టు గతంలోనే సూచించిందని, అంతకంటే ముందునుంచే హాజ్ సబ్సిడీని రద్దు చేసి ఆ నిధులను ముస్లిం మైనారిటీ పిల్లల చదువులకు ఖర్చు చేయాలని తాము డిమాండ్ చేస్తూ వచ్చామని ఒవైసీ చెప్పారు. డిమాండ్ మేరకు ముస్లిం మైనారిటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ ఇస్తారా అని ఆయన ప్రశ్నించారు. మోడి ప్రభుత్వానికి ఒవైసీ ఈ సందర్భంగా పలు ప్రశ్నలు అడిగారు.

వాటికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 2014లో కుంభమేళాకు కేంద్ర ప్రభుత్వం రూ.1150 కోట్లు ఇచ్చిందని, గుజరాత్‌లో మత బోధకులకు అక్కడి ప్రభుత్వం జీతాలు చెల్లిస్తోందని, 2016లో మధ్యప్రదేశ్ లో మహాకుండ్‌కు 100 కోట్లు ఇచ్చారని, మానవ సరోవర్ యాత్రకు ఒక్కొక్కరికి లక్షన్నర ఇస్తామంటున్నారని, కర్నాటక ప్రభుత్వం నిధులు ఇస్తుందని అన్నారు.

రాజస్తాన్ ప్రభుత్వం దేవాలయాల ఆధునీకరణకు నిధులు ఇస్తోందని అన్నారు. 2017-18ల దేవదాయ శాఖకు రూ.38 కోట్లు ఇచ్చారని హర్యానా ప్రభుత్వ స్వచ్ఛ దేరాకు 1300 కోట్లు ఇచ్చారని వీటన్నింటిని రద్దు చేస్తారా, పార్లమెంటులో చట్టం తెచ్చి అన్నింటిని రద్దు చేస్తారా చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ముస్లిం మైనారిటీల హాజ్ సబ్సిడీ కోసం అతిగా ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని ఆయన కేంద్రాన్ని కోరారు.

సర్పంచ్ పదవి పరోక్ష ఎన్నికకు ప్రభుత్వ కుట్రలు

బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంపల్లి మోహన్‌రెడ్డి

-నూతన పంచాయతీ వ్యవస్థపై మంత్రి వర్గ ఉపసంఘం చర్చలు

-పరోక్ష ఎన్నికలతో అవినీతికి, అవతవకలకు,కక్షలకు చోటు

-వార్డుమెంబర్ల ద్వారా సర్పంచును ఎన్నుకోవటం సరికాదు

-రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ పదవీ ప్రత్యక్ష ఎన్నికలపై పునరాలోచించాలి

శామీర్‌పేట, జనవరి 16, ప్రభాతవార్త:రాష్ట్ర ప్రభుత్వం క్యాంపు రాజకీయాలను ప్రోత్సహించటానికే సర్పంచు పదవికి పరోక్ష ఎన్నికలు నిర్వహించేందుకు కుట్ర పన్నుతున్నట్లు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొంపల్లి మోహన్‌రెడ్డి విమర్శించారు. గ్రామ పంచాయతీ వ్యవస్థలో మార్పులు తీసుకరావటానికి ఏర్పాటు చేసిన మంత్రి వర్గ ఉపసంఘం సిఫారసులు, చర్చలు నూతన పంచాయతీ వ్యవస్థ సర్పంచు పదవికి పరోక్ష ఎన్నికతో అవినీతికి, అవతవకలకు గ్రామ పంచాయతీలు నిలయాలుగా మారే అవకాశం ఉందని ఆయన అన్నారు. సోమవారం శామీర్‌పేట గ్రామ బిజెపి పార్టీ కార్యాలయం వద్ద మకరసంక్రాంతి పండుగ సందర్భంగా శామీర్‌పేట గ్రామ పంచాయతీ సిబ్బంది (వర్కర్స్‌కు) కి ఉచితంగా బట్టలు, నిత్యావసర సరుకులు పండు గకు సరిపడు వాటిని ఆయన విచ్చేసి 27మందికి పంపిణీ చేశారు. శామీర్‌పేట గ్రామ పంచాయతీ సిబ్బంది (వర్కర్స్‌కు) నెలల తరబడి వేతనాలు అందకపోవటంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు గమనించిన శామీర్‌పేట బిజెపి నాయకులు ఆర్‌వి నారాయణ చేయూతతో ఆయన విచ్చేసి వారికి కొత్తబట్టలు, పండుగ సరుకులు ఉచితంగా ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొంపల్లి మోహన్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ గ్రామపంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వటం లేదని, టిడి నిధులు కూడ రాష్ట్ర ప్రభుత్వం వాడుకుని ఆ తరువాత విడుదల చేసిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు నిధులు నేరుగా అందజేస్తుందని అన్నారు. అయితే గ్రామపంచాయతీల వర్కర్స్‌కు,సిబ్బందికి వేతనాలు ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం ఫ్రీజింగ్‌లు నిర్వహించటం జరుగుతుందని అన్నారు. తెలంగాణ వచ్చి మూడున్న సంవత్సరాలు దాటినా ప్రభుత్వంలో మార్పులు రాలేదని, గ్రామపంచాయతీల ఎన్నికలను ప్రత్యక్ష పద్దతిలో కాకుండా సర్పంచు పదవికి పరోక్ష పద్దతిని ఎన్నికలు నిర్వహించాలని భావించటం దారుణమన్నారు. క్యాంపు రాజకీయాలకు ప్రోత్సహించటానికి, ప్రజాస్వామ్య వ్యవస్థను, గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యంను దెబ్బతీయటానికి నూతన పంచాయతీ వ్యవస్థను తీసుకరావటానికి మంత్రి వర్గ ఉపసంఘం నియమితులు కావటం జరిగినట్లు ఉందన్నారు. సర్పంచు పదవికి ఎన్నికను పరోక్ష పద్దతిలో వార్డు మెంబర్ల మెజార్టీ ఓట్ల ద్వారా సర్పంచును ఎను ్నకునే పద్దతి నిర్వహించాలని భావించటం గ్రామపంచాయతీలు అభివృద్ధి, పరిపాలన పక్షపాత దోరణిలో జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని, సర్పంచు పదవికి ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించటానికి స్పందించాలని మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజలకు మోసపూరిత వాగ్దానాలు చేస్తూ దాట వేస్తూ అవి అమలు చేకుండానే కొత్త వాగ్దానాలు చేయటం టిఆర్‌ఎస్ ప్రభుత్వ ఘనత అని ఖయన ఎద్దేవా చేశారు. కులవృత్తులకు ఆశలు పెడుతూ గొర్రెలు, చేపలు పంపిణీలో, పేద, బడుగులకు ఉచితంగా పండుగల పేరుతోనాణ్యత లేని చీరలును పంపిణి చేశారు.

వారు పండుగకు వెళ్లారు, వీరు ఇళ్లు చక్కబెట్టారు

తాళం వేసివున్న ఇళ్లను చూసి రెచ్చిపోయిన దొంగలు

పండుగను అవకాశంగా మలుచుకుని చోరీలు

హైదరాబాద్,జనవరి 16 ప్రభాతవార్త:అంతరాష్ట్ర దొంగల ముఠాలు రెచ్చిపోయాయి. వరుస దొంగతనాలతో ప్రజలను భయబ్రాంతులకు గురిచేసిన దొంగల ముఠాలు పండుగ సెలవులను టార్గెట్ చేసి తమ పనికానిచ్చేశారు. నగంలో గత 15రోజుల కాలంలో భారీగా దొంగతనాల కేసులు నమోదయ్యాయిని సమాచారం. దోపిడీ దొంగలు నగరాన్ని టార్గెట్ చేసిన విషయాన్ని పోలీసులు గుర్తించి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినప్పటికి దొంగలు కొందరి ఇళ్లలో దోపిడీ చేసి నగలు, నగదూ దోచుకపోయారు. గత వారం మీర్‌పేట పోలీసుస్టేషన్ పరిధిలోని హస్తినాపురాం అగ్రికల్చర్‌కాలనీలో 8 ఇండ్లకు గొళ్లెంపెట్టి ఒ ప్లాట్‌లో చోరీ చేసి 12తులాల బంగారం, కొంత నగదు ఎత్తుకెళ్లిన ఘటన జరిగి వారం రోజులైనా గడవకముందే, మరోసారి దొంగలు తమ చేతి వాటాన్ని ప్రదర్శించారు. తాజాగా హైదరాబాద్‌లో రెండు రోజుల పరిధిలో 25 ఇళ్లలో దొంగతనాలకు పాల్పడ్డారు. హయత్‌నగర్ మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగలు ఊళ్లకు వెళ్లిన వారి 7 ఇళ్లను తమ టార్గెట్‌గా తమ ప్రతాపాన్ని చూపారు. మరో ఘటనలో కుషాయిగూడలో ఒ ఇంట్లో వాళ్లు నిద్రిస్తుండగానే దొంగలు తమపని కానిచ్చేశారు. రాజెంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 6 ఇళ్లను, కుషాయిగూడ పరిధిలోని 4 ఇళ్లలో దొంతనాలకు పాల్పడ్డారు. మొత్తంగా పండుగ సందర్భంగా ఊరెళ్లిన వారి ఇళ్లను టార్గెట్ చేసి రెండు రోజుల్లోనే 25 మంది ఇళ్లలో దొంగులు పడి ఉన్నదంతా ఊడ్చుకెళ్లారు.

మీర్‌పేటలో ఏకకాలంలో మూడిళ్లలో చోరీ:హైదరాబాద్ మీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో దొంగలు రెచ్చపోయారు.పండుగ సందర్భంగా ఊరుకెళ్లిన వారి ఇళ్లను టార్గెట్ చేసి ఏకకాలంలో మూడిళ్లలో దొంగలు సొత్తును ఎత్తుకెళ్లారు. కాగా రాఘవ నగర్ కాలనీలో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ ఇఇగా పనిచేస్తున్న ఖాసీం ఇంట్లో 30తులాల బంగారం, రూ 4లక్షల నగదును చోరీ చేశారు. అంతెకాకుండా ప్రగతీ నగర్ కాలనీలో నివాసం ఉంటున్నా మీర్‌పేట పోలీసుస్టేషన్ హోంగార్డు మదనాచారి ఇంట్లో 2.5తులాల బంగారం చైన్ రూ.10వేల నగదు చోరీ చేశారు. ప్రగతీనగర్‌లోని ఒ ఆటో డ్రైవర్ శివ ఇంట్లో 2తులాల బంగారం 15వేల నగదు ఎత్తుకెళ్లారు.

కుషాయి గూడలో ఇంట్లో నిద్రిస్తుండగానే చోరీ!

కుషాయిగూడలో ఒ ఇంట్లో వాళ్లు నిద్రిస్తుండగానే దొంగలు లోనికి చొరబడి ఎంచక్క తమ పని కానిచ్చారు. కుషాయిగూడలోని ఎ.ఎస్.రావు నగర్‌లో ఆదిమల్లు అనే వ్యక్తి ఇంట్లో నిద్రిస్తున్నాడు. ఆ సమయంలో దొంగలు చాకచక్యంగా ఆ ఇంటి తలుపు గడియ తొలిగించి లోప



లకి జొరపడ్డారు. కాగా వారి ఇంటినుండి పది తులాల బంగారం ఆభరణాలు, రూ1.20లక్షల నగదును ఎత్తుకెళ్లారు.

మరో ఘటనలో:ఇంట్లో వృద్ధురాలి కళ్లలోకారం కొట్టి, ఆమెను గాయపరిచి నగలు, నగదు చోరీ చేసిన ఘటనను పోలీసులు ఛేదించారు. కాగా ఆఇంటి అల్లుడే ఈ పని చేశాడని నిర్ధారించారు. మంగళవారం పోలీసులు ఈ వివరాలను వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎస్‌ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని తులసీనగర్ నివసించే ఆంటోనమ్మ ఇంట్లో గత నెల 31వ తేదిన చోరీ జరిగింది. ఒ వ్యక్తి ఇంట్లో జొరపడి ఆంటోనమ్మపై దాడి చేసి కొట్టడమే కాకా, ఆమె కళ్లలో కారంకొట్టి ఇంట్లోని 20తులాల బంగారు నగలు,1.50లక్షల నగదు దోచుకెళ్లారు. ఈ సంఘటనలో గాయపడిన వృద్ధురాలు దొంగతనం గురించి అల్లుడికే ఫోన్‌చేసి చెప్పింది, దీంతో ఆమెతో పాటు (అతను) ఎస్‌ఆర్‌నగర్ పోలీస్‌స్టేషనల్ ఫిర్యాదు చేసింది. దార్యాప్తు చేసిన పోలీసులుకు అల్లుడే దొంగగా తేల్చారు. ఇంట్లో నగలు,నగదు ఉన్న సంగతి తెలుసుకున్న అల్లుడు హ్యారీ ఎవరు గుర్తుపట్టుకుండా ముఖానికి ముసుగు వేసుకోని ఇంట్లోజొరబడి ఆంటోనమ్మపై దాడి చేసి ఆమె కళ్లఓ కారంపొడి చల్లడంతో ఆమె కింద పడిపోవడంతో,బీరువాలో ఉన్నా నగలు, నగదు తీసుకోని ఉడాయించాడు.

గత వారం జరిగిన దొంగతనాలు:గత వారం నగర శివారులో దొంగల ముఠా ఒ అపార్ట్‌మెంట లోని ఎనిమిది ఇండ్లకు బయటి నుంచి గొళ్లేం పెట్టి చోరీ చేసింది. ఈఘటన హస్తినాపురం అగ్రికల్చర్‌కాలనీలో జరిగింది. బ్లూమింగ్‌డే అపార్ట్‌మెంట్‌కు అర్థరాత్రి కొంతమంది దొంగల ముఠా వచ్చి ఆ అపార్ట్‌మెంట్‌లో చోరబడి 12తులాల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లింది. గత వారం రోజుల వ్యవదిలో మరోపక్కా నగరంలో చైన్ స్నాచర్లు రెచ్చిపోయారు. మియాపూర్‌లో ఒ చైన్ స్నాచర్ పావుగంట వ్యవధిలో రెండు చైన్ స్నాచింగ్‌లకు పాల్పడ్డారు. వెంకటరమణా కాలినీ గోకుల్ ప్లాట్స్ దగ్గర బైక్‌పై వచ్చిన ఒ దుండగుడు మహిళ మెడలొంచి 5తులాల పుస్తెల తాడును తెంపుకెళ్లాడు. మరో ఘటనలో వసంత్‌నగర్‌లోని ఒ ఇంటి ముందు నిల్చోని ఉన్న మహిళ వద్ద బైక్ ఆపిన దుండగుడు..ఈ ముగ్గు ఎవరు వేసారంటూ ప్రశ్నిస్తున్నట్లు నటించి ఆ మహిళ పుస్తెల తాడు తెంచుకోని పారిపోయారు దొంగలు. కొందరిని పోలీసులు పట్టుకోని కటకటాల్లోకి పంపిన కొత్త వారు దొంగతనాలకు పాల్పడుతున్నారు. వీరి ఆగ డాలకు చెక్ చెప్పేందుకు ప్రయత్నించిన పోలీసు లు కొంతవరకు సఫలం అయ్యారని చెప్పవచ్చు కాని ఇంత అత్యాదునిక పరిజా ్ఞనంతో దోపిడీ దొంగలను పట్టుకొవడానికిచేసినప్రయత్నాలుమాత్రం విఫలమయ్యాయి.

ఇంధన పొదుపుతో దేశపురోగతి : మంత్రి ఈటల



సభలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్, తదితర అతిథులు

రవీంద్రభారతి, జనవరి 16 ప్రభాతవార్త : డబ్బులున్నాయి కదా అని ప్రతీ చిన్నపనికి కూడా వాహానాలను ఉపయోగించడం మంచిలక్షణం కాదని, డబ్బు, సంపద, ఆస్తి మీదే కావచ్చుగాక, కానీ వాడుతున్న పెట్రోలియం, డీజిల్‌లకు ప్రతీ సంవత్సరం ఇంధన కొనుగోలు కోసం నాలుగు లక్షల కోట్ల రూపాయల విదేశీమారకద్రవ్యం బయటకు ఇస్తున్న విషయాన్ని అందరం తప్పక గుర్తించాలని, ఇంధన పొదుపు దేశపురోగతికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాలశాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. తెలంగాణ చమురు పరిశ్రమ రాష్ట్రస్థాయి కో-ఆర్డినేటర్లు, రాష్ట్ర పౌరసరఫరాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం రవీంద్రభారతి ప్రధానమందిరంలో ఇంధన సంరక్షణ క్షమత మహోత్సవం-2018 వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలు నిర్వహిస్తున్న ఈ సభల్లో ఇంధన పొదుపు, తద్వారా వాయుకాలుష్యం అరికట్టడం విషయంలో కేవలం ప్రభుత్వమే చేయజాలదు, ప్రజలు అర్థం చేసుకొని ఇందుకు సహకరిస్తేనే సాధ్యమవుతుందని చెబుతూనే వస్తున్నానని మరొకసారి గుర్తుచేశారు. క్రితం సంవత్సరంకంటే ఈ సంవత్సరం 5శాతం ఎక్కువ ఇంధనం ఉపయోగించామన్న రిపోర్టు ఉందని, ప్రపంచంలో పెట్రోలు, డీజిల్‌లను ఎక్కువగా ఉపయోగించే దేశాల్లో భారతదేశం 3వ స్థానంలో ఉందని చెప్పారు. ఈ పెట్రోలియం, డీజిల్ ఉత్పత్తులను మానవ కళ్యాణం కోసం వాడుకొంటే తప్పులేదు గానీ, జల్సాలకు వాడుకొంటూ తద్వారా కార్బండ్ డయాక్సైడ్ పర్యావరణంలో కలిపే హక్కు లేదన్న విషయాన్ని మరచిపోవద్దని హితవుపలికారు. క్రితం ప్రజారవాణా సౌకర్యాలను ఎక్కువగా వినియోగించుకొనే వారని, నేడు కనీసం ఒక్క కిలోమీటరు దూరం కూడా కాలినడకనగానీ, సైకిలుపై పోయేరోజులు బంద్ అయిపోయి ప్రతీఒక్కరూ పెద్దపెద్దకార్లు, మోటారుసైకిళ్ల ఉపయోగం ఎక్కువైపోయిందని, లక్షల కోట్ల రూపాయలు తగలేయడంతోపాటు దానికితోడుగా నానాటికీ ఉష్ణోగ్రత పెరిగిపోతూ చివరికి అడవిలో ఉండే జంతువులకు వర్షాలులేక, ఎండవేడిమి తట్టుకోలేక నీళ్ల టబ్బుపెట్టే పరిస్థితి, మనుషులు కూడా పిట్టల్లా రాలిపోయే దుస్థితి నెలకొనే పరిస్థితులు ఎకొలాజికల్ ఇంబ్యాలెన్స్ ఎదురవుతుందని ఈటల స్పష్టం చేశారు. సంవత్సరానికొకసారి ఇలాంటి సమావేశాల్లోనే చెప్పడంద్వారా ప్రయోజనం శూన్యమని, అలా కాకుండా ఈ రోజుల్లో బాగా పెరిగిపోయి ప్రజల చెంతకు చేరుతున్న సోషల్ మీడియా ద్వారా పెట్రోలు, డీజిల్ కాలిస్తే వచ్చే దుష్పరిణామాల గురించి ప్రాంతీయ భాషల్లో ప్రజలకు సులభంగా అర్థమయ్యేటట్లు తెలియజెప్పే విధంగా తగు కార్యక్రమాలను ఆయిల్ పరిశ్రమలు చేపట్టాలని, వాటికి తెలంగాణ ప్రభుత్వ పూర్తి సహాయసహకారాలుంటాయని ఆయన భరోసానిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం నిరంతర 24గంటల నాణ్యమైన విద్యుత్‌ను రాష్ట్రమంతా అన్నిరంగాలకు ఇస్తూ డీజిల్ వాడకాన్ని, వాయుకాలుష్యాన్ని పూర్తినియంత్రణ చేసిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అంతేకాక అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పెట్రోలు, డీజిల్ కాకుండా బ్యాటరీ, సోలార్ ఎనర్జీని ఉపయోగించుకొనే వాహనాలు తయారు చేసుకోవాల్సిన అవసరం, గ్లోబల్ వార్మింగ్‌ను, వాయుకాలుష్యాన్ని అరికట్టవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సికిందరాబాద్ హెచ్ పిసిఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సిహెచ్. శ్రీనివాస్, హైదరాబాద్ హెచ్‌పిసిఎల్ ఇన్‌చార్జ్ జిఎం రాహుల్ భరద్వాజ్, బి.చంద్రప్రకాష్, ప్రభురాయ్, ఆర్.కె.శ్రీవాత్సవ, బి.రాజేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



బర్కత్‌పురలో కనిమొళి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న అర్చక సమాఖ్య ప్రతినిధులు

కనిమొళిని వెంటనే అరెస్టు చేయాలి; తెలంగాణ అర్చక సమాఖ్య

హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త: హిందూ సనాతన ధర్మానికి వ్యతిరేకంగా రాజకీయ కుట్రలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానంపై అసత్యమైన ఆరోపణలు చేసిన తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి కుమార్తె, రాజ్యసభ సభ్యురాలు కనిమొళిని వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయాలని తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ, అర్చక బోర్డు సభ్యుడు భద్రకాళి శేషు, భాస్కర బట్ల రామశర్మలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం బర్కత్‌పురలో కనిమొళి దిష్టిబొమ్మను అర్చక సమాఖ్య ఆధ్వర్యంలో ప్రతినిధులు దగ్ధం చేశారు.

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని, రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల నమ్మకాలను అవమానపర్చారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్చక సమాఖ్య ప్రతినిధులు నరసింహాచార్యులు, రవికుమార్, గుట్ట శ్రీనివాస్, ఎన్. కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

2020 కల్లా మనం అనుకున్న తెలంగాణ

శాశ్వత ప్రయోజనం కలిగే రీతిలో ప్రాజెక్టుల నిర్మాణం

రిజర్వాయర్లున్న చోట అద్భుతమైన వసతి గృహాలు

సాగునీటి ప్రాజెక్టులపై సిఎం కెసిఆర్ విస్తృత సమీక్ష

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి16: తెలంగాణరాష్ట్రానికి శాశ్వత ప్రయోజనం కలిగే రీతిలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం సాగుతున్నదనీ, అదే తరహాలో, కాల్వల నిర్మాణం, చెక్ డ్యామ్‌ల నిర్మాణం, చెరువులను నింపుకోవడం కూడా జరగాలని, తదనుగుణంగా వివరంగా అధ్యయనం చేసి పనులు చేపట్టాలని టిఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. తెలంగాణ కోసం ఒక ఉజ్వలమైన భవిష్యత్ రూపకల్పనలో భాగమే సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణమని ఆయన అన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగమైన రిజర్వాయర్ల నిర్మాణం,కాల్వల నిర్మాణం, పంప్ హౌజ్‌ల నిర్మాణం, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, టన్నెళ్ల నిర్మాణం, రిజర్వాయర్లు రాబోతున్న స్థలాలలో వసతి గృహాల నిర్మాణం లాంటి అంశాలపైన సిఎం కెసిఆర్ సోమవారంనాడు ప్రగతి భవన్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ అప్పర్ మానేరు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎండిపోయే అవకాశం లేదని, అప్పర్ మానేరు నుంచి లోయర్ మానేరు ఒక జీవధార లాంటిదనీ, ఇప్పుడు జరుగుతున్న పనులు పురోగతి సాధిస్తున్నా కొద్దీ కరీంనగర్ జిల్లా దక్షిణ ప్రాంతం ఎప్పుడూ లైవ్‌గా ఉంటుందని అన్నారు. అలాగే కాకతీయ కాలువ మరో జీవధార అనీ,గోదావరి మీద కడుతున్న బారేజీల వల్ల ఉత్తర కరీంనగర్ కూడా ఒక జీవధార లాగా అవుతుందనీ, ఒక్క కరీంనగర్ జిల్లాలోనే వివిధ రకాల సాగునీరు అందడం మూలాన నాలుగు జీవదారాలు ఎల్లప్పుడూ ఉంటాయని సిఎం అన్నారు. దీని వల్ల నిత్యం పచ్చదనంతో పాటు, హరితహారానికి కూడా మేలు జరుగుతుందన్నారు. అలాగే సింగూర్ ఒకసారి నిండుతే ఐదు సంవత్సరాల దాకా ఇబ్బంది వుండదని, సింగూర్ నుంచి కొండ పోచమ్మ, మల్లన్న సాగర్ వరకూ కూడా జీవదారేననీ, దీని వల్ల మెదక్ జిల్లాకున్న మెతుకు సీమ అనే పేరు సార్థకమవుతుందని చెప్పారు.

ఈ ఏడాది జూలై-ఆగస్టు నాటికల్లా మిడ్ మానేరు నింపడం సాధ్యమవుతుందని అధికారులు ముఖ్యమంత్రికి చెప్పారు. ఎస్సారెస్పీ ఎప్పటికీ నిండి నీళ్ళతో వుండాల్సిన అవసరం ఉందని, దీని మీదే మిషన్ భగీరథ ఆధారపడి ఉందని సిఎం అన్నారు. మిడ్ మానేరులో నీళ్లు వచ్చే సరికల్లా బారేజులన్నీ పూర్తి కావాలని సిఎం అన్నారు. మిడ్ మానేరు నుంచి అనంతగిరి వరకు ఓపెన్ చానెల్ అయిపోయిందనీ, మిగిలిపోయిన టన్నెళ్ల పనులు కూడా త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆయన చెప్పారు. అనంతగిరి, రంగానాయక్ సాగర్ రిజర్వాయర్ల పనులు కూడా వేగవంతం చేయాలని సిఎం చెప్పారు. కరువు ప్రాంతాలు సస్యశ్యామలం కావడానికి ఎంత త్వరగా వీలుంటే అంత త్వరగా సాగునీరు ఇవ్వాలనీ, వచ్చిన నీళ్ల వచ్చిన వెంటనే చెరువులు నింపుకుంటూ పోవాలని సూచించారు. వచ్చే వర్షాకాలం నాటికి పూర్తి ఉపయోగంలోకి రావా లంటే చెరువులు నింపడం తప్పనిసరి అని ఆయన అన్నారు. మిడ్ మానేరు నుంచి నీళ్లతో చెరువులు,చెక్‌డ్యామ్‌లు నింపాలన్నారు. అనంతరగిరి, రంగానాయక్ సాగర్‌లోకి ఎత్తిపోసే పంప్ హౌజ్ పనులను కూడా వేగవంతం చేయాలని సిఎం చెప్పారు. మల్లన్న సాగర్ కింద ఉండే కాల్వల పనులను కూడా ముఖ్యమంత్రి సమీక్షించారు. మల్లన్న సాగర్ నుంచి సింగూర్‌కు గ్రావిటీ ద్వారానే నీళ్లు పోవాలన్నారు. గ్రావిటీ మార్గంలో ఎక్కువ ప్రాంతం సాగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. జాతీయ రహదారి నుంచి మెదక్ పట్టణం వరకూ, అలాగే గజ్వేల్, దుబ్బాక, సిద్దిపేట నియోజక వర్గాలలో ఒక్క కుంట భూమి కూడా మిగలకుండా సాగులోకి రావాలని సిఎం చెప్పారు.

గంధమల,బస్వాపూర్ రిజర్వాయర్ల పనుల పురోగతని కూడా ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే గంధమల దాకా అక్కడి నుంచి బస్వాపూర్ దాకా కాల్వల నిర్మాణం పురోగతని సమీక్షించారు. గంధమల, స్వాపూర్ రిజర్వాయర్లు ఎంత త్వరగా పూర్తవుతే అంత త్వరగా ఫలితాలు ఉంటాయని ఆయన అన్నారు. గంధమల,బస్వాపూర్ భూసేకరణ పురోగతిని కూడా సమీక్షించారు. మొత్తం తెలంగాణలో ఉన్న మంజీరా, దుందుభి,కనగల్ వాగు,మూసీ,పాకాల లాంటి ఉపనదుల మీద చెక్‌డ్యామ్‌ల నిర్మాణం జరగాలని సిఎం అన్నారు. ఒక్కసారి ఈ చెక్‌డ్యామ్‌లు, చెరువులు పూర్తిగా నిండితే చాలనీ, ఇక ఎప్పుడూ ఆ నీరు సర్క్యులేట్ అవుతుంటే పంటలు పండుతూ ఉంటాయని ఆయన అన్నారు. 2020 కల్లా మనం అనుకున్న తెలంగాణ వస్తుందనీ, అంతా అద్భుతంగా ఉండబోతున్నదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మల్లన్న సాగర్,కొండ పోచమ్మ, బస్వాపూర్ లాంటి రిజర్వాయర్లున్న చోట అద్భుతమైన వసతి గృహాలను నిర్మించడానికి చర్యలు చేపట్టాలని మంత్రి హరీష్‌రావుకు సిఎం కెసిఆర్ చెప్పారు. ఈ వసతి గృహాలు మంచి ఎత్తయిన ప్రదేశాల్లో సుమారు 20-30 ఎకరాల స్థలంలో నిర్మిస్తే బాగుంటుందని సూచించారు. ఘన్‌పూర్, మక్తల్ కింద నిజామాబాద్ దగ్గర రెండు వాగుల మీద,బాలకొండ నియోజకవర్గ రామడుగు డౌన్ స్ట్రీం దగ్గర, మంజీర మీద, సింగూరు మీద చెక్‌డ్యామ్‌ల నిర్మాణం జరగాలని ముఖ్యమంత్రి చెప్పారు. సిఎం వద్ద జరిగిన సమీక్షా కార్యక్రమంలో సాగునీటి శాఖ మంత్రి టి.హరీష్‌రావు,ఈఎన్సీ మురళీధర్‌రావు, సీఈ హరేరాం,ఎంపీ ప్రభాకర్‌రెడ్డి,మిషన్ భగీరథ వైఎస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి, మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ షేరి సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, ఎమ్మెల్సీ సలీం, సిఎంఓ అధికారి భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తకు స్లోగన్ పోటీలు నేటితో పూర్తి

హైదరాబాద్, జనవరి 16 ప్రభాతవార్త: హైదరాబాద్ మహానగరంలో తడి, పొడి చెత్తను విడదీసేందుకు చేపట్టిన చైతన్య కార్యక్రమాల్లో భాగంగా నగరంలోని పలు వర్గాల ప్రజలు పాల్గొనేందుకు జిహెచ్‌ఎంసి స్లోగన్ కాంపిటీషన్ నేటితో ముగియనుంది. నినాదాలు పంపండి...బహుమతి గెలవండి...అంటూ హైదరాబాద్ మహానగర పాలక సంస్థ ప్రవేశపెట్టిన స్లోగన్‌లను పంపాలని పేర్కొంది. ఉత్తమ స్లోగన్ ఎంపిక చేసి రూ.10వేల నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. పొడి చెత్తను విడిదీసేందుకు నగర వాసుల్లో స్ఫూర్తి నిపేందుకు బల్దియా స్లోగన్ కాంపిటిషన్, ఇంటిలోనే తడి, పొడి చెత్తను విడదీసి స్వచ్ఛ ఆటోలకు అందించేందుకు చైతన్య కార్యక్రమాలలో అన్ని వర్గాలను భాగస్వామ్యం చేసేందుకు జిహెచ్‌ఎంసి కృషిలో భాగంగా స్లోగన్ కాంపిటేషన్ ఉంటుందన్నారు. నగరంలో అన్ని వర్గాలను భాగస్వామ్యం చేసేందుకు జిహెచ్‌ఎంసిలో కృషిలో భాగంగా స్లోగన్ కాంపిటేషన్ ఏర్పాటు చేశారు. ఇంటిలోనూ తడి, పొడి చెత్తను విడదీసి స్వచ్ఛ ఆటోలకు అందించేందుకు చైతన్య కార్యక్రమానికి ఈ స్లోగన్ పోటీలను ప్రవేశపెట్టారు. 10 విభాగాలకు స్లోగన్ కాంపిటీషన్, ఒక్కోక్కరికి రూ.10 వేల నగదు బహుమతి ఇవ్వనున్నారు. పాఠశాల, కళాశాల విద్యార్థులు, మహిళలు, సీనియర్ సిటిజన్లు, జర్నలిస్టులు, మార్కెట్ కమిటీలు, షాప్ కీపర్లు, నగర ప్రజాప్రతినిధులు, ఆర్‌డబ్ల్యుఎఎస్ ఉద్యోగులు వేర్వేరుగా ఈ స్లోగన్ పోటీల్లో పాల్గొనవచ్చు. తగిన ధృవీకరణ ద్వారా సంక్లిప్తంగా స్లోగన్లు sbm.ghmc@ gmail. com అనే మెయిల్ పంపడంతో పాటు సిపిఆర్‌ఓ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

గ్రామ విత్తనోత్పత్తి పథకంలో తెలంగాణ ప్రభుత్వం సంస్కరణలు



మంగళవారం వ్యవసాయాధికారులతో సమీక్షిస్తున్న ఆశాఖ కార్యదర్శి పార్థసారథి

హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త :భారత ప్రభుత్వం వ్యవసాయ రంగంలో నాణ్యమైన విత్తనాలను రైతు స్థాయిలోనే ఉత్పత్తి చేయాలనే ఉద్దేశ్యంతో గ్రామ విత్తనోత్పత్తి పథకాన్ని ప్రవేశపటింది. రాష్ట్రాల వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేయబడుతున్న ఈ పథకంలో ఆశించిన స్థాయిలో పురోగతి లేకపోవడంతో మరుగున పడిన ఈ పథకాన్ని పటిష్ఠంగా అమలు చేయలని తెలంగాణ ప్రభుత్వం ఈ పథకంలో కొత్త సంస్కరణలకు రూపకల్పన చేసింది. అందులో భాగంగా రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి పార్థసారథి అధ్యక్షతన విత్తన ధృవీకరణ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులు, ధృవీ కరణ సంస్థ అధికారులతో, సీడ్స్ కార్పొరేషన్ అధికారులతో, వ్యవసాయ యూనివర్శిటీ శాస్త్ర వేత్తలతో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఈ విత్తనోత్పత్తి పథకాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని, ఎక్కువ డిమాండ్ కలిగిన పంట రకాల ఫౌండేషన్ సీడ్‌ను రైతులకు సరఫరా చేయాలని అదికూడా సరైన సమయంలో విత్తన సరఫరా జరుగాలని కోరారు.

నోడల్ ఏజెన్సీల ద్వారానే విత్తన సరఫరా జరుగాలన్నారు. విత్తనోత్పత్తి పథకం కింద రైతు ఉత్పత్తి చేసిన విత్తనాన్ని నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆ విత్తనాలను తిరిగి పంటకాలంలో వ్యవసాయ శాఖ ద్వారా సరఫరా చేసేవిధంగా పటిష్టమైన విధి విధానాలు రూపకల్పన చేస్తున్నామన్నారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విత్తన ధృవీకరణ సంస్థ డైరెక్టర్ డా.కె.కేశవులు మాట్లాడుతూ రైతు ఉత్పత్తి చేస్తున్న విత్తన పంటలను సరైన సమయంలో ధృవీకరణ అధికారులతో తనిఖీలుచేసి నాణ్యమైన విత్తనాన్ని రైతుకు అందుబాటులో ఉంచాలన్నారు.

క్రీమిలేయర్‌ను ఎత్తివేసి బిసిలపై చిత్తశుద్ధిని చాటుకోవాలి: మాజీ ఎంపి విహెచ్

హైదరాబాద్, జనవరి 16 ప్రభాతవార్త: తెలంగాణ సర్కార్ క్రీమిలేయర్‌ను ఎత్తివేసి బిసిలపై ఉన్న చిత్తశుద్ధిని చాటుకోవాలని మాజీ ఎంపి వి.హనుమంతరావు డిమాండ్ చేశారు. మంగళవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిసిలపై ముఖ్యమంత్రి కెసిఆర్ కపట ప్రేమ చూపుతున్నారని, ఆయనకు నిజంగా బిసిలపై చిత్తశుద్ధి ఉంటే తెలంగాణలో అమలు చేస్తున్న బిసి క్రీమిలేయర్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. గత నాలుగు ఏళ్లుగా గుర్తుకు రాని బిసిలు నేడు ముఖ్యమంత్రికి గుర్తుకు రావడం విడ్డూరంగా ఉందన్నారు. కులాల పేరుతో బిసిల మధ్య చిచ్చు పెట్టి రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ విభజించు పాలించు విధానాన్ని అమలు చేస్తున్నారని మండిపడ్డారు. గ్రామాల్లో శాంతియుత వాతావరణాన్ని కలుషితం చేసే దిశగా ప్రభుత్వం కుట్రలుచేస్తోందని ఆరోపించారు. పంచాయితీరాజ్ చట్టంలో సవరణలు తీసుకువచ్చి గ్రామాల్లో ప్రజల మధ్య వైశమ్యాలు పెంచేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. ప్రభుత్వం తీసుకునే నూతన నిర్ణయం నల్ల డబ్బున్న వారికి అధికారం వచ్చే విధంగా చేస్తుందని, వెంటనే దీన్ని విరమించుకోవాలని సూచించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తరపున వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆ బిల్లును అడ్డుకుంటామని స్పష్టం చేశారు. సామాజిక న్యాయం కోసం అందరూ ఏకం కావాలని , కేవలం అధికారం కోసమే ప్రభుత్వం సర్పంచ్‌లకు అధికారాలు ఇస్తామని ప్రభుత్వం వెలుగుతుం దన్నారు. ఈ సందర్భంగా వి.హనుమంతరావు విహెచ్‌పి నేత ప్రవీణ్ తొగాడియా వ్యాఖ్యలపై స్పందించారు. తొగాడియా లాంటి నేత నేడు భయపడాల్సిన పరిస్థితిలో ఉన్నారని, ఇది మోడీ రాజకీయ కుట్ర అని అభివర్ణించారు. సంఘ్ అనుబంధ విహెచ్‌పి నేతనే జైలులోకి పెట్టాలని, అంతమొందించాలనే ప్రయత్నం జరుగుతోందనే ఆరోపణలు చేస్తున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో స్పష్టమవుతోందన్నారు. తొగాడియా నోరు తెరిస్తే ఎన్నో నిజాలు బయటపడడంతో పాటు, మోడీ పాలనలో జరుగుతున్న అక్రమాలు వెలుగు చూసే అవకాశం ఉందని విహెచ్ అన్నారు.

రైతు వడ్డీ మాఫీపై నేడు కలెక్టర్లకు వినతిపత్రాలు

హైదరాబాద్, జనవరి 16 ప్రభాతవార్త: రైతు రుణాలకు సంబంధించిన వడ్డీ మాఫీపై కలెక్టరేట్ల వద్ద ఆందోళన చేపట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్ మినహా అన్ని పాత జిల్లా కేంద్రాల్లో కలెక్టర్లకు వినతిపత్రాలను సమర్పించనున్నట్లు కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోదండరెడ్డి తెలిపారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కిసాన్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు బుధవారం అన్ని జిల్లా కేంద్రాల్లో డిసిసి అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్‌లు, రైతు నాయకులు కలిసి ఆయా జిల్లాల కలెక్టర్‌లను కలిసి వినతిపత్రాలు సమర్పిస్తారని తెలిపారు.

రేపు టిపిసిసి క్రియాశీలక నేతల భేటీ

హైదరాబాద్, జనవరి 16 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువస్తున్న కొత్త పంచాయితీరాజ్ చట్టంపై చర్చించేందుకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఈనెల 18న క్రియాశీలక నేతలతో టిపిసిసి చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి భేటీ అవుతు న్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో సమా వేశమై తెలంగాణ ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకువస్తున్న పంచాయితీరాజ్ చట్టంపై చర్చించాలని నిర్ణయించారు. టిపిసిసి ఆఫీస్ బేరర్లు సమావేశమై చర్చించిన తరువాత భవిష్యత్ కార్యచరణను ప్రకటించనున్నారు. ఈకార్యక్రమానికి టిపిసిసి ఆఫీస్ బేరర్లు, ముఖ్యనేతలు హాజరై చర్చిస్తామని టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్ వెల్లడించారు.

నదుల అనుసంధానంపై అఖిలపక్షం అభిప్రాయం తీసుకోవాలి: పొంగులేటి

హైదరాబాద్, జనవరి 16 ప్రభాతవార్త: నదుల అనుసంధానానికి అఖిలపక్షం అభిప్రాయం తీసుకోవాలని తెలంగాణ మండలి విపక్ష ఉపనేత పొంగులేటి సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం అసెంబ్లీ ప్రెస్‌హాల్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజకీయ ప్రయోజనాల కంటే తెలంగాణ ప్రయోజనాలు ముఖ్యమని సర్కార్ గుర్తించాలన్నారు. బుధవారం జాతీయ జలవనరుల అభివృద్ధి సంస్థ నదుల అనుసంధానం చేయాలనే ప్రతిపాదనపై రాష్ట్రాలతో నిర్వహించే సమావేశం నిర్వహిస్తోందని, ఈ సమావేశంలో పోలవరం రీడిజైన్ దిశగా కృషి చేయాలని కోరారు. ఆన్ గోయింగ్ ప్రాజెక్టులకు 40ఏళ్ల నీటి లెక్కలను ప్రామాణికంగా తీసుకున్నారని, అయితే ఇపుడు నదుల అనుసంధానానికి గోదావరి వరద ప్రవాహం 110ఏళ్ల లెక్కలను సిడబ్ల్యుసి ప్రామాణికంగా తీసుకుంటోందని తెలిపారు. 40ఏళ్ల వరదను పరిగణలోకి తీసుకుంటే గోదావరిలోలో మిగులు జలాలు లేవని తేలిందని, దీనిమూలంగా తెలంగాణ రాష్ట్రానికి తీవ్రంగా నష్టం జరుగుతుందన్నారు. వరదనీటి ప్రవాహ నీటి లెక్కల విషయంలో పునర్నిర్ణయం తీసుకోవాలని కేంద్రంపై వత్తిడి తేవాలని కోరారు. ఈ విషయంలో ఎపి సిఎం చంద్రబాబు నాయుడు రహస్య ఎజెండాతో ముందుకెళ్తున్నారని, బాబు నక్క జిత్తుల ఎత్తుల్లో పడవద్దని సూచించారు. నీటి యుద్ధాలు రాకుండా ఉండాలని,తెలంగాణ అవసరాలు తీరిన తరువాతే మిగతా నీటిని కిందకు వదలాలని సుధాకర్‌రెడ్డి కోరారు.

ఖైదీల విడుదలపై ఇచ్చిన మాట నెలబెట్టుకోవాలి

సిఎంకు రేవంత్‌రెడ్డి బహిరంగలేఖ

హైదరాబాద్, జనవరి 16 ప్రభాతవార్త: ఎన్నికల సందర్భంగా ఐదేళ్ల శిక్ష పూర్తి చేసుకున్న ఖైదీలను విడుదల చేస్తామని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఇచ్చిన మాట నెలబెట్టుకోవాలని కోరుతూ కాంగ్రెస్‌నేత, ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి సిఎంకు బహిరంగలేఖ రాసారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి మూడున్నర ఏళ్లు దాటిని ఖైదీలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోక పోవడంలో అటు ఖైదీలు, ఇటు వారి కుటుంబసభ్యులు మానసిక క్షోభ అనుభవిస్తున్నారని అన్నారు. వారిపై ఆధారపడిన కుటుంబీకులు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన వెంటనే ఐదేళ్లు పూర్తి చేసుకున్న ఖైదీలను అందరినీ విడుదల చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత మొదటి సారి ప్రసాదించిన క్షమాభిక్ష వందలాది మంది ఖైదీలను నిరాశ పరిచిందన్నారు.గతంలో ఇచ్చిన మాటలకు భిన్నంగా ఐదేళ్లు శిక్ష పూర్తి చేసిన వారిని కాకుండా 12 నుంచి 14 సంవత్సరాలు శిక్ష, కనీసం 6ఏళ్ల రిమిషన్ శిక్షతో కలిపి18 నుంచి 20ఏళ్లు పూర్తి చేసిన వారికి మాత్రమే క్షమాభిక్ష పెట్టి విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ కాలపరిమితి కారణంగా గాంధీ జయంతులు, రిపబ్లిక్‌డేలు గడిచిపోతున్నా వందలాది మంది ఖైదీలు విడుదలకు నోచుకోలేదని, దీంతో శిక్ష అనుభవిస్తున్న తమ వారు విడుదలవుతారని ఆశగా ఎదురు చూసిన కుటుంబాలు నిరాశలో మునిగిపోయారని తెలిపారు. వచ్చే గణతంత్ర దినోత్సవం జనవరి 26న ఖైదీలను విడుదల చేయడానికి అవసరమైన జీవోను విడుదల చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గతంలో 7ఏళ్ల వాస్తవ శిక్ష, 3ఏళ్ల రిమిషన్‌తో కలిసి పదేళ్లు పూర్తయిన వారందరినీ విడుదల చేశారని గుర్తించాలని కోరారు. ఈ సారైనా ఉద్యమ సమయంలో ఖైదీలకు ఇచ్చిన హామీల ప్రకారం ఐదేళ్లు పూర్తి చేసుకున్న వారిని విడుదల చేయాలని రేవంత్ లేఖలో పేర్కొన్నారు.

అతిథి ఉపాధ్యాయులను వెంటనే క్రమబద్ధీకరించాలి: ఎస్టీయు



మంగళవారం జరిగిన సదస్సులో మాట్లాడుతున్న ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి.భుజంగరావు

హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త : తక్కువ జీతంతో కేవలం కొన్ని పనిగంటల కోసం నియమితులైన అతిథి ఉపాధ్యాయులను శాశ్వత ఉపాధ్యాయుల మాదిరిగా పన్నెండు గంటలు పని చేయించి వారి శ్రమను దోచుకుంటున్నారని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం విమర్శించింది. మంగళవారం హైదరాబాద్‌లోని ఎస్టీయూ రాష్ట్ర కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా ఫూలే బిసి గురుకుల పాఠశాలల అతిథి ఉపాధ్యాయుల సంఘం ఉపాధ్యాయుల సమస్యలపై సదస్సు నిర్వహించింది. ఈ సదస్సులో ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి.భుజంగరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలోని 31 జిల్లాల్లో 119 మహాత్మా జ్యోతిరావు ఫూలే బిసి గురుకుల పాఠశాలలు ఉన్నాయని, వాటిలో షుమారు 850 మంది అతిథి ఉపాధ్యాయులు గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని తెలిపారు. 24 గం.లు చాకిరి చేయించుకుంటూ నెలకు రూ.14 వేలు జీతం ఇస్తున్నారని, ఇదే పనిచేస్తున్న శాశ్వత ఉపాధ్యాయులకు నెలకు రూ.45 వేలు జీతం ఇస్తూ అతిథి ఉపాధ్యాయులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. వృత్తి పట్ల నిబద్ధత ఉండి, అంకిత భావంతో పనిచేస్తూ ఎలాంటి వివక్ష చూపకుండా విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు విద్యను అందిస్తూ సేవలు చేస్తున్న అతిథి ఉపాధ్యాయులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. అతిథి ఉపాధ్యాయులను వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. అతిథి ఉపాధ్యాయులకు శాశ్వత ఉపాధ్యాయులకు ఇస్తున్న వేతనాలను వారికి వర్తింపచేయాలని భుజంగరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లెపల్లి ఆది రెడ్డి మాట్లాడుతూ 24 గంటలు పనిచేస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్న అతిథి ఉపాధ్యాయులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి వారికి ఉద్యోగ భద్రత కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సభకు బిసి గురుకులాల అతిథి ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు గోవర్ధన్ అధ్యక్షత వహించగా ఎస్టీయు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.సదానంద్ గౌడ్, కార్యదర్శి కరుణాకర్ రెడ్డి, నాయకులు సయ్యద్ గౌస్, దయాకరరావు, హర్షవర్ధన్, సైదమ్మ, మల్లికార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ చట్టంపై అఖిలపక్ష సమావేశం పిలవాలి: సిపిఐ డిమాండ్

హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త : కొత్తగా తీసుకు రానున్న పంచాయితీరాజ్ చట్టంపై రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అన్ని రాజకీయ పార్టీల సూచనలను స్వీకరించాలని సిపిఐ డిమాండ్ చేసింది. ఈ మేరకు సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చడ వెంకట్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల ముఖ్యమంత్రికి మంత్రివర్గ ఉపసంఘం సమర్పించిన పంచాయితీరాజ్ ముసాయిదా చట్టంలో సర్పంచ్ ఎన్నికలను పరోక్ష పద్ధతిలో నిర్వహించాలని భావిస్తున్నట్లు వార్తలు వచ్చాయని, పరోక్ష ఎన్నికలంటే గ్రామాల్లో వార్డు మెంబర్‌ల కొనుగోలుకు తెరలేపినట్లే అవుతుందన్నారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో రాజకీయ చిచ్చు రేపడమే గాకుండా గొడవలకు దారితీయించినట్లు అవుతుందన్నారు. గతంలో మాదిరిగనే ప్రత్యక్ష పద్ధతిలో సర్పంచ్ ఎన్నిక నిర్వహించాలని సూచించారు.

ఇప్పటికే జిల్లాల పునర్విభజన విషయంలో ఇష్టానుసారం వ్యవహరించి 31 జిల్లాలకు పెంచి ఇప్పటివరకు ఖాళీలను భర్తీ చేయలేదని అన్నారు. పంచాయితీరాజ్ చట్టాన్ని కూడా అదే మాదిరిగా ఆదరాబాదరాగా అందిరితో చర్చించకుండా తీసుకురావద్దని కోరారు. దేశంలోనే ఆదర్శవంతంగా ఉన్న కేరళ రాష్ట్ర పంచాయితీరాజ్ చట్టాన్ని గమనంలోకి తీసుకోవాలని, అక్కడ రాజ్యాంగంలోని 73, 74వ అధికరణకు అనుగుణంగా అధికారాలను, నిధులను స్థానిక సంస్థలకే బదిలీ చేశారని గుర్తు చేశారు. గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలన్న జాతిపిత గాంధీజీ కలల మేరకు నిధులు, విధులపై హక్కులను కల్పించినపుడే నిజమైన గ్రామీణ స్వరాజ్యం వస్తుందన్నారు. కాగా మరోవైపు ప్రభుత్వం ఫిబ్రవరి నెలలోనే గ్రామ పంచాయితీ ఎన్నికలను నిర్వహించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ నెలలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చి గడువు తీరక ముందే హడావుడిగా ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే త్వరలో పదవీకాలం ముగియనున్న సహకార సంఘాలకు తొలుత ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. తక్షణమే పంచాయితీరాజ్ చట్టంపై అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి అనుమానాలు నివృత్తి చేయడంతో పాటు సూచనలు స్వీకరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
www.scr.indianrailways.gov.in

2018- జనవరి
నెలలో ఇ-వేలం రద్దు

నాందేడ్ డివిజన్	ప్రస్తుత ఇ-వేలం తేది	మార్పు చేసినది
	18.01.2018	రద్దు చేయబడినది
	25.01.2018	
	------	31.01.2018 తేదిన ప్రత్యేక ఇ-వేలం

A0096 ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్స్ మేనేజరు/సికింద్రాబాద్

http://www.ireps.gov.in
www.scr.indianrailways.gov.in

టీమిండియా విజయ లక్ష్యం 287 పరుగులు



35/3తో పోరాడుతున్న టీమిండియా

రెండో ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 258 ఆలౌట్

సెంచూరియన్: ఫ్రీడమ్ సిరీస్‌లో భాగంగా సెంచూరియన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో టీమిండియా కష్టాల్లో కూరుకుపోయింది. భారత్‌కు 287 పరుగుల భారీ లక్ష్యాన్ని దక్షిణాఫ్రికా నిర్దేశించింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆదిలోనే పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. సారథి విరాట్ కోహ్లీ సహా ఓపెనర్లు మురళీ విజయ్, కెఎల్ రాహుల్‌లు స్వల్ప స్కోర్లకు బ్యాట్లెత్తేశారు. దీంతో అవకాశాలు పూర్తిగా సన్నగిల్లాయి. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్లు కోల్పోయి 35 పరుగులు చేసింది. ఛతేశ్వర పుజారా (11), పార్థివ్ పటేల్ (5) క్రీజులో ఉన్నారు.

రెండో ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 258 పరుగులు

నాలుగో రోజు, మంగళవారం రెండో ఇన్నింగ్స్‌లో ఓవర్‌నైట్ స్కోరు 90/2తో బ్యాటింగ్ ఆరంభించిన ఆతిథ్య జట్టు 91.3 ఓవర్లకు 258 పరుగులకు ఆలౌటైంది. తొలి ఇన్నింగ్స ఆధిక్యం 28 పరుగులు ఉన్నాయి. క్రితం రోజు అర్ధరోజు సాధించిన మిస్టర్ 360 ఎబిడ డివిలియర్స్ (121 బంతుల్లో 10ఫోర్లతో 80 పరుగులు) శతకం సాధించకుండానే వెనుదిరిగాడు. ఉన్నంతసేపు భయపెట్టాడు. అతడితోపాటు నిలిచిన ఓపెనర్ డీన్ ఎల్గర్ (121 బంతుల్లో 8ఫోర్లు, ఒక సిక్సర్‌తో 61 పరుగులు) అర్థశతకం తర్వాత పెవిలియన్‌కు చేరాడు. ప్రమాదకర క్వింటన్ డికాక్ (5బంతుల్లో 3ఫోర్లతో 12 పరుగులు) స్వల్ప స్కోరుకే ఔటయ్యాడు. ఈ ముగ్గుర్నీ వరుసగా మహ్మద్ షమీనే ఔట్ చేయడం విశేషం. ఆ తర్వాత టెయిలెండర్లలో కలిసి సారథి డుప్లెసిస్ (141 బంతుల్లో 4ఫోర్లతో 48 పరుగులు) స్కోరు బోర్డును కదిలించారు. అర్థశతకం ముందు ఔటయ్యాడు. విభిన్నంగా ప్రవరిస్తున్న పిచ్‌పై అటు బౌలింగ్ చేయడానికి ఇటు పరుగులు చేయడానికి ఆటగాళ్లు ఇబ్బందులు పడ్డారు. షమి 4, బుమ్రా 3 వికెట్లు తీశారు. ఇషాంత్ శర్మ2, అశ్విన్ ఒక వికెట్ పడగొట్టారు.

3వికెట్లు కోల్పోయి కష్టాల్లో టీమిండియా

287 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఎనిమిదో ఓవర్‌లోనే షాక్ తగిలింది. తొలి ఇన్నింగ్స్‌లో నిలిచిన ఓపెనర్ మురళీ విజయ్ (25బంతుల్లో ఒక ఫోర్‌తో (పరుగులు) ఔటయ్యాడు. రబాడ ఇన్‌స్వింగర్‌గా వేసిన 7.5వ బంతికి ఇన్‌సైడ్ ఎడ్జ్ రూపంలో పెవిలియన్‌కు చేరాడు. ఆర్వాత కొద్ది సేపటికే టీమిండియాకు వెంట వెంటనే రెండు షాకులు తగిలాయి. సారథి విరాట్ కోహ్లీ (5), కెఎల్ రాహుల్ (4) పెవిలియన్‌కే చేరుకున్నారు. అరంగేట్రం కుర్రాడు లుంగి ఎంగిడి వీరిద్దరినీ ఔట్ చేశాడు. భారత్ నాలుగో రోజు మ్యాచ్ ముగిసే సమయానికి 3 వికెట్లు కోల్పోయి 35 పరుగులు చేసింది. ఛతేశ్వర పుజారా (11), పార్థివ్ పటేల్ (5) క్రీజులో ఉన్నారు. అయితే సెంచూరియన్‌లో నాలుగో ఇన్నింగ్స్‌లో ఇప్పటి వరకు ఓ జట్టు ఛేదించిన లక్ష్యం 226 పరుగులు. అయితే రెండో ఇన్నింగ్స్‌లో భారత్ మూడు వికెట్లు కోల్పోయి ఉంది. ఈ ప్రకారం కోహ్లీసేన ఛేదించాల్సిన 287 పరుగులు భారీ లక్ష్యమే. భారత బ్యాట్స్‌మెన్ బుధవారం ఆట ముగిసే వరకు నిలిస్తే మ్యాచ్ డ్రా అవుతుంది. కొండను ఛేదిస్తే విజయం సాధిస్తుంది. ముగ్గురు దుర్భేద్యమైన పేసర్లు, ఒక యువ పేసర్ ఉన్న దక్షిణాఫ్రికా బౌలింగ్ దాడి ముందు టీమిండియా బ్యాట్స్‌మెన్ నిలుస్తారా లేదా అన్నది సందేహమే.


డివిలియర్స్

ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో సంచలనం

వీనస్‌పై బెలిందా బెన్సిక్ విజయం


బెలిందా బెన్సిక్

సిడ్నీ: 2018లో తొలి గ్రాండ్ స్లామ్ ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో పెను సంచలనం నమోదైంది. ఏడు సార్లు గ్రాండ్ స్లామ్ విజేత, గతేడాది ఫైనలిస్ట్ వీనస్ విలియమ్స్‌ను స్విస్ టెన్నిస్ స్టార్ బెలిందా బెన్సిక్ సునాయాసంగా ఓడించింది. టోర్నీలో భాగంగా సోమవారం జరిగిన మ్యాచ్‌లో బెలిందా చేతిలో వీనస్ 6-3, 7-5తేడాతో ఘోరంగా ఓటమి పాలైంది. 1997 తర్వాత అంటే సరిగ్గా 21 ఏళ్ల తర్వాత విలియమ్స్ సిస్టర్స్ లేకుండా ఆస్ట్రేలియన్ ఓపెన్ రెండో రౌండ్ పోటీలు జరుగుతుండటం ఇదే తొలిసారి. గతేడాది ఆస్ట్రేలియన్ ఓపెన్‌ను విజేతగా నిలిచిన సెరెనా విలియమ్స్ ఆ తర్వాత తాను గర్భవతిని అని ఆటకు విరామం ప్రకటించడం...సెప్టెంబర్ 1న పండంటి బిడ్డకు జన్మనిచ్చిన సంగతి తెలిసిందే. అయితే ప్రస్తుతం జరుగుతున్న ఆస్ట్రేలియన్ ఓపెన్‌కు కూడా మొదట్లో తాను అందుబాటులో ఉంటానని చెప్పిన సెరెనా ఆ తర్వాత టోర్నీ నుంచి తప్పుకుంది. ఇదిలా ఉంటే విలియమ్స్ సిస్టర్స్ ఆటను చూస్తూ పెరిగిన బెలిందా...వీనస్‌ను ఓడించడం ఓ గొప్ప అనుభూతిగా అభివర్ణించింది. నేను ఎంతో మంది ఆటను చూశాను. ఎన్నో గ్రాండ్ స్లామ్‌లు గెలిచి గేమ్‌లో అత్యున్నత స్థాయిలో ఉన్నారు. విలియమ్స్ సిస్టర్స్ చాంపియన్లు అని పేర్కొంది. నిజంగా ఇది నాకు ఓ గొప్ప అనుభూతి. వారితో కలిసి ఆడే అవకాశం రావడం వస్తుందని అనుకోలేదని బెలిందా తెలిపింది. మరోవైపు మ్యాచ్ అనంతరం వీనస్ మాట్లాడుతూ తాను బాగా ఆడటం లేదని అనుకోవడం లేదని, బెలిందా తనకన్నా బాగా ఆడింది అని వ్యాఖ్యానించింది. ఇదిలా ఉంటే గతేడాది హాఫ్‌మన్ కప్‌లో రోజర్ ఫెదరర్‌తో కలిసి ట్రోఫీని అందుకోవడంతో బెలిందా పేరు ప్రపంచ వ్యాప్తంగా మారుమోగిపోయింది.

మూడో టెస్టుకు కీపర్‌గా దినేశ్ కార్తీక్



దినేశ్ కార్తీక్

ముంబయి: దక్షిణాఫ్రికాతో జోహన్నెస్‌బర్గ్‌లో జరగనున్న మూడో టెస్టు మ్యాచ్‌కు కీపర్‌గా దినేశ్ కార్తీక్ వస్తున్నాడు. వృద్ధిమాన్ సాహాకు గాయం కావడంతో అతని స్థానంలో దినేశ్ కార్తీక్ పేరును ఆల్ ఇండియా సీనియర్ సెలక్షన్ కమిటీ సిఫారసు చేసింది. జనవరి 24 నుంచి ప్రారంభంకానున్న ఆఖరి టెస్టు కోసం ఈ తమిళనాడు వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ జట్టులో చేరతాడు. రెండో టెస్టుకు ముందు సన్నాహకంగా నిర్వహించిన ప్రాక్టీస్ సెషన్‌లో వికెట్ వృద్ధిమాన్ సాహా గాయపడ్డాడు. ఆయన ఎడమకాలి తొడ కండరాలు పట్టేశాయి. సాహా ఫిట్‌నెస్‌ను బిసిసిఐ మెడికల్ టీం పర్యవేక్షిస్తోంది. దక్షిణాఫ్రికా టూర్‌కు ప్రత్యామ్నాయ కీపర్‌గా తీసుకువచ్చిన పార్థివ్ పటేల్ ప్రస్తుతం రెండో టెస్టులో ఆడుతున్నాడు. అయితే అతని ప్రదర్శన అంత బాగాలేకపోవడంతో ఆఖరి టెస్టుకు దినేశ్ కార్తీక్‌ను ఎంపిక చేశారు. ఈమేరకు బిసిసిఐ అధికారికంగా ప్రకటించింది. ఫైనల్ టెస్టులో గనుక పార్థివ్ స్థానంలో కార్తీక్ ఆడితే...2010 తర్వాత అతనికి ఇదే తొలి టెస్టు అవుతుంది. దినేశ్ తన ఆఖరి టెస్టును బంగ్లాదేశ్‌పై చిట్టగాంగ్‌లో ఆడాడు.

ఇప్పటి వరకు 23 టెస్టులు ఆడిన దినేష్.... 27.78 సగటుతో 1000 పరుగులు చేశాడు. ఒక సెంచరీ కూడా కొట్టాడు. మూడో టెస్టుకు దినేశ్ కార్తీక్ ఎంపిక కావడం వల్ల అతనికి మంచే జరిగింది. ఎందుకంటే పరిమిత ఓవర్ల మ్యాచ్‌లకు ఎలాగు దినేశ్ కార్తీక్‌నే కీపర్‌గా తీసుకుంటారు. కాబట్టి దక్షిణాఫ్రికా పరిస్థితులకు అలవాటు పడటానికి కార్తీక్‌కు ఇది మంచి అవకాశం.

సెంచూరియన్‌లో డివిలియర్స్ మరోరికార్డు


డివిలియర్స్

సెంచూరియన్: భారత్‌తో తలపడుతున్న రెండో టెస్టులో దక్షిణాఫ్రికా వెటరన్ క్రికెటర్ ఎబి డివిలియర్స్ అరుదైన ఘనత సాధించాడు. రెండో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో డివిలియర్స్ 80 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద షమీ బౌలింగ్‌లో పెవిలియన్‌ను చేరాడు. తద్వారా సెంచూరియన్ లోని సూపర్ స్పోర్ట్స్ పార్కులో అత్యధిక టెస్టు పరుగులు నమోదు చేసిన మూడో క్రికెటర్‌గా డివిలియర్స్ గుర్తింపుసాధించాడు. సూపర్‌స్టోర్స్ మైదానంలో ఇప్పటివరకు డివిలియర్స్ నమోదు చేసిన పరుగులు 1257. ఈ జాబితాలో హాషీం ఆమ్లా(1285) అగ్రస్థానంలో ఉండగా జాక్వస్ కలిస్ (1267)లు రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఓవర్‌నైట్ స్కోరు 90/2తో నాలుగో రోజైన మంగళవారం ఆటను ప్రారంభించిన దక్షిణాఫ్రికా డివిలియర్స్ (80), డీన్‌ఎల్గర్ (61)లు నిలకడగాఆడి స్కోరు బోర్డుని పరిగెత్తించాడు. అయితే ఇన్నింగ్స్ 42 ఓవర్ రెండోబంతికి డివిలియర్స్‌ని ఔట్ చేసి షమీ... 46వ ఓవర్ ఐదో బంతికి ఎల్గర్‌ను పెవిలియన్‌కు చేర్చాడు.

విరాట్ కోహ్లీకి జరిమానా



ఫీజులో 25శాతం కోత

సెంచూరియన్: ఐసిసి నియమావళిని ఉల్లంఘించిన టీమ్ ఇండియా కెప్టెన్ విరాట్ కోహ్లీకి జరిమానా పడింది. అతని మ్యాచ్ ఫీజులో 25శాతం కోత విధిస్తూ అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసిసి) నిర్ణయం తీసుకుంది. సెంచూరియన్‌లో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో టెస్టులో అంపైర్‌మేకేల్ గాఫ్త విరాట్ కోహ్లీ దురుసుగా ప్రవర్తించినందుకు అతనికి ఐసిసి లెవల్ 1 కింద జరిమానా విధించింది. ఐసిసి కోడ్ ఆఫ్ కండక్ట్‌లోని ఆర్టికల్ 2.1.1ను కోహ్లీ ఉల్లంఘించాడు. ఇది క్రీడా స్ఫూర్తిని దెబ్బతీస్తుందని ఐసిసి తన ప్రకటనలో పేర్కొంది. దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్ ఆడుతున్న సమయంలో 25వ ఓవర్ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. మూడో రోజైన సోమవారం వర్షం కారణంగా ఆటకు కాసేపు అంతరాయం కలిగింది. ఆ తర్వాత మళ్లీ కొంత సేపటికి ఆటను ప్రారంభించారు. అయితే అవుట్ ఫీల్డ్ తడిగా ఉందని అంపైర్ మైకేల్ గాఫ్‌కు కోహ్లీ పదే పదే ఫిర్యాదు చేశాడు. దీని వల్ల ప్రభావం బంతిపై పడుతుందని చెప్పాడు. అయితో కోహ్లీ వాదనతో గాఫ్ ఏకీభవించలేదు. దీంతో ఆగ్రహానికి గురైన కోహ్లీ బంతిని మైదానంలోకి విసిరాడు. మ్యాచ్ అనంతరం దీనిపై ఐసిసి మ్యాచ్ రిఫరీ క్రిస్ బ్రాడ్...కోహ్లీని వివరణ కోరారు. తాను తప్పుచేసినట్లు ఒప్పుకోవడంతో మ్యాచ్ ఫీజులో 25శాతం కోత విధించారు. అలాగే ఒక డీమెరిట్ పాయింట్‌ను కూడా జత చేశారు. కోహ్లీ తప్పు ఒప్పుకోవడంతో తదుపరి విచారణ అవసరంలేదని క్రిస్ బ్రాడ్ తన స్టేట్‌మెంట్‌లో పేర్కొన్నారు. ఐసిసి నిబంధనల ప్రకారం లెవల్ 1 అనేది సాధారణ జరిమానా. దీని కింద మ్యాచ్ ఫీజులో అత్యధికంగా 50 శాతం కోతతో పాటు ఒకటి లేదా రెండు డీమెరిట్ పాయింట్లు జత చేస్తారు.

బెంగాల్ జట్టును టార్గెట్ చేసిన ఐజ్వాల్ ఎఫ్‌సి



న్యూఢిల్లీ: ప్రతీకారంతో రగిలిపోయే జట్లు ఒక్కొక్క తీరుగా ఆలోచిస్తూఉంటాయి. ప్రత్యర్థిని టార్గెట్‌ను చేసుకుని అధిక స్కోరును చేయడం ఒక రకం. మరి వేరే దారిఅంటే ప్రత్యర్థి జట్టును పడగొట్టడం. ప్రస్తుతం ఐజ్వాల్ ఎఫ్‌సి ఇదే తలంపుతో హీరో ఐ లీగ్‌లో తూర్పు బెంగాల్ జట్టును టార్గెట్ చేసింది. తూర్పు బెంగాల్‌లోని ఐజ్వాల్‌లో ఉన్న రాజీవ్‌గాంధీ స్టేడియంలో ఈ ఇరుజట్లు తలపడనున్నాయి. ఐజ్వాల్ జట్టులోని కొందరు ఆటగాళ్లకైతే ఇది సొంత ఊరు కూడా. ఈ నేపథ్యంలో తమ సొంత గడ్డపై జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ఖచ్చితంగా బెంగాల్ జట్టును ఓడించి తీరుతామని ఐజ్వాల్ ఎఫ్‌సి నొక్కి చెప్తుంది. ఇదిలా ఉంటే రెడ్ అండ్ గోల్డ్ ట్రైల్ లీడర్స్ మినర్వా పంజాబ్ తొమ్మిది మ్యాచ్‌లలో పాల్గొని నాలుగు పాయింట్లు మాత్రమే సంపాదించారు.

ఈ జట్టు ఐజ్వాల్ జట్టుతో పోరాడి గెలవదలిస్తే ఆటలో చివరి నిమిషం వరకు పోరాడితే కానీ ఫలితం రాకపోవచ్చు. పశ్చిమ బెంగాల్ జట్టు ఆటగాడైన ఖలీద్‌ను ఐజ్వాల్ జట్టు గురించి అడగగా అది చాలా మెరుగైన జట్టు. అయినా దానితో పోటీపడి గెలుస్తామనే నమ్మకం నాకుంది. ఇక్కడి వాతావరణంకూడా నాకు చాలా నచ్చింది. ఇక్కడికి వచ్చే ప్రేక్షకుల నుంచి నేను శుభాకాంక్షలు అందుకోవాలని ఆశపడుతున్నాను. మావల్ల అయినంత వరకు ది బెస్ట్‌ని చూపిస్తామని నమ్మకాన్ని వ్యక్తపరిచాడు.

అండర్ 19 ప్రపంచకప్‌లో భారత్‌కు మరో విజయం



ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: అండర్ 19 ప్రపంచకప్‌లో భారత్ అజేయంగా దూసుకుపోతుంది. మొదటి మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై ఘన విజయం సాధించిన భారత్ రెండో మ్యాచ్‌లోనూ అదే పంథాను కొనసాగించింది. న్యూజిలాండ్‌లో జరుగుతున్న అండర్ 19 ప్రపంచకప్‌లో మరో విజయాన్ని నమోదు చేసుకుంది. ఇప్పుడిప్పుడే ఓనమాలు దిద్దుతున్న పాపువా న్యూగినియా జట్టును ఈసారి స్పిన్‌తో తిప్పేశారు. అటు బంతితో, ఇటుబ్యాట్‌తో రాణించి మంచి దూకుడు ప్రదర్శించారు. అండర్-19 భారత్ జట్టు సారథి అయినటువంటి పృథ్వీషా నేతృత్వంలోని యువ జట్టు ప్రపంచకప్‌లో మరోసారి విజయం కైవసం చేసుకుంది. పాపువా న్యూగినాయాతో జరుగుతున్న రెండో మ్యాచ్‌లో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి భారత్ పాపువా న్యూగినియా బ్యాటింగ్‌కు ఆహ్వానించింది.

భారత స్పిన్నర్ల దాటికి ప్రత్యర్థి జట్టు చేతులెత్తేసింది. ఆల్‌రౌండర్ అనుకుల్ రాయ్ చేతిలో అతి తక్కువ పరుగులకే విజయాన్ని సాధించింది. కేవలం 21.5 ఓవర్లలో 64పరుగులకే ఆలౌటైంది. 6.5ఓవర్లు వేసిన రాయ్ తన బౌలింగ్‌తో న్యూగినియాకు ముచ్చెమటలు పట్టించాడు. కేవలం 14 పరుగులిచ్చి 5 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. ఇందులో రెండు ఓవర్లు మెయిడెన్‌లు కూడా ఉన్నాయి.

శివం మవి రెండు వికెట్లు పడగొట్టగా, కమలేశ్ నగర్‌కోటి, అర్షదీప్ సింగ్ చెరో వికెట్ తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ స్వల్ప లక్ష్యాన్ని అలవోకగా ఛేధించింది. కెప్టెన్ పృథ్వీషా అర్థ సెంచరీతో చెలరేగాడు. 39 బంతుల్లో 67 పరుగులుచేసి భారత్‌ను గెలిపించాడు. మరో బ్యాట్స్‌మెన్ మంజోత్ కర్లాలు 9బంతుల్లో 9 పరుగులు చేసి పృథ్వీషాకు సహకారం అందించాడు. ఇద్దరు కలిసి విజయానికి కావాల్సిన 65 పరుగులను కేవలం 8 ఓవర్లలోనే సునాయాసంగా విజయాన్ని పొందారు.

ఐపిఎల్‌లో ఇంగ్లండ్ టెస్టు కెప్టెన్

బేస్ ప్రైస్ రూ.1.5కోట్లు



జో రూట్

న్యూఢిల్లీ: ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపిఎల్) 2018 సీజన్‌లో ఇంగ్లాండ్‌కు చెందిన ప్రధాన ఆటగాళ్లు ఏడు వారాల పాటు అందుబాటులో ఉండనున్నట్లు ఐపిఎల్ 2018లో ఆడే విషయమై ఇంగ్లాండ్ టెస్టు జట్టు కెప్టెన్ జో రూట్ కూడా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. గత రెండు సంవత్సరాలలో టీ20 క్రికెట్ పెద్దగా ఆడలేదు. రెండేళ్లలో ఐసిసి టీ20 ప్రపంచకప్ ఉంది. ఈ ఏడాది ఐపిఎల్ ఆడితే నాకు కొంత సన్నాహకంగా ఉంటుంది. అందుకే ఐపిఎల్ ఆడాలనుకుంటున్నానని ఇంగ్లాండ్ టెస్టు కెప్టెన్ జో రూట్ పేర్కొన్నారు. జనవరి 27, 28 తేదీల్లో బెంగుళూరు వేదికగా జరిగే ఐపిఎల్ వేలంలో వివిధ దేశాల నుంచి ఇప్పటికే సుమారు 1,122 మంది ఆటగాళ్లు తాము వేలానికి అందుబాటులో ఉంటామని బిసిసిఐకి తెలిపారు. ఇందులో ఇంగ్లండ్‌కు చెందిన పలువురు ఆటగాళ్లు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ఇంగ్లాండ్ టెస్టు కెప్టెన్ జో రూట్ మాట్లాడుతూ గత రెండేళ్లలో నేను టీ20 క్రికెట్ ఎక్కువగా ఆడలేదు. మరో రెండేళ్లలో టీ20 ప్రపంచ కప్‌ఉంది. ఇలాంటి సమయంలో ఐపిఎల్ ద్వారా నాకొక మంది వేదిక దొరుకుతుంది. ఐపిఎల్‌ఆడటం ద్వారా నా ఆటలో లోపాలను గుర్తించి వాటిని సరిదిద్దుకోవచ్చని అన్నాడు. అంతేకాదు ఐపిఎల్‌లో పలు దేశాలకు చెందిన ఆటగాళ్లతో ఆడే అవకాశం కూడా దొరుకుతుందని జో రూట్ చెప్పుకొచ్చాడు. అందుకే ఈ ఏడాది ఐపిఎల్ ఆడాలని అనుకుంటున్నానని జో రూట్ తెలిపాడు.

బెన్నెట్ వర్సిటీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను

ప్రారంభించిన గోపీచంద్



నోయిడా: టైమ్స్ గ్రూప్‌నకు చెందిన బెన్నెట్ యూనివర్సిటీ గ్రేటర్ నొయిడా క్యాంపస్‌లో నిర్మించిన స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రారంభమైంది. నేషనల్ బ్యాడ్మింటన్ కోచ్, ఆల్ ఇంగ్లాండ్ మాజీ ఛాంపియన్ పుల్లెల గోపీచంద్ ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. ఈ ప్రారంభ వేడుకలో యూనివర్సిటీ విద్యార్థులు, అధ్యాపకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. బెన్నిస్ యూనివర్సిటీలో నిర్మించిన ఈ కొత్త స్పోర్ట్స్ బ్లాక్‌లో మూడు స్క్వాష్, ఒక బ్యాడ్మింటన్, ఒక టెన్నిస్ కోర్టులను ఏర్పాటు చేశారు. అలాగే స్విమ్మింగ్ పూల్, జిమ్నాసిజం, ఇండోర్ గేమ్స్, మల్టీపర్పస్ ఎరీగా, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, వాలీబాల్ కోర్టులను కూడా నిర్మించారు. వచ్చే ఏడాది లోపు కబడ్డీ, క్రికెట్ ప్లేయింగ్, ప్రాక్టీస్ పిచ్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు బెన్నెట్ యూనివర్సిటీ ప్రకటించింది. గోపిచంద్ మాట్లాడుతూ....ఇన్ని సౌకర్యాలున్న స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ప్రారంభించడం చాలా ఆనందంగా ఉంది. మన దేశంలో చాలా తక్కువ మంది క్రీడలకు ఇలాంటి మంచి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు. ఇంత అద్భుతమైన ప్రాజెక్టు చేయడం వెనుక కృషి చేసిన అందరికీ నా అభినందనలని గోపిచంద్ అన్నారు.

17 నుంచి చెన్నైలో 68వ జాతీయ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్


తమిళనాడు పురుషుల జట్టు

చెన్నై, జనవరి 16, ప్రభాతవార్త : బాస్కెట్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, తమిళనాడు బాస్కెట్ బాల్ అసోసియేషన్ సంయుక్త నిర్వహణలో 68వ జాతీయ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ ఈ నెల 17 నుంచి 24 వరకు ఎనిమిది రోజులపాటు జరగనుంది. చెన్నై, సెంట్రల్ రైల్వే స్టేషన్ సమీపంలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియం వేదికగా జరిగే ఈ పోటీల్లో దేశంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అరుణాచల్‌ప్రదేశ్, అస్సాం, బీహార్, చత్తీస్‌గర్, గోవా, గుజరాత్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, జమ్ము-కాశ్మీర్, జార్ఖాండ్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, సిక్కిం, తమిళనాడు, త్రిపుర, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, వెస్ట్ బెంగాల్, చండీగర్, ఢిల్లీ, పుదుచ్చేరి రాష్ట్రాలతో పాటు భారత రైల్వేలు, సర్వీసెస్‌కు చెందిన మొత్తం 64 జట్లు పాల్గొంటున్నాయి. ఇందులో మహిళలు, పురుషుల జట్లు ఉన్నాయి. మొత్తం 900 మంది క్రీడాకారులతో పాటు, అధికారులు, సాంకేతిక నిపుణులు, శిక్షకులు తరలి వస్తున్నారు. ఈ సందర్భంగా చెన్నైలో మంగళవారం జరిగిన సమావేశంలో బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజ్ సత్యన్, ప్రధాన కార్యదర్శి అర్జున, సీనియర్ ఉపాధ్యక్షుడు త్యాగరాజన్, కోశాధికారి అంద్రపతి, మహిళా విభాగం ప్రతినిధి అశ్రితదేవి తాళ్లూరి, ప్రధాన కోచ్ మిలన్, సహాయ కోచ్ అలెగ్జాండర్ జట్ల వివరాలు వెల్లడించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.